

'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం

వెల: ₹ 7.00

సంపుటి: 16

సంచిక: 24


ఆదివారం

16-4-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



5 DECADES
OF LEGACY
www.cmrjewellers.com
888 188 1193
WHATSAPP SHOPPING
CMR
4 అంతస్థుల స్వర్ణాభరణాల మెగా షోరూం
A.S.RAO NAGARలో
ప్రముఖ సినీ తార శ్రీలీల చే
నేడే
ఉదయం
గం|| 10-00 లకు
శుభ ప్రారంభం
OUR CHIEF GUESTS
Sri BETHI SUBHASH REDDY, TRS
Telangana Assembly Constituency UPPAL MLA
Smt. SINGIREDDY SIREESHA
SOMASEKHAR REDDY
Corporator, Dr. A.S.Rao Nagar Division
CMR
LEGACY OF JEWELLERY
CMR LEGACY OF JEWELLERY
SCAN TO
KNOW MORE
CMR
LEGACY OF JEWELLERY
A.S. రావ్ నగర్
రేమండ్ షోరూం ప్రక్కన, 23479999
అద్భుతమైన ఆఫర్లు.. అద్వితీయమైన డిజైన్లు !!
ప్రారంభోత్సవ ఆఫర్లు మిస్ కాకండి
IGI Diamond Jewellery
EF-VVs Diamond Jewellery
₹20,000 OFF
PER CARAT
FLAT 50% OFF
డైమండ్ జ్యూయలరీ
మేకింగ్ చార్జీలపై
సిల్వర్ ఆర్టికల్స్‌పై
తరుగు, మజూరి
చార్జీలు లేవు
తరుగు (V.A)
(916 HUID Jewellery)
UPTO
50% OFF
*T&C Apply
: ఈ ఆఫర్లు మా అన్ని షోరూంలలో వర్తించును :
ప్యాట్నీ సెంటర్ 27804733
మల్కాజ్‌గిరి 27060600
దిల్‌సుఖ్‌నగర్ 24068999
సోమాజిగూడ 23404440
కూకట్‌పల్లి 23253033
ప్యాట్నీ సర్కిల్ 27892828
చింతల్ 23085555
నిజాంపేట 23899990
సిద్దిపేట 222299
మహబూబ్‌నగర్ 220999
మంచిర్యాల 255888


సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM


'ప్రజల జీవన ప్రమాణాలు ఇంకా మెరుగు పడాలి. అందుకు అధికారులు నిబద్ధత, పారదర్శకత, కార్యదీక్షతో పనిచేయాలి.'

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 | సంచిక: 24

SUNDAY Special

ఆదివారం 16-4-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



బెంగళూరు విజయం

ఐపీఎల్ మ్యాచ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు 23 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించింది. విరాట్ కోహ్లి అర్ధ సెంచరీ చేశాడు.

- వివరాలు 12లో



కురిసింది వాన.. కోట్లలోనా..

'కచ్ కోయిల'గా పేరుగాంచిన గీతా రబరి నిర్వహించిన ఒక కచేరీలో రూ. నాలుగు కోట్ల నోట్ల వర్షం కురిపించిన ప్రేక్షకులు.

- వివరాలు 11లో



మోదీనీ అరెస్టు చేస్తారా: కేజ్రీవాల్

మోదీకి వెయ్యి కోట్లిచ్చానని ఏ ఆధారమూ లేకుండా చెప్తే.. సీబీఐ, ఈడీ ఆయనను కూడా అరెస్టు చేస్తాయా అని కేజ్రీవాల్ ప్రశ్నించారు.

- వివరాలు 6లో



ప్రాంతీయ భాషల్లోనూ 'సీఏపీఎఫ్'

కేంద్ర సాయుధ బలగాల్లో ఉద్యోగాల కోసం నిర్వహించే పరీక్షలను 13 ప్రాంతీయ భాషల్లో నిర్వహించడానికి కేంద్రం అనుమతినిచ్చింది.

- వివరాలు 6లో



జపాన్ ప్రధానికి తప్పిన ముప్పు

జపాన్ ప్రధాని కిషిదాకు త్రుటిలో ప్రమాదం తప్పింది. ఎన్నికల ప్రచారంలో కిషిదా నిల్చున్న ప్రదేశానికి అతి సమీపంలో పేలుడు సంభవించింది.

- వివరాలు 6లో



లోయలో పడిన బస్సు

మహారాష్ట్రలోని రాయగఢ్ జిల్లా ఖండాలాఘాట్ దగ్గర శనివారం తెల్లవారుజామున జరిగిన బస్సు ప్రమాదంలో 13మంది మరణించారు.

- వివరాలు 6లో

బీజేపీలో.. ఎలక్షన్ మోడ్!

యావత్ పార్టీ యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్న కమలనాథులు

- రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పట్టుబిగించేందుకు వ్యూహాలు
- నిర్మాణాత్మకంగా బలహీనంగా ఉన్న నాలుగు జిల్లాలపై ఫోకస్
- ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్, మెదక్ జిల్లాల్లో ప్రత్యేక కార్యాచరణ
- ప్రజా సమస్యలపై ఉద్యమాలు, ఆందోళనలు, నిరసనలకు ప్రణాళిక
- అన్ని ఉమ్మడి జిల్లాల్లో మార్చ్
- ఎస్సీ, ఎస్టీ, మహిళా, ఇతర మోర్చాల కార్యకలాపాలు విస్తృతం



సాక్షి, హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో బలం, బలగాన్ని పెంచుకునేందుకు బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు ఓవైపు.. రాష్ట్రస్థాయిలో ఆందోళనలు, పోరాటాలతో మరోవైపు 'ఎలక్షన్ మోడ్'లోకి వెళ్లిపోయింది. రాష్ట్రవ్యాప్తంగా యావత్ యంత్రాంగాన్ని సన్నద్ధం చేయడంతోపాటు పార్టీ నిర్మాణాత్మకంగా బలహీనంగా ఉన్నప్రాంతాలపై ప్రత్యేకంగా ఫోకస్ చేయాలని నిర్ణయించింది. ముఖ్యంగా గెలిచేసత్తా ఉన్న నేతలు కూడా కరువయ్యారంటూ ఇతర పార్టీల నుంచి విమర్శలు ఎదుర్కొంటున్న ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్, మెదక్ జిల్లాల్లో దూకుడుగా ముందుకు వెళ్లాలని భావిస్తోంది. రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాల పరిధిలో నిరుద్యోగ మార్చ్‌లు నిర్వహిస్తూనే.. ఈ నాలుగు జిల్లాల్లో స్థానికంగా ప్రజా సమస్యలపై ఉద్యమాలు, ఆందోళనలు, నిరసనలకు ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. ఈ మేరకు త్వరలో ఖమ్మం జిల్లాలో భారీ ధర్నా చేపట్టాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఇక ఉమ్మడి వరంగల్ జిల్లాలో పాదయాత్రలు, సభలను ఇటీవలే నిర్వహించడంతో..

మిగతా 2వ పేజీలో ▶

2 లక్షల ఉద్యోగ ఖాళీల భర్తీపై తొలి సంతకం..

- బీజేపీ అధికారంలోకి రాగానే ఎవరు సీఎం అయినా సంతకం చేయిస్తాం.. 'నిరుద్యోగ మార్చ్'లో బండి
- టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ కేసును పక్కదోవ పట్టించేందుకే నాపై టెన్త్ పేపర్ లీక్ కేసు.. ఈ కేసులో కేటీఆర్ ప్రమేయం.. ఆయన్ను బర్తరఫ్ చేసేదాకా పోరాడతాం
- నష్టపోయిన నిరుద్యోగులందరికీ రూ. లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలి.. 21న పాలమూరులో నిరుద్యోగ మార్చ్

2లో



సభకు హాజరైన జనం..



యూపీ గ్యాంగ్‌స్టర్, రాజకీయ నాయకుడు అతీక్ అహ్మద్, అతని సోదరుడు అష్రఫ్‌లపై అత్యంత సమీపం నుంచి కాల్పులు జరుపుతున్న దుండగులు (చిత్రంలో అతీక్ అహ్మద్ కణత వద్ద రివాల్వర్‌ను చూడవచ్చు). శనివారం రాత్రి పోలీసులు వారిని ప్రయాగ్‌రాజ్‌లో వైద్య పరీక్షలకోసం తీసుకెళ్లగా మెడికల్ కాలేజీ ప్రాంగణంలో మీడియా ప్రతినిధుల వేషంలో ఉన్న దుండగులు పాయింట్ బ్లాంక్‌లో కాల్పులు జరిపారు.

పోలీసు వలయం మధ్య, మీడియా సాక్షిగా...

అతీక్ సోదరుల హత్య

ఉత్తరప్రదేశ్‌లో సంచలనం..

- వైద్యపరీక్షల కోసం తీసుకెళ్తుండగా ఘటన.. కాల్పులకు తెగబడ్డ ముగ్గురు యువకులు
- ఇద్దరికీ తలల్లోకి దూసుకెళ్లిన తూటాలు.. అక్కడికక్కడే కుప్పకూలిన సోదరులు
- అయినా కాల్పుల వర్షం, ఒళ్లంతా జల్లెడ.. పుట్టి పెరిగిన ప్రయాగ్‌రాజ్‌లోనే తుదిశ్వాస
- పోలీసుల అదుపులో హంతకులు • యూపీలో రౌడీరాజ్యం: విపక్షాల మండిపాటు

- వివరాలు 6లో

కరెంట్ ఉద్యోగులకు 7% ఫిట్‌మెంట్

విద్యుత్ జేఏసీలతో యాజమాన్యాల చర్చలు సఫలం

- సర్వీసును బట్టి 3 ఇంక్రిమెంట్ల అమలుకు అంగీకారం
- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెచ్‌ఆర్‌ఏ, సీసీఏ, గ్రాట్యుటీ అమలు
- సోమవారం నుంచి తలపెట్టిన సమ్మె విరమిస్తున్నామన్న జేఏసీలు
- ఈ ఫిట్‌మెంట్‌ను తిరస్కరించిన ఆర్టిజన్ల సంఘం
- 25నుంచి సమ్మె యథాతథంగా నిర్వహిస్తామని ప్రకటన



సాక్షి, హైదరాబాద్: వేతన సవరణ, ఇతర సమస్యల పరిష్కారంపై విద్యుత్ సంస్థల యాజమాన్యాలు, ఉద్యోగుల జేఏసీల మధ్య చర్చలు సఫలమయ్యాయి. యాజమాన్యాలు ప్రతిపాదించిన 7 శాతం ఫిట్‌మెంట్‌తోపాటు ఇంక్రిమెంట్ల మంజూరు, పలు ఇతర ప్రతిపాదనలకు జేఏసీల ప్రతినిధులు అంగీకారం తెలిపారు. దీనితో సోమవారం నుంచి తలపెట్టిన సమ్మెను విరమించుకున్నట్టు పవర్ ఎంప్లాయీస్ జేఏసీ ప్రకటించగా, అన్నిరకాల ఆందోళనలను విరమించుకుంటున్నట్టు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ జేఏసీ తెలిపింది.

పలు విడతల్లో జరిగిన చర్చలతో..

విద్యుత్ ఉద్యోగులకు వేతన సవరణపై వేసిన పీఆర్సీ కమిటీ తొలుత 5శాతం ఫిట్‌మెంట్‌ను ప్రతిపాదించిన విషయం తెలిసిందే. దానిపై ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తూ సమ్మెకు పిలుపునిచ్చారు. దీనితో ట్రాన్స్‌కో,

మిగతా 2వ పేజీలో ▶



మరో ఐదు పరీక్షలు రీషెడ్యూల్

- సవరించిన తేదీలను ప్రకటించిన టీఎస్‌పీఎస్సీ
- ఏప్రిల్‌లో అర్హత పరీక్షల నిర్వహణ లేనట్లే...!
- ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం నేపథ్యంలో చర్యలు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ)లో ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం అర్హత పరీక్షల నిర్వహణపై తీవ్ర ప్రభావాన్నే చూపుతోంది. మార్చి నుంచి నిర్వహించాల్సిన పరీక్షలు క్రమంగా వాయిదా పడుతున్నాయి. ఒకవైపు పరీక్షల రద్దుతో అభ్యర్థుల్లో తీవ్ర గందరగోళం నెలకొనగా... మరోవైపు అర్హత పరీక్షల రీషెడ్యూల్ వ్యవహారం ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. టీఎస్‌పీఎస్సీ పరిధిలో నెలన్నరగా పరీక్షల నిర్వహణ నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో టీఎస్‌పీఎస్సీ శనివారం మరో ఐదు అర్హత పరీక్షలను వాయిదా వేస్తూ రీషెడ్యూల్ తేదీలను ప్రకటించింది. ఈ నెలాఖరు, వచ్చే నెలలో జరగాల్సిన ఈ పరీక్షలను నెల నుంచి మూడు మాసాలపాటు వాయిదా వేసింది. రవాణా శాఖలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ పోస్టులకు సంబంధించిన పరీక్షలను రెండు నెలల తర్వాతకు రీషెడ్యూల్ చేసింది. అదేవిధంగా వ్యవసాయ శాఖ పరిధిలోని అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టు అర్హత పరీక్ష నెలలోపే నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఇక భూగర్భ జలవనరుల శాఖ పరిధిలో గెజిటెడ్ ఉద్యోగాలకు సంబంధించిన అర్హత పరీక్షలు దాదాపు మూడు నెలలు వాయిదా పడగా... నాన్ గెజిటెడ్ అధికారి పోస్టులు రెండు నెలల తర్వాత నిర్వహించనున్నట్లు పేర్కొంది. డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలోని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగ అర్హత పరీక్షలు వచ్చే నెల మొదటి వారంలో నిర్వహించాల్సి ఉండగా... మరో 12 రోజుల తర్వాత రీషెడ్యూల్ చేసింది.

ఈ నెలలో పరీక్షలు లేనట్లే...

టీఎస్‌పీఎస్సీ జారీ చేసిన ఉద్యోగ ప్రకటనలకు సంబంధించి అర్హత పరీక్షలు ఈ నెలలో నిర్వహించడం కష్టమనే అనిపిస్తోంది. ప్రశ్నపత్రాలు, ఇతర సమాచారం లీకేజీ అంశం రోజుకో మలుపు తిరుగుతోంది. ఇందులో

మిగతా 2వ పేజీలో ▶

బాధితులనే దోషుల్ని చేస్తారా?

ఏది నిజం?

- వైఎస్ జగన్‌పై 2018 అక్టోబర్లో విశాఖలో హత్యాయత్నం
- నిందితుడు హతమార్చడానికే ప్రయత్నించాడని తేల్చిన ఎన్ఐఏ
- పథకం పన్ని హత్య చేయబోయాడని... జగన్ తప్పించుకున్నారని వెల్లడి
- 2019 జనవరి 17న వాంగ్మూలమిచ్చిన నిందితుడు శ్రీనివాసరావు
- దాన్ని శనివారం 'ఈనాడు' పతాక శీర్షికల్లో ప్రచురించిన రామోజీరావు
- 'జగన్‌కు సానుభూతి రావాలనే చేశా' అనే కథనంతో తప్పుదోవ పట్టించే యత్నం

4లో

24న ఔరంగాబాద్‌లో బీఆర్‌ఎస్ సభ

- నాందేడ్, కాంధార్–లోహ సభల సక్సెస్ ఊపులో మహారాష్ట్రలో మూడో సభ
- స్థానిక సంస్థలే లక్ష్యంగా మహారాష్ట్ర బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు
- రాష్ట్ర సరిహద్దులకు సమీపంలోని ప్రాంతాలపై ప్రత్యేకంగా ఫోకస్
- ఔరంగాబాద్ సభ ఏర్పాట్లపై కన్నడ్‌లో బీఆర్ఎస్ సన్నాహక సమావేశం



సాక్షి, హైదరాబాద్: మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో ఈ నెల 24న బీఆర్ఎస్ బహిరంగ సభ జరగనుంది. ఆ రాష్ట్రంలో బీఆర్ఎస్ విస్తరణకు ప్రాధాన్యమిస్తున్న ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఇప్పటికే రెండు సభలను నిర్వహించగా.. తాజాగా మూడో సభ నిర్వహణకు నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ లక్ష్యంగా క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేదిశగా బీఆర్ఎస్ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో మహారాష్ట్రకు చెందిన వివిధ పార్టీల నేతలు కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకుని బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. బీజేపీ, శివసేనతోపాటు ఎన్సీపీ, శివసంగ్రామ్‌పార్టీ, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన తదితర పార్టీల నేతలు, కార్యకర్తలు ఈ జాబితాలో ఉన్నారు. షెట్కారీ సంఘటన్ నేత శరద్ ప్రవీణ్‌జోషి,

మిగతా 5వ పేజీలో ▶

న్యూస్‌రీల్

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు కసరత్తు షురూ



రాష్ట్ర శాసనసభ ఎన్నికల ఏర్పాట్లపై ఈసీఐ కసరత్తు ప్రారంభించింది. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన అధికారుల బృందం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించింది.

- వివరాలు 2లో

మీ స్కీంల స్కాంలు దేశంలోనూ అమలు చేస్తారా?: భట్టి



తెలంగాణ రాష్ట్రంలో మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టు స్కీంల పేరిట చేసిన స్కాంలను బీఆర్ఎస్ పార్టీతో దేశం మొత్తం అమలు చేస్తారా అని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు.

- వివరాలు 5లో

వందే పాలమూరు.. కర్నూలు!



దక్షిణ మధ్య రైల్వేకు ముచ్చటగా మూడో వందేభారత్ రైలు కూడా అందనుంది. హైదరాబాద్– బెంగళూరు మధ్య కొత్త వందేభారత్ రైలు ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

- వివరాలు 5లో

నిర్లక్ష్యపు నిప్పు..!



నిర్లక్ష్యం నిప్పుగా మారుతోంది. కాల్చి పడేసిన సిగరెట్, బీడీల వల్లే అత్యధిక అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయని అధికారులు తేల్చారు. ఈ తరహా ప్రమాదాలు 2021లో 3,610, 2022లోనూ 3,969 జరిగాయని గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

- వివరాలు 2లో



తైవాన్‌పై దాడికి అవసరం వస్తాయి..!

అప్పుడు అమ్మక.. ఇప్పుడు అమ్ముకోలేక



ఈ ఫొటోలో కనిపిస్తున్న రైతు తుమ్మిడే వెంకన్న. కుమురం భీం జిల్లా దహెగాంకు చెందిన ఈయన పత్తి సాగు చేశాడు. ధర పెరుగుతుందనే ఆశతో ఇంట్లో 50 క్వింటాళ్ల వరకు నిల్వ చేశాడు. ఆరు నెలల పాటు ఎదురు చూసినా పెరగకపోవడంతో క్వింటాల్ రూ.7,500 చొప్పున 20 క్వింటాళ్లు అమ్మేశాడు. మరో 30 క్వింటాళ్లు ఇంట్లోనే నిల్వ ఉంది. అయితే ఎక్కువ రోజులు కావడంతో పురుగులు వస్తున్నాయని, పత్తి పాడైపోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తక్కువ ధరకు అమ్మలేక, ఇంట్లో నిల్వ చేయలేక ఇబ్బంది పడుతున్నాడు.

నిల్వ చేయలేక, తక్కువకు అమ్ముకోలేక లబోదిబోమంటున్న పత్తి రైతు

- ఈ ఏడాది 28.41 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి
- గత ఏడాదిలా అధిక ధర వస్తుందని ఆశించిన రైతులు
- సీజన్ మొదట్లో ఓ మాదిరి ధర ఉన్నా అమ్మకుండా నిల్వ
- ఇళ్లలో ఇబ్బంది పడుతూ మరీ వేచి చూసిన వైనం
- క్రమంగా ధర తగ్గిపోవడంతో దిక్కుతోచని పరిస్థితి
- ఓ వైపు పాడవుతున్న పత్తి.. మరోపక్క అప్పుల బాధ

సాక్షి, హైదరాబాద్: గత ఏడాది పత్తికి పలికిన ధర రైతుల్ని ఊరించింది. దీంతో ఈ ఏడాది పండించిన పంటను చాలామంది రైతులు అమ్మకుండా రాబోయే రోజుల్లో మంచి ధర పలుకుతుందనే ఆశతో వివిధ రకాలుగా నిల్వ చేశారు. కొందరు దళారుల మాట నమ్మి అమ్మలేదు. మరికొందరు సొంతంగానే వేచి చూడాలని నిర్ణయించుకున్నారు. కొందరు క్వింటాళ్ల కొద్దీ పత్తిని ఇళ్లలోనే దాచుకున్నారు. ఎలుకలు, పురుగులు, దుర్వాసన సమస్యను ఎదుర్కొంటూ నెలల తరబడి ఎదురు చూశారు. కానీ ధర పెరగలేదు సరికదా.. సీజన్ మొదట్లో ఉన్న ధర కూడా క్రమంగా తగ్గిపోయింది. దీంతో పత్తిని నిల్వ చేసిన రైతులు పంటను మరింత కాలం నిల్వ చేయలేక, అలాగని అమ్ముకోలేక లబోదిబోమంటున్నారు.

చెడిపోయిన 20 శాతం పత్తి

రాష్ట్రంలో గత ఏడాది 46 లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేస్తే.. ఈ ఏడాది 50 లక్షల ఎకరాల్లో పండించారు. మొత్తం 28.41 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. ఇందులో ప్రైవేటు సంస్థలు 9.86 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయగా, కొంతమంది పత్తి రైతులు మహారాష్ట్రలో 5.50 లక్షల మెట్రిక్ టన్నుల వరకు అమ్ముకున్నారు. దాదాపు సగం పత్తిని రైతులు భవిష్యత్తులో మంచి ధర వస్తుందనే ఆశతో దాచిపెట్టారు. అయితే వారి ఆశ అడియాసే అయ్యింది. ప్రస్తుతం అమ్మకుండా నిల్వ ఉన్న

మిగతా 5వ పేజీలో ▶

దాల్ మే కుచ్ కాలా హై!

- అంగన్‌వాడీ కేంద్రాలకు కందిపప్పు సరఫరా టెండర్‌లో కాంట్రాక్టర్ల గోల్‌మాల్
- సిండికేట్‌గా మారి గత టెండర్ ధరకన్నా ఏకంగా 54%అధికంగా కోట్
- గతంలో కిలో పప్పు ధర రూ.114, తాజాగా రూ.176గా కోట్ చేసిన వైనం
- బహిరంగ మార్కెట్‌లో కిలో పప్పు రూ. 120లోపే
- టెండర్ రద్దు చేసిన మహిళా, శిశుసంక్షేమ శాఖ.. 'జెమ్'ద్వారా టెండర్ పిలిచే యోచన



సాక్షి, హైదరాబాద్: అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే కందిపప్పు టెండర్ దాఖలు ప్రక్రియలో కాంట్రాక్టర్ల కుమ్మక్కు తతంగం వెలుగుచూసింది. బహిరంగ మార్కెట్ ధర కంటే దాదాపు 50 శాతం అధికంగా ధరను సూచించి కాంట్రాక్టును దక్కించుకొనేందుకు ప్రయత్నించారు. దీన్ని గుర్తించిన రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆ టెండర్ ప్రక్రియనే రద్దు చేసింది. మళ్లీ టెండర్ పిలవాలని యోచిస్తోంది.

54% పెంచేశారు...: రాష్ట్రంలోని 149 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 35,700 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వాటిలో

మిగతా 13వ పేజీలో ▶

ఒడిశా మీదుగా ఉపరితల ద్రోణి

సాక్షి, హైదరాబాద్: ఒడిశా నుంచి ఆంధ్రప్రదేశ్ మీదుగా సముద్రమట్టం నుంచి సగటున 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ద్రోణి ఏర్పడింది. దీని ప్రభావంతో కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వానలు, ఒక ట్రెండు చోట్ల ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షాలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ సూచించింది. ఆదివారం రాష్ట్రంలోని పలుచోట్ల పగటి ఉష్ణోగ్రతలు 41 డిగ్రీ సెల్సియస్ నుంచి 43 డిగ్రీ సెల్సియస్ మధ్యన నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ సూచించింది. శనివారం రాష్ట్రంలో నమోదైన ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే, గరిష్ట ఉష్ణోగ్రత భద్రాచలంలో 39.8 డిగ్రీ సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత మెదక్‌లో 20.0 డిగ్రీ సెల్సియస్‌గా నమోదయ్యాయి.

తెలంగాణ, ఏపీల్లోని ప్రధాన కేంద్రాల్లో నమోదైన గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు (సెల్సియస్‌లో)

కేంద్రం	గరిష్టం	కనిష్టం
రాజమహేంద్రవరం	45.0	26.5
రెంటచింతల	43.6	26.4
విజయవాడ	42.0	27.0
తిరుపతి	41.0	24.0
నల్లగొండ	40.0	23.2
భద్రాచలం	39.8	27.0
ఖమ్మం	39.6	26.6
రామగుండం	39.0	26.6
మెదక్	38.6	20.0
ఆదిలాబాద్	37.8	24.7
మహబూబ్‌నగర్	37.4	24.5
హకీంపేట్	36.5	23.0
దుండిగల్	36.5	22.3
హనుమకొండ	36.5	25.0
హైదరాబాద్	36.4	23.3
నిజామాబాద్	35.2	23.9

క్లుప్తంగా...

రాఘవ బెయిలు పిటిషన్ విచారణ 20కి వాయిదా

సాక్షి, న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో తీహార్ జైలులో ఉన్న మాగుంట రాఘవ బెయిలు పిటిషన్‌పై విచారణను రౌజ్ అవెన్యూ కోర్టు ఈ నెల 20కి వాయిదా వేసింది. బెయిలు పిటిషన్‌పై తీర్పు ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడింది. శనివారం రాఘవ బెయిలు పిటిషన్‌పై తీర్పు వెలువరించాల్సి ఉండగా ..ఇతర కేసులు ఉన్నందున ఈనెల 20న వెల్లడిస్తామని న్యాయమూర్తి జస్టిస్ ఎంకే నాగ్‌పాల్ తెలిపారు. మరోవైపు, ఈడీ దాఖలు చేసిన అనుబంధ చార్జిషీటును పరిగణనలోకి తీసుకొనే అంశంపై ఈ నెల 24న నిర్ణయం వెల్లడిస్తామని న్యాయమూర్తి తెలిపారు. ఛార్జిషీటులో ఉన్న రాజేశ్ జోషి, గౌతమ్ మల్హోత్రా, మాగుంట రాఘవలకు చార్జిషీటు పత్రాలు అందజేయాలని ఈడీ అధికారులను ఆదేశించారు.

ఇంజనీరింగ్ విద్యలో సవాళ్లకు 'మై పర్‌ఫెక్ట్' పరిష్కారం

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ విద్యలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత నైపుణ్యాభివృద్ధి వేదికను బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. 'రెవ్వ్ అప్'లో భాగంగా తెలంగాణ ఏఐ మిషన్, 'మై పర్‌ఫెక్ట్'స్టార్టప్ భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ వేదికను అందుబాటులోకి తెచ్చింది. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి జయేశ్ రంజన్, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, బాసర ట్రిపుల్ ఐటీ వీసీ వి.వెంకటరమణ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్ డైరెక్టర్ రమాదేవి లంక బీఆర్‌కేఆర్ భవన్‌లో శనివారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు వ్యక్తిగతంగా నేర్చుకునేందుకు అవసరమైన సమాచారాన్ని ఈ స్టార్టప్ అందుబాటులోకి తెస్తుంది. కోడింగ్, సెల్ఫ్ లెర్నింగ్ మాడ్యూల్స్ ద్వారా ఉద్యోగాల సాధనకు అవసరమయ్యే నైపుణ్యాలనూ అందిస్తుంది. ట్రిపుల్ ఐటీ ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న 1500 మంది విద్యార్థులతో సర్వే నిర్వహించి, వారి అవసరాల మేరకు అనుగుణంగా మాడ్యూల్స్‌ను 'మై పర్‌ఫెక్ట్' రూపొందించింది.




3,969 కాల్చి పడేసిన బీడీ, సిగరెట్ల వల్ల గతేడాది జరిగిన అగ్ని ప్రమాదాలు

షార్ట్ సర్క్యూట్ కారణంగా మరో 2,192 ఘటనలు నమోదు

వెల్లడించిన అగ్నిమాపక శాఖ గణాంకాలు

నిర్లక్ష్యపు నిప్పు!



సాక్షి, హైదరాబాద్: నిర్లక్ష్యం నిప్పుగా మారుతోంది. ఆ అగ్గి అమాయకుల ప్రాణాలను బుగ్గి చేస్తోంది. మానవతప్పిదాలే పెనుముప్పునకు దారి తీస్తున్నాయి. ఇటీవల ఖమ్మం జిల్లా చీమలపాడులో బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో బాణాసంచా కాల్చడంలో చిన్న పొరపాటు నలుగురిని బలితీసుకుంది. ఈ ఘటనలో మరికొందరు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఇదేరీతిలో చాలావరకు అగ్నిప్రమాదాలకు మానవతప్పిదాలే కారణమవుతున్నాయి. అత్యంత నిర్లక్ష్యపు ప్రవర్తనే ప్రధాన కారణంగా నిలుస్తోందని అగ్నిమాపక శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 2021, 2022లో నమోదైన అగ్నిప్రమాదాల కారణాలు విశ్లేషిస్తే ఇదే స్పష్టమవుతోంది. కాల్చి పడేసిన సిగరెట్, బీడీల వల్లే అత్యధిక అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయని అధికారులు తేల్చారు. ఈ తరహా ప్రమాదాలు 2021లో 3,610, 2022లోనూ 3,969 జరిగాయని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అగ్ని ప్రమాదాల నియంత్రణలో భాగంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు అధికారులు తెలిపారు.



మార్చ్ ముగింపు సభలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్. చిత్రంలో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రఘునందన్ రావు, ఈటల, లక్ష్మణ్, ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, విజయరామారావు తదితరులు

2 లక్షల ఉద్యోగ ఖాళీల భర్తీపై తొలి సంతకం

బీజేపీ అధికారంలోకి రాగానే ఎవరు సీఎం అయినా సంతకం చేయిస్తాం

- ఓరుగల్లు సాక్షిగా హామీ ఇస్తున్నా.. నిరుద్యోగ మార్చ్ సభలో బండి సంజయ్
- టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ కేసును పక్కదోవ పట్టించేందుకే నాపై టెన్త్ పేపర్ లీక్ కేసు
- ఈ కేసులో కేటీఆర్ ప్రమేయం.. ఆయన్ను బర్తరఫ్ చేసేదాకా పోరాడతాం

సాక్షి ప్రతినిధి, వరంగల్: 'బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాల భర్తీపై తొలి సంతకం చేయిస్తాం. ఎవరు ముఖ్యమంత్రి అయినా సరే.. ఆయా ఉద్యోగాల నియామకాలను పూర్తి చేయిస్తాం. త్యాగాలకు, పోరాటాలకు నిలయమైన ఓరుగల్లు గడ్డపై నిరుద్యోగ మార్చ్ సాక్షిగా మాట ఇస్తున్నా' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీతో 30 లక్షల మంది నిరుద్యోగులు, వారి కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, ఇందుకు కారకులైన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఈ కేసును పక్కదోవ పట్టించేందుకే సీఎం కేసీఆర్ టెన్త్ హిందీ పేపర్ లీకేజీ కేసులో తనను ఇరికించారని ఆరోపించారు. శనివారం హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ చౌరస్తా నుంచి అంబేడ్కర్ జంక్షన్ వరకు వేలాది మందితో బండి సంజయ్ నిరుద్యోగ మార్చ్ నిర్వహించారు. ఈ మార్చ్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, గరికపాటి మోహన్‌రావు, మాజీ ఎంపీలు చాడ సురేశ్‌రెడ్డి, రమేశ్ రాథోడ్ సహా పలువురు రాష్ట్ర నేతలు, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన నిరుద్యోగ మార్చ్ ముగింపు సభలో బండి సంజయ్ ప్రసంగిస్తూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ కుటుంబంపై నిప్పులు చెరిగారు.

ఒక్క అవకాశం ఇవ్వండి...

'బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా అప్పీల్ చేస్తున్నా... నిరుద్యోగులారా నిరాశ పడకండి. బీజేపీ అండగా ఉంది. మాకు నేషన్ ఫస్ట్... ఫ్యామిలీ లాస్ట్. తెలంగాణలో యువత మాకు ఫస్ట్.. 30 లక్షల మంది నిరుద్యోగుల పక్షాన పోరాడేందుకు బీజేపీ కంకణం కట్టుకుంది. తెలంగాణ ప్రజలు, యువతను కోరుతున్నా. ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వండి. తెలంగాణ గడ్డపై కాషాయ జెండాను ఎగరేస్తాం. రామరాజ్యం ఏర్పాటు చేస్తాం' అని బండి సంజయ్ తెలిపారు. బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అధ్యక్షతన జరిగిన ఈ సభలో జాతీయ, రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి, మార్తినేని ధర్మారావు, విజయరామారావు, కన్నబోయిన రాజయ్య, దరువు ఎల్లన్న, ఆకుల విజయ పలువురు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించట్లేదేం?

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ కేసులో ప్రభుత్వం తప్పు చేయనప్పుడు సిట్టింగ్ జడ్జితో విచారణ ఎందుకు జరిపించడం లేదు? అని బండి సంజయ్ ప్రశ్నించారు. 'తప్పు చేశాడు కాబట్టే నీ కొడుకును కాపాడుకోవాలనుకుంటున్నావు. వెంటనే నీ కొడుకును బర్తరఫ్ చెయ్. మెడపట్టి గెంటేయ్. తప్పు చేస్తే కేసీఆర్ కుటుంబానికి ఒక న్యాయం? సామాన్యులకు ఒక న్యాయమా? 'ఈ వేదికపై సీఎంకు చెబుతున్నా.. సిట్ విచారణకు మేం ఒప్పుకోం. నయీం, మియాపూర్ ల్యాండ్ స్కాం, డ్రగ్స్ కేసులో సిట్ విచారణ నివేదికలు ఏమయ్యాయి? కేసీఆర్ కుటుంబాన్ని, బీఆర్‌ఎస్ నాయకులను కాపాడుకొనేందుకే సిట్ విచారణ చేస్తున్నారు. మీరు వేసుకొనే సిట్‌లను ఇంకా నమ్మాలా' అని బండి ప్రశ్నించారు.

నిరుద్యోగ మార్చ్‌లు ఆగవు...

పేపర్ లీకేజీపై తక్షణమే ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. పరీక్షల రద్దుతో నష్టపోయిన నిరుద్యోగులకు రూ. లక్ష చొప్పున పరిహారమివ్వాలని, అందుకోసమే నిరుద్యోగ మార్చ్ చేపట్టామని, ఈ మార్చ్ ఇంతటితో ఆగదని, ఈ నెల 21న పాలమూరు గడ్డమీద నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తామని ప్రకటించారు. వరుసగా అన్ని ఉమ్మడి జిల్లాల్లోనూ నిరుద్యోగ మార్చ్ నిర్వహించి తీరుతామని, ఆ తరువాత హైదరాబాద్‌లో లక్షలాది మందితో నిరుద్యోగ మిలియన్ మార్చ్ నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

అంబేడ్కర్ స్ఫూర్తిగల పార్టీ బీజేపీనే...

'సీఎం కేసీఆర్‌కు తెలంగాణతో తెగదెంపులయ్యాయి. అంబేడ్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు హాజరుకాని మూర్ఖుడు కేసీఆర్. ఆయనకు అంబేడ్కర్ విగ్రహాన్ని తాకే అర్హత లేదు. దళితులను అడుగడుగునా అవమానించిన పార్టీ బీఆర్‌ఎస్. అంబేడ్కర్ స్ఫూర్తితో పాలన కొనసాగిస్తున్న పార్టీ బీజేపీ. దళిత, గిరిజన, బలహీనవర్గాల అభ్యున్నతికి పాల్పడుతున్న పార్టీ బీజేపీ. రాష్ట్రపతి, గవర్నర్లు, కేంద్ర మంత్రులుగా దళిత, గిరిజన, బలహీన వర్గాల వారిని చేసిన ఘనత బీజేపీదే' అని బండి వివరించారు.

బీజేపీలో.. ఎలక్షన్ మోడ్!

▶ మొదటి పేజీ తరువాయి

మరిన్ని భిన్నమైన కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని బీజేపీ నేతలు నిర్ణయించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీ ముఖ్యనేతల మధ్య సమన్వయం కొరవడడంతో సాఫీగా ముందుకు సాగడం లేదనే అభిప్రాయం పార్టీలో వ్యక్తమవుతోంది. అటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనూ వివిధ రూపాల్లో నిరసనలు చేపట్టాలని భావిస్తున్నారు..

అనుబంధ సంఘాలతో..

మరోవైపు అనుబంధ విభాగాలైన ఎస్సీ, ఎస్టీ, మహిళా, ఇతర మోర్చాల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలని బీజేపీ నిర్ణయించింది. ఇతర అనుబంధ సంఘాలనూ భాగస్వామ్యం చేయాలని భావిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళలు, ఇతర వర్గాల ఓటర్లను ఆకర్షించేలా కార్యాచరణను రూపొందిస్తోంది. ప్రధానంగా 19 ఎస్సీ, 12 ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గాల్లో మెజారిటీ సీట్లను గెలుచుకునేలా వ్యూహాలను సిద్ధం చేస్తోంది.

ప్రత్యామ్నాయం బీజేపీయే అనిపించేలా..!

రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీయే అనిపించేలా ప్రజల్లోకి వెళ్లాలని పార్టీ పెద్దలు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు. వివిధ అంశాలు, సమస్యలపై ఉద్యమాలతో బీజేపీ పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం, అభిప్రాయం ఏర్పడేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. జాతీయ రాజకీయాల్లో ప్రధాని మోదీపాత్రను, కేంద్రం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు చేకూరుతున్న ప్రయోజనాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నారు. కేసీఆర్ సర్కార్ వైఫల్యాలు, ఎన్నికల హామీల అమలు, టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీ వంటివాటిని ఎత్తిచూపనున్నారు.

21న మహబూబ్‌నగర్‌లో 'మార్చ్'

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీతోపాటు ఉద్యోగాల భర్తీలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందంటూ వరంగల్‌లో నిర్వహించిన నిరుద్యోగ మార్చ్ అంచనాలకు మించి విజయవంతం కావడంతో ఈ నెల 21న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మార్చ్ నిర్వహించాలని బీజేపీ నేతలు నిర్ణయించారు. మే చివరిలోగా మిగతా 8 ఉమ్మడి జిల్లాల్లో నిరుద్యోగ మార్చ్‌లు పూర్తిచేయాలని భావిస్తున్నారు. తర్వాత హైదరాబాద్‌లో మిలియన్ మార్చ్ తరహా లో భారీ కార్యక్రమాన్ని చేపట్టాలని భావిస్తున్నట్టు తెలిసింది.

సర్వేలు, నివేదికలతో..

మిషన్ తెలంగాణ–90 (కనీసం తొంభై సీట్లలో గెలుపు లక్ష్యం) కార్యాచరణ ప్రణాళిక అమలు ఎలా జరుగుతోంది, రాష్ట్రంలోని అన్ని ఎమ్మెల్యే, ఎంపీ నియోజకవర్గాల పరిధిలోని కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయన్న దానిపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నట్టు బీజేపీవర్గాలు చెప్తున్నాయి. జిల్లాల వారీగా కార్యక్రమాలు, ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తీరుపై జిల్లాల పార్టీ అధ్యక్షులతో జేపీ నడ్డా నేరుగా సమీక్షిస్తున్నారని అంటున్నాయి. రాష్ట్రంలో పోలింగ్ బూత్‌స్థాయి వరకు 'కమలం పువ్వు' గుర్తును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు.. కేడర్‌ను బలోపేతం చేసేందుకు.. మే నెలలో మరోవిడత స్ట్రీట్‌కార్నర్ సమావేశాలు నిర్వహించనున్నట్టు వివరిస్తున్నాయి.

మోదీ సభతో జోష్..

ఇటీవల సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహించిన ప్రధాని మోదీ సభతో పార్టీలో 'ఎన్నికల మోడ్' మొదలైందని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. ప్రధాని ప్రసంగంతో కేడర్‌లో ఉత్సాహం నెలకొందని అంటున్నాయి. ఇప్పటికే పోలింగ్‌బూత్ స్థాయి నుంచీ పార్టీ బలోపేతం కోసం కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, పార్టీ జాతీయ నేతల పర్యటనలు మరింత జోష్ తెస్తున్నాయని చెప్తున్నాయి. వచ్చే నెలలో ప్రధాని మోదీ మరోసారి తెలంగాణలో పర్యటించే అవకాశం ఉందని గుర్తు చేస్తున్నాయి.

పీడీ ఉద్యోగాలకు రీనోటిఫికేషన్ ఇవ్వాలి

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



సాక్షి, హైదరాబాద్: ఇంటర్మీడియట్ కళాశాలల్లో ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) ఉద్యోగాల కోసం టీఎస్‌పీఎస్సీ విడుదల చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేసి, రీ నోటిఫికేషన్ ఇవ్వాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం సీఎం కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. కేవలం రెండు పీజీలు చేసినవారు మాత్రమే ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు అని టీఎస్‌పీఎస్సీ నిబంధన విధించిందని పేర్కొన్నారు. దీనిపై కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించగా, ఒక పీజీ చేసిన వారిని కూడా అర్హులుగా పరిగణించాలని, ఎవరైతే కోర్టు ను ఆశ్రయించారో వారిని మాత్రమే అర్హులుగా పేర్కొంటూ తీర్పు ఇచ్చిందని వివరించారు. కోర్టు తీర్పు కొంత మందికి మాత్రమే వర్తిస్తుందని చెప్పడం అన్యాయమని, కోర్టును ఆశ్రయించని సింగిల్ పీజీ ఉన్న వాళ్లు వేలాదిమంది నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి రీనోటిఫికేషన్ ఇవ్వాలని, సింగిల్ పీజీ చేసిన వారందరికీ అవకాశం కల్పించాలని కోరారు.

మునగాల ఎస్సైపై చర్యలు తీసుకోవాలి: జి. నిరంజన్

సాక్షి, హైదరాబాద్: సూర్యాపేట జిల్లా మునగాల మండలం తిమ్మారెడ్డి గూడెం కాంగ్రెస్ ఎంపీటీసీ ఎర్నేని శ్రీనివాస్‌రెడ్డిపై దాడి చేసిన ఎస్సై లోకేశ్‌పై చర్యలు తీసుకోవాలని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు జి. నిరంజన్ డీజీపీని కోరారు.

సాక్షి ఆధ్వర్యంలో మాక్ టెస్టులు

- నీట్, ఎంసెట్ విద్యార్థులకు గుడ్‌న్యూస్
- ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో సాక్షి మాక్ టెస్టులు రాసే అవకాశం
- మే 2 ,3, 4 తేదీల్లో పరీక్షలు

సాక్షి ఎడ్యుకేషన్: ఎక్కువ మంది విద్యార్థుల లక్ష్యం .. ఇంజనీరింగ్, లేదా మెడిసిన్... అధికశాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉజ్వల భవిష్యత్‌ను అందించే ఇంజనీరింగ్/మెడికల్ కోర్సుల్లో చేర్పించాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కళాశాలల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్.. అలాగే తెలుగు రాష్ట్రాల్లో ఇంజనీరింగ్/అగ్రికల్చర్ తదితర కోర్సుల్లో అడ్మిషన్లు కల్పించే ఎంసెట్‌కు లక్షల మంది విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు చేయూతనిచ్చేలా నిపుణుల ఆధ్వర్యంలో ఎంసెట్, నీట్ పరీక్షలకు సాక్షి మాక్ టెస్టులు నిర్వహించనుంది. ఈ పరీక్షలకు టెక్నాలజీ పార్ట్‌నగా మై ర్యాంక్ వ్యవహరిస్తున్నది.

మూడు టెస్టులు.. మూడు రోజులు.. ఎప్పుడంటే..?

పరీక్షకు కొద్ది రోజుల ముందు వాస్తవ పరీక్షలాంటి వాతావరణంలో జరిగే సాక్షి మాక్ టెస్టులు రాయడం ద్వారా విద్యార్థులు తమ ప్రిపరేషన్ స్థాయిని అంచనా వేసుకుని, ప్రిపరేషన్‌ను మరింత మెరుగుపరచుకోవచ్చు. ఆసక్తి గల అభ్యర్థులు https://www.arenaone.in/mock ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.350. రిజిస్ట్రేషన్‌కు ఏప్రిల్ 25 చివరి తేదీ. మీరు రిజిస్టర్ చేసుకున్న ఈ మెయిల్‌కు పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్ నెంబర్ వస్తుంది.

వచ్చే నెల 2,3,4 తేదీల్లో

ఒక్కో స్ట్రీమ్‌కు (ఇంజనీరింగ్, అగ్రికల్చర్, నీట్) మూడు టెస్టులు ఉంటాయి. ఈ పరీక్షలను మే 2 ,3, 4 తేదీల్లో నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను మీ హాల్ టికెట్ నెంబర్(యూజర్ నేమ్), ఫోన్ నెంబర్(పాస్‌వర్డ్)తో ఆ మూడు రోజుల్లో మీ ఇంటి నుంచే.. ఎప్పుడైన లాగిన్ అయ్యి రాసుకోవచ్చు. అలాగే పరీక్ష ముగిసిన వెంటనే మీ స్కోర్‌ను కూడా మీరు చూసుకోవచ్చు. మాక్ పరీక్షలను https://sakshimocktest.myrank.co.in వెబ్‌సైట్‌లో నిర్వహిస్తారు. టెస్ట్‌కి సంబంధించిన 'కీ'ని మే 5వ తేదీన ఇదే వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. పూర్తి వివరాలకు సంప్రదించాల్సిన నెంబర్లు: 96666 97219, 99126 71555, 70757 09205.

అసెంబ్లీ ఎన్నికలకు కసరత్తు షురూ

సన్నద్ధతను ప్రారంభించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఈసీ ఆదేశం

- ఏర్పాట్లపై వికాస్‌రాజ్‌తో కేంద్ర ఎన్నికల బృందం సమీక్ష
- జూన్ 1 నుంచి ఈవీఎంల తొలిదశ తనిఖీలు చేపట్టాలని సూచన



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర శాసనసభ ఎన్నికల ఏర్పాట్లపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కసరత్తు ప్రారంభించింది. ఎన్నికల సన్నద్ధత ప్రక్రియను ప్రారంభించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) కార్యాలయాన్ని ఆదేశించింది. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన ముగ్గురు సీనియర్ అధికారుల బృందం శనివారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించింది. డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేశ్ వ్యాస్ నేతృత్వంలోని ఈ బృందం శాసనసభ నియోజకవర్గాలవారీగా ఓటర్ల జాబితా నవీకరణ, కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల తొలగింపు అంశాలపై సమీక్షించింది. ఓటర్ల జాబితా నవీకరణ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని, జాబితాలు లోపరహితంగా ఉండేలా చూడాలని నితేశ్ వ్యాస్ ఆదేశించారు. నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారుల (ఆర్వో) జాబితాను రూపొందించాలని సీఈఓ వికాస్‌రాజ్‌ను కోరారు. జూన్ 1 నుంచి ఈవీఎంల తొలి దశ తనిఖీలను ప్రారంభించాలని, జిల్లా ఎన్నికల అధికారుల (డీఈవో)కు రెండు రోజుల అవగాహన సదస్సు నిర్వహణకు షెడ్యూల్ రూపొందించాలని సూచించారు. ఓటింగ్ శాతం పెరిగేలా ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఓటర్ల దరఖాస్తుల పరిశీలనకు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్వో) వినియోగించే 'ఈఆర్వో నెట్ 2.0'వెబ్ పోర్టల్ కొత్త వెర్షన్ పనితీరుపై ఈ సందర్భంగా సమీక్షించారు. ఈవీఎంలను పరీక్షించిన అనంతరం అన్ని జిల్లాలకు చేర్చి నిల్వ చేశామని సీఈఓ వికాస్‌రాజ్ కేంద్ర ఎన్నికల బృందానికి వివరించారు. ఈ సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం ముఖ్యకార్యదర్శి అవినాశ్ కుమార్, అండర్ సెక్రటరీ సంజయ్‌కుమార్, జాయింట్ సీఈఓ రవికిరణ్, డిప్యూటీ సీఈఓ సత్యవాణి పాల్గొన్నారు.

కరెంట్ ఉద్యోగులకు 7% ఫిట్‌మెంట్

▶ మొదటి పేజీ తరువాయి

జెన్‌కో సీఎండీ డి.ప్రభాకర్‌రావు నేతృత్వంలోని విద్యుత్ సంస్థల యాజమాన్యాలు.. తెలంగాణ స్టేట్ పవర్/ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జేఏసీల మధ్య పలు దఫాలుగా చర్చలు జరిగాయి. తొలుత 6 శాతం, తర్వాత 7 శాతానికి ఫిట్‌మెంట్‌ను పెంచుతామని యాజమాన్యాలు ప్రతిపాదించగా జేఏసీలు తిరస్కరించాయి. అయితే శనివారం మరోసారి జరిగిన చర్చల్లో అనూహ్యంగా 7శాతం ఫిట్‌మెంటే ఫైనల్ కావడం గమనార్హం. చర్చల్లో అంగీకారం కుదిరిన అంశాలపై యాజమాన్యాలు, ఉద్యోగ సంఘాల మధ్య రాతపూర్వక ఒప్పందం జరిగింది. చర్చల్లో ఉత్తర/దక్షిణ డిస్కంల సీఎండీలు ఎ.గోపాల్‌రావు, జి.రఘుమారెడ్డి, పవర్ జేఏసీ నేతలు జి.సాయిబాబు, రత్నాకర్‌రావు, ఎలక్ట్రిసిటీ జేఏసీ నేత ఎస్.శివాజీ పాల్గొన్నారు.

ఒప్పందంలోని ముఖ్యాంశాలు ఇవీ..

- 7 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ అమలు. 2022 ఏప్రిల్ 1 నుంచి అమలు చేస్తున్న 24.992 శాతం డీఏ (కరువు భత్యం) వేతనంలో విలీనం. • 2022 ఏప్రిల్ 1 నుంచి పీఆర్సీ వర్తింపు. బకాయిలను జీతం/పెన్షన్‌తో పాటు 12 నెలల సమ వాయిదాల్లో చెల్లిస్తారు. • ఈపీఎఫ్‌కు బదులు జీపీఎఫ్ సదుపాయం కల్పనపై విద్యుత్ సంస్థల బోర్డుల్లో సానుకూల నిర్ణయం తీసుకుని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తారు. • వర్క్‌మెన్, ఇతరులకు సింగిల్ మాస్టర్ స్కేలు వర్తింపు. • ఆర్టిజన్ల పర్సనల్ పేను బేసిక్ పేలో విలీనం చేస్తారు. • రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెచ్‌ఆర్‌ఏ, సీసీఏ సదుపాయం. ఈ విషయంలో పరిమితులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వ జీవోల అమలు. • రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రూ.16 లక్షల గ్రాట్యూటీ, అదనపు పెన్షన్ సదుపాయం. • జీవితకాలం పాటు ఉద్యోగులకు రూ.10లక్షలు, ఆర్టిజన్లకు రూ.2లక్షల పరిమితితో వైద్య సదుపాయం. • పెద్ద జబ్బులకు జీవితకాలం పాటు ఉద్యోగులకు రూ.15లక్షల వరకు వైద్య సదుపాయం (ఒక విడతలో రూ.5లక్షల గరిష్ట పరిమితి). • సెల్ఫ్ ఫండింగ్ వైద్య పథకం కింద నెలకు రూ.1,000 చెల్లిస్తే.. ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లకు రూ. 12 లక్షల వరకు వైద్య సదుపాయం. • ఈఎన్‌టీ/డెంటల్/కంటి వైద్యానికి పరిమితి రూ.15వేల నుంచి రూ.50వేలకు పెంపు. ఆపై ఖర్చులను సెల్ఫ్ ఫండింగ్ పథకం నుంచి చెల్లిస్తారు. • 5 ఏళ్లలోపు సర్వీసు ఉంటే ఒక ఇంక్రిమెంట్, ఐదేళ్ల నుంచి 15 ఏళ్ల మధ్య సర్వీసుంటే రెండు ఇంక్రిమెంట్లు, 15ఏళ్లకుపైగా సర్వీసు ఉంటే 3 ఇంక్రిమెంట్లను వర్తింపజేస్తారు. • ఆర్టిజన్లకు రెండు ఇంక్రిమెంట్లను వర్తింపజేస్తారు.
- ప్రస్తుత అలవెన్సులను ప్రస్తుత రేట్లతో యథాతథంగా కొనసాగిస్తారు. • జెన్‌కో ఉద్యోగుల ప్రత్యేక అలవెన్సు కొనసాగింపు.

25 నుంచి ఆర్టిజన్ల సమ్మె యథాతథం

ఆర్టిజన్లకు 7శాతం ఫిట్‌మెంట్‌ను తిరస్కరిస్తున్నామని తెలంగాణ విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రకటించింది. విద్యుత్ సంస్థల్లో ఆర్టిజన్లుగా విలీనమైన కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న ఉదయం 8 గంటల నుంచి తలపెట్టిన సమ్మె యథాతథంగా కొనసాగుతుందని యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్.సాయిలు తెలిపారు. తమను చర్చలకు ఆహ్వానించలేదని పేర్కొన్నారు. ఆర్టిజన్లకు ఇప్పటికే హెచ్‌ఆర్‌ఏ తగ్గించారన్నారు. విధి నిర్వహణలో విద్యుత్ ప్రమాదాలకు గురై పెద్ద సంఖ్యలో ఆర్టిజన్లు మృతి చెందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ శ్రమకు తగినట్టుగా పీఆర్సీ అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు.

మరో ఐదు పరీక్షలు రీషెడ్యూల్

▶ మొదటి పేజీ తరువాయి

కొత్త వ్యక్తులు నిందితులుగా చేరుతున్నారు. మొదట్లో ఒక పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రాలే బయటకు పొక్కినట్లు గుర్తించినా, సిట్ దర్యాప్తులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పదుల సంఖ్యలో పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలు లీక్ అయినట్లు ప్రాథమికంగా తేలడంతో మార్చి నుంచి నిర్వహించాల్సిన పరీక్షలను, గ్రూప్–1 ప్రిలిమినరీ తోపాటు అంతకుముందు నిర్వహించిన 4 పరీక్షలను కమిషన్ రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పరీక్షల పునర్‌నిర్వహణకు ఉపక్రమించిన కమిషన్ తేదీల ఖరారుపై తలమునకలవుతోంది. అన్నిరకాల పరీక్షలకు కొత్త ప్రశ్నపత్రాలు సిద్ధం చేయడంతోపాటు నిర్వహణ విధానంలోనూ మార్పులు చేపట్టి పారదర్శకంగా నిర్వహించాలని నిర్ణయించింది. దీనికంతటికి సమయం అవసరపడటంతో పరీక్షలను రీషెడ్యూల్ చేస్తోంది. ఈ క్రమంలో గత నెల 12 నుంచి జరగాల్సిన పరీక్షలన్నీ రీషెడ్యూల్ కాగా ఈ నెలలో నిర్వహించ తలపెట్టిన పరీక్షలు కూడా రీషెడ్యూల్ అయ్యాయి.

వాయిదా పడ్డ పరీక్షలు ఇవే..

పోస్టు	శాఖ	తొలుత ప్రకటించిన తేదీ	రీషెడ్యూల్ తేదీ
అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్	రవాణా శాఖ	23.04.2023	28.06.2023
అగ్రికల్చర్ ఆఫీసర్	వ్యవసాయ సహకార శాఖ	25.04.2023	16.05.2023
గెజిటెడ్ పోస్టులు	భూగర్భ జలశాఖ	26.04.2023	18.07.2023
		27.04.2023	19.07.2023
డ్రగ్ ఇన్‌స్పెక్టర్	డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్	07.05.2023	19.05.2023
నాన్ గెజిటెడ్ పోస్టులు	భూగర్భ జలశాఖ	15.05.2023	20.07.2023
		16.05.2023	21.07.2023

(ఈ పరీక్షలన్నీ ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో పరీక్షలు జరుగుతాయి)

క్లుప్తంగా...

పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేయాలి: నర్సిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఇక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ 5వ రాష్ట్ర మహాసభ జరిగింది. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. పెన్షనర్లకు వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని, పదేళ్లకోసారి కాకుండా ప్రతి ఐదేళ్లకోసారి పేరివిజన్ కమిషన్(పీఆర్‌సీ) వేయాలని డిమాండ్‌చేశారు. ప్రతినెలా ఒకటో తేదీన పెన్షన్లు చెల్లించాలని, 2018 స్కేల్ గడువు జూన్ 30తో ముగియనుండటంతో 2023 వేతన సవరణ కమిషన్‌ను వెంటనే నియమించాలని కోరారు. కనీస పెన్షన్ రూ.13 వేలు చెల్లించాలని, మెడికల్ అలవెన్స్ రూ.600 నుంచి రెండు వేల రూపాయలకు పెంచాలని, సీనియర్ సిటిజన్స్‌కు ఆర్టీసీ ప్రయాణ టికెట్లలో 50 శాతం రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా పెన్షనర్స్ అసోసియేషన్ చైర్మన్ ఎం.ఎస్.రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఎం.మహదేవయ్య, నాయకులు పి.కృష్ణమూర్తి, అతుల్ దిగే, ఎం.రంగయ్య, అశోక్, స్టేట్ పెన్షనర్స్ జేఏసీ చైర్మన్ కె.లక్ష్మయ్య, స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ చావ రవి, నాయకులు ఎస్.వీరయ్య, ఎస్‌కే శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.కోటి విరాళం



డీడీని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి అందజేస్తున్న దాతలు

తిరుమల: ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు శనివారం కోటి రూపాయలు విరాళంగా అందింది. హైదరాబాద్‌కు చెందిన ఎస్ఆర్‌సీ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ తరఫున ఏవీకే ప్రసాద్, ఏవీ ఆంజనేయప్రసాద్ విరాళం డీడీని తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి అందజేశారు. టీటీడీ బోర్డు సభ్యుడు సనత్‌కుమార్ పాల్గొన్నారు. కాగా, తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. శుక్రవారం అర్ధరాత్రి వరకు 66,310 మంది స్వామి వారిని దర్శించుకున్నారు. హుండీలో రూ.3.16 కోట్లు సమర్పించారు. దర్శన టికెట్లు లేని భక్తులకు 36 గంటల్లో స్వామివారి దర్శనం లభిస్తోంది.

యాభై ఏళ్లలో చేయనోళ్లు.. ఇప్పుడు అభివృద్ధి చేస్తారట!

- జవహర్‌నగర్ సభలో ప్రతిపక్షాలపై రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఫైర్
- దేశానికే హైదరాబాద్ ఆదర్శ నగరం కాబోతోందని వెల్లడి. రూ.251 కోట్లతో లీచెట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ప్రారంభించిన మంత్రి
- జీవో 58 కింద 3,619 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ



రాబోయే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పిన వార్డు కమిటీ మాజీ సభ్యురాలు కేతమ్మను అభినందిస్తున్న మంత్రులు కేటీఆర్, మల్లారెడ్డి

సాక్షి, మేడ్చల్ జిల్లా: యాభై ఏళ్ల అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేయనివాళ్లు.. ఇప్పుడు అవకాశమిస్తే ఎలా చేస్తారని ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కె.తారకరామారావు ప్రతిపక్షాలను సూటిగా ప్రశ్నించారు.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డులో రూ.251 కోట్లతో 2000 కేఎల్‌డీ సామర్థ్యం కలిగిన లీచెట్ ప్లాంట్‌ను కార్మిక మంత్రి మల్లారెడ్డి, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, రాంకీ సంస్థ ప్రతినిధులతో కలసి కేటీఆర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో 3,619 మంది స్థానిక లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ జవహర్‌నగర్ డంప్ యార్డ్ నుంచి ఉత్పత్తి అయ్యే లీచెట్ కారణంగా కలుషితమవుతున్న మల్కారం చెరువుతో పాటు యార్డు చుట్టుపక్కల చెరువుల్లో ఉన్న లీచెట్ శుద్ధీకరణ ప్రక్రియను వచ్చే ఏడాది ఏప్రిల్ లోపు పూర్తి చేస్తామని ప్లాంట్ నిర్వాహకులు హామీ ఇచ్చారని తెలిపారు.

దేశానికే హైదరాబాద్ ఆదర్శ నగరం కాబోతోంది..

హైదరాబాద్ మహానగరంలో రోజుకు దాదాపు 2వేల ఎంఎల్‌టీ (2వేల మిలియన్ లీటర్ల) మురికినీరు ఉత్పత్తి అవుతోందని, 100 శాతం ఎస్టీపీలతో జూలై కల్లా దేశంలోనే మొట్టమొదటి నగరం కాబోతుందని కేటీఆర్ తెలిపారు. ఇందుకోసం రూ.4 వేల కోట్లు ఖర్చుపెడుతున్నట్లు వెల్లడించారు. జపాన్‌లో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ చూశానని అక్కడ పైన పార్కు, కింద ప్లాంట్ ఉందని, ఏ మాత్రం వాసన లేదని వివరించారు. జవహర్ నగర్, నాగారం, దమ్మాయిగూడలను ఆ విధంగా అభివృద్ధి చేస్తామని మంత్రి కేటీఆర్ హామీనిచ్చారు.

3 వేల మెట్రిక్ టన్నుల యార్డ్... 8 వేల మెట్రిక్ టన్నులైంది

జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ మొదలుపెట్టినప్పుడు హైదరాబాద్ నుంచి 3వేల మెట్రిక్ టన్నుల చెత్త వస్తుందని డిజైన్ చేశారని, కానీ ఇప్పుడు 8 వేల మెట్రిక్ టన్నుల చెత్త వస్తోందన్నారు. ప్రస్తుతం జవహర్ నగర్‌కు వచ్చే చెత్తలో తడి చెత్త నుంచి ఎరువు ఉత్పత్తి చేసి, రైతులకు అమ్ముతున్నామని కేటీఆర్ తెలిపారు. రూ.550 కోట్లతో దక్షిణ భారతదేశంలోనే పెద్దదైన ఈ చెత్త నుంచి కరెంట్ ఉత్పత్తి చేసే యూనిట్‌ను ప్రారంభించి 20 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్నామన్నారు. రెండోదశలో మరొక రూ.550 కోట్లతో 28వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని త్వరలో స్థాపించనున్నట్లు కేటీఆర్ తెలిపారు. దీంతో ఒక్క జవహర్‌నగర్ నుంచే 48 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తవుతుందన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చే మొత్తం చెత్తతో 100 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.

మూడో రకం చెత్తతో సిమెంట్, బ్రిక్స్ తయారీ

తడి,పొడి చెత్త కాకుండా, ఇళ్లు కట్టినప్పుడు, కూలగొట్టినప్పుడు వచ్చే కంకర రాళ్లు, మట్టితో మూడో రకం చెత్త వస్తోందని కేటీఆర్ తెలిపారు. నిర్మాణం, శిథిలాల నుంచి వచ్చే ఈ వ్యర్థాలను పునరుత్పత్తి చేసి.. పునర్వినియోగం చేసి.. వాటి నుంచి సిమెంట్, బ్రిక్స్, ఫుట్‌పాత్‌ల మీద వేసే టైల్స్ తయారు చేస్తున్నామన్నారు. ఈ రకమైన ప్లాంట్లను ఒకటి ఫతుల్‌గూడలో, రెండోది జీడిమెట్లలో పెట్టినట్లు వివరించారు. ఈ రెండూ కూడా ఒక్కోటి 500మెట్రిక్ టన్నుల కెపాసిటీతో నడుస్తున్నాయని, మరో రెండు కూడా త్వరలో పెట్టబోతున్నట్లు మంత్రి కేటీఆర్ ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీ అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, జెడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, కలెక్టర్ అమయ్‌కుమార్, మేయర్లు మేకల కావ్య, జక్కా వెంకట్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయం చైర్మన్ దయాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, అడిషనల్ కలెక్టర్ నర్సింహారెడ్డి, ఆర్డీఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలికి తుంటి ఎముక శస్త్రచికిత్స

సాక్షి, హైదరాబాద్: శతాధిక వృద్ధురాలికి సోమాజిగూడ యశోద ఆస్పత్రి వైద్య బృందం తుంటి ఎముక శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తిచేసింది. 102 సంవత్సరాల వయసున్న సూర్యకాంతానికి పన్నెండేళ్ల క్రితం ఎడమ తుంటి ఎముక విరిగింది. ఈనెల 9న దురదృష్టవశాత్తు కుడి తుంటి ఎముక కూడా విరిగింది. 'ట్రొకాంట్రిక్ ఫ్రాక్చర్'తో క్లిష్ట పరిస్థితిలో శస్త్రచికిత్స చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. యశోద ఆస్పత్రి వైద్యులు పరిస్థితిని సమీక్షించి ఆపరేషన్ చేయాలని నిర్ణయించారు. ఈనెల 11న సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో శస్త్రచికిత్స విజయవంతంగా చేసినట్లు ప్రముఖవైద్యుడు దశరథరామిరెడ్డి తెలిపారు. అధునాతనమైన పరికరాలతో 'మినిమల్ ఇన్వేసివ్ సర్జరీ'చేశామన్నారు. ఎముక బలహీనంగా ఉండటంతో శస్త్రచికిత్సలో బిగించిన స్క్రూలు స్థిరంగా ఉండేందుకు, కొత్తగా వచ్చిన సిమెంటింగ్ ప్రక్రియ వాడామన్నారు. దీనివల్ల పేషంట్‌కు నొప్పి తక్కువగా ఉంటుందని, త్వరగా నడిచే అవకాశం ఉందని తెలిపారు. అత్యంత జాగ్రత్తగా చికిత్స చేసి 72 గంటల్లోనే సూర్యకాంతాన్ని ఇంటికి పంపినట్లు తెలిపారు.

బీసీ బిల్లు కోసం దేశవ్యాప్త పర్యటన

ఈ నెల 29న చలో అనకాపల్లి: ఆర్.కృష్ణయ్య



చలో అనకాపల్లి పోస్టర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

ముషీరాబాద్ (హైదరాబాద్): పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ త్వరలో దేశవ్యాప్త పర్యటన చేపట్టనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. అందులో భాగంగా ఏప్రిల్ 29న ఏపీలోని అనకాపల్లిలో భారీ బీసీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని బీసీ భవన్‌లో ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ దుర్గా నరేశ్, యువజన విభాగం అధ్యక్షుడు పిల్లా నివాస్, ఏపీ విద్యార్థి విభాగం కన్వీనర్ మురళీతో కలసి ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని సామాజిక న్యాయం ఏపీలో అమలవుతోందని, బీసీల కోసం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని తెలిపారు. అనంతరం చలో అనకాపల్లి పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, రాష్ట్ర మహిళా కన్వీనర్ హేమలత, ఏపీ యువజన విభాగం కన్వీనర్ రాకేశ్‌నాయుడు, ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పిల్లా దినేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనలో సెర్ప్ ఉద్యోగుల పాత్ర కీలకం



సెర్ప్ ఉద్యోగుల కృతజ్ఞత సభలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సెర్ప్ ఉద్యోగులు. చిత్రంలో మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, సబితారెడ్డి

- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు
- కేసీఆర్‌కు అండగా ఉండాలని సెర్ప్ ఉద్యోగులకు మంత్రుల విన్నపం

గచ్చిబౌలి: తెలంగాణ రాష్ట్ర సాధనలో సెర్ప్ ఉద్యోగుల పాత్ర చెప్పలేనిదని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీశ్ రావు కొనియాడారు. శనివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో సెర్ప్ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి కృతజ్ఞత సభలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు సెర్ప్ ఉద్యోగులతో వెట్టి చాకిరి చేయించుకున్నాయని, వారి రెండు దశాబ్దాల కలను నిజం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా పీఆర్సీ ఇస్తున్నామని వెల్లడించారు. దేశంలో అత్యధిక వేతనాలు పొందుతున్న ఉద్యోగులు ఎవరైనా ఉన్నారంటే తెలంగాణ ఉద్యోగులేనని చెప్పవచ్చన్నారు. కరోనా వచ్చి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కొంత దెబ్బతిందని, కానీ కేంద్రం నిధులు ఇవ్వకుండా కుట్రలు చేసిందని ఆయన విమర్శించారు. మీటర్లు పెట్టలేదని రూ.30 వేల కోట్ల నిధులు రాకుండా అడ్డుకున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మీటర్లు పెట్టేదే లేదని తేల్చి చెప్పిందన్నారు. మెడికల్ కాలేజీలు ఇవ్వకుంటే రాష్ట్ర నిధులతోనే జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశామని చెప్పారు. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ సెర్ప్ ఉద్యోగులు తలుచుకుంటే ఏదైనా సాధ్యమని, కేసీఆర్ ప్రభుత్వానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సెర్ప్ ఉద్యోగులు కేసీఆర్‌కు అండగా ఉండాలని కోరారు.

'నిబద్ధతతో పనిచేస్తే పదవులొస్తాయి'



టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న గెల్లు శ్రీనివాస్. చిత్రంలో మంత్రులు శ్రీనివాస్ గౌడ్, తలసాని, గంగుల

సాక్షి, హైదరాబాద్: నిబద్ధతతో పనిచేసే వారికి బీఆర్ఎస్‌లో పదవులు వస్తాయని, ఉద్యమంలో తన వెంట నడిచినవారందరినీ ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తుపెట్టుకుని, గుండెల్లో పెట్టుకుంటారని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, పర్యాటక శాఖ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ టూరిజం కార్పొరేషన్ నూతన చైర్మన్‌గా గెల్లు శ్రీనివాస్ యాదవ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జలవిహార్‌లో జరిగిన ఆత్మీయ సభలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. నమ్మకం పెట్టుకున్న కార్యకర్తలను, నాయకులను సీఎం కేసీఆర్ ఎప్పుడూ మర్చిపోరన్నారు. సీఎం కేసీఆర్ తనను విద్యార్థి దశ నుంచే ప్రోత్సహించారని టూరిజం కార్పొరేషన్ నూతన చైర్మన్ గెల్లు శ్రీనివాస్ అన్నారు. 2001 నుంచి ఉద్యమంలో ఉన్న తాను కేసీఆర్ ఇచ్చిన ఏ బాధ్యతల్లోనైనా సంతృప్తిగా పనిచేశానన్నారు. తెలంగాణను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంలో తనవంతు పాత్ర పోషిస్తానని తెలిపారు.

నూతన చైర్మన్‌కు మంత్రుల అభినందన

టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గెల్లు శ్రీనివాస్‌ను మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్‌తో పాటు ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, వాణీదేవి, పాడి కౌశిక్ రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అభినందించారు. ప్రమాణస్వీకారానికి పలు కార్పొరేషన్ల చైర్మన్లు హాజరై, అభినందనలు తెలిపారు.

'రీజనల్ రింగ్‌రోడ్డు భూసేకరణను ఆపాలి'



మాట్లాడుతున్న జీవన్‌కుమార్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రీజనల్ రింగ్‌రోడ్డు కోసం చేపట్టిన భూ సేకరణను వెంటనే ఆపాలని మానవ హక్కుల వేదిక సమన్వయకర్త ఎస్.జీవన్‌కుమార్ డిమాండ్ చేశారు. మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో రీజనల్ రింగ్‌రోడ్డు నిర్మాణం నిర్వాసిత రైతులతో శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్‌కుమార్ మాట్లాడుతూ రైతుల జీవితాలను విధ్వంసం చేసి, వారి హక్కులను కొల్లగొడుతున్న రీజనల్ రింగ్‌రోడ్డు ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామాల్లో సభలు నిర్వహించి ఈ రోడ్డు అవసరం గురించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసులు గ్రామాల్లోకి వచ్చి రెవెన్యూ అధికారులకు మద్దతుగా రైతులను అణచివేయడం బాధాకరమన్నారు. ఎవరి ప్రయోజనాల కోసం రీజనల్ రింగ్ రోడ్లు వేస్తున్నారో స్పష్టం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు రైతులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా దాట వేసే ధోరణిలో వ్యవహరిస్తున్నారని అన్నారు. రైతులకు నష్టం కలిగించే ఈ రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టును విరమించకుంటే పెద్ద ఎత్తున్న ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక ప్రతినిధులు వి.బాలరాజు, సయ్యద్ బిలాల్, సంజీవ్, బాధిత రైతులు రవికుమార్, అనిల్‌కుమార్, నాగిరెడ్డి, రమేశ్, అరుణోదయ విమలక్క, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నన్ను కరుణింపుము దేవా నన్ను కరుణింపుము.
నేను నీ శరణుజొచ్చి యున్నాను. ఈ ఆపదలు తొలగిపోవు వరకు
నీ రెక్కల నీడను శరణుజొచ్చి యున్నాను.

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, చైత్ర మాసం, **తిథి:** బ.ఏకాదశి సా.5.12 వరకు, తదుపరి ద్వాదశి, **నక్షత్రం:** శతభిషం రా.3.23 వరకు, తదుపరి పూర్వాభాద్ర. **వర్జ్యం:** ప.11.36 నుండి 1.07 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.32 నుండి 5.22 వరకు, **అమృతఘడియలు:** రా.8.36 నుండి 10.04 వరకు.

సూర్యోదయం : 5.58
సూర్యాస్తమయం : 6.11
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు


బాధితులనే దోషుల్ని చేస్తారా?



నేను చెప్పిందే తీర్పు.... నేను రాసిందే చరిత్ర!!. నేను పడుకుంటే అది రాత్రి... నేను నిద్రలేస్తే అది ఉదయం... అనుకునే తెగ బలిసిన మోతుబరి తత్వం రామోజీరావుది. ఎందుకంటే... వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై విశాఖ విమానాశ్రయంలో హత్యాయత్నం చేసిన నిందితుడు జనిపల్లి శ్రీనివాసరావు 2019 జనవరి 17నే దర్యాప్తు అధికారులకు వాంగ్మూలమిచ్చాడు. నిందితుడితో పాటు ఇతర అనుమానితులు, సాక్షులు, బాధితుడు వైఎస్ జగన్ తాలూకు వాంగ్మూలాలన్నీ తీసుకున్నాక కొంతమేర దర్యాప్తు జరిపి 2019 జనవరి 27న దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ కోర్టుకు చార్జిషీట్‌ను సమర్పించింది. అందులో... అది హత్యాయత్నమేనని నిర్ధారించింది. వైఎస్ జగన్‌ను హతమార్చాలన్న ఉద్దేశంతో పథకం ప్రకారం నిందితుడు అన్నీ చేశాడని స్పష్టంగా తేల్చింది. దీనివెనక ఏమైనా కుట్ర ఉందా? ఎవరైనా ప్రేరేపించారా? అనే విషయాలు తేల్చడానికి ఇంకా దర్యాప్తు అవసరమని కూడా స్పష్టం చేసింది. అంటే ఇక్కడ తెలిసేదేమిటి? వైఎస్ జగన్‌పై హత్యాయత్నం జరిగిందనేది వివాదానికి తావులేని అంశం. తేలాల్సిందల్లా... ఆ హత్యా ప్రయత్నం వెనక ఎవరున్నారనేదే!!. అలా తేల్చడంలో ఆలస్యమవుతోంది కాబట్టి, వేగంగా చేసేలా దర్యాప్తు సంస్థను ఆదేశించాలంటూ తాజాగా కోర్టులో వైఎస్ జగన్ పిటిషన్ వేశారు. ఇదీ జరుగుతున్న వాస్తవం.


కానీ రామోజీరావు చేస్తున్నదేమిటి? ఎన్ఐఏ వేసిన చార్జిషీటును కూడా ప్రస్తావించకుండా... అంతకన్నా ముందు... నాలుగేళ్ల కిందట నిందితుడు ఇచ్చిన వాంగ్మూలాన్ని, ఇప్పుడే వెలుగు చూసిందంటూ శనివారంనాడు తన పత్రికలో పతాక శీర్షికన ప్రచురించారంటే ఏమనుకోవాలి? ఈ రామోజీరావు బుద్ధి భూలోకాన్ని దాటి పాతాళానికి పడిపోతున్నదనుకోవాలా?లేక తెగ బలిసిన మోతుబరి వ్యవహారమనుకోవాలా? హత్యాయత్నం జరిగిందని దర్యాప్తు సంస్థలు కూడా తేల్చాక... బాధితుడు వైఎస్ జగన్‌ను అవమానపరిచేలా, నిందితుడి పక్షాన నిలుస్తూ నిందితుడి ఫోటోలు పతాక శీర్షికల్లో వేస్తూ... ఇలాంటి పనికిమాలిన వార్తలు రాస్తున్నారంటే ఏమనుకోవాలి? బాధితుల్ని వదిలి నిందితులకు కొమ్ముకాసే దగాకోరు పాత్రికేయం చరిత్రలో ఎక్కడైనా ఉందా? బాధితులనే దోషులుగా చూపించే కుట్రలు ఇంకెక్కడైనా జరుగుతాయా? ఇదేం తీరు రామోజీరావ్? ఇంకెన్నాళ్లు ఇలా..?





7. It is submitted that on 28.01.2018 a police clearance certificate was issued to the respondent No. 2/accused herein without due diligence with regard to pendency of any FIR registered against the above. The said fact can be conspicuously seen from the police clearance certificate which was issued with regard to no FIR crime being registered against the accused herein in the limits of Visakhapatnam Airport Police, but the fact remains that no due diligence was adhered towith regard to enquiry of crime registered in Crime No. 48 of 2017 dated 02.03.20217 under Sections 323 and 506 of IPC, 1860had been registered against Janipalli Srinivasa Rao @ Chanti (A1) at Mummidivaram Police Station, East Godavari District, Andhra Pradesh. It is evident that this important fact was dishonestly concealed by accused at the time of applying for his airport pass.

కోర్టుకు ఎన్ఐఏ సమర్పించిన అఫిడవిట్‌లో జనిపల్లి శ్రీనివాసరావుపై ముమ్మిడివరం పోలీస్‌స్టేషన్‌లో 2017 మార్చి నెలలో కేసు నమోదు అయినట్లు పేర్కొన్న భాగం



ఈనాడు, కాకినాడ– ముమ్మిడివరం, న్యూస్‌టుడే: జగన్‌పై దాడి చేసిన జనిపల్లి శ్రీనివాసరావు మానసిక కుంగుబాటుతో నాలుగేళ్ల కిందట ఉరి వేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించాడని స్థానికులు తెలిపారు. కుటుంబీకులు, స్థానికులు సకాలంలో స్పందించడంతో ప్రాణాపాయం తప్పించి వివరించారు. తూర్పుగోదావరి జిల్లా ముమ్మిడివరం మండలం ఠాణేలంకకు చెందిన శ్రీనివాసరావు.. జగన్‌కు వీరాభిమాని. జగన్ పుట్టిన రోజు, పాదయాత్ర సందర్భంగా స్థానికంగా బాగా హడావుడి చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. జగన్ ఫ్లెక్సీలను కూడా ఏర్పాటు చేశాడు. శ్రీనివాసరావుకు కోడి పందేలంటే పిచ్చి. ముమ్మిడివరం మండలం ఠాణేలంక సమీపంలోని రాజుపాలెంలో కోడిపందేల బరి ఉంది. ఏటా సంక్రాంతి సందర్భంగా కోడిపందేల్లో పాల్గొనేవాడు. జగన్‌పై దాడికి పాల్పడిన కత్తిని కూడా కోడిపందేల సందర్భంగా సేకరించిందేనన్న వాదన ఉంది. శ్రీనివాసరావుపై ముమ్మిడివరం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎలాంటి కేసులు, ఫిర్యాదులు నమోదు కాలేదు.

జనిపల్లి శ్రీనివాసరావుపై ముమ్మిడివరం స్టేషన్ పరిధిలో ఎలాంటి కేసు నమోదు కాలేదు అంటూ హత్యాయత్నం జరిగిన నాడే 'ఈనాడు' రాసిన వార్త.. (ఫైల్)

ఏది నిజం?

గత ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతను లేకుండా చేసే ప్రయత్నం చేసింది తెలుగుదేశం పార్టీ. ఫలితం... నాటి ఎన్నికల్లో సరైన ప్రతిపక్షమే లేకుండా చేశారు ప్రజలు. అయినా టీడీపీ అధినేత చంద్రబాబుకు గానీ, ఆయన రాజగురువు రామోజీకి గానీ బుద్ధి రాలేదు. అప్పటి చీప్‌ట్రిక్స్‌నే ఇప్పటికీ అనుసరిస్తున్నారు. అందులో ముఖ్యమైన అంశాలు చూద్దాం...

- హత్య జరిగిన రోజే... నిందితుడు శ్రీనివాసరావుపై ఎక్కడా ఎలాంటి పోలీసు కేసులూ లేవని రామోజీరావు రాసేశారు. అంత హడావుడిగా నిందితుడి తరఫున వకాల్తా పుచ్చుకుని 'ఈనాడు' ఎందుకు రాయాల్సి వచ్చింది? ఎవరు రాయించారు? మరి తనపై ముమ్మిడివరంలో అప్పటికే పోలీసు కేసులున్నట్లు దర్యాప్తులో తేలింది కదా? దర్యాప్తు జరగకముందే రామోజీకి ఎందుకంత తొందర? ఎవరి ప్రయోజనాల కోసం?
- నిందితుడు శ్రీనివాసరావు వైఎస్సార్ సీపీ అభిమాని అని... హత్యాయత్నం జరిగిన రోజే 'ఈనాడు' రాసేసింది. దీనికోసం వైఎస్ జగన్ – శ్రీనివాసరావు కలిసి ఉన్న ఫ్లెక్సీని సాక్ష్యంగా చూపించింది. కానీ ఆ ఫ్లెక్సీ అప్పటికప్పుడు సృష్టించినదని, నకిలీదని ఆ తరవాత తేలింది. అసలు 'ఈనాడు'కు ఈ ఫ్లెక్సీ బొమ్మ ఎవరు పంపారు?
- నిందితుడి సొంత ఊళ్లో ఇసుక కుప్పపై కప్పిన ఫ్లెక్సీని హత్యాయత్నం జరిగిన మూడురోజుల తరవాత అక్కడ చూశామని అక్కడకు విచారణ నిమిత్తం వెళ్లిన పోలీసులు పేర్కొన్నారు. కానీ నిందితుడి సోదరుడు ఇచ్చిన వాంగ్మూలంలో మాత్రం... ఆ ఫ్లెక్సీ లేదని, వానలకు పోయిందని చెప్పాడు. వీటిలో ఏది నిజం? వానలకు పోతే ఆ తరవాత పోలీసులకు ఎలా దొరికింది? అంటే అది అప్పటికప్పుడు సృష్టించినదనుకోవాలా?
- నిందితుడి జేబులో ఓ లేఖ దొరికింది. అందులో... తన కేమైనా అయితే తన అవయవాలు దానం చేయాలని కూడా పేర్కొన్నాడు. ఒకవేళ రామోజీరావు ప్రవచిస్తున్న సిద్ధాంతం ప్రకారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అభిమానంతోనే... ఆయనకు సానుభూతి రావాలనే ఇదంతా చేస్తే తనకేమైనా అవుతుందనే భయం ఉంటుందా? వేరొకరు చెబుతున్నట్టుగా చేసినప్పుడే... తనకు ఏమవుతుందోనన్న భయం ఉంటుంది. ఈ లాజిక్ ఎలా మిస్సవుతున్నారు రామోజీ?
- జగన్‌ను చంపాలనుకుంటే మాంసం కోయడానికి ఉపయోగించే పెద్ద కత్తి వాడేవాడినని, ఆ ఉద్దేశం లేదు కాబట్టే చిన్న కత్తి వాడానని నిందితుడు చెప్పినట్టు కూడా 'ఈనాడు' బాక్సు కట్టి మరీ వేసేసింది. ఎయిర్‌పోర్టులో జనం ఉంటుండగా... అంతమంది మధ్యలోకి వెళ్లేటపుడు పెద్ద కత్తి తీసుకెళ్లడం సాధ్యమా? చిన్నదైతే కనపడకుండా ఉంటుందనే ఉద్దేశంతోనే తీసుకెళ్లాడని అర్థం కావటం లేదా? అలాంటి సందేహాలు రామోజీకి రావా?
- నిందితుడిపై పోలీసు కేసులేవీ లేవంటూ పోలీసులకు, ఎయిర్‌పోర్టు సెక్యూరిటీకి డిక్లరేషన్ ఇచ్చి మరీ శ్రీనివాసరావును ఉద్యోగంలోకి తీసుకున్న హర్షవర్ధన్ చౌదరి టీడీపీ నాయకుడు కాదా? 2014లో గాజువాక నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించలేదా? అన్ని అబద్ధాలు చెప్పి శ్రీనివాసరావును ఉద్యోగంలోకి తీసుకోవాల్సిన అవసరం ఎందుకొచ్చింది?
- ఎయిర్‌పోర్టులోని ఫ్యూజన్‌ఫుడ్స్‌కు వచ్చే ఉద్యోగులంతా బయోమెట్రిక్ హాజరు వాడుతూ ఉంటారు. శ్రీనివాసరావు తమ దగ్గర ఉద్యోగం చేస్తున్నారనేది ఫ్యూజన్ ఫుడ్స్ చెప్పినదే. దానికి సంబంధించిన రికార్డులన్నీ ఫ్యూజన్ ఫుడ్స్ ఇచ్చినవే. కానీ బయోమెట్రిక్ హాజరులో ఎన్నడూ శ్రీనివాసరావు వేలిముద్రలు రికార్డు కాలేదని దాన్ని విశ్లేషించిన వర్గాలు చెబుతున్న మాట. ఇదంతా కుట్ర అనటానికి ఇది కూడా ఒక సాక్ష్యాధారమే కదా?
- వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర విశాఖపట్నంలోకి అడుగుపెట్టినప్పటి నుంచీ విశాఖ ఎయిర్‌పోర్టులో సీసీ కెమెరాలు పనిచేయటం మానేశాయి. ''ప్రతి శుక్రవారం వైఎస్ జగన్ హైదరాబాద్‌లోని కోర్టుకు హాజరయ్యేవారు. దానికోసం ఆయన విశాఖ ఎయిర్‌పోర్టుకు రావటం... హైదరాబాద్ నుంచి విమానంలో విశాఖ విమానాశ్రయంలో దిగటం చేసేవారు. ఇది తెలుసుకున్న శ్రీనివాసరావు పథకం ప్రకారం ఈ హత్యాయత్నానికి ఒడిగట్టారు'' అని ఎన్ఐఏ తన చార్జిషీట్లో పేర్కొంది. ఇదంతా తెలుసుకున్నాకే సీసీ కెమెరాలను పనిచేయకుండా చేశారనే అనుమానాలున్నాయి. మరి ఇలా సీసీ కెమెరాలను పనిచేయకుండా చేసే అవకాశం ప్రతిపక్షంలో ఉండే జగన్మోహన్ రెడ్డికి ఉంటుందా? అధికారంలో ఉన్న చంద్రబాబుకు ఉంటుందా?
- నిందితుడు శ్రీనివాసరావు వైఎస్సార్‌సీపీ అభిమాని అయితే... ఆయనకు తెలుగుదేశం నేత హర్షవర్ధన్ చౌదరి ఉద్యోగమెందుకు ఇస్తాడు? అది కూడా ఎయిర్ పోర్టు పోలీసులకు తప్పుడు డిక్లరేషన్ ఇచ్చి మరీ!!. కుట్ర కోణంలో ఇదే అసలు కోణం కదా?

లోతైన దర్యాప్తు అవసరం...


ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇప్పటికీ అడుగుతున్నదొక్కటే. హత్యాయత్నం జరిగిందని ఇప్పటికే ఎన్ఐఏ తేల్చి... చార్జిషీట్లో కూడా దాన్ని ధ్రువీకరించింది. అయితే ఈ హత్యాయత్నం వెనక ఉన్నదెవరు? దానికి సహకరించింది ఎవరు? కుట్ర ఎవరిది? ఇవన్నీ తేలాలని, దీనికోసం దర్యాప్తును వేగవంతం చేసి... పూర్తి స్థాయి చార్జిషీటును వెయ్యాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కోరుతున్నారు. ఇదే అభ్యర్థనతో ఆయన కోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌పై విచారణలో భాగంగానే ఎన్ఐఏకు కోర్టు నోటీసులిచ్చింది. ఆ నోటీసులకు సమాధానంగా కౌంటర్ వేసిన ఎన్ఐఏ.. దర్యాప్తును ఇంకా కొనసాగిస్తున్నామనే చెప్పింది తప్ప ముగించినట్లు పేర్కొనలేదు. కానీ ముగించేసినట్లుగా... కుట్ర కోణం లేదని తేల్చేసినట్లుగా 'ఈనాడు' దివాలాకోరు రాతలు రాస్తుండటమే అసలైన దుర్మార్గం.



01/2019/NIA/HYD Date: 17.01.2019

Statement of Shri Y. S. Jagan Mohan Reddy, Aged 47 years S/o Late Shri Y. S. Rajasekhar Reddy, R/o Plot No.3/4, Opposite Lotus Pond, HUDA Heights, MLA Colony, Road No.12, Banjara Hills, Hyderabad U/s 161 of CrPC, recorded at above mentioned address.

హర్షవర్ధన్ చౌదరి పాత్రను, తెలుగుదేశంతో ఆయన సంబంధాలను, ఈ కుట్రపై దర్యాప్తు జరగాల్సిన అవసరాన్ని పేర్కొంటూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం.




CF 236
2-3-4-19

CHARGE SHEET


RC-01/2019/NIA/HYD

[JAGAN MOHAN REDDY CASE]



17.9. Accused wearing the uniform of Fusion Foods Restaurant entered the VIP lounge with a water bottle in his hand to avoid being stopped by the security personnel at the entrance of the Lounge. He stood on the left hand side of Shri Y.S. Jagan Mohan Reddy. The accused waited for the opportune moment and attacked Shri Y.S. Jagan Mohan Reddy and attempted to stab him on his neck with a sharp knife with intention to kill him and in the

నిందితుడు శ్రీనివాసరావు ఫ్యూజన్ ఫుడ్స్ యూనిఫామ్ వేసుకుని, వాటర్ బాటిల్‌తో వీఐపీ లాంజ్‌లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పక్కన నిల్చుని అవకాశం కోసం చూశాడని, అవకాశం దొరికిన వెంటనే పదునైన కత్తితో హతమార్చుదామని అనుకున్నాడని.. ఈ క్రమంలోనే జగన్‌మోహన్‌రెడ్డి వేగంగా పక్కకు తప్పుకోవటంతో భుజానికి గాయం అయిందని చార్జిషీట్లో పేర్కొన్న ఎన్ఐఏ.



18.4 Investigation into conspiracy and abetment, if any, relating to attack on Shri Y.S.Jagan Mohan Reddy continues under section 173(8) of CrPC.

ఈ కేసులో కుట్ర కోణాన్ని, నిందితుడిని ప్రేరేపించిన పరిస్థితులుంటే వాటిని కూడా దర్యాప్తు చేస్తామని తొలి ఛార్జిషీట్లో కోర్టుకు చెప్పిన ఎన్ఐఏ.

డి. రాజా (సీపీఐ జనరల్ సెక్రటరీ)
రాయని డైరీ


మాధవ్ శింగరాజు

ఉన్నట్లుండి ఇల్లు ఖాళీ చేయవలసి వచ్చినప్పుడు గానీ మనం ఉంటున్నది ఒక ఇల్లు అన్న సంగతే ఎందుకు గుర్తుకు రాదు?! ఇంట్లో ఒక భాగంగా మనమో, మనలో ఒక భాగంగా ఇల్లో కలిసిపోయి ఉన్నందువల్లా!

"పురానా ఖిల్లా రోడ్డులో ఇప్పుడు మీరుంటున్న 'ట్రిప్ సెవన్' బంగళాను ఖాళీ చెయ్యవలసి వస్తుందేమో కదా.." అని సుబ్బరాయన్ అన్నప్పుడు.. అప్పుడు మాత్రమే నాకొక ఇల్లు ఉందన్న స్పృహలోకి వచ్చాన్నేను!

మూడు సర్వెంట్ క్వార్టర్‌లు, రెండు కారు గ్యారేజీలు, పెద్ద వాకిలి, ముందూ వెనుకా పచ్చిక, పూల మొక్కలు.. వాటి మధ్య నేను, యానీ, అపరంజిత.. ఇంటికి పార్ట్‌నర్స్‌గా కాకుండా, ఇంట్లో ఒక పార్ట్‌గా ఇన్నాళ్లూ ఉండిపోయాం.

"పార్టీ.. దేశానికి ఎంతో చేసింది కదా నాన్నా! విముక్తి పోరాటాలు నడిపింది. సామాజిక వ్యవస్థల్ని మార్చింది. ప్రాణత్యాగాలు చేసింది. భరతజాతి చరిత్రలోనే పార్టీకి ప్రత్యేక హోదా ఉన్నప్పుడు అశోకా రోడ్డులోని ఎన్నికల కమిషన్ ఆఫీస్ ఫైళ్లలో జాతీయ హోదా



లేకుండాపోతే మాత్రం ఏమైంది?" అని అపరంజిత అన్నప్పుడు కూడా.. పార్టీకి ఒక ఇల్లుందని, హోదాతో పాటుగా ఇల్లూ పోతుందని.. నాకు ఆలోచనే రాలేదు!

ప్రభుత్వం ఆ ఇంటిని కేటాయించినది సీపీఐ జనరల్ సెక్రటరీకే గానీ, డి.రాజాకు కాదు కనుక ఇప్పుడా ఇంటిని డి.రాజా అనే ఆ సీపీఐ జనరల్ సెక్రటరీ ఖాళీ చేయవలసిందే!

నవ్వొచ్చింది నాకు. మేము ఇల్లు ఖాళీ చేయబోతున్నామా, మమ్మల్ని ఇల్లు ఖాళీ చేయబోతోందా!

"రాజా సర్.. ఎందుకు మీలో మీరు నవ్వుకుంటున్నారు.." అని అడిగారు బినోయ్ విశ్వం.

"ఇల్లు గుర్తొచ్చి.." అన్నాను నవ్వుతూ.

ఇంద్రజిత్ మార్గ్‌లోని అజోయ్ భవన్‌లో సుబ్బరాయన్‌తో పాటుగా నాతో బినోయ్ విశ్వం ఉన్నారు. పార్టీ జాతీయ హోదాను కోల్పోక ముందు కూడా అజోయ్ భవన్‌లో మేము ముగ్గురమే ఉండేవాళ్లం కానీ, హోదాను కోల్పోయాక ఇప్పుడు మేము ముగ్గురం మాత్రమే మిగిలి ఉన్నట్లుగా అనిపిస్తోంది!

పార్టీకి లోక్‌సభలో ఇద్దరు, రాజ్యసభలో ఇద్దరు ఎంపీలు ఉన్నారు. ఆ ఇద్దరిలో ఒకరికి వీళ్లిద్దరూ లీడర్లు. సుబ్బరాయన్ లోక్‌సభలో లీడర్. బినోయ్ విశ్వం రాజ్యసభలో లీడర్.

"ఎక్కడైనా ఇల్లు చూడమంటారా రాజా సర్?" అన్నారు బినోయ్ విశ్వం.

"నాకా? సీపీఐ జనరల్ సెక్రటరీకా బినోయ్?!" అన్నాను పెద్దగా నవ్వుతూ.

"కమ్యూనిస్టులకు ఇల్లూ వాకిలి ఏమిటి బినోయ్?" అన్నారు సుబ్బరాయన్. ఆయనకు 75 ఏళ్లు. నాకన్నా రెండేళ్లు పెద్దవారు. విశ్వంకి 67. కుర్రవాడి కింద లెక్క. ఢిల్లీ అంతా తిరిగి ఇల్లు వెతగ్గలడు.

కానీ ఇప్పుడు వెతుక్కోవలసింది ఇంటినా, ఐడెంటిటీనా?!

97 ఏళ్ల క్రితం ఆవిర్భవించిన పార్టీ. విప్లవయోధులు ఎం.ఎన్.రాయ్, ఎవ్లిన్ ట్రెంట్, అవనీ ముఖర్జీ, ఎంపీటీ ఆచార్య నిర్మించిన పార్టీ, ఇంకో మూడేళ్లలో ఘనంగా శత వార్షికోత్సవం జరుపుకోవలసిన పార్టీ.. అద్దె ఇళ్ల వేటలో పడబోతోందా!

పార్లమెంట్ బిల్డింగ్‌లో నాలుగు విగ్రహాలకు చోటు సంపాదించిన.. ది గ్రేట్ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా.. అద్దె ఇంటి కోసం రంగు, రూపు, చూపు మార్చుకోవలసి వస్తుందా?

"మనల్ని ప్రజలు వదిలేశారా, మనమే ప్రజల్ని వదిలేశామా కామ్రేడ్?!" అని సుబ్బరాయన్‌ని అడిగాను.

సుబ్బరాయన్ మౌనంగా ఉండిపోయారు. బినోయ్ విశ్వం మౌనంగా చూస్తుండిపోయారు.

పార్లమెంటు భవనంలోని ఇంద్రజిత్, భూపేశ్, డాంగే, గోపాలన్ విగ్రహాలకు ఉమ్మడి ప్రతిరూపంగా మాత్రమే పార్టీ ఇప్పుడు ప్రజల మధ్య నిలబడి ఉందా!!

బ్రౌన్ అన్వేషణలో మరువరాని డాక్టర్

నివాళి




డా॥ నాగసూరి వేణుగోపాల్


"మీరు సిపి బ్రౌన్ ఫోటో సంపాయించాలి. మన దేశంలో ఇప్పటి వరకూ ఎక్కడా దొరకలేదు. ఫోటో సంపాయిస్తే మీకు ఒక లక్ష రూపాయలు కానుకగా ఇస్తా.'' 1965లో ఇంగ్లాండుకు ప్రయాణమవుతున్న డాక్టర్ పసుమర్తి సత్యనారాయణ మూర్తితో 'భారతి' మాసపత్రిక సంపాదకులు శివలెంక శంభుప్రసాద్ అన్న మాటలు ఇవి. శంభు ప్రసాద్ ఐదుగురి సంతానంలో మూడవ సంతానంగా అమ్మాయి పుట్టింది. ఆమె కాశీనాథుని నాగేశ్వరరావు మరణించిన రోజున (1938లో) జన్మించింది. తాతగారి గుర్తుగా ఆ అమ్మాయికి నాగేశ్వరమ్మ అని నామకరణం చేశారు. ఈమె భర్తే డా॥ శ్యామ్ పసుమర్తిగా పిలువబడిన డా॥ పి.ఎస్.ఎన్. మూర్తి. డాక్టర్ మూర్తి వృద్ధాప్య కారణాలతో తలెత్తిన స్వల్ప అనారోగ్య కారణంగా 88 ఏళ్ళ వయస్సులో హైదరాబాదులో ఏప్రిల్ 9న మరణించారు.

మూర్తి ఛలోక్తులతో గలగలా నవ్వే నిత్య ఉత్సాహి, మంచి చదువరి. అలవోకగా రాయగల ఆంగ్ల రచయిత! 'అన్‌టచబుల్ నిర్వయాస్ ఆఫ్ ఇండియా అండ్ వన్ బిలియన్ రైజింగ్' అనే సెమీ–ఫిక్షనల్ ఆంగ్ల నవల ఈయనదే. ఉత్తరాంధ్రలోని యలమంచిలి గ్రామంలో స్వాతంత్ర్య యోధుల కుటుంబంలో 1934లో జన్మించిన ఈ మెడికల్ డాక్టర్ చేసిన ఈ రచనలో స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో పాటు టాయిలెట్లు శుభ్రం చేసే ఓ యువతి కథా ఉంది.

పి.ఎస్.ఎన్. మూర్తి పేరు తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలబడిపోతుంది. వైద్యశాస్త్రానికి సంబంధించిన ఉన్నత చదువు ఎఫ్.ఆర్.సి.ఎస్. కోసం ఎడిన్‌బరో వెళ్ళిన మూర్తి... సి.పి. బ్రౌన్ అంతిమదశలో లండన్‌లో గడిపిన జీవితంపై విలువైన పరిశోధన చేశారు. 1965లో బ్రౌన్ ఫోటో అన్వేషణలో తెలిసిన వివరాలను 2019లో వెలువరించిన 'సి.పి. బ్రౌన్స్ లైఫ్ ఇన్ లండన్ ఆఫ్టర్ హి లెఫ్ట్ ఇండియా' అనే పుస్తకంలో నిక్షిప్తం చేశారు. 1934లో విశాఖ పట్టణంలో మూర్తి జన్మించారు. శంభు ప్రసాద్ కుమార్తెతో వివాహం అయిన పిమ్మట లండన్ వెళ్లి 10 సంవత్సరాల తర్వాత తండ్రి మరణం కారణంగా యలమంచిలి వచ్చేశారు.

బ్రౌన్ ఫోటోపై అన్వేషణలో భాగంగా గూటాల కృష్ణమూర్తిని కలిసిన తర్వాత... మొదట జనన, మరణ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి బ్రౌన్ జనన, మరణ తేదీల రికార్డుల





డాక్టర్ పీఎస్ఎన్ మూర్తి : బ్రౌన్‌పై ఆయన పరిశోధన

ఎంట్రీలను జిరాక్స్ తీయించారు. ఆ వివరాలతో 'లండన్ టైమ్స్' దినపత్రిక కార్యాలయానికి వెళ్లి, బ్రౌన్ గురించి వివరాలు చెప్పి సాయం చెయ్యమని అడిగారు. వారు ఫోటో లేని 'శ్రద్ధాంజలి' విశేషాల జిరాక్సు ఇచ్చారు. వారి సలహాపైనే నేషనల్ పోర్ట్రెయిట్ గ్యాలరీ, బ్రిటిష్ మ్యూజియం, ఇండియా ఆఫీసు లైబ్రరీలను గాలించారు. అక్కడా ఫోటో లభించలేదు. ప్రొఫెసర్‌గా బ్రౌన్ చివరిదశలో లండన్ యూనివర్సిటీలో పనిచేశారు కనుక యూనివర్సిటీ ఆర్కైవ్స్ వెళ్లారు. లండన్ విశ్వవిద్యాలయంలో తెలుగు ప్రొఫెసర్ ఉద్యోగానికి బ్రౌన్ అప్లికేషన్ కారణంగా అక్కడ చాలా చర్చ జరిగింది. అప్పట్లో ఐ.సి.ఎస్. అధికారులకు భారతీయ భాషలైన సంస్కృతం, హిందీ, గుజరాతీ, బెంగాలీ, తెలుగు, తమిళం, కన్నడంలో శిక్షణ ఇవ్వడానికి తెల్లదొరలు పాఠాలు చెప్పేవారు. సి.పి. బ్రౌన్ అర్హుడే అయినా విద్యార్థులు లేని కారణంగా ఉద్యోగం ఎందుకు ఇవ్వాలని చర్చ జరిగింది. చివరికి బ్రౌన్ నియామకం జరిగింది. బ్రౌన్ తరువాత ఈ ఉద్యోగానికి ఇద్దరు ఇంగ్లీషు వారు పోటీపడినా తెలుగు బిడ్డ పి.వి. కుమారస్వామి రాజాకు లభించింది. ఇలాంటి వివరాలు చాలా లభించినా బ్రౌన్ ఫోటో దొరకలేదు.

లండన్‌లోని కిల్డేర్ గార్డెన్స్‌లో బ్రౌన్ నివాసమున్న ఇంటి ఫోటోలు కూడా లభించాయి. ఇంటి దగ్గరున్న శ్మశానాలలో బ్రౌన్ వివరాలు లభించలేదు. చివరికి ప్రముఖులకు అంత్యక్రియలు జరిపే 'కెన్సాల్ గ్రీన్ సిమెట్రీ'లో అన్వేషిస్తే ఆయన సమాధి కనబడింది. గడ్డీ గాదంతో నిండిపోయిన ఆ సమాధిని ఇటీవల కాలంలో చూసిన తొలి ఏకైక వ్యక్తి డా॥ మూర్తి. తొలిసారి సమాధి 1984 డిసెంబర్ 12 చూసినప్పుడు డాక్టర్ గూటాల కృష్ణమూర్తి కూడా మూర్తితో ఉన్నారు. గ్రేవ్ డిగ్గర్‌కి కొంత పైకమిచ్చి ఆ సమాధి చుట్టూ శుభ్రం చేయించారు మూర్తి. అయితే బ్రౌన్ ఫోటో ఇంతవరకు లభించలేదు. ఇప్పుడు చలామణీలో ఉన్నది ఊహాజనిత పెయింటింగ్ మాత్రమే. 1999లో 'ఇదే సి.పి. బ్రౌన్ ఫోటో' అని ఓ వార్త సంచలనంగా వచ్చింది కానీ... తర్వాత అది ఆధారరహితమని తేలింది. అలాగే తామే మొదట సి.పి. బ్రౌన్ సమాధి కనుగొన్నట్లు కొందరు చేసిన ప్రకటన 2009లో తెలుగు దినపత్రికల్లో హడావిడి చేసింది. నిజానికి, ఆ ఘనత దక్కాల్సింది మూర్తికి. అయితే బ్రౌన్ ఫోటో లభించలేదనే అసంతృప్తి ఆయనకు ఉండేది. సంచలనాల కారణంగా అప్పుడు... మళ్ళీ మూర్తి మరణం కారణంగా ఇప్పుడు సి.పి. బ్రౌన్ గురించి మాట్లాడుకుంటున్నాం.

వ్యాసకర్త పాపులర్ సైన్సు రచయిత । 99407 32392

నవ్వుల రారాజు

సినీ ప్రపంచంలో అద్భుత నటన ద్వారా ప్రేక్షకులను తాను నవ్వకుండా నవ్వించి, తాను ఏడవకుండా ఏడిపించినవారు చార్లీ చాప్లిన్. ఏడుపులోనే హాస్య రసాన్ని మేళవించిన మహానటుడాయన. 1889 ఏప్రిల్ 16న లండన్ నగరంలో చాప్లిన్ చాలా పేద కుటుంబంలో జన్మించారు. 1908లో నాటకాలు వేసే కంపెనీలో చేరారు. ఆ కంపెనీతో పాటు 1912లో అమెరికా వచ్చి అక్కడే నాటకాలు రాయడం ప్రారంభించారు. వారానికి 1,250 డాలర్ల జీతంతో ఏడాదికి 14 సినిమాలు చేయడానికి ఒక కొత్త కంపెనీతో కాంట్రాక్ట్ కుదుర్చుకుని ఆ ప్రకారం తన జీవితాన్ని కొనసాగించారు. క్రమంగా నటనతో పాటు దర్శకత్వ బాధ్యతలూ తీసుకున్నారు. ఫిట్ కాని పాత కోటు, పెద్ద సైజు బూట్లు, బౌలర్స్ హాట్, చేతి కర్ర, విచిత్రమైన నడక, ఆహార్యం కలిగిన... మనందరం ఇప్పుడు చూస్తున్న పాత్ర మొదటగా 'ద ట్రాంప్' సినిమాలో ప్రత్యక్షమయ్యింది.



1919లో ఇతరులతో కలిసి సొంతంగా 'యునైటెడ్ ఆర్టిస్ట్స్ కంపెనీ' నెలకొల్పి సినిమాలు తీయడం మొదలుపెట్టారు. కథలు రాయడం, నటించడంతోపాటు నిర్మాణ, దర్శకత్వ బాధ్యతలు కూడా ఆయనే చేపట్టారు. అప్పటివరకు లఘు చిత్రాలు తీసిన చాప్లిన్ 1921లో 'ద కిడ్' అనే పూర్తి నిడివి గల చిత్రాన్ని తీశారు. 'ఎ ఉమన్ ఆఫ్ పారిస్', 'ద గోల్డ్ రష్', 'ద సర్కస్', 'సిటీ లైట్స్' 'మోడరన్ టైమ్స్' వంటి మూకీ చిత్రాలు ఎన్నో తీశారు. ఇవన్నీ చరిత్రలో అరుదైన చిత్రాలుగా నిలిచిపోయాయి. 1940 నాటికి చాప్లిన్ కేవలం ఒక కమెడియన్‌గానే కాకుండా స్పష్టమైన రాజకీయ అభిప్రాయాలు గల వ్యక్తిగా ఎదిగారు. ఫలితంగా 'ద గ్రేట్ డిక్టేటర్' వచ్చింది. దీంతో చాప్లిన్‌ను కమ్యూనిస్టులతో సంబంధాలు గల వ్యక్తిగా గుర్తించిన అమెరికా... ఆయన్ను దేశం నుంచి వెలివేసింది. ఇటువంటి అవమానాలు ఎన్నో అమెరికాలో ఎదుర్కొన్నారు. అయితే చివరకు తాను చేసిన తప్పును గ్రహించిన అమెరికా చాప్లిన్‌ను సాదరంగా తిరిగి ఆహ్వానించి గౌరవించింది. నేడు ఆయన 134వ జయంతి సందర్భంగా విశాఖ పబ్లిక్ లైబ్రరీ, ద్వారకానగర్‌లో ఆయన సినిమా 'ద గ్రేట్ డిక్టేటర్'ను ప్రదర్శిస్తున్నాం.

– నరవ ప్రకాశ రావు, గౌరవ కార్యదర్శి, వైజాగ్ ఫిల్మ్ సొసైటీ

(నేడు చార్లీ చాప్లిన్ జయంతి)

క్లుప్తంగా...



రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (సాట్స్) చైర్మన్ ఆంజనేయగౌడ్ తన జన్మదినం సందర్భంగా శనివారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంజనేయగౌడ్‌కు కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్సే నిజమైన దళితబంధు: మల్లు రవి



సాక్షి, హైదరాబాద్: దేశానికి రాజ్యాంగాన్ని డాక్టర్.బి.ఆర్.అంబేడ్కర్ చేత రాయించి, అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి, ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక లాంటి పథకాలను అమలు చేసిన కాంగ్రెస్ పార్టీనే నిజమైన దళిత బంధు అని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి తాము వ్యతిరేకం కాదని, విగ్రహం ఏర్పాటు చేసినంత మాత్రాన సీఎం కేసీఆర్ మంచోడనే దానితో తాను అంగీకరించబోనన్నారు. శనివారం గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ... తాము కూడా అంబేడ్కర్ వారసులమేనని, కేసీఆర్‌ను పొగడటం దళితులను అవమానించడమేనని, దీనిపై అంబేడ్కర్ మనుమడు ప్రకాశ్ అంబేడ్కర్ సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని తిరగరాస్తానని చెప్పిన సీఎం కేసీఆర్, ప్రైవేటు యూనివర్సిటీలు పెట్టి దళితులకు చదివే అవకాశం లేకుండా చేసిన సీఎం.. ఎలా మంచోడు అవుతారని ప్రశ్నించారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి: కూనంనేని



సాక్షి, హైదరాబాద్: ఆర్టీసీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. ఆర్టీసీ కార్మికులకు 2017, 2021 రెండో వేతన సవరణ నేటికీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండో వేతన సవరణ జరిపి వారిని ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించాలని పేర్కొన్నారు. ఆర్టీసీలో గుర్తింపు సంఘం, క్రెడి ట్ కో ఆపరేటివ్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్ల ఉనికి లేకపోవడం వలన యాజమాన్యం యూనియన్లను సంప్రదించకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ కార్మికులను వేధిస్తున్నారని ఆరోపించారు. ఆర్టీసీ యాజమాన్యం సీసీఎస్ నిధులను కార్పొరేషన్ అవసరాలకు వాడుకుంటూ సొసైటీకి జమ చేయకపోవడంపై స్పందిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం నిధులను సమకూర్చేలా చూడాలని కోరారు.

గజ్వేల్ అభివృద్ధి బాగుంది



కోమటిబండలోని మిషన్ భగీరథ హెడ్‌వర్క్స్ పైలాన్ వద్ద మీడియా ప్రతినిధుల బృందం

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ ప్రాంతంలో అభివృద్ధి బాగుందని జాతీయ, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు ప్రశంసించారు. గజ్వేల్ మండలం కోమటిబండగుట్టపై నిర్మించిన మిషన్ భగీరథ హెడ్‌వర్క్స్, ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ కూరగాయల మార్కెట్‌ను తమిళనాడుకు చెందిన అంతర్జాతీయ న్యూస్ ఏజెన్సీ రైటర్స్ దైనిక్ భాస్కర్, దైనిక్ జాగరన్, మహారాష్ట్రకు చెందిన అమురుజల, హరిభూమి, నార్త్ ఈస్ట్ నుంచి జితేందర్‌సింగ్, ఢిల్లీ నుంచి పాల్, సంజయ్‌శర్మ, అరవింద్‌శర్మ శనివారం సందర్శించారు. మిషన్ భగీరథ హెడ్‌వర్క్స్ పనితీరును ఆ శాఖ అధికారులు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సదుపాయాలపై ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ వారికి వివరించారు. అనంతరం మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ గజ్వేల్‌లో పరిశుభ్రమైన వాతావరణంలో కూరగాయలు, పండ్లు, పువ్వులు, మాంసం లభించేలా ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను నిర్మించడం అభినందనీయమన్నారు.

బాలుడిపై కుక్క దాడి.. తలకు 14కుట్లు



గాయపడిన బాలుడు

సంగెం: బాలుడిపై కుక్కదాడి చేయడంతో తలకు 14 కుట్లు పడ్డాయి. ఈ ఘటన వరంగల్ జిల్లా సంగెం మండలంలో శనివారం చోటు చేసుకుంది. చింతలపల్లి గ్రామానికి చెందిన వేల్పుల శైలజ, సంపత్ దంపతుల ఐదేళ్ల కుమారుడు రాజ్‌కుమార్ శనివారం మధ్యాహ్నం ఇంటి ముందు ఆడుకుంటుండగా కుక్క దాడి చేసి తలపై కరిచింది. వెంటనే తల్లిదండ్రులు బాలుడిని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

వందే పాలమూరు.. కర్నూలు!



వేగం తగ్గినా సరే.. నడిపేద్దాం

- వందేభారత్ విషయంలో మారిన అధికారుల వైఖరి
- ట్రాక్ సామర్థ్యం పెరగని మార్గాల్లో కూడా నడిపేందుకు రెడీ
- వచ్చే నెలలో హైదరాబాద్–బెంగళూరు మధ్య వందేభారత్ ప్రారంభం
- వేగానికి తగ్గ రూట్ కానప్పటికీ.. పాలమూరు, కర్నూలు మార్గంలో నడిపే యోచన

వందేభారత్ ఎక్స్‌ప్రెస్.. ఆ రైలు అంటేనే వేగం అన్న మాటగా మారింది. గంటకు 160 కి.మీ.వేగంతో ఆ రైళ్లు సులువుగా పరుగు పెట్టగలవు.. ఆ మేరకు గంటకు 130 కి.మీ. వేగానికి తట్టుకునేలా ట్రాక్ సామర్థ్యాన్ని రైల్వే పెంచుతూ వస్తున్న విషయం తెలిసిందే. ఆ సామర్థ్యానికి సరిపోని ట్రాక్‌పై గరిష్టంగా 110 కి.మీ. వేగానికి పరిమితమవుతూ ఆ రైళ్లు దూసుకెళ్తున్నాయి. కానీ ఇప్పుడు ఆ రైళ్ల విషయంలో రైల్వే శాఖ తీరు మారినట్టు కనిపిస్తోంది. ఇప్పుడు ట్రాక్ సామర్థ్యం మెరుగుపడని ట్రాక్ మీదుగా కూడా వందేభారత్ రైళ్లను నడపాలని రైల్వే నిర్ణయించింది. వీలైనంత వేగంగా ప్రధాన నగరాలను అనుసంధానిస్తూ వందేభారత్ రైళ్లను ప్రవేశపెట్టే యోచనలో ఉన్న రైల్వే శాఖ, ప్రస్తుతానికి వేగానికి సరిపడా ట్రాక్ సామర్థ్యం పెరిగిందా లేదా అన్న విషయాన్ని పక్కనపెట్టేసింది.

-సాక్షి, హైదరాబాద్

అదే కోవలో హైదరాబాద్–బెంగళూరు..

ఇటీవలే సికింద్రాబాద్– విశాఖపట్నం, సికింద్రాబాద్–తిరుపతి వందేభారత్ రైళ్లను సమకూర్చుకున్న దక్షిణ మధ్య రైల్వేకు వచ్చే నెలలో ముచ్చటగా మూడో వందేభారత్ రైలు కూడా అందనుంది. హైదరాబాద్– బెంగుళూరు మధ్య కొత్త వందేభారత్ రైలు ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చే నెలల్లోనే ఇది పట్టాలెక్కుతుందని భావిస్తున్నారు. విశాఖ వందేభారత్ రైలు ప్రారంభమైన కొద్ది రోజులకే మరో మూడు రైళ్లను కేటాయిస్తూ రైల్వే బోర్డు నిర్ణయం తీసుకుంది. అందులో తిరుపతి రైలు ఇప్పటికే మొదలు కాగా, తదుపరి బెంగళూరు రైలు, ఆ తర్వాత హైదరాబాద్–పుణే రైలు ప్రారంభం కానున్నాయి.

మహబూబ్‌నగర్ మీదుగానే ఆసక్తి..

నగరం నుంచి బెంగుళూరుకు ప్రధాన మార్గంగా ఉన్న మహబూబ్‌నగర్–కర్నూలు ట్రాక్ మీదుగానే కొత్త వందేభారత్‌ను నడిపేందుకు అధికారులు ఆసక్తి చూపుతున్నారు. కాచిగూడ–మహబూబ్‌నగర్–కర్నూలు–డోన్– మీదుగా బెంగళూరు చేరుకుంటుంది. మరో మార్గం వాడి–రాయచూర్ మీదుగా ఉంది. నిజానికి, ఈ రెండో మార్గంలో ఎక్కువ నిడివి 130 కి.మీ. వేగానికి తగ్గట్టుగా మార్చారు. ఇందులో ఎక్కువ దూరం డబుల్ లైన్ కూడా అందుబాటులో ఉంది. దీనితో పోలిస్తే మహబూబ్‌నగర్ మార్గంలో ట్రాక్‌ను పటిష్ట పరచలేదు. మహబూబ్‌నగర్–డోన్ మధ్య ఇంకా సింగిల్ లైనే ఉంది. అయినా కూడా.. రాయచూర్ మార్గంతో పోలిస్తే బెంగళూరుకు 80 కి.మీ. దూరం తక్కువగా ఉండటం, మహబూబ్‌నగర్, కర్నూలు లాంటి డిమాండ్ ఉన్న ప్రాంతాలు ఉండటంతో పాలమూరు, కర్నూలు మార్గాన్నే ఎంపిక చేస్తే బాగుంటుందని అధికారులు భావిస్తున్నారు. రైల్వే బోర్డు నుంచి అభ్యంతరాలు వ్యక్తమైతే తప్ప ఇదే ఖరారు అయ్యే అవకాశమే కనిపిస్తోంది. ఈ మార్గం ఖరారైతే... ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే పరిధిలో పరుగుపెడుతున్న రెండు వందేభారత్ రైళ్ల కంటే ఈ వందేభారత్ రైలు తక్కువ వేగంతో నడవనుంది. దీని గరిష్ట వేగం సగటున 70 కి.మీ. కంటే తక్కువే ఉంటుందంటున్నారు.

మీ స్కీంల స్కాంలు దేశంలోనూ అమలు చేస్తారా?

- బీఆర్‌ఎస్‌పై భట్టి విక్రమార్క ధ్వజం
- అంబేడ్కర్ విగ్రహం సాక్షిగా కేసీఆర్‌వన్నీ అబద్ధాలే
- రాష్ట్రాన్ని రూ.5 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టేశారని ధ్వజం
- ధరణి, సింగరేణి అక్రమాలపై విచారణకు డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న సీఎల్పీ నేత భట్టి

మంచిర్యాలటౌన్: తెలంగాణ రాష్ట్రంలో మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టు స్కీంల పేరిట చేసిన స్కాంలను బీఆర్‌ఎస్ పార్టీతో దేశం మొత్తం అమలు చేస్తారా అని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేంసాగర్‌రావుతో కలిసి శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలోని సహజ వనరులను కేసీఆర్ ప్రభుత్వం ధ్వంసం చేసిందని, పోడు హక్కులను కాలరాసిందని ధ్వజమెత్తారు. 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ సాక్షిగా కేసీఆర్ అన్నీ అబద్ధాలే మాట్లాడారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను సక్రమంగా వినియోగించి ఉంటే దళితబంధుకు ప్రత్యేకంగా నిధులు అవసరం లేదన్నారు. ఆ నిధులతోనే అన్ని ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయినేజీలతోపాటు అభివృద్ధి పనులకు అవకాశం ఉండేదని తెలిపారు. మిగులు బడ్జెట్ ఉన్న సమయంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కేసీఆర్ ప్రస్తుతం రాష్ట్రాన్ని రూ.5 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టేశారని భట్టి ఆరోపించారు. తొమ్మిదిన్నరేళ్ల కాలంలో మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలను మాత్రమే కట్టారని, దీని నుంచి ఒక్క ఎకరాకు కూడా నీరు పారడం లేదన్నారు. ప్రతి నెలా 1న జీతాలు రావడం లేదని, కార్మికుల వేతనాలను ఏడాదికి ఒకసారి సవరించాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదని నిందించారు. ధరణితో భూమిపై హక్కు ఉన్న వారు హక్కులను కోల్పోవాల్సి వచ్చిందని, భూముల అమ్మకాలు, సింగరేణి అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని భట్టి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాళేశ్వరం ప్రాజెక్టుపై సమగ్ర విచారణకు ఆదేశిస్తామని అన్నారు.

ఖర్గే హామీనివ్వడం అదృష్టం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమస్యల పరిష్కారానికి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సభా వేదికగా హామీనివ్వడం అదృష్టంగా భావిస్తున్నామని భట్టి వ్యాఖ్యానించారు. బోథ్ నియోజకవర్గం పిప్రి నుంచి తాను పాదయాత్ర ప్రారంభించినప్పుడు ఒకట్రెండు రోజుల్లోనే ఆపేస్తారని అనుకున్నారని, కానీ ఇక్కడి ప్రజలు తనను అరచేతిలో పెట్టుకుని ముందుకు నడిపించారని చెప్పారు. 31 రోజులు సుదీర్ఘ పాదయాత్ర ఉమ్మడి జిల్లాలో సక్రమంగా సాగేందుకు ఈ ప్రాంత ఆదివాసీల ప్రేమతో గిరిజనేతరులు, పార్టీ కార్యకర్తల సహకారమే కారణమన్నారు. పాదయాత్రను శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి ఖమ్మం వరకు కొనసాగిస్తామని చెప్పారు. మీడియా సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు.

24న ఔరంగాబాద్‌లో బీఆర్‌ఎస్ సభ

▶ మొదటి పేజీ తరువాయి

మాజీ ఎమ్మెల్యేలు శంకరన్న డోంగె, సంగీత ఠోంబర్ తోపాటు వివిధ పార్టీల తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసిన నేతలు ఇప్పటికే బీఆర్‌ఎస్‌లో చేరారు.

గ్రామ స్థాయిలో బలోపేతానికి ప్రాధాన్యత

క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం లక్ష్యంగా తెలంగాణకు సరిహద్దుగా ఉన్న మహారాష్ట్ర జిల్లాలతోపాటు తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాలపై బీఆర్‌ఎస్ దృష్టి కేంద్రీకరిస్తోంది. ప్రధానంగా లాతూర్, నాందేడ్, యావత్మాల్, చంద్రాపూర్, షోలాపూర్, ఔరంగాబాద్, ఉస్మానాబాద్, బీడ్, నాసిక్ జిల్లాలపై ఫోకస్ చేసింది. పార్టీలోకి చేరికలు కూడా ఈ ప్రాంతాల నుంచే ఎక్కువగా ఉంటున్నాయి. ఈ క్రమంలోనే నాందేడ్‌లో ఫిబ్రవరి 5న బీఆర్‌ఎస్ తొలిసభను నిర్వహించగా.. మార్చి 6న కాంధార్–లోహాలో రెండో సభ జరిగింది. తాజాగా ఔరంగాబాద్‌లో మూడో సభ నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి ఒకట్రెండు రోజుల్లో ఏర్పాట్లు ప్రారంభమవుతాయని బీఆర్‌ఎస్ వర్గాలు వెల్లడించాయి.

తర్వాత షోలాపూర్‌లో..

ఔరంగాబాద్ తర్వాత మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతం లేదా పూర్వపు హైదరాబాద్ స్టేట్‌లో భాగమైన షోలాపూర్‌ను ఎంచుకోవాలని కేసీఆర్ భావిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న చేరికలను కొనసాగిస్తూనే క్షేత్రస్థాయిలో కమిటీల ఏర్పాటు ద్వారా.. పార్టీని బలోపేతం చేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి హిమాన్షు తివారీ తోపాటు, బీఆర్‌ఎస్ రైతు విభాగం మహారాష్ట్ర శాఖ అధ్యక్షుడు మాణిక్ కదమ్ తదితరులు చేరికలు, పార్టీ కార్యకలాపాల్లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. మరోవైపు జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, మాజీ ఎంపీ వేణుగోపాలాచారి, పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ మహారాష్ట్ర నేతల చేరికలను సమన్వయం చేస్తున్నారు.

అంకాస్ మైదానంలో బహిరంగ సభ

ఔరంగాబాద్ సభకు సంబంధించి మహారాష్ట్రలోని కన్నడ్ నియోజకవర్గ కేంద్రంలో శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. బోధన్ ఎమ్మెల్యే షకీల్ అహ్మద్, ఐడీసీ చైర్మన్ వేణుగోపాలాచారి, మహారాష్ట్ర బీఆర్‌ఎస్ కిసాన్ సమితి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే శంకరన్న డోంగే, హర్షవర్ధన్ జాదవ్, సీనియర్ నాయకులు అభయ్ కైలాస్‌రావు పాటిల్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సభకు జన సమీకరణ, ఏర్పాట్లు, ఇతర అంశాలపై చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న రైతు ఎజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లడం లక్ష్యంగా ఔరంగాబాద్ సభ జరుగుతున్నట్లు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ప్రకటించారు.



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

అప్పుడు అమ్మక.. ఇప్పుడు అమ్ముకోలేక

▶ మొదటి పేజీ తరువాయి

14 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల పత్తిలో 20 శాతం మేర నల్లబడి, చెడిపోయినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.

తెలుపు నుంచి నలుపులోకి..

పత్తిని నిల్వ చేసేందుకు కొందరు గోడౌన్లు అద్దెకు తీసుకుంటే మరికొందరు సొంత ఇళ్లలో దాచారు. కొందరు ఆరుబయటే కల్లాల్లో టార్పాలిన్ కవర్ల కింద కప్పిపెట్టారు. అయితే అమ్మకుండా ఎక్కువరోజులు కావడంతో పత్తి నుంచి వివిధ రకాల పురుగులు బయటకొస్తున్నాయి. ఎలుకల బెడదా పెరిగింది. ముఖ్యంగా ఇళ్లలో దాచినవారికి ఇబ్బందులెదురవుతున్నాయి. ఇల్లంతా ఒక రకమైన దుర్వాసన కూడా వ్యాపిస్తోందని రైతులు చెబుతున్నారు. మరోవైపు ఆరుబయట వర్షాలు, ఎండల తాకిడితో పత్తి రంగు నల్లగా మారుతోంది. పత్తికి సరైన ఉష్ణోగ్రత ఉండాలి. అప్పుడే తెలుపు రంగు దెబ్బతినకుండా ఉంటుంది. అలాంటి పత్తికే మార్కెట్‌లో మంచి ధర పలుకుతుంది. కానీ దిగుబడి వచ్చిన తర్వాత మూడు నెలలుగా నిల్వ చేయడంతో సరైన ఉష్ణోగ్రత లేక నల్లగా మారిపోతోంది. పత్తి గింజల నుంచి బంక లాంటిది బయటకొస్తోంది. ఈ పరిస్థితుల్లో కొందరు పొరుగు రాష్ట్రాల్లో అమ్ముకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ అక్కడికి రవాణా, దళారులకు కమీషన్, ఇతరత్రా ఖర్చులు కలిపితే క్వింటాల్‌కు రూ.5 వేల నుంచి రూ.6 వేల వరకు వ్యయమయ్యే పరిస్థితి ఉంది. అయినా రాష్ట్ర సరిహద్దులో ఉన్న రైతులు అక్కడే అమ్మేందుకు ఇష్టపడుతున్నారు. మరికొందరు మాత్రం ప్రస్తుతం ఉన్న ధరకే అమ్ముకుంటున్నారు.



తన పత్తిని చూపిస్తున్న రైతు

పెరుగుతున్న వడ్డీ భారం

ఒక్కో రైతు ఎకరానికి రూ.25 వేల వరకు పత్తి సాగు కోసం ఖర్చు చేశాడు. కొందరు అప్పులు చేసి మరీ పంట వేశారు. సకాలంలో అమ్ముకుంటే అప్పు తీరిపోయేది. మిత్తి డబ్బులు కూడా మిగిలేవి. కానీ ప్రస్తుతం వడ్డీ భారం రోజురోజుకూ పెరిగిపోతోంది. కొందరు వడ్డీ వ్యాపారులు అప్పు తీర్చాలంటూ తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నారు. దీంతో కొందరు కొత్త అప్పులు చేసి పాత అప్పులు తీరుస్తున్నట్టు తెలుస్తోంది. కొందరు ఇంట్లో ఉన్న బంగారం అమ్మి లేదా తాకట్టు పెట్టి అప్పులు తీరుస్తున్నట్లు సమాచారం.

జీజీహెచ్ ఘటనపై హరీశ్ సీరియస్

- విచారణకు మంత్రి ఆదేశం



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగిని స్ట్రెచర్‌లో వార్డుకు తరలించేందుకు సిబ్బంది ఎవరూ లేక పోవడంతో బంధువులే కాళ్లు పట్టుకుని ఈడ్చుకు వెళ్లిన ఘటనపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. ఘటనకు సంబంధించిన పూర్తి నివేదిక ఇవ్వాలని డీఎంఈ రమేశ్‌రెడ్డిని ఆదేశించారు. ఆస్పత్రి నిర్వహణకు రూ.లక్షల్లో వెచ్చిస్తున్నప్పటికీ రోగులకు స్ట్రెచర్లు, వీల్‌చైర్లు అందుబాటులో ఉంచకపోవడంపై మంత్రి సీరియస్ అయినట్లు తెలిసింది. జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సైతం ఆస్పత్రి సిబ్బందిపై తీవ్రంగా సీరియస్ అయ్యారు. స్ట్రెచర్ లేకుండా రోగిని బంధువులే కాళ్లు పట్టుకుని లిఫ్ట్ వరకు ఈడ్చుకెళ్లిన వీడియో ఫుటేజీని పరిశీలించారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్‌ను ఆదేశించారు. కాగా, ఈ ఘటనపై డాక్టర్ ప్రతిమారాజ్ మీడియాతో మాట్లాడుతూ ఆస్పత్రిలో స్ట్రెచర్లు, వీల్‌చైర్ల కొరత లేదన్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తి 10 సెకండ్ల పాటు వీడియో తీసి 15 రోజుల తర్వాత వైరల్ చేయటం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటో తనకు తెలియదన్నారు. ఈనెల 1న ఆస్పత్రికి వచ్చిన రోగి బోధన్ మండలం అచన్‌పల్లి గ్రామానికి చెందిన హన్మాండ్లుగా భావిస్తున్నట్లు తెలిపారు. అయితే.. సూపరింటెండెంట్ తన తప్పును సరిదిద్దుకోకుండా కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విపక్షాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు దేగాం యాదాగౌడ్ ఆధ్వర్యంలో సూపరింటెండెంట్ చాంబర్ ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు.



ఆస్పత్రిలో స్ట్రెచర్‌పై వాటర్ బాటిళ్లు, వాటర్ క్యాన్లను తీసుకెళుతున్న సిబ్బంది



తుప్పు పట్టిన వీల్‌చైర్‌లో రోగిని వార్డుకు తరలిస్తున్న బంధువు

మారని తీరు..

కాగా, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిపై ఎన్ని ఆరోపణలు వచ్చినా సిబ్బంది తీరు మారడం లేదు. స్ట్రెచర్, వీల్ చైర్లపై రోగులను తరలించాల్సి ఉండగా వాటర్ బాటిళ్లు, వాటర్ క్యాన్‌లు, బెడ్ షీట్‌లు తరలిస్తున్న దృశ్యం శనివారం ఆస్పత్రికి వెళ్లిన 'సాక్షి'కి కనిపించింది. రోగులను వార్డులోని డాక్టర్ల వద్దకు తుప్పు పట్టిన వీల్ చైర్లపై బంధువులే తోసుకుంటూ వెళ్తున్న దృశ్యం కంటపడింది.

కర్ణాటక ఎన్నికల పరిశీలకులుగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు

- మల్లు రవి, సంపత్, బెల్లయ్య, సీతక్క, కొత్వాల్‌లకు బాధ్యతలిచ్చిన అధిష్టానం

సాక్షి, హైదరాబాద్: త్వరలో జరిగే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల పరిశీలకులుగా ఐదుగురు తెలంగాణ నేతలను ఆ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. మాజీ ఎంపీ మల్లు రవి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, ఎమ్మెల్యే సీతక్క, టీపీసీసీ నేతలు బెల్లయ్యనాయక్, ఒబేదుల్లా కొత్వాల్‌ను కర్ణాటక అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలకులుగా నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీచేసింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 66 మంది కాంగ్రెస్ పార్టీ నేతలను బెంగళూరు సిటీతోపాటు రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలకు పరిశీలకులుగా నియమించగా, అందులో ఐదుగురు తెలంగాణ నాయకులకు అవకాశం దక్కింది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గతంలో పార్లమెంటు నియోజకవర్గాల వారీ పరిశీలకులుగా తెలంగాణ ముఖ్యనేతలు జెట్టి కుసుమకుమార్, పొన్నం ప్రభాకర్, హర్కర వేణుగోపాల్‌ను అధిష్టానం నియమించింది. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులుగా మరో ఐదుగురిని నియమించడం గమనార్హం.

లక్ష మందికి కూడా దళితబంధు ఇవ్వలేదు

- దేశంలో ఏటా 25 లక్షల మందికి ఇస్తాడట
- ట్విట్టర్ వేదికగా షర్మిల సెటైర్లు
- నిజామాబాద్ ఆస్పత్రి ఘటనపై ఆగ్రహం



సాక్షి, హైదరాబాద్: 'అమ్మకు అన్నం పెట్టలేనోడు పిన్నమ్మకి బంగారు గాజులు చేయిస్తాడన్నట్టు' కేసీఆర్ తీరు ఉందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పట్టుమని లక్ష మందికి కూడా దళిత బంధు ఇవ్వలేదు కానీ దేశంలో ఏటా 25 లక్షల మందికి ఇస్తాడట అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చెప్పిన దళిత అభ్యున్నతి పైన పటారం, లోన లొటారంలా ఉందని శనివారం ఆమె ట్వీట్ చేశారు. దళితుల అభివృద్ధికి 1.13 లక్షల కోట్లు ఖర్చు చేస్తే ఆ నిధులన్నీ ఎక్కడ పోయాయని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్ష కోట్లు స్వాహా చేసినట్టు.. దళితుల పేరు చెప్పి మరో లక్ష కోట్లు గుటకాయ స్వాహా అనిపించినట్టున్నారని మండిపడ్డారు. లక్ష కోట్లు ఖర్చు చేస్తే దళితులకు మూడెకరాల భూమి ఎందుకు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో 19 లక్షల దళిత కుటుంబాలుండగా కేవలం 32 వేల కుటుంబాలకే దళితబంధు ఇచ్చి ఎందుకు చేతులు దులుపుకొన్నారని ప్రశ్నించారు. ప్రజలు కేసీఆర్ మాటలు నమ్మే రోజులు పోయాయని స్పష్టం చేశారు.

ఇదేనా ఆరోగ్య తెలంగాణ..?: నిజామాబాద్ ఆస్పత్రి ఘటనపైనా షర్మిల తీవ్రంగా స్పందించారు. వైద్య, ఆరోగ్య శాఖకు ఏటా రూ.11 వేల కోట్ల బడ్జెట్ అంటూనే రోగికి కనీసం వీల్ చైర్ కూడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ఆస్పత్రిలో రోగిని నేలపై లాక్కొని పోవడమే కార్పొరేట్ వైద్యమా, ఆరోగ్య తెలంగాణ అంటే ఇదేనా అని ప్రశ్నించారు.

కేసీఆర్ ప్రభుత్వానికి పోయేకాలం: ఈటల



హుజూరాబాద్: హుజూరాబాద్ ప్రజలు సీఎం కేసీఆర్ అహంకారానికి గోరీ కట్టిన తర్వాత ఇక్కడి ప్రజల మీద కక్ష తీర్చుకొనే ఉద్దేశంతో అనేక రకాల చిల్లరచర్యలకు పాల్పడుతున్నారని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ విమర్శించారు. ఇక్కడున్న మానేరు నదిని చెరబట్టి ఇసుకను దోసుకుపోతున్నారని, ఆ నదిని ఎండబెట్టి రైతుల మీద కక్ష తీర్చుకున్నారని, ఇక కేసీఆర్ ప్రభుత్వానికి పోయేకాలం దాపురించిందని అన్నారు. ఇక్కడ వేసుకున్న రోడ్లమీద 50 టన్నుల ఇసుక టిప్పర్లు తిప్పి రోడ్లను నాశనం చేశారని దుయ్యబట్టారు. హుజూరాబాద్ సబ్ జైలులో ఉన్న చెల్పూర్ సర్పంచ్ మహేందర్ గౌడ్‌ను ములాఖత్ ద్వారా శనివారం ఈటల కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ సైకోలాగా, శాడిస్టులాగా ప్రజల మీద దౌర్జన్యం చేస్తూ, హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష నేతల మీద, కార్యకర్తల మీద అక్రమ కేసులు పెడుతున్నారని, వీటిని ఆపకుంటే ప్రతిఘటన తప్పదని, మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో మరో కొత్త పార్టీ ఏర్పాటు కాబోతుందనే విషయం తనకు తెలియదన్నారు. బీఆర్‌ఎస్ మాజీనేతలు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు తనకు మంచిమిత్రులని, అన్నిపార్టీల నేతలతోనూ తనకు సత్సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. తనకు బీఆర్‌ఎస్ వారితో కూడా మంచి సంబంధాలు ఉన్నాయని, కేసీఆర్‌తో ఉన్నవారెవరూ సంతోషంగా లేరని చెప్పారు. అందరి ఎజెండా కేసీఆర్‌ను ఓడించడమేనని, ఆయన అక్రమాలను, దోపిడీని బొంద పెట్టడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

వ్యవసాయానికి 'ఉపాధి హామీ' అనుసంధానించండి

- ఉపాధి పనిదినాలను పెంచండి
- కేంద్రానికి పోస్టు కార్డు రాసిన మంత్రి హరీశ్‌రావు

సాక్షి, హైదరాబాద్: వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానించడంతోపాటు రాష్ట్రానికి ఉపాధి హామీ పనిదినాలను పెంచాలని కేంద్రానికి ఆర్థిక, వైద్య శాఖ మంత్రి హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభించిన ఉపాధి హామీపై పోస్టు కార్డుల ఉద్యమంలో భాగంగా శనివారం కేంద్రానికి మంత్రి హరీశ్‌రావు పోస్టు కార్డు రాశారు. ఈ నెల 8న నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం మహ్మదాపురం నుంచి పీఆర్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా ఈ పోస్టు కార్డుల ఉద్యమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని కేంద్రం చూస్తోందని, గత ఏడాది రూ.30 వేల కోట్ల బడ్జెట్ కోత విధించడంతో ఉపాధి కూలీలకు పనిదినాలు తగ్గాయని ఆరోపించారు. వ్యవసాయ కూలీకి రోజుకు రూ.257 ఇవ్వాలని చట్టం ఉన్నప్పటికీ ఒక్కో కూలీకి వంద రూపాయలకు మించడం లేదని పేర్కొన్నారు. 'కనీస వేతన చట్టం ప్రకారం 8 గంటలు పనిచేసిన కూలీకి రూ.480 ఇవ్వాలని ఉన్నప్పటికీ, ఉపాధి హామీ కూలీలకు మాత్రం కనీస కూలి గిట్టడం లేదు. ఆన్‌లైన్ పద్ధతి వల్ల గ్రామీణ అటవీ ప్రాంతాల్లోని ప్రజలకు సెల్‌ఫోన్ సిగ్నల్స్ లేకపోవడం వల్ల ఉదయం 10 గంటలకు, సాయంత్రం 4 గంటలకు కంప్యూటర్‌లో అప్లోడ్ చేయాలనే నిబంధనలు పాటించలేకపోతున్నారు. దీంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు' అని తెలిపారు. 'సీఎం కేసీఆర్ వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానించాలని అసెంబ్లీలో తీర్మానం చేశారు. సన్న చిన్న కారు రైతులు ఎక్కువగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో కూలీలుగా వారే ఉంటున్నారు. ప్రతి ఎకరాకు నిర్ణీత టోకెన్లు, కనీసం 100 పనిదినాలు కల్పించాలి' అని హరీశ్‌రావు నివేదించారు.

కమ్యూనిస్టు పార్టీలు ఏకం కావాలి

సాక్షి, హైదరాబాద్: దేశంలో నెలకొన్న రాజకీయ, సామాజిక, ఆర్థిక రాజకీయ పరిస్థితుల్లో లెఫ్ట్ పార్టీలు ఏకం కావాలని, దీని కోసం కమ్యూనిస్టులంతా కో–ఆర్డినేషన్ కమిటీగా ఏర్పడాలని ఎంసీపీఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ పిలుపునిచ్చారు. రెండ్రోజులుగా పంజాబ్ చండీగఢ్, కిసాన్ భవన్‌లో జరిగిన ఎంసీపీఐ(యు) జాతీయ కమిటీ సమావేశాలు శనివారంతో ముగిశాయి. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కామ్రేడ్ కిరణ్ జిత్ సింగ్ షెఖాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా ఓంకార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేస్తూ వర్గ, సామాజిక పోరాటాలు చేయాలన్నారు.

క్లుప్తంగా...

'పుల్వామా'పై అనుమానాలెన్నో

సత్యపాల్ వ్యాఖ్యలే నిదర్శనం: కాంగ్రెస్

న్యూఢిల్లీ: 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లను పొట్టన పెట్టుకున్న 2019 పుల్వామా ఉగ్ర దాడిపై అనుమానాలు నానాటికీ బలపడుతున్నాయని కాంగ్రెస్ పేర్కొంది. ఉగ్రదాడి ముప్పుందని తెలిసి కూడా జవాన్లను విమానంలో కాకుండా రోడ్డు మార్గాన ఎందుకు పంపాల్సి వచ్చిందో మోదీ సర్కారు చెప్పి తీరాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ డిమాండ్ చేశారు. ''పుల్వామా దాడిపై నాటి జమ్మూ కశ్మీర్ గవర్నర్ సత్యపాల్ మాలిక్ బయట పెట్టిన విషయాలు షాకింగ్‌గా ఉన్నాయి. జైషే ముప్పును, ఏకంగా 11 నిఘా హెచ్చరికలను ఎందుకు విస్మరించారు? ఉగ్రవాదులకు 300 కిలోల ఆర్డీఎక్స్ ఎలా వచ్చింది? ఉగ్ర దాడిపై విచారణ ఎంతదాకా వచ్చింది? బాధ్యులను గుర్తించారా?'' అని ప్రశ్నించారు.

అమృత్ సహాయకుడి అరెస్ట్

చండీగఢ్: ఖలిస్తానీ అనుకూల బోధకుడు అమృత్‌పాల్ సింగ్ ముఖ్య సహాయకుడు మరొకరు పోలీసులకు చిక్కాడు. లూధియానాకు చెందిన జోగిసింగ్ ఉత్తరప్రదేశ్‌లోని పిలిభిత్‌లో డేరా నిర్వహిస్తున్నాడు. మార్చి 18 నుంచి పరారీలో ఉన్న అమృత్‌పాల్‌కు పిలిభిత్‌లో ఆశ్రయం ఇవ్వడంతోపాటు పంజాబ్ తిరిగి వచ్చేందుకు వాహనాలను సమకూర్చినట్లు పోలీసులు చెప్పారు. అతడిని సిర్‌హింద్‌లో అరెస్ట్ చేసినట్లు శనివారం పోలీసులు చెప్పారు. ఇతడితోపాటు అమృత్‌పాల్‌కు సహకరించిన హోషియార్‌పూర్ వాసి రాజ్‌దీప్‌సింగ్, జలంధర్‌కు చెందిన సరబ్‌జీత్ సింగ్‌లను కూడా అదుపులోకి తీసుకున్నామన్నారు.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ఎన్నికల వ్యూహకర్తగా సునీల్

భోపాల్: ఈ ఏడాది చివర్లో జరగనున్న మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు గెలుపు వ్యూహాన్ని రూపొందించేందుకు ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ మాజీ సహచరుడు సునీల్ కనుగొలును కాంగ్రెస్ రంగంలోకి దించింది. ఆయన ఇప్పటికే కర్ణాటకలో కాంగ్రెస్ తరఫున పనిచేస్తున్నారు. సునీల్ గతంలో ఈయన ప్రధాని మోదీతో కలిసి బీజేపీ ప్రచార వ్యూహాన్ని రచించారు. 2017లో యూపీ ఎన్నికల్లో యోగి ఆదిత్యనాథ్ సారథ్యంలో బీజేపీ గెలుపునకు బాటలు వేశారు. అనంతరం కాంగ్రెస్ తరఫున పనిచేస్తున్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతం కావడం వెనుక సునీల్ కృషి ఉంది. సునీల్ కనుగొలు(39) తండ్రి కర్ణాటక, తల్లి తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు. ఈయన విద్యాభ్యాసం తమిళనాడులో సాగింది. ఎంబీఏ, ఎంఎస్ అమెరికాలో పూర్తి చేశారు.


కాల్పుల అనంతరం రక్తపు మడుగులో అతీక్, అష్రఫ్


అతీక్ సోదరులపై కాల్పులు జరుపుతున్న దుండగుడు, అడ్డుకోబోతున్న పోలీసు

- వైద్యపరీక్షల కోసం తీసుకెళ్తుండగా ఘటన
- కాల్పులకు తెగబడ్డ ముగ్గురు యువకులు
- ఇద్దరికీ తలల్లోకి దూసుకెళ్లిన తూటాలు
- అక్కడికక్కడే కుప్పకూలిన సోదరులు
- అయినా కాల్పుల వర్షం, ఒళ్లంతా జల్లెడ
- పుట్టి పెరిగిన ప్రయాగ్‌రాజ్‌లోనే తుదిశ్వాస
- హంతకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- యూపీలో రౌడీరాజ్యం: విపక్షాల మండిపాటు
- 17 మంది పోలీసుల సస్పెన్షన్, విచారణకు కమిటీ

పోలీసు వలయం మధ్య, మీడియా సాక్షిగా...

అతీక్ సోదరుల హత్య

ప్రయాగ్‌రాజ్: చుట్టూ వలయంగా పోలీసులు. ఎదురుగా మీడియా. విలేకరుల ప్రశ్నలు కొనసాగుతున్నాయి. ఇంతమందీ చూస్తుండగానే ముగ్గురు యువకులు శరవేగంగా దూసుకొచ్చారు. పిస్టళ్లు తీసి నేరుగా తలలకు గురి పెట్టి పాయింట్ బ్లాంక్‌లో కాల్పులకు దిగారు. అంతే...! పేరుమోసిన గ్యాంగ్‌స్టర్, మాజీ రాజకీయ నాయకుడు అతీక్ అహ్మద్ (60), ఆయన సోదరుడు అష్రఫ్ అక్కడికక్కడే నేలకొరిగారు. ఇద్దరి శరీరాలూ తూటాలతో తూట్లు పడ్డాయి. తాము పుట్టి పెరిగిన, నేర సామ్రాజ్యానికి కేంద్రంగా మలచుకున్న ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లోనే వారి కథ అలా ముగిసిపోయింది. అతీక్ మూడో కుమారుడు అసద్‌ను గురువారమే యూపీ పోలీసులు ఝాన్సీలో ఎన్‌కౌంటర్ చేయడం తెలిసిందే. అతని అంత్యక్రియలు శనివారం ఉదయమే ప్రయాగ్‌రాజ్‌లో ముగిశాయి. వాటిలో పాల్గొనాలన్న అతీక్ కోరిక తీరకపోగా రాత్రికల్లా సోదరునితో సహా తానూ కడతేరిపోయాడు. మీడియా, పోలీసుల సాక్షిగా జరిగిన ఈ జంట హత్యలు దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించాయి. యూపీలో సీఎం యోగి సారథ్యంలో సాగుతున్న ఎన్‌కౌంటర్ల పరంపరకు ఇది కొనసాగింపంటూ విపక్షాలు దుయ్యబడుతున్నాయి...

మీడియాతో మాట్లాడుతుండగానే...

పేరుమోసిన గ్యాంగ్‌స్టర్ అయిన అతీక్‌పై 100కు పైగా క్రిమినల్ కేసులున్నాయి. 2005 నాటి బీఎస్పీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్యకు ప్రధాన సాక్షి ఉమేశ్ పాల్‌ను హత్య చేసిన కేసులో విచారణ నిమిత్తం అతీక్ సోదరులను పోలీసులు ఇటీవలే అహ్మదాబాద్ సెంట్రల్ జైలు నుంచి ప్రయాగ్‌రాజ్‌కు తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అసద్ అంత్యక్రియలు జరిగిన ప్రదేశానికి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న ధూమన్‌గంజ్ పోలీస్‌స్టేషన్లో వారిని శనివారం రోజంతా విచారించారు. అనంతరం వైద్య పరీక్షల నిమిత్తం రాత్రి దాదాపు 10 గంటల ప్రాంతంలో పోలీసులు ఎంఎల్ఎన్ వైద్య కళాశాలకు తరలించారు. చేతులకు బేడీలతో ఉన్న సోదరులిద్దరూ అక్కడికి చేరుకున్న మీడియాతో మాట్లాడుతూ ముందుకు నడుస్తున్నారు. కుమారుని అంత్యక్రియలకు హాజరు కాలేకపోయారు కదా అని ప్రశ్నించగా, 'పోలీసులు తీసుకెళ్లలేదు. ఏం చేస్తాం?' అని అతీక్ బదులిచ్చారు. 'అల్లా తానిచ్చిన దాన్ని వెనక్కు తీసుకున్నాడు' అని అష్రఫ్ అన్నారు. 'అసలు విషయం ఏమిటంటే గుడ్డు ముస్లిం (అతీక్ అనుచరుని పేరు)...' అంటూ ఏదో చెబుతుండగానే రెప్పపాటులో నాటకీయ పరిణామాలు జరిగిపోయాయి. మీడియా ముసుగులో వారితో పాటు నడుస్తున్న ముగ్గురు యువకులు ఉన్నట్టుండి పిస్టళ్లు తీశారు. నేరుగా వారిపైకి కాల్పులకు దిగారు. ఒకడు ముందు అతీక్ తలపై కాల్చాడు. విస్మయంతో చూస్తున్న అష్రఫ్ తలపైకి మరో తూటా దూసుకెళ్లింది. దాంతో సోదరులిద్దరూ మీడియాతో మాట్లాడుతున్న వాళ్లు మాట్లాడుతున్నట్టుగానే కుప్పకూలిపోయారు. వారితో పాటున్న పోలీసులు కాల్పులు జరుగుతుంటే తలోవైపు చెదిరిపోయారు. ఆ వెంటనే హంతకులు ముగ్గురూ కుప్పకూలిన అతీక్ సోదరుల దగ్గరికి వెళ్లి వారిపై తూటాల వర్షం కురిపించారు. అంతలో తేరుకున్న పోలీసులు వారి వైపు దూసుకొచ్చారు. హంతకుల్లో ఇద్దరు చేతులు పైకెత్తి వారికి లొంగిపోయారు. మూడో వ్యక్తి కొద్ది దూరం పరిగెత్తినా అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ హత్యాకాండతో మెడికల్ కాలేజీ పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ మొత్తం ఉదంతం మీడియా కెమెరాల్లో లైవ్‌గా రికార్డయింది. హంతకులను లవ్లేశ్ తివారీ, సన్నీ, అరుణ్ మౌర్యగా గుర్తించారు. వారిని విచారించాకే ఏ విషయమూ తెలుస్తుందని పోలీసులు తెలిపారు. వారు వాడిన మూడు బైకులను, ఘటనా స్థలి నుంచి రెండు పిస్టళ్లను స్వాధీనం చేసుకున్నారు. కాల్పుల్లో మాన్‌సింగ్ అనే కానిస్టేబుల్, ఏఎన్ఐ విలేకరి స్వల్పంగా గాయపడ్డట్టు చెప్పారు. అతీక్ సోదరుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కాల్పుల నేపథ్యంలో సీఎం యోగి ఆదిత్యనాథ్ ఉన్నతస్థాయి సమావేశంలో పరిస్థితిని సమీక్షించారు. ముందుజాగ్రత్తగా ప్రయాగ్‌రాజ్‌లో 144 సెక్షన్ విధించారు. ఈ ఘటనకు సంబంధించి


హత్యకు క్షణాల ముందు చేతికి బేడీలతో పోలీసు వలయంలో అతీక్ సోదరులు

17 మంది పోలీసులపై సస్పెన్షన్ వేటు పడింది. దీనిపై యూపీ ప్రభుత్వం త్రిసభ్య జ్యుడీషియల్ కమిషన్ వేసింది.

నలుగురు కొడుకులూ పోలీసుల అదుపులోనే

మారిన పరిస్థితుల నేపథ్యంలో తనకు, సోదరునికి, కుమారులకు ప్రాణ హాని తప్పదని అతీక్ కొద్ది రోజులుగా భయపడుతూనే ఉన్నారు. కనీసం తన కుటుంబంలోని ఆడవాళ్లకు, పిల్లలకు హాని తలపెట్టొద్దని ఇటీవలే పోలీసులకు విజ్ఞప్తి కూడా చేశారు. అతీక్ పెద్ద కుమారుడు ఉమర్ లఖ్‌నవూ జైల్లో, రెండో కొడుకు అలీ ప్రయాగ్‌రాజ్‌లోనే నైనీ జైల్లో, నాలుగో కొడుకు ఆజం, ఐదో కొడుకు అబాన్ జువనైల్ హోమ్‌లో ఉన్నారు.

నేరప్రదేశ్: అఖిలేశ్

అతీక్ సోదరుల హత్యను సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ''యూపీలో నేరాలు తారస్థాయికి చేరాయి. ఉత్తరప్రదేశ్ నేరప్రదేశ్‌గా మారింది'' అంటూ అఖిలేశ్ మండిపడ్డారు. అతీక్ సమాజ్‌వాదీ నుంచే ఎంపీగా నెగ్గారు.

ముగిసిన అసద్ అంత్యక్రియలు

అతీక్ అహ్మద్ మూడో కుమారుడు అసద్ అంత్యక్రియలు శనివారం ఉదయం ప్రయాగ్‌రాజ్‌లో పటిష్ట పోలీసు భద్రత నడుమ ముగిశాయి. అందులో పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలని శుక్రవారమే అతీక్ మేజిస్ట్రేట్‌ను అనుమతి కోరగా శుక్రవారం సెలవు కారణంగా విజ్ఞాపన ఇంకా మేజిస్ట్రేట్ దగ్గరే పెండింగ్‌లో ఉండిపోయింది. ఈ వినతిని శనివారం చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ విచారించాల్సి ఉండగా ఆలోపే అసద్ అంత్యక్రియలు ముగిశాయి. దీంతో అంత్యక్రియలకు అతీక్ వెళ్లడం వీలుకాలేదని అతని లాయర్ వెల్లడించారు. పటిష్ట భద్రత ఉన్నా బంధువుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు జరిగాయని అసద్ మేనమామ ఉస్మాన్ చెప్పారు.

ప్రాంతీయభాషల్లోనూ సీఏపీఎఫ్ పరీక్ష

- తెలుగు సహా 13 ప్రాంతీయ భాషల్లో
- కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ: కేంద్ర సాయుధ బలగాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం నిర్వహించే పరీక్షలపై కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నియామక పరీక్షను హిందీ, ఇంగ్లిష్‌తో పాటుగా మరో 13 ప్రాంతీయ భాషల్లో నిర్వహించడానికి అనుమతినిచ్చింది. కేంద్ర సాయుధ బలగాల్లో స్థానిక యువత భాగస్వామ్యాన్ని, ప్రాంతీయ భాషల్ని ప్రోత్సహించడానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నట్టుగా శనివారం విడుదల చేసిన అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు. హిందీ, ఇంగ్లిష్‌తో పాటు అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, మరాఠీ, మలయాళం, కన్నడ, తమిళం, తెలుగు, ఒరియా, ఉర్దూ, పంజాబీ, మణిపురి, కొంకణి భాషల్లో కానిస్టేబుల్ పరీక్షలు నిర్వహిస్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నిర్ణయాన్ని ప్రశంసించారు. ఇదొక కొత్త శకానికి నాంది పలుకుతుందని ట్వీట్ చేశారు. ''మన దేశ యువత ఆకాంక్షలు నెరవేరేలా ఈ నిర్ణయం ఉంది. ఎవరైనా తాము కన్న కలలు సాకారం చేసుకోవడానికి భాష అడ్డంకిగా మారకూడదన్న కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ఈ నిర్ణయమే ఒక నిదర్శనం.'' అని ప్రధాని ట్వీట్‌లో పేర్కొన్నారు. సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీసు ఫోర్సెస్ (సీఏపీఎఫ్) పరిధిలోకి సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్), బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్), సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్), ఇండో టిబెటన్ బోర్డర్ పోలీసు (ఐటీబీపీ), సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ), నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ) వస్తాయి. సీఆర్‌పీఎఫ్ రిక్రూట్‌మెంట్ కోసం నిర్వహించే పరీక్షల్లో తమిళం కూడా చేర్చాలంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ లేఖ రాసిన నేపథ్యంలో ఈ నిర్ణయం వెలువడింది.

ట్రంప్‌కు 34 మిలియన్ డాలర్ల విరాళాలు


న్యూయార్క్: మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2024 అధ్యక్ష ఎన్నికలకు విరాళంగా ఇప్పటి వరకు 34 మిలియన్ డాలర్లను సేకరించినట్లు ఆయన మద్దతుదారులు తెలిపారు. విరాళాలను ఎలా సంపాదించిందీ వివరిస్తూ ఆయన ఫెడరల్ ఎన్నికల కమిషన్‌కు నివేదిక ఇవ్వనున్నారు. మొత్తం 34 మిలియన్ డాలర్లలో ఈ ఏడాది మొదటి మూడు నెలల్లో 18.8 మిలియన్ డాలర్లు అందాయి. హష్ మనీ కేసులో ట్రంప్‌పై నేరారోపణల ప్రక్రియ మొదలుకొని కోర్టు దోషిగా ప్రకటించే వరకు రెండు వారాల వ్యవధిలోనే 15.4 మిలియన్ డాలర్లు విరాళంగా అందినట్లు మద్దతుదారులు తెలిపారని పొలిటికో పేర్కొంది.

1,000 కోట్లిచ్చానంటే మోదీనీ అరెస్టు చేస్తారా?

న్యూఢిల్లీ: ''ఢిల్లీ మద్యం విధానం పూర్తి పారదర్శకమైనది. గేమ్ చేంజర్. పంజాబ్‌లోనూ అదే విధానాన్ని అమలు చేస్తున్నాం. అక్కడ ఇప్పటికే ఆదాయంలో 50 శాతం పెరుగుదల నమోదైంది. ప్రధాని మోదీకి ఒక్కటే చెప్పదలచుకున్నా. నేనే అవినీతిపరుడినైతే ఇక ప్రపంచంలో ఎవరూ నిజాయతీపరులు కారు'' అని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆదివారం విచారణకు రావాలంటూ ఆయనకు సీబీఐ సమన్లు జారీ చేయడం తెలిసిందే. దీనిపై ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. విచారణకు హాజరవుతానన్నారు. ''అయితే, మోదీకి రూ.1,000 కోట్లిచ్చానని ఏ ఆధారమూ లేకుండా నేను చెప్తాను. సీబీఐ, ఈడీ ఆయనను కూడా అరెస్టు చేస్తాయా?'' అని ప్రశ్నించారు. మోదీపై జమ్మూ కశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ తాజాగా చేసిన తీవ్ర ఆరోపణలను ఈ సందర్భంగా కేజ్రీవాల్ ప్రస్తావించారు. ఆపాదమస్తకం అవినీతిలో కూరుకుపోయిన వ్యక్తికి బహుశా అదో పెద్ద విషయంగా కన్పించకపోవచ్చంటూ దుమ్మెత్తిపోశారు. ''కేవలం రాజకీయ ప్రత్యర్థుల గొంతు నొక్కేందుకే దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్నారు. నన్ను అరెస్టు చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఆ మేరకు ఆ పార్టీ గనక ఆదేశిస్తే దర్యాప్తు సంస్థలు పాటించి తీరతాయి'' అంటూ ఎద్దేవా చేశారు. ''ఏ పార్టీ చేయనంతటి మంచి పనులు ఆప్ చేసి చూపడంతో ప్రజల్లో సరికొత్త ఆశలు చిగురించాయి. అందుకే 75 ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రలో కనీవినీ ఎరగని స్థాయిలో ఆప్‌ను వేధిస్తున్నారు. నంబర్ 2, నంబర్ 3గా ఉన్న మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్‌లను జైలుపాలు చేశారు. ఇప్పుడు నాపై పడ్డారు'' అని ఆరోపించారు. ''గుజరాత్‌లో బీజేపీ 30 ఏళ్ల పాలనలో స్కూళ్ల పరిస్థితి ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్టుగా ఉంది. ఇటీవల మోదీ అక్కడ ఒక స్కూల్లో పర్యటించినప్పుడు అధికారులు హడావుడిగా తాత్కాలిక క్లాస్‌రూం ఏర్పాటు చేయాల్సి వచ్చింది. కానీ ఢిల్లీలో మేం ఐదేళ్లలోనే సర్కారీ స్కూళ్లను అద్భుతంగా తీర్చిదిద్దాం'' అన్నారు.

దర్యాప్తు సంస్థలకు కేజ్రీవాల్ ప్రశ్న

- ఢిల్లీ మద్యం విధానానికి సమర్థన
- సీబీఐ, ఈడీపై కేసులు పెడతామని వెల్లడి
- కేజ్రీవాల్ అరెస్టుకే రంగం సిద్ధం: ఆప్



ఆ 100 కోట్లు ఎక్కడ?

''మేం రూ.100 కోట్ల లంచం తీసుకున్నట్టు ఆరోపించారు? ఆ డబ్బు ఎక్కడుంది?'' అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. అవకతవకలు జరిగినట్టు ఎలాంటి ఆధారాలూ లేకపోయినా దర్యాప్తు సంస్థలు కోర్టులకు సమర్పిస్తున్న అఫిడవిట్లలో పచ్చి అబద్ధాలు చెబుతున్నాయని ఆరోపించారు. ''నా పేరు, సిసోడియా పేరు చెప్పాలంటూ అరెస్టు చేసిన వారిని హింసిస్తున్నాయి. ఇదీ వారి విచారణ!'' అంటూ నిప్పులు చెరిగారు. కోర్టులకు తప్పుడు ఆధారాలు సమర్పిస్తున్న సీబీఐ, ఈడీలపై కేసు పెడతానంటూ ట్వీట్ చేశారు. అవినీతిపై మాట్లాడకుండా కేజ్రీవాల్ గొంతు నొక్కేందుకు ఆయన అరెస్టుకు కేంద్రం రంగం సిద్ధం చేస్తోందని ఆప్ ఆరోపించింది.

లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధమా: బీజేపీ

కేజ్రీవాల్ వ్యాఖ్యలను బీజేపీ తోసిపుచ్చింది. ''సీబీఐ సమన్లతో ఆయన వణికిపోతున్నారు. దమ్ముంటే లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధపడాలి'' అని సవాలు విసిరింది.

వాతావరణ మార్పులపై ప్రజా ఉద్యమం

ప్రపంచ బ్యాంకు సదస్సులో మోదీ పిలుపు

వాషింగ్టన్: వాతావరణ మార్పుల సమస్యకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ అంశంపై ప్రపంచ బ్యాంకు ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి శనివారం ఆయన వీడియో లింక్ ద్వారా ప్రసంగించారు. ''వాతావరణ మార్పులను అడ్డుకోవడం ప్రభుత్వాల స్థాయిలో జరగాల్సిన పని అని చాలామంది భావిస్తారు. ఇందులో వ్యక్తిగతంగా తామేమీ చేయలేమని అనుకుంటారు. కానీ ఈ విషయంలో మనమంతా ఎంతో చేయగలం. కేవలం సదస్సుల ద్వారా ఏమీ జరగదు. ఈ పోరు చర్చా వేదికల నుంచి ప్రతి ఇంట్లోనూ డిన్నర్ టేబుళ్ల దాకా వెళ్లాలి. అప్పుడే అది ప్రజా ఉద్యమంగా మారుతుంది. ఈ విషయంలో భారత ప్రజలు కొన్నేళ్లుగా ఎంతో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. జల పరిరక్షణ, సహజ సాగు, చిరుధాన్యాల వాడకం, ఆరోగ్యకరమైన జీవన విధానం, లింగ సమానత్వ సాధన, స్వచ్ఛత, సూక్ష్మసేద్యం వంటివాటిని ఓ ఉద్యమంగా చేపట్టి విజయవంతం చేస్తున్నారు. అన్ని దేశాల్లోనూ ఇలాంటి ప్రయత్నాలను ప్రోత్సహించడంలో అంతర్జాతీయ సంస్థలది కీలక పాత్ర'' అన్నారు.

కాంగ్రెస్ ఖజానా నింపుతున్న గహ్లోత్

రాజస్తాన్ కాంగ్రెస్ అంతర్గత పోరుపై అమిత్ షా

భరత్‌పూర్(రాజస్తాన్): రాజస్తాన్ రాష్ట్ర కాంగ్రెస్ అంతర్గత కుమ్ములాటలపై బీజేపీ అగ్రనేత అమిత్ షా విమర్శలు గుప్పించారు. శనివారం రాష్ట్రంలోని భరత్‌పూర్‌లో బీజేపీ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో షా ప్రసంగించారు. 'ఓవైపు అవినీతి సొమ్ముతో కాంగ్రెస్ అధిష్టానం ఖజానాను సీఎం గహ్లోత్ నింపేస్తుంటే మరోవైపు సరైన కారణం లేకుండానే సచిన్ పైలట్ ధర్నాకు కూర్చుంటున్నారు. క్షేత్ర స్థాయిలో పైలట్ ఎంతగా చెమటోడ్చినా లాభం లేదు. ఎందుకంటే పార్టీ ఖజానాను నింపేస్తూ అధిష్టానం దృష్టిలో పైలట్ కంటే గెహ్లాట్ కొన్ని మెట్లు పైనే ఉన్నారు. రాష్ట్రాన్ని గెహ్లాట్ అవినీతి అడ్డాగా మార్చారు. రాష్ట్ర సొమ్మును లూటీ చేసి ఆ ధనంతో పార్టీ ఖాతా నింపుతున్నారు. దిగబోనని గహ్లోత్ సీఎం కుర్చీపై భీష్మించుకుని కూర్చున్నారు. ఈసారి సీఎం కుర్చీ నాదేనని పైలట్ ప్రతిజ్ఞ చేస్తున్నారు. వీరిద్దరూ అనవసరంగా అధికారం కోసం పోరాడుతున్నారు. వాస్తవానికి ఈ దఫా అధికారంలోకి వచ్చేది బీజేపీ' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. 'వారసత్వ రాజకీయాల కోసమే ఇన్నాళ్లూ గహ్లోత్ ప్రభుత్వం పనిచేసింది. కుల రాజకీయాలను రాజేసింది. బుజ్జగింపుల్లో టాప్ మార్కులు ఈ ప్రభుత్వానికే పడతాయి. రాష్ట్రంలో రెండు డజన్లకుపైగా పేపర్లు లీక్ అయ్యాయి. అయినా ఇంకా మీకు అధికారం కావాలా గహ్లోత్ జీ ? లీకేజీలో సెంచరీ కొడతారా ఏంటి ?. రాష్ట్ర ప్రజలకు మీరిక అక్కర్లేదు. ఈసారి మూడింట రెండొంతుల సీట్లు మావే. మొత్తం పాతిక ఎంపీ సీట్లూ గెల్చేది మేమే' అని షా ధీమా వ్యక్తం చేశారు. 'ఇటీవలే రాహుల్ బాబా దేశమంతటా నడుస్తూ భారీ యాత్ర ముగించారు. కాంగ్రెస్‌కు లబ్ధి ఏమేరకు చేకూరుతుందని నన్ను పాత్రికేయులు అడిగారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోయిందిగా' అని షా అన్నారు.

టికెటివ్వకుంటే పాతిక సీట్లు గోవిందా

బీజేపీకి జగదీశ్ షెట్టర్ హెచ్చరిక

హుబ్బళ్లి(కర్ణాటక): కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత జగదీశ్ షెట్టర్ ధిక్కారస్వరం వినిపించారు. 'హుబ్లీ–ధార్వాడ్ సెంట్రల్ టికెట్ నాకివ్వాల్సిందే. లేదంటే ఈసారి ఎన్నికల్లో పార్టీ 20 నుంచి 25 స్థానాల్లో ఓటమిని చవిచూస్తుంది' అని షెట్టర్ శనివారం వ్యాఖ్యానించారు. నవ తరం, యువ నాయకత్వానికి అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో బీజేపీ అధిష్టానం పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఈసారి పోటీచేయొద్దని సూచించింది. అలా షెట్టర్‌కు ఢిల్లీ నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. దీనిని బేఖాతరు చేస్తూ ధిక్కార స్వరం వినిపించారు. దీంతో ఆయనను బుజ్జగించేందుకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి హుబ్బళ్లికి వచ్చి షెట్టర్‌తో మంతనాలు జరిపారు. అయినా సరే వినని షెట్టర్ ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. 'సిట్టింగ్‌లను పక్కనబెడితే ఆ నిర్ణయం ఎన్నికల ఫలితాలపై ప్రతికూల ప్రభావం పడకూడదు. ఒకవేళ పడితే అది ఆ ఒక్క స్థానానికే పరిమితం కాదు. ఉత్తర కర్ణాటకలో కనీసం 20–25 స్థానాల్లో ఓడిపోయే ప్రమాదముంది. ఈ మాట గతంలో మాజీ సీఎం బీఎస్ యడియూరప్ప కూడా చెప్పారు. వేచి చూస్తా. నాకు టికెట్ ఇవ్వకుంటే తదుపరి కార్యాచరణపై ఆలోచిస్తా' అని అన్నారు.

బస్సు లోయలో పడి..

13 మంది దుర్మరణం

పుణే నుంచి ముంబై వెళుతుండగా ప్రమాదం

సాక్షి, ముంబై: మహారాష్ట్రలోని రాయగఢ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పుణే నుంచి ముంబై వెళుతున్న ఒక ప్రైవేటు బస్సు ఖండాలాఘాట్ దగ్గర శనివారం తెల్లవారుజామున 300 అడుగుల లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 13 మరణించారు. మరో 29 మందికి గాయాలయ్యాయి. వీరిలో అయిదుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులున్నారు. ముంబైకి 70 కి.మీ. దూరంలోని ఖోపొలి పట్టణానికి సమీపంలో ప్రమాదం జరిగినట్టుగా పోలీసు అధికారులు తెలిపారు. మృతుల్లో అయిదుగురు మైనర్లు ఉన్నారు. ముంబైలోని గోరెగావ్‌కు చెందిన బాజీ ప్రభు జంజ్ పాఠక్ మ్యూజిక్ ట్రూప్‌కు చెందిన సభ్యులు ఈ బస్సులో ప్రయాణిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం పుణెలోని పింప్రిలో ఒక మ్యూజిక్ నైట్‌లో పాల్గొన్న వీరంతా తిరిగి ముంబైకి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.



మ్యూజిక్ బృందంలో ఉన్న వారిలో ఎక్కువ మంది 20 ఏళ్ల వయసులో ఉన్న యువతీయువకులు కావడంతో తల్లిదండ్రుల దుఃఖానికి అంతు లేకుండా ఉంది. మ్యూజిక్ నైట్ పూర్తి చేసుకొని అర్ధరాత్రి దాటాక పింప్రి నుంచి బస్సు ముంబైకి బయల్దేరింది. డ్రైవర్ బస్సుపై నియంత్రణ కోల్పోవడంతో ప్రమాదం జరిగినట్టుగా పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఆ లోయ దగ్గర రెయిలింగ్ లేదని స్థానికులు చెబుతున్నారు.

యూపీలో వేర్వేరు ప్రమాదాల్లో 18 మంది...

షాజహాన్‌పూర్: ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్, శ్రావస్తి జిల్లాల్లో శనివారం చోటుచేసుకున్న రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 18 మంది దుర్మరణం పాలయ్యారు. షాజహాన్‌పూర్ జిల్లా అజ్మత్‌పూర్‌కు చెందిన సుమారు 30 మంది గ్రామంలో జరిగే భాగవత కథ కార్యక్రమం కోసం నీటిని తెచ్చేందుకు గర్రా నదికి ట్రాక్టర్‌పై బయలుదేరారు. నిగోహి రోడ్డులో వంతెనపై వెళ్తుండగా అదుపుతప్పి ట్రాక్టర్ ట్రాలీ నదిలో పడిపోయింది. ఘటనలో 8 మంది చిన్నారులు, ఇద్దరు మహిళలు సహా 12 మంది ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన 24 మందిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని అధికారులు అంటున్నారు. మృతుల కుటుంబాలకు సీఎం యోగి ఆదిత్యనాథ్ రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున సాయం ప్రకటించారు. మరో ఘటన..శ్రావస్తి, బలరాంపూర్ జిల్లాలకు చెందిన కొందరు పంజాబ్‌లోని లూధియానాలో పనులు చేసుకుంటున్నారు. బంధువు అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వీరు ఎస్‌యూవీలో బయలుదేరారు. ఆ వాహనం శనివారం వేకువజామున శ్రావస్తి జిల్లా ఇకౌనా ప్రాంతంలో అదుపుతప్పి రోడ్డు పక్క చెట్టును ఢీకొని, గుంతలో పడిపోయింది. ఘటనలో 9 ఏళ్ల బాలుడు సహా ఆరుగురు చనిపోయారు. మరో 8 మంది గాయపడ్డారు. క్షతగాత్రుల్లో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు.

జపాన్ ప్రధానికి తప్పిన ముప్పు

కిషిదా పాల్గొన్న కార్యక్రమంలో పేలుడు


అనుమానితుడిని అదుపులోకి తీసుకుంటున్న దృశ్యం. (ఇన్‌సెట్లో) కిషిదా

- పోలీసుల అదుపులో అనుమానితుడు
- ఎవరికీ హాని జరగలేదని వెల్లడి
- అనుమానిత పేలుడు వస్తువు స్వాధీనం

టోక్యో: జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిషిదాకు త్రుటిలో ప్రమాదం తప్పింది. పశ్చిమ ప్రాంత వకయామ ప్రిఫెక్చర్‌లోని తీర నగరం సైకజాకిలో శనివారం ఆయన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి వెళ్లారు. ప్రసంగానికి కొద్దిసేపటి ముందు కిషిదా నిల్చున్న ప్రదేశానికి అతి సమీపంలో పెద్ద శబ్దంతో పేలుడు వినిపించింది. అంతటా దట్టమైన పొగలు వ్యాపించాయి. వెంటనే పోలీసులు మాస్క్ ధరించి ఉన్న ఒక యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద ఉన్న మరో ట్యూబ్‌ను స్వాధీనం చేసుకున్నారు. పేలుడుతో అక్కడికి చేరిన ప్రజలు భయంతో అరుస్తూ పరుగులు తీశారు. ఎవరికీ ఎటువంటి హాని జరగలేదని పోలీసులు చెప్పారు. ఈ అనూహ్య ఘటనతో కిషిదా కొంత భయపడినట్లు కనిపించారు. అనంతరం ప్రచార కార్యక్రమాలను ఆయన యథా ప్రకారం కొనసాగించారు. అనుమానిత వస్తువును విసిరినట్లు భావిస్తున్న ఒక యువకుడిని పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారని చీఫ్ కేబినెట్ సెక్రటరీ హిరొకజు మట్సునో చెప్పారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారన్న ఆయన.. ఘటన వెనుక కారణాలపై వ్యాఖ్యానించేందుకు నిరాకరించారు. అది ఎటువంటి పేలుడు వస్తువనే విషయం వెల్లడి కావాల్సి ఉంది. పైపు బాంబు అయి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఆదివారం హాట్ స్ప్రింగ్ రిసార్టు పట్టణం కరుయిజావాలో జీ–7 దేశాల విదేశాంగ మంత్రుల భేటీ జరగనుండగా ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ నెల 23వ తేదీన జపాన్ వ్యాప్తంగా స్థానిక ఎన్నికలు, కొన్ని పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. వీటితోపాటు, మేలో కిషిదా సొంత పట్టణం హిరోషిమాలో జీ–7 నేతల శిఖరాగ్రం జరగనుంది.

సాక్షి హైదరాబాద్

ఆదివారం ౹ 16 ౹ ఏప్రిల్ ౹ 2023

టీ హబ్ వేదికగా ఫ్రాక్‌స్పేస్ ప్రారంభం

సాక్షి, సిటీబ్యూరో: నగరంలోని టీ-హబ్‌లో 'ఫ్రాక్‌స్పేస్' అంకుర సంస్థను ప్రారంభించారు. ఈ సంస్థను హైటెక్‌సిటీలోని టి-హబ్‌లో శనివారం 'ఫ్రాక్‌స్పేస్' మేనేజింగ్ డైరెక్టర్ ఉన్నత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశీయ రియల్ ఎస్టేట్ రంగంలో ఫ్రాక్షనల్ ఇన్వెస్ట్‌మెంట్‌తో రాణించాలనుకునే వారికోసం ఈ స్టార్టప్ ప్రారంభించామన్నారు.



మే 7న సైక్లింగ్ ఈవెంట్

సాక్షి, సిటీబ్యూరో: వచ్చే నెల 7న పరేడ్ గ్రౌండ్స్ వేదికగా 'హైదరాబాద్ సైక్లింగ్ రెవల్యూషన్'ను నిర్వహించనున్నారు. ఈ పోస్టర్‌ను మంత్రి కేటీఆర్ శనివారం అమీర్‌పేట్‌లో ఆవిష్కరించారు.

నిమ్స్‌లో ల్యాబ్ టెక్నీషియన్ల భర్తీకి నోటిఫికేషన్

లక్డీకాపూల్ : ఖాళీ పోస్టుల భర్తీకి నిజామ్స్ వైద్య విజ్ఞాన సంస్థ (నిమ్స్) నోటిఫికేషన్ విడుదల చేసింది. మైక్రోబయోలాజీ విభాగంలో ల్యాబ్ టెక్నీషియన్ల పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. రీసెర్చ్ ప్రాజెక్టుకు ల్యాబ్ టెక్నీషియన్లను భర్తీ చేయనున్నారు. శనివారం ఈ మేరకు నిమ్స్ ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ డాక్టర్ శాంతి వీర్ నోటిఫికేషన్ విడుదల చేశారు.



ఆదివారం ఇఫ్తార్	సోమవారం సహర్
సా.6:38	ఉ.4:35

రంజాన్ వేళలు

న్యూస్‌రీల్

చీర్యాల లక్ష్మీనృసింహుడి సేవలో గవర్నర్ తమిళిసై



కీసర: చీర్యాల శ్రీ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ స్వామిసేవలో పాల్గొన్నారు. శనివారం గవర్నర్‌కు వేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. గర్భాలయంలో కొలువైన శ్రీస్వామివారి ప్రత్యేక పూజల అనంతరం యాగశాలలో నిర్వహించిన సుదర్శన నారసింహ హోమంలో గవర్నర్ పాల్గొన్నారు. అనంతరం వేదపండితులు గవర్నర్‌కు స్వామివారి ఆశీస్సులు అందజేయగా ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరిగౌడ్‌లు స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు.

హైదరాబాద్ నా ఫేవరెట్ సిటీ

బాలీవుడ్ నటుడు సునీల్ శెట్టి



షోరూంను ప్రారంభిస్తున్న సునీల్ శెట్టి

గచ్చిబౌలి: హైదరాబాద్ తన ఫేవరెట్ సిటీ అని, 32 ఏళ్లుగా ఇక్కడికి వస్తున్నానని ప్రముఖ బాలీవుడ్ నటుడు సునీల్ శెట్టి పేర్కొన్నారు. శనివారం గచ్చిబౌలిలో లాజే లైఫ్‌స్టైల్ ఫర్నిచర్ షోరూంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ మెట్రో సిటీ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. లాజే లైఫ్‌స్టైల్‌లో అద్భుతమైన డిజైన్‌తో ఫర్నిచర్ అందుబాటులో ఉందన్నారు. కార్యక్రమంలో లాజే లైఫ్‌స్టైల్ యజమాని శైలేంద్ర మెహతా, సహ యజమాని తనూజ్ తదితరులు పాల్గొన్నారు.

96వసారి రక్తదానం చేసిన మహర్షి రాఘవ



ఫిలింనగర్: సినీ నటుడు మహర్షి రాఘవ 96వసారి శనివారం జూబ్లీహిల్స్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశారు. సామాజిక స్పృహతో క్రమం తప్పకుండా ప్రతి మూడు నెలలకోసారి రక్తదానం చేస్తున్న రాఘవను మెగాస్టార్ చిరంజీవి ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి రక్తదాతలు చాలా అరుదుగా ఉంటారని పలువురు కొనియాడారు.



ఈ చిత్రంలో కనిపిస్తున్న విద్యార్థులు కంబైన్డ్ స్టడీస్ చేస్తున్నారనుకుంటే పొరపాటే... వారంతా వార్షిక పరీక్షలు రాస్తున్నారు. పదో తరగతి పరీక్షల స్పాట్ వ్యాల్యుయేషన్‌కు ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల్లో సగానికిపైగా వెళ్లారు. దీంతో పాఠశాలల్లో టీచర్లు కొద్ది మంది మాత్రమే హాజరవుతున్నారు. ప్రస్తుతం 1 నుంచి 9వ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్నాయి. ఒక్కో తరగతి గదిలో పరీక్షలు ఏర్పాటు చేస్తే టీచర్లు సరిపోయేంత మంది లేకపోవడంతో అందరినీ ఒకే జట్టుగా కూర్చోబెట్టి ఇలా పరీక్షలు రాయిస్తున్నారు. ఈ దృశ్యం ఫిలింనగర్ రౌండ్ టేబుల్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం కనిపించింది. నగరంలోని దాదాపు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇదే పరిస్థితి నెలకొంది. - బంజారాహిల్స్

అన్ని తరగతులకూ ఒకేచోట 'పరీక్ష'

జాయ్ జర్నీ!

ఎస్సార్‌డీపీతో మారిన నగర ముఖచిత్రం

- రూ. 7వేల కోట్లతో 48 పనులు
- ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు, ఆర్‌ఓబీలతో పెరిగిన వాహన వేగం
- తగ్గిన ట్రాఫిక్ చిక్కులు.. ఇంధన వ్యయం
- ఫలితమిచ్చిన ఎస్సార్‌డీపీ ఫేజ్-1

సాక్షి, సిటీబ్యూరో: ఏ నగర అభివృద్ధి అయినా ప్రయాణ సదుపాయాన్ని బట్టి తెలుసుకోవచ్చు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో గడచిన అయిదారేళ్లలో అందుబాటులోకి వచ్చిన 19 ఫ్లై ఓవర్లు, 5 అండర్‌పాస్‌లు, 7 ఆర్‌ఓబీ/ఆర్‌యూబీలు, కేబుల్ బ్రిడ్జి తదితరమైన వాటితో నగర రవాణా ముఖచిత్రమే మారిపోయింది. ప్రభుత్వం వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకం (ఎస్సార్‌డీపీ) ఫేజ్-1 కింద ఈ పనులు చేపట్టింది. ఈ పనుల ఫలాలతో ప్రయాణ సమస్యలు తగ్గాయి. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వేచిచూసే సమయం తగ్గింది. తద్వారా వాహన కాలుష్యం, ఇంధన వ్యయం వంటివి సైతం తగ్గాయని ఇంజినీర్లు పేర్కొన్నారు. స్వల్ప సమయంలోనే ఇన్నిపెద్ద ప్రాజెక్టులు పూర్తికావడాన్ని చూసిన ఇతర రాష్ట్రాల ఇంజినీర్లు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

ఎస్సార్‌డీపీతో..

జీహెచ్‌ఎంసీలో ట్రాఫిక్ చిక్కులు లేని, సిగ్నల్‌ఫ్రీ రవాణా కోసం ప్రభుత్వం వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకం (ఎస్సార్‌డీపీ) చేపట్టింది. దాదాపు రూ. 30వేల కోట్ల అంచనా వ్యయంతో పలు ఫ్లై ఓవర్‌లు, అండర్‌పాస్‌లు, ఆర్‌ఓబీలు, ఆర్‌యూబీలు, ఎలివేటెడ్ కారిడార్ల వంటి నిర్మాణాలు చేయాలని ప్రతిపాదించింది. మొదటిదశలో భాగంగా దాదాపు రూ.7వేల కోట్లతో 48 పనులు చేపట్టగా 35 పూర్తయ్యాయి. మిగతావి త్వరలో పూర్తి కానున్నాయి. పూర్తయిన పనుల వల్ల పలు మార్గాల్లో ముఖ్యంగా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, హైటెక్ సిటీ, కూకట్‌పల్లి, ఎల్‌బీనగర్, బహదూర్‌పురా, చాంద్రాయణగుట్ట వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ చిక్కులు తగ్గాయి.

పూర్తయిన పనులు: 35.
వ్యయం: రూ.3248.53 కోట్లు
తుదిదశలో ఉన్న పనులు: 13.
వీటి వ్యయం రూ. 3515.33 కోట్లు
మొత్తం వ్యయం: రూ.6763.86 కోట్లు

పూర్తయిన పనుల్లో..

జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో కామినేని, మైండ్‌స్పేస్, ఎల్‌బీనగర్, సోమాజిగూడ,జూబ్లీహిల్స్ రోడ్‌నెంబర్ 45, బైరామల్‌గూడ, బయోడైవర్సిటీ, ఒవైసీ హాస్పిటల్, షేక్‌పేట, బహదూర్‌పురా, నాగోల్, శిల్పాలేఔట్, బొటానికల్ గార్డెన్, కొత్తగూడ, కొండాపూర్ జంక్షన్ల వద్ద ఫ్లై ఓవర్లు, చింతల్‌కుంట, ఎల్‌బీనగర్, మైండ్‌స్పేస్, అయ్యప్ప సొసైటీ, ఎల్‌బీనగర్‌ల వద్ద అండర్‌పాస్‌లు, ఉప్పుగూడ, హైటెక్ సిటీ రైల్వే స్టేషన్, తుకారామ్‌గేట్‌ల వద్ద ఆర్‌యూబీలు, లాలాపేట, కైతలాపూర్ వద్ద ఆర్‌ఓబీలు. హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో బాలానగర్ క్రాస్‌రోడ్స్ వద్ద ఫ్లైఓవర్.

పూర్తి కావాల్సినవి..

పూర్తికావాల్సిన పనుల్లో ఇందిరాపార్కు-వీఎస్‌టీ ఫ్లై ఓవర్, శిల్పా లేఔట్ స్టేజ్-2 పనులు, బైరామల్‌గూడ రెండో ఫ్లై ఓవర్, లూప్‌లు, ఫలక్‌నుమా ఆర్‌ఓబీ, నల్లగొండ క్రాస్‌రోడ్స్- ఒవైసీ జంక్షన్ ఫ్లై ఓవర్, ఉప్పల్ జంక్షన్ ఫ్లై ఓవర్లు, ఆరాంఘర్-జూపార్క్ ఫ్లై ఓవర్. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పనులు ఈ సంవత్సరాంతానికి పూర్తిచేయాలనే లక్ష్యంతో పనులు చేస్తున్నారు. నేషనల్ హైవే, ఆర్‌అండ్‌బీల ఆధ్వర్యంలోఅంబర్‌పేట చేనెంబర్, ఆరాంఘర్-శంషాబాద్ , ఉప్పల్ – సీపీఆర్‌ఐ పనులు జరుగుతున్నాయి.వాటికి మరింత సమయం పట్టనుంది.



దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి

ఆశ్చర్యకరంగా ఉంది..

ఇంత త్వరితంగా ఇన్ని పనులు చేశామంటే మాకే నమ్మశక్యంగా లేదు. ఏ ఇంజినీర్ అయినా తన కెరీర్‌లో ఫ్లై ఓవర్ల వంటి పనులు అరుదైన అవకాశంగా భావిస్తాడు. అలాంటిది ఒక మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇన్ని ఫ్లైఓవర్లు నిర్మించడం తలుచుకుంటే ఆశ్చర్యంగా ఉంది. అంతే కాదు.. ఒక్కో ఫ్లై ఓవర్ ఒక్కో ప్రత్యేకత కలిగి ఉంది. దుర్గంచెరువు కేబుల్‌బ్రిడ్జి ప్రత్యేక ఆకర్షణగా మారడం తెలిసిందే. షేక్‌పేట ఫ్లై ఓవర్ పీవీఎక్స్‌ప్రెస్ తర్వాత అత్యంత పొడవైనది. ఇలా ఒక్కో ఫ్లై ఓవర్ ఒక్కో ప్రత్యేకత కలిగినప్పటికీ భూసేకరణలు, నిధులు, తదితర అంశాల్లో ప్రభుత్వ సహకారం. ముఖ్యంగా మంత్రి కేటీఆర్ చొరవ, అందరి సమన్వయం, సహకారంతోనే ఇవి సాధ్యమయ్యాయి.

– వెంకట రమణ, సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఎస్సార్‌డీపీ)

షేక్‌పేట్ ఫ్లై ఓవర్



ట్రాఫిక్ చిక్కులు తగ్గాయి..



ఫ్లై ఓవర్ల వల్ల ట్రాఫిక్ చిక్కులు తగ్గాయి. బాలానగర్ ఫ్లై ఓవర్ కట్టక ముందు అమ్మో బాలానగర్ ట్రాఫిక్ అనే వారు. అప్పుడక్కడ గంట సమయం పట్టిన రోజులున్నాయి. ప్రస్తుతం ఆ ఇబ్బంది తగ్గింది.

– బి. వెంకటరత్నం, సాయినగర్

రోజుకు 2 వేల బుకింగ్‌లు

జలమండలి నీటి ట్యాంకర్లకు డిమాండ్



- 60 శాతం వరకు సత్వర సరఫరా
- నిరీక్షణలో 40 శాతం వినియోగదారులు
- మరోవైపు ప్రైవేటు ట్యాంకర్ల దోపిడీ

సాక్షి, సిటీబ్యూరో: వేసవి నేపథ్యంలో తాగునీటి కష్టాలు తీవ్రతరమయ్యాయి. జలమండలి ట్యాంకర్లకు తాకిడి పెరిగింది. ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. మరోవైపు జలమండలి సరఫరా చేస్తున్న నల్లా నీరు సరిపోక ట్యాంకర్ల నీటికి డిమాండ్ పెరిగింది. తాజాగా దినసరి ట్యాంకర్ బుకింగ్ రెండు వేలకు దాటింది.

గ్రేటర్ పరిధిలో పక్షం రోజుల్లో సుమారు 30 వేలకు పైగా ట్రిప్పుల ట్యాంకర్ నీళ్లను బుకింగ్ జరగగా, అందులో సత్వరమే సరఫరా 60 శాతానికి మించలేదు. మిగతా 20 శాతం వినియోగదారులు 48 గంటలు, మరో 20 శాతం వినియోగదారులు 72 గంటల పాటు నిరీక్షించే పరిస్థితి నెలకొంది. శివారు ప్రాంతాల్లోనే సమస్య అధికమైంది. ప్రధానంగా మాదాపూర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కొండాపూర్, గచ్చిబౌలి, మియాపూర్, కేపీహెచ్‌బీ, ప్రగతినగర్, నిజాంపేట, వనస్థలిపురం, బాచుపల్లి, యూసుఫ్‌గూడ, రహ్మత్ నగర్, గౌతమ్ నగర్, బాల్‌నగర్ తదితర ప్రాంతాల్లో నీటి కష్టాలు తీవ్రంగా అధికమయ్యాయి. సాధారణ రోజుల్లో కంటే రెండింతలకు పైగా ట్యాంకర్ల బుకింగ్ పెరగడం ఇందుకు బలం చేకూరుస్తోంది.

బహుళ అంతస్తులకు.

నగర శివార్లలో గొంతు ఎండుతోంది. బహుళ అంతస్తుల సముదాయాలో భూగర్భ జలాలను పాతాళానికి చేరి బోర్లు ఎండిపోయాయి. దీంతో ట్యాంకర్లపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. కొత్తగా నిర్మించిన అపార్ట్‌మెంట్ల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. జలమండలి పరిధిలోని 65 ఫిల్లింగ్ కేంద్రాలు ఉండగా, అందులో సుమారు వెయ్యికి పైగా ట్యాంకర్లు ఉన్నాయి. శివారు ప్రాంతాల్లోని ఫిల్లింగ్ కేంద్రాలకు రోజురోజుకూ ట్యాంకర్ల బుకింగ్ పెరిగింది. నీటి సరఫరా మాత్రం నత్తలకు నడక నేర్పిస్తోంది. దీంతో జలమండలి ట్యాంకర్ల కోసం సుదీర్ఘ నిరీక్షించాల్సి వస్తోంది. సుమారు అయిదు వేల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకర్‌కు రూ.500, వాణిజ్య అవసరాలకైతే రూ.800 చెల్లిస్తున్నారు. సకాలంలో సరఫరా కాని కారణంగా వినియోగాదారులు ప్రైవేటు ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నారు. ప్రైవేటు ఆపరేటర్లు ఇష్టానుసారంగా దోచుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఉచిత ట్యాంకర్లు అంతంతే

జలమండలి ఉచిత ట్యాంకర్ల సరఫరా అంతంత మాత్రంగా తయారైంది. మొత్తం ఫిల్లింగ్ స్టేషన్లలో ఉచితంగా బస్తీలకు నీటిని సరఫరా చేసే ట్యాంకర్లు సుమారు 200 వరకు ఉన్నట్లు తెలుస్తోంది. బస్తీలకు ఉచితంగా సరఫరా చేయాల్సిన నీటిని హోటళ్లు, ఫంక్షన్ సినిమా హాళ్లు, రెస్టారెంట్లు, హాస్టళ్లు, మెస్‌లకు దారి మళ్లుతున్నాయనే ఆరోపణలు వినవస్తున్నాయి. సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం విస్మయానికి గురిచేస్తోంది.

ఎద్దుల బండ్లకు నో ఎంట్రీ

- ప్రైవేట్ బస్సులు, వాణిజ్య వాహనాల రాకపోకలపై ఆంక్షలు
- సిటీ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్‌లో ట్రాఫిక్ సజావుగా సాగేందుకు, రద్దీని తగ్గించేందుకు, ప్రమాదాలను నివారించేందుకు సిటీ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. ఎద్దుల బండ్లు, సైకిల్ రిక్షాలు, తోపుడు బండ్లు, వ్యవసాయ పనుల్లో వినియోగించే యంత్రాలు, ట్రాక్టర్లు వంటి నెమ్మదిగా కదిలే వాహనాలతో సాధారణ ప్రయాణికులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ట్రాఫిక్ రద్దీకి కారణమవుతుందని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు ఆయా వాహనాల రాకపోకలను సిటీ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ నిషేధం విధించారు. వీటితో పాటు అంతర్రాష్ట్ర వాహనాలు, నేషనల్ పర్మిట్ లారీలు, లోకల్ లారీలు, గూడ్స్ వంటి భారీ వాణిజ్య వాహనాలను, ప్రైవేట్ బస్సులపై పలు ఆంక్షలు విధించారు.


ఏ వాహనాలకు ఎప్పుడు ప్రవేశం ఉంటుందంటే..

- 10 టన్నుల కంటే ఎక్కువ బరువు వస్తువులను సరఫరా చేసే వాణిజ్య వాహనాలకు నగరంలోని పలు ప్రాంతాలలో ఉదయం, రాత్రి సమయాల్లో రాకపోకలను నిషేధించారు.
- నిర్మాణ సామగ్రిని మోసుకెళ్లే వాహనాలు, లోకల్ లారీలకు రాత్రి 11 నుంచి ఉదయం 7 గంటల మధ్య అనుమతి ఉంటుంది.
- 3.5 టన్నుల నుంచి 12 టన్నుల లోపు బరువు వస్తువులను సరఫరా చేసే వాహనాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి రాత్రి 9 గంటల మధ్య మాత్రమే అనుమతిస్తారు.
- జంట నగరాలలో ప్రైవేట్ బస్సులకు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 10 గంటల మధ్య నడపడానికి అనుమతి లేదు.

జవహర్‌నగర్‌ను అన్నివిధాలా అభివృద్ధి చేస్తాం

మంత్రి కేటీఆర్

సాక్షి, మేడ్చల్ జిల్లా/జవహర్‌నగర్: పేదలకు ఇళ్లు, ఇంటి స్థలాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, జీఓ 58 కింద జవహర్‌నగర్‌లో అర్హులైన 3,619 మందికి ఇంటి పట్టాలు అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని మున్సిపల్, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ అన్నారు. శనివారం మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలోని జవహర్‌నగర్ డంపింగ్ యార్డులో మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, రాజ్యసభ సభ్యుడు అయోధ్య రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కలెక్టర్ అమయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డిలతో కలిసి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూ.251 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసిన మురుగునీటి శుద్ధి ప్లాంట్ (లీచెట్ ట్రీట్‌మెంట్)ను కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం జవహర్‌నగర్‌లో అర్హులైన 3,619 మంది పేదలకు ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంతవాసుల ఇబ్బందులు తీర్చడానికి అన్ని విధాలా కృషి చేస్తామన్నారు. ఆరునెలల క్రితం ఇచ్చిన హామీ మేరకు జీఓ 58 కింద 3,619 మందికి ఇళ్ల పట్టాలు అందజేశామన్నారు. మంత్రి మల్లారెడ్డి కోరినట్లు జవహర్‌నగర్‌లోని 15 ఎకరాల్లో మంచి పార్కు ఏర్పాటు చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. మంత్రి మల్లారెడ్డి తమ సంస్థల నుంచి సీఎస్‌ఆర్ నిధులు జవహర్‌నగర్ అభివృద్ధికి ఖర్చు చేయాలని సూచించారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. జవహర్‌నగర్‌ను జిల్లాలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దేందుకు శ్రద్ధ తీసుకుంటున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి, ఆర్డీఓ రవి, మేయర్లు జక్కా వెంకట్‌రెడ్డి, కావ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దయాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్తా, మున్సిపల్ చైర్‌పర్సన్లు ప్రణీత, పావని, చంద్రారెడ్డి, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేటీఆర్ ప్రారంభించిన మురుగునీటి శుద్ధి ప్లాంట్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

జీ రెడీ

వర్షాకాల సమస్యలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

- అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి
- లోతట్టు ప్రాంతాలు మునగకుండా నాలా పనులు చేపట్టండి
- సమీక్ష సమావేశంలో మంత్రి కేటీఆర్

సాక్షి, సిటీబ్యూరో: రానున్న వర్షాకాలంలో నగరంలో ఎదురయ్యే అన్ని పరిస్థితులను ఎదుర్కొనేందుకు సర్వ సన్నద్ధంగా ఉండాలని, సంబంధిత పనులు జూన్ 1 నాటికి పూర్తి చేయాలని మున్సిపల్ మంత్రి కేటీఆర్ జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. ఈ దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. శనివారం జీహెచ్‌ఎంసీ వర్షాకాల సన్నద్ధత, ఎస్ఎన్‌డీపీ పనులపై మంత్రి సుదీర్ఘ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వర్షాకాలం మొదలయ్యేసరికి పనులు పూర్తయితే వరద ముంపు ప్రమాదాలు అరికట్టవచ్చన్నారు. నాలాల్లో పూడిక, ఆటంకాలు తొలగించాలని అధికారులను ఆదేశించారు. నాలా సమస్యల్లేకుండా ఎస్ఎన్‌డీపీ పనులకు నిధులు కేటాయించడాన్ని గుర్తు చేస్తూ నాలాల్ని బలోపేతం చేసే కార్యక్రమాలు మరింత వేగంగా ముందుకు తీసుకువెళ్లాలన్నారు. పనులు పూర్తయితే లోతట్టు ప్రాంతాల్లో వరద ప్రమాదాలు అరికట్టవచ్చన్నారు.

వాటర్ లాగింగ్ ప్రాంతాలపై శ్రద్ధ చూపాలి..

జీహెచ్‌ఎంసీ వర్షాకాల ప్రణాళికపై మాట్లాడుతూ.. వాటర్‌లాగింగ్ ప్రాంతాలు, రోడ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ట్రాఫిక్, పోలీసు, జీహెచ్‌ఎంసీ గుర్తించిన నీరు నిలిచే ప్రాంతాల్లో సాధ్యమైనంత వరకు శాశ్వత ప్రాతిపదికన పనులు నిర్వహించాలన్నారు. వాటర్ వర్క్స్ పరిధిలోని వాటర్ సీవరేజీ, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ, మ్యాన్ హోళ్ల నిర్వహణపై శ్రద్ధ వహించాలన్నారు. ఇప్పటినుంచే జీహెచ్‌ఎంసీ విపత్తు నిర్వహణవిభాగంతో కలిసి ఇతర విభాగాలు సమన్వయంతో ఒక ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న పాత భవనాల విషయంలో ప్రత్యేక చొరవతో సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు తమ పరిధిలో జరుగుతున్న ఎస్ఎన్‌డీపీ పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. సమావేశంలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇప్పిస్తామని మోసం

రూ.7 లక్షలు కాజేసిన వైనం

అడ్డగుట్ట: డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇప్పిస్తామని మోసం చేసి ఇద్దరి నుంచి రూ.7 లక్షల వరకు డబ్బులు కాజేసిన సంఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప, బాధితులు తెలిపిన కథనం ప్రకారం..అంబేడ్కర్ నగర్ ప్రాంతానికి చెందిన వెంకటాచారి తన స్నేహితుడు సాగర్‌తో కలిసి తుకారాంగేట్‌లోని వెంకట్‌నగర్ ప్రాంతానికి చెందిన రాజుకు, అతని చెల్లికి మారేడుపల్లిలో డబుల్ బెడ్రూమ్‌లు ఇప్పిస్తామని చెప్పారు. ఈ మేరకు అన్నా చెల్లెలు ఇద్దరు కలిసి వెంకటాచారి, సాగర్‌లకు సుమారు రూ.7 లక్షల వరకు డబ్బులు చెల్లించారు. దాదాపు ఏడాది కావస్తున్నా ఇప్పటివరకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇవ్వకపోవడంతో ఈ నెల 11న నిలదీశారు. అయినా ఫలితం లేకపోవడంతో రాజు స్థానిక తుకారాంగేట్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

SECOND DEATH ANNIVERSARY

It's hard to believe it's been 2 years since you left us. Your absence is felt deeply, but your presence in our hearts is stronger than ever.

Loving Tributes From :

Wife : Smt. DUTTA LALITHA
Son : D. S. SUBRAMANIAM, D. PHANI BALA
Son : D. DHARMESH, D. NIRMALA
Daughter : Late Smt. UDAYATARA, SRIRAM RAMAKRISHNA RAO
Daughter : Smt. ANURADHA, Dr. SRIRAM AVINASH RAO
Grand Children : LALITHA - DEVENDER, MADHURI - SHASHANK, TANVEE - AUNG, ABHINAV DUTTA - SREEMUKHI, ANKIT, SHRUTI, VARSHA & MANISH.

Sri DUTTA RADHAKRISHNA garu
D.O.B. 23-02-1935 D.O.D. 16-04-2021

ప్రాణం తీసిన 'రాంగ్‌రూట్'

- అతివేగంగా బైకును ఢీకొన్న మరో బైకు
- ఎగిరిపడి వెనుక కూర్చున్న విద్యార్థి దుర్మరణం
- రాంగ్‌రూట్‌లో ప్రయాణం.. హెల్మెట్ లేకపోవడంతోనే...



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కేటీఎం బైక్

బంజారాహిల్స్: రాంగ్‌రూట్‌లో అదుపు తప్పిన వేగంతో వచ్చిన బైక్ ఢీకొని ఓ విద్యార్థి అక్కడికక్కడే మరణించగా ఆయన సోదరుడు తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జూబ్లీహిల్స్ రోడ్ నెం.70 జర్నలిస్టు కాలనీలోని పావని హోమ్స్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తున్న రాంబాబుకు తరుణ్ ఆదిత్య(18), అనసూరి సత్యసాయి(15) ఇద్దరు కుమారులు ఉన్నారు. సత్యసాయి గీతాంజలి పబ్లిక్ స్కూల్‌లో చదువుతూ ఇటీవలనే 10వ తరగతి పరీక్షలు రాసి భవిష్యత్ చదువులపై ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. శనివారం ఉదయం 8 గంటల ప్రాంతంలో తరుణ్ ఆదిత్య తన కేటీఎం బైక్ నడుపుతుండగా వెనుకాల సోదరుడు సత్యసాయి కూర్చున్నారు. ఇద్దరూ కలిసి రోడ్ నెం.10లో ఉండే నాయినమ్మ దగ్గరికి రోడ్ నెం.36 మీదుగా వెళ్తున్నారు. అదే సమయంలో రోడ్ నెం.36లోని పెద్దమ్మ గుడి వైపు నుంచి షేక్ అలీముద్దీన్ అనే యువకుడు రాంగ్‌రూట్‌లో బైక్‌పై దూసుకొస్తూ తరుణ్ ఆదిత్య నడుపుతున్న కేటీఎం బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ధాటికి వెనుక కూర్చున్న సత్యసాయి గాల్లోకి ఎగిరి డివైడర్‌పై పడటంతో తలపగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. బైకు నడుపుతున్న తరుణ్ ఆదిత్యకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి కారకుడైన షేక్ అలీముద్దీన్‌కు సైతం తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆయనను సిటీ న్యూరో ఆస్పత్రిలో చేర్చారు. తరుణ్ ఆదిత్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అపోలోలో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదంలో ఏ ఒక్కరూ హెల్మెట్ ధరించకపోవడంతో ఒకరి ప్రాణాలు పోగా..మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు విచారణ చేపట్టి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



సత్యసాయి (ఫైల్)

నగరంలో నేడు

- తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో 'మహనీయుల బాటలో.. మనమంతా..' పేరిట సామాజిక సాంస్కృతికోత్సవాలు బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య కళా నిలయంలో సాయంత్రం 6 గంటలకు జరుగుతాయి.
- సర్ సి.వి.రామన్ యంగ్ జీనియస్ అవార్డు ప్రదానోత్సవం రవీంద్రభారతిలో సాయంత్రం 5.30 గంటలకు జరుగుతుంది.
- గోరా శాస్త్రి మెమోరియల్ ఉత్తమ జర్నలిస్టు అవార్డు ప్రదానోత్సవం ఉదయం 10.30గంటలకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరుగుతుంది.
- రెడ్‌హిల్స్, ఏసీ గార్డ్స్‌లోని ఎంఎన్‌జే ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ అండ్ స్టేట్ కేన్సర్ ఇనిస్టిట్యూట్‌లో అరవిందో అంకాలజీ బ్లాక్ ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవం జరుగుతుంది.
- ఉప్పల్ డిపో సమీపంలోని మేడిపల్లిలోని ఎం-కన్వెన్షన్‌లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అఖిల భారత సకల నదుల మహారుద్రాభిషేకం కార్యక్రమం జరుగుతుంది.
- డా.వి.చంద్రశేఖరరావు సాహిత్య పురస్కారం-2023 ఉదయం 10.30 గంటలకు రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్లో జరుగుతుంది.
- డా.బి.ఆర్. అంబేద్కర్ విద్యా వికాస్ మెరిట్ అవార్డ్స్-2023 ప్రదానోత్సవం ఉదయం 10 గంటలకు జియాగూడలోని కేసరి హనుమాన్ టెంపుల్ సమీపంలోని ఎస్‌బీపీ గార్డెన్‌లో జరుగుతుంది.

ఆ మృతదేహం మైనర్ బాలికది..

- ఈ నెల 11 అదృశ్యమైన బాలిక
- అనుమానాస్పద స్థితిలో మృతి
- పోలీసుల అదుపులో ముగ్గురు?

శంషాబాద్: గుర్తుతెలియని బాలిక మృతదేహం మిస్టరీ వీడింది. మృతి చెందినది మైనర్ బాలికగా పోలీసులతో పాటు బాలిక తల్లిదండ్రులు ధ్రువీకరించారు. రాళ్లగూడ సర్వీసు రోడ్డు పక్కన ఉన్న పొదల్లో కుళ్లిపోయిన స్థితిలో శుక్రవారం సాయంత్రం మృతదేహం లభించిన కేసులో పూర్తి వివరాలు వెలుగుచూశాయి. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పాలెం గ్రామానికి చెందిన దంపతులు మధురానగర్‌లో నివాసం ఉంటూ కూలి పనులు చేసుకుంటున్నారు. వీరి కుమార్తె (16) ఇంటి వద్దే ఉంటోంది. ఈ నెల 11న ఇంటి నుంచి బయటికి వెళ్లిన బాలిక తిరిగి రాకపోవడంతో ఆర్‌జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన బాలిక ఆనవాళ్ల కారణంగా పోలీసులు ఆ దిశగా దర్యాప్తు చేయడంతో మృతదేహం బాలికదేనని తల్లిదండ్రులు నిర్ధారించారు. సంఘటన స్థలంలో తలపై రాయితో మోది హత్యచేసి ఉన్నట్లు ఇప్పటికే పోలీసులు నిర్ధారించుకున్నారు. హత్యకు ముందు బాలికపై అత్యాచారం జరిగిందా అనే కోణంలో విచారిస్తున్నారు. ముగ్గురు నిందితులను కూడా ఈ మేరకు పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

బీసీ గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తులు

సాక్షి, సిటీబ్యూరో: బీసీ గురుకులాల్లో ఇంటర్, డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 16వ తేదీ ఆఖరు అని మహాత్మా జ్యోతిబా ఫూలే బీసీ గురుకుల విద్యాసంస్థల హైదరాబాద్ ఆర్‌సీఓ శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్ రెండో సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 6,7,8 తరగతులకు దరఖాస్తు చేసుకోవడానికి 20వ తేదీ వరకు గడువు ఉందని పేర్కొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

MUSIC & DANCE

■ సాయి నృత్య తరంగిణి లో ఏప్రిల్ 27-మే 31 వరకు అన్నమాచార్య, రామదాసు, పురందరదాసు కీర్తల సంగీతం శిక్షణ ఆన్‌లైన్‌క్లాసులు. Dir. K.N. రాజేశ్వరి ని సంప్ర: 9032559938 [H-796843]

Real Estate

■ రూ॥ 1157/-కే గజం, నారాయణఖేడ్ దగ్గర, న్యాల్‌కల్‌లో 242, 363, 605 గజాల ప్లాట్లు అమ్మబడును. క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్, రెడీ టూ కన్‌స్ట్రక్షన్. ఫోన్ : 8309376230 [H-796890]

■ 100 ప్లాట్లకు 100 గిఫ్ట్స్. Breeza కారు, 10 హీరో బైక్స్, 10 LED TV లు, 10AC లు, 20 కూలర్లు, 20 మిక్సీలు etc. ప్లాటుకు కేవలం 2 లక్షలు మాత్రమే. సెల్: 9700518878, 9154047151 [WA-6944]

■ Invest Rs. 36L/72L 144L in Commercial Property & get monthly Rs. 27K/72K/1.8L upto 23+yrs with 5% hike in every 5 yrs. Cell: 7013732055 [H-797613]

■ We buy Old DTCP & HMDA Resale Plots in maheshwaram, Peddagolconda, Nagaram, Tukkuguda, Kandukur, Shamshabad. Ph :9908224832 [HA-1673]

BUILDING & CONSTRUCTION

■ ఇల్లు కట్టి ఇవ్వబడును. 100% వాస్తు క్వాలిటీ మెటీరియల్‌తో 20 సం॥ అనుభవం గల ఇంజనీర్లు, మేస్త్రీలు మీ బడ్జెట్‌లో కట్టి ఇవ్వబడును. Ph: 7386082969 [H-781601]

■ BUILDING & CONSTRUCTION, 1500/- For Sft కస్టమర్‌కి చాయిస్‌తో 100% వాస్తుతో హౌస్ కన్‌స్ట్రక్షన్ చేసి ఇవ్వబడును. సంప్రదించండి: 7032495920. [H-797511]

■ Construct ur Dream House with Good Quality Material at Reasonable Price as per Vastu in and Around Hyd. Call for Best Price@9666009005 [H-793414]

COMMERCIAL

■ Commericial Building for Sale G+2, Pent House 97Sq. yds East Face 2 Side Road, Gandhi Nagar, Contact: 7995105963 [H-796887]

■ Commercial Space @ Dilsukh Nagar Close to Metro, 1st Flr. 1350 sft. Ample Park. Suitable Offices / Institutes. Ph :9849674801. [H-793667]

FARM HOUSES

■ మోకిల దగ్గరలో చెర్లగూడెం గ్రామంలో ఇల్లు నిర్మించుకొనుటకు వీలుగా ఉన్న ఫామ్‌హౌస్ ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్. ఫోన్ : 8885861116, 8885861116 [H-793666]

FARM LAND

■ @మొయినాబాద్‌రోడ్ బీటు 10,20 గుంటలు, ఒక ఎకరం నుండి 5 ఎకరాల వరకు పూర్తి డెవలప్‌మెంట్ (పవర్, బోర్, కాంపౌండ్ వాల్, పండ్ల చెట్ల)తో ఫామ్ ల్యాండ్ అమ్మబడును. ఫోన్ : 9492323945 [H-781651]

FLAT FOR SALE

■ LAUNCHING OFFER: రూ. 3లక్షలకే 18 లక్షల విలువ గల 1050Sft. గల 2BHK Flat సొంతం చేసుకోండి. ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి Temple నుండి 2కి.మీ. మాత్రమే ఫోన్ : 9948525151, 6262838353 మార్కెటింగ్ కు ఏజెంట్లు కావలెను. [HA-29333]

GAJWEL - JAGADEVPUR
Land for sale 2 Acres 46 Lakhs/Acre Near Now Proposed RRR Vattipally (Village) Jagadevpur (Mandal)
Call: 9505056295

■ Jeedimetla, TSIIC Colony, Shapur Elite County, 2&3 BHK, 1000sft-1550Sft, GYM, Function Hall, Play Area, Ready to Occupy 8790738313, 8008813256. [H-781568]

■ L.B. Nagar, Sahara Back Side New 3BHK Deluxe Flat 1580Sft. E/F/ Ready to Move. Rs. 4300per Sft. Cont.: 8639009272. [H-796889]

■ Sainathpuram Opp: D-Mart 2BHK Sale @ 27L Only. 1100 sft. East Face. 2nd Floor, 100% Vastu. Genuine Buyers only. Ph: 9989133427. [H-793669]

■ 3BHK Flat (1645 sft) for Sale at Laxminagar Colony, Saidabad, Premium Interiors, fully Furnished Contact : 8332805793 [WB-2032]

■ Neredmet, Near Ramakrishna Puram MMTS Rly. Stn. 2&3 BHK DLX Flats, Occupation 5 Months, Community of 75 Flats. Ph: 9849529518, 9440148865. [HA-92942]

■ Mallapur, Near Nacharam, Habsiguda, 3BHK Premium Flats for Resale Gated Community, Clubhouse, Ready to Occupy, Brand New Cal; "7702226063 [H-797572]

■ @ Auckland Residency Apartment, PVNR Pillar No. 172, Attapur, Furnished, 2BHK Flat, 100% as per Vastu, Ready to Occupy, 24 Hours water supply. DG Power Backup. Ph : 9666759480, 9502093369 [H-781567]

■ 3BHK New Deluxe Flats, Each Floor 1 Flat, 1800 Sft. N/F, Opp. Vijetha Theater, Mothinagar. Ph : 9160366699, 9397683438, 8125875699 [H-793663]

■ 1719Sft. 3BHK Near Deer Park, Hayath Nagar Contact Details : 9348586855, 9441268686 [H-793661]

■ 2BHk Flats 841 Sft. 27 Lakhs, 955 Sft. 30 Lakhs, 1100 Sft. 35 Lakhs, 100% Bank Loan Near ORR @ Indresham Call: 8341276103 [H-793647]

■ 3BHK Flat, 15yrs Old, Sri Lakshmi Residency, Tarnaka, E/F, 1320 Sft, UDS-35 Sq.yds. Near St. Anns School, Ph : 7386734669, 8978974761 [H-793660]

■ 1900sft 3BHK, E/F, W/F, Luxury, Flats For Sale, Ready to Occupy, Near A.S.Rao Nagar, ECIL, Contact: 9866053685, 9949437555, 9392400065. [HA-92879]

■ Sale Luxury Apartments 2.5 BHK (1450 sft), 3BHK (1575sft), Srinivas Colony, Ready to move in. Ph. 8247714102. [H-781561]

HOUSE FOR SALE

■ INDP. 29 లక్షలకే HMDA, 100ft. ఫార్మాసిటీ రోడ్డు, పోచారం, మంగళపల్లి, ORR, ఫాక్స్ కాన్, స్పాట్ రిజిస్ట్రేషన్, 10grm Gold. ఫోన్: 9381438591 [HA-10722]

■ House for Sale at Baghlingampally Hyd Delux Flat MIG 2 Near Sundaraiah Park 1210 Sft. Contact : 9246217629. [H-781656]

■ Ind. House 208 Sq.yds. Ground Floor, 2 BHK, 3 Shutters 1st Floor & 2 BHK Pent House, Parking @vanasthalipuram, Vaidehinagar. Ph: 8341013254. [HA-29362]

PROPERTY FOR SALE
2600 Sq.Yards G+1 Building (25000 Sft)
Useful for Schools, Colleges, Hospitals Online Exam Centres, Coaching Centres
(Now Rental Income 5 Lakhs / P.M)
Total 19 Cr. Negotiable.)
Near Highway, Medipally, Uppal, Hyd.
6309015999

■ Budvel: Green City Colony, Rajendranagar 222 Sq.yds. South Face. 40' Road Owner Constructed House for Sale Ph : 7989967710. [H-792863]

■ House 110/- S/y. @ 1,10,000/- per S/y. G.Flr. Constructed House behind Adikmet Main Road, Vidyanagar Genuine buyers Cont.: 9493561769. [HA-92969]

■ 2BHK Flats & INDP Houses With Furniture HMDA, Near Hayathnagar, Gated Community, Loans, B.Bheem Reddy, Ph : 8885060741, 9700974808. [HA-10712]

■ Residencial Independent Houes G+1, 200 Sq.yds west facing 30ft. Road for Sale at Puppalaguda Manikonda near Golden Temple (Price Inr 2.5 Cr, Slightly Negotiable) Contact: Owner: 9553106154 [H-793662]

■ Independent Houes G+1, E/F, 150 Sq.yds, 14 yrs Old with Bank Loan, Rents 24000 per Month. At Mallapur-Nacharam. Ph: 9948404499. [H-793664]

■ Dilsukhnagar, Sri Krishna Nagar Near. Saibaba Temple 81 sq.yds N/E G+3 Independent House For Sale. Contact: 9849791463 / 6281752507 [H-781463]

■ Gandhinagar Triplex House 223 S/Yds Fully Furnished Excellent Interiors, Home theatre, Internal Lift. 7032239023 [HA-92889]

■ Chaitanyapuri, Phanigiri Colony, 186 Sq. Yd, G+2 Cellar N/E Corner New Constr. Total Carpet Area 6000 Sft. Ph : 9963416325, 9396234744 [H-793659]

LAND FOR SALE

■ మహేశ్వరం రియల్ ఎస్టేట్: మన్‌సాన్ పల్లి, అమీర్‌పేట్, నాగారం, కందుకూరు, తుక్కుగూడలో ప్లాట్లు, వ్యవసాయ భూములు & రీసేల్ ప్లాట్లు అమ్మబడును. & కొనబడును. ఫోన్: 9177887748 [H-792854]

■ నారాయణఖేడ్‌లో మెగా ఫామ్‌లాండ్ గుంట కేవలం 1.3లక్షలు, పాస్‌బుక్ రైతుబంధు+బీమా కలవు. 10 రోజులలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి 1 గ్రాం గోల్డ్ కాయిన్ ఫ్రీ+ ఫ్రీ రిజిస్ట్రేషన్ ఫోన్ : 8985740240 [H-797456]

LEASE / RENT

■ Abids, Methodist Complex, Next to SBI Gun Foundry, Shop / Offices from 270 to 11,000 Sft. Onwards for Lease. Call: 9502300199. [H-797571]

PLOT FOR SALE

■ వట్టి నాగులపల్లి, శంకర్ హిల్స్ కాలనీ, ఈదులనాగులపల్లి, గౌతమినగర్, మహరాజుపేట, గౌతమ్ నగర్, ఫేజ్-2లలో ప్లాట్లు కావాలి. ఫోన్ :7032116353, 9885949834 [H-781655]

■ గజం 7499/- & 1399/- DTCP ప్లాట్లు @ షాద్‌నగర్, "ICONIC INFRA RRR కొంటే చౌటుప్పల్- వలిగొండ 100 ft. రోడ్డు HMDA లేఔట్ ప్లాట్లు స్పాట్ రిజి. సంప్ర: 7702441834 [H-797659]

■ షాద్‌నగర్ @ రాజాపూర్ దగ్గర, 0% ఇంట్రెస్ట్‌తో 30 నెలల EMI తో అన్ని డెవలప్‌మెంట్స్ 147గజాల MUDA=(HMDA) లేఔట్‌లో ఓపెన్ Plots కలవు. ఫ్రీ సైట్ విజిట్. ఫోన్.9949695027. [HA-63]

■ JB Infra : విజయవాడ Hహైవే ఫేసింగ్ చౌటుప్పల్‌లో High రిటర్న్స్ DTCP ప్లాట్స్ @ 8500/- to 13000/-. RRR దగ్గరగా సాగర్ హైవేలో HMDA ప్లాట్స్ & విల్లాస్ ✆ 94914 87423 [B-698]

■ కేవలం, గజం రూ. 7500/- మాత్రమే, బెంగళూరు హైవేకి దగ్గరలో DTCP@ షాద్‌నగర్, రాజాపూర్ గజం, 15,000/-, HMDA మహేశ్వరం లిమిటెడ్ ప్లాట్స్ మాత్రమే (స్పాట్ రిజిస్ట్రేషన్) 9032922944. [H-797654]

■ Near ORR (రామోజీ ఫిల్మ్‌సిటీ) గౌరెల్లి To భద్రాచలం NH 930P ఆనుకొని HMDA అప్రూవ్ వెంచర్ తారామతిపేటలో అతి తక్కువ ధరలో ప్లాట్లు అమ్మబడును. Ph: 9703220333 [H-796883]

■ VJA బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. దూరంలో గన్నవరం, బందరురోడ్డు, కంచికచర్ల శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 11,000/- వరకు. సంప్ర: 99668 71039 [B-8]

■ Plot for Sale 222Sq.Yds. Gayathri Nagar Colony, Jillelaguda, from 400mts Gayathri Nagar X Roads Plot Size 40/50, Price 63,000/- Sq.yd. Call: 9367333999 [WB-2317]

■ Manneguda-HMDA Villa Plots in Gated Community & Inside ORR. Close to Software hub, Near B.N. Reddy Nagar, Bank Loans avbl. Ph : 8985555077 [HA-6111]

■ Plot For Sale Neredmet Madhuranagar 300 yds. South Face 40x67 Rate 40,000 per S.yard. Notary Plot Call: 9247760198. [H-793641]

■ East Facing Open Plot For Sale 267sq.yds, Srisai Nagar Colony, Rd No.5, Near Brundavan Colony, Meeseva Back side, Saroor Nagar. Ph : 9885038679 [HA-92822]

TO-LET

■ Jeedimetla @ Suchitra Rd 1400/1800 Sft. Prime Retail Space @ grnd/3rd flr for Lease. Call @ 7680883723. [WB-2251]

■ Hotel for Sale in Goa @ Baga Beach Prime Location, 29 Rooms Bar & Restaurant, Conference Room Price 35 Cr. (Brokers Excuse) Ph : 9881931111 [H-797455]

■ A Plot Admeasuring 500 Square Yards with Shed & Open area Plot Size (14x30 in (Meters) Situated at IDA Moulali Ph: 9441887082. [H-797651]

Services

ASTROLOGY

■ కేరళ మాంత్రిక సాయి స్వరూప జోతిష్య ప: వి. అయ్యప్పన్ (స్త్రీవ) వశీకరణం, సంతాన, ఉద్యోగ, ప్రేమ వివాహం, సతి-పతి కలహం, ప్రేమలో మోసపోవడం ఏలాంటి గుప్త కష్టకర నిఘాడ సమస్యలకు శాశ్వత పరిష్కారం. సంప్ర॥ 9573677754 [Y-784258]

BEAUTY CARE

■ Wanted Beauticians, Helper, Ladies Beauty Parlour, Sai Temple Road, Punjagutta, Hyderabad. Ph : 9966922113, 04023392840 [H-793475]

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-797511]

■ CIBIL తో సంబంధం, లేకుండా GHMC పరిధిలోని ఇండ్లు, ప్లాట్స్ పై ప్రైవేట్ బ్యాంక్ లోన్స్, పర్సనల్ & బిజినెస్ లోన్స్, ఇప్పించబడును. సంప్ర: 7075700632 [H-793399]

BUSINESS OFFER

■ డిగ్రీలు, అనుభవంతో పనిలేదు స్త్రీ / పు ఎవరైనా కార్పొరేట్ సంస్థలో బిజినెస్ మేనేజర్‌గా పార్ట్ / ఫుల్ టైం పని చేస్తూ 20 వేల నుండి లక్ష వరకు సంపాదించండి. ఫోన్.9989747897 [H-797614]

FOR SALE

■ మంచి రన్నింగ్‌లో గల సూపర్ మార్కెట్ అమ్మకానికి కలదు @ మహేశ్వరం టౌన్ ప్రైమ్ లోకేషన్. సంప్ర. : 9666989846, 7816031863 [H-793668]

INSURANCE

■ కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్స్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-10725]

MACHINERY FOR SALE

■ USED రెడీమేడ్ చపాతి & పూరి తయారుచేయు మెషినరీ (UNIT) అమ్మకమునకు కలదు, హైదరాబాద్. ఫోన్ : 7396798623. [H-793410]

HEALTH CARE

AYURVEDAM

■ లైంగిక సమస్యలతో బాధపడుతున్నారా? అంగస్తంభన లేకపోవడం, ఎక్కువ సేపు చేయలేకపోవడం, టైమింగ్ దృఢంగా, బలంగా ఉండుటకు మూలిక ఔషధం, వయసు పైబడినవారు వాడవచ్చు. 8790346685 [HA-984]

HOME NEEDS

PEST CONTROL

■ వాసనలేని మరకలు పడని ISI కెమికల్స్‌తో చెదలు (బొద్దింకలు, నల్లులు, బల్లులు) నివారించే సంస్థ, హిందుస్థాన్ పెస్ట్ కంట్రోల్. సంప్ర: Ph: 7981533849, 9490179238 [HA-48]

■ చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227 [HA-10721]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Shaiek Khaja Moinuddin R/o. H.No. 7-94/2/6, Teachers Colony, Near Ratham Shale Medchal, T.S. Changed my Name as "Khaja Moinuddin". [H-796892]

■ I, Lubna Gazal, W/o. Mir Mustaf Ali, R/o. MIG-50, BHEL, R.C. Puram, Sangareddy - 502032, Telangana, changed my name from Lubna Gazal Mir Kazim Ali to Lubna Gazal for all records purpose. [H-781571]

■ I, Surpurkar Adithya, S/o. Surpurkar Mohan Srinivas, R/o. H.No. 8-2-598A/4, Road No. 10, Banjara Hills, Hyderabad - 500 034, T.S. changed my name as Surpurkar Srinivas Adithya for all Purposes. [H-792862]

OLD AGE HOME

■ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులలో ఉన్నా వారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296/7981467036/6281127224. [H-793546]

■ రాఘవి హోంకేర్ అన్ని రకాల పేషెంట్లకు, వృద్ధులకు, మంచాన పడ్డ వారికి పని మనుషులు 24x7 మీ ఇంటి వద్దకే పంపబడును. సంప్ర: 8977842502 [H-797562]

TOURS & TRAVELS

■ 12/5/23 రామేశ్వరం, శ్రీరంగం, కన్యాకుమారి, 22యా॥, 10రో॥, 20/5/23 చార్‌ధాం యాత్ర, 8/6/23 కాశీలో 9రో॥, 13రో॥, 9/6/23 శ్రీలంక యాత్ర, 15/11/23 8 జ్యోతిర్లింగాలు, 5 ద్వారకలు, 35 యా॥ 17రో॥ సంప్ర: భాస్కరరావు, ఫోన్ : 9848486847 [H-793549]

■ ఏప్రిల్‌లో 4 జ్యోతిర్లింగాలు, మహరాష్ట్ర, కొల్హాపూర్, షిర్డి, 7రో, మే-20 చార్‌ధామ్. జూన్-4 శ్రీలంక 8రో, జూన్-14 ఉజ్జయిని, సోమనాథ్ 11రో, జూన్-29 కాశీలో 9రో. జంగం శ్రావణ్ స్వామి, ఫోన్.9704841370 [HA-10390]

■ S.V.Tours & Travels చార్‌దామ్, వైష్ణోదేవి, అమర్‌నాథ్, తమిళ్‌నాడు, 5 రోజులు/ కర్ణాటక, అస్సాం, కాల్: రానాజీ: Ph: 6301578513, 7997819622 [H-793630]

■ సాయి టూర్స్ రామేశ్వరం, కన్యాకుమారి, మధురై పళని ఏప్రిల్ 23, మే 20, మహారాష్ట్ర అష్టగణపతులు, షిరిడీ, కొల్హాపూర్ జూన్ 12. గుజరాత్ టూర్ 21 జూన్. ఫోన్ :9848664831. [H-781466]

■ 5/6 బద్రీ, కేధార్, గంగోత్రి, యమునోత్రి, 8/6 కాశీ, నేపాల్, ముక్తినాథ్. 5/7 అమర్‌నాథ్, వైష్ణవీ 10 టికెట్లపై గోల్డ్ కాయిన్ ఫ్రీ. ఫోన్ : 8121682275, 9849747093 [H-793544]

■ 1 గ్రామ్ గోల్డ్ ఫ్రీ, మా టూర్స్ చార్‌ధామ్‌యాత్ర 15రో, 12 యా, 10-05. నేపాల్ యాత్ర 8రో 12యా. 26-05, అమర్‌నాథ్ యాత్ర 10రో 12యా. 9-07, టిఫిన్ భోజనం వసతి తో. ఫోన్ : 6304230161, 9493652100 [H-796767]

■ మహర్షి యాత్రలు: (i) 16రో॥19క్షే॥ చార్ధామ్ 11/5 & 25/5 & 10/6, (IV) 29/6 అమర్నాథ్, వైష్ణో దేవి 17రో॥18క్షే॥, శర్మ. 9492058713, 8019821107 [G-6704]

Wanted

■ కిరాణా షాపులో ప్యాకింగ్ & బిల్లింగ్ చేయుటకు Male/Female కావలెను మరియు ట్రాలీ ఆటో డ్రైవర్ (3 వీలర్) నడుపుటకు కావలెను. జీ: 10-20K. ఫోన్ 8106060785 [HA-1120]

■ ప్రముఖ ఆఫీస్ లో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్, లేడీ టీమ్ లీడర్స్, లేడీ ఫీల్డ్ ఆఫీసర్స్ అర్జెంటుగా కావలెను. జీతం: 15000/- ఫోన్ : 8121992446 [H-792864]

■ అ॥ సె॥ గార్డ్ కా॥ ఆటోనగర్, షాద్‌నగర్, నాంపల్లి, కొంపల్లి, గండి మైసమ్మ, హస్తినాపురం, (ZP Road) కర్మన్‌ఘాట్, ఉప్పల్ (వాటర్‌మెన్) బాలాపూర్ (సుల్తాన్‌పూర్) జీ: 10K- 18K + Room + Rice Bag. Ph : 7702770830 [HA-10872]

■ కొత్తగా ఓపెన్ చేయబోతున్న హోటల్ ప్యూర్ వెజ్ లో పనిచేయుటకు లేడీ కుక్, రోటి మేకర్స్, & ఫుడ్ సర్వీస్ బాయ్స్, గర్ల్స్ కావలెను. దిల్‌సుఖ్‌నగర్. ఫోన్ : 8977607111 [H-796891]

■ హోటల్‌లో పనిచేయుటకు, సప్లయర్స్, క్లీనింగ్ బాయ్స్, వంట మాస్టర్ కావలెను. సంప్ర: 9848454499, 8367679977 [H-781470]

■ JNTU ఏరియాలో హౌస్‌కీపింగ్ చేయుటకు హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. Shift Time 10 am to 8 pm, 10hrs. జీ: 12,000/- 4 Week Off, ESI, PF. కలదు ఫోన్ 9059191071 [H-796841]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ: 16K-18K, ఏజెంట్ కమిషన్ 6K. ఫోన్.9640528899. [H-793415]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-797573]

■ స్త్రీ/పు॥లు సె॥గార్డ్స్ ASO, SO, నైట్ సె॥ గార్డ్స్, ఆఫీస్ బాయ్స్, హౌస్‌కీపింగ్, బౌన్సర్స్, Ex-ఆర్మీ, 8గ॥లు - 13వేలు - 30వేలు, అర్హత బట్టి జాబ్, All ఏరియాస్ సంప్ర: 9989537007. [HA-1331]

■ వంటపని, ఇంటిపని ఇంట్లోనే ఉండి చేయుటకు అనుభవమున్న ఒక జత మనుషులు కావలెను. నివాసం రోడ్ 10బి, జూబ్లీహిల్స్. సంప్ర: 9394837900, 9440066019 [HA-92962]

■ మా ఫార్మా కంపెనీకి ఉప్పల్ పరిసర ప్రాంతాల నుండి క్లార్క్ విత్ కంప్యూటర్ ఆపరేటర్, హెల్పర్ బాయ్స్, ప్యాకింగ్ క్లర్క్స్ 24 సం॥ పైన వారు, టూర్‌వేయగల సేల్స్ ఎగ్జిక్యూటివ్ అనుభవం / ట్రైనీ కావలెను. ఫోన్ : 9515906315. [H-793750]

■ శ్రీ రక్ష గ్రూప్ ఆఫీస్ షాపూర్‌నగర్ లో డ్రైవర్స్, అకౌంటెంట్ కావలెను. సంప్రదించు ఫోన్ : 7780179245, 96755 01111 , 8978255940 [H-797453]

■ మహాదేవపురం, గాజులరామారం లోని షాపును చూసుకొనుటకు ఆసక్తిగల వారు సంప్రదించండి. (గాజులరామారం ఏరియా వారు మాత్రమే) Ph: 8497901736 [H-793412]

■ కావలెను : షాద్‌నగర్‌లోని పౌల్ట్రీఫార్మ్ ఆఫీస్‌లో పని చేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం, డిగ్రీ చేసిన యువతీ యువకులు కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ✆ 9000106666, 9848139082. [J-1389]

కావలెను
హైదరాబాద్‌లో నూతనంగా ప్రారంభించిన మా బ్రాంచ్ కోసం ఈ క్రింది అభ్యర్థులు కావలెను
> CHIT FUND BRANCH MANAGER (M) 3 Years Experience.
> MARKETING MANAGERS (M/F) 1 Year Experience.
> AGENTS (M/F) Must priority : Real Estate / Insurance / Financial Advisers / Rtd. Employees
RS UTTARIKA CHIT FUNDS PVT. LTD.
Tarnaka, Hyd. 9948797272

■ 100 లేలాండ్ మరియు టాటా వెహికల్స్ మెయింటెనేన్స్ చేయుటకు 10 సం॥ అనుభవం గల మేనేజర్ మరియు మెకానిక్ కావలెను. మంచి జీతం+వసతి. సెల్: 9704894555. [K-1219984]

■ అన్నపూర్ణ హోంకేర్‌లో హెల్పర్స్, ఆయాలు, కేర్‌టేకర్స్, ఇంటి/వంట పనికి స్త్రీ/పు కావలెను. రూమ్+ మీల్స్ ఫ్రీ జీ: 15000/- 30 వేలు. Ph : 9390427694 [H-778985]

■ వెంటనే కావలెను: పెట్రోల్ బంకులో పనిచేయుటకు Exp. సేల్స్ మ్యాన్, హెల్పర్ కావలెను, మంచి జీతం, R.P రోడ్, Sec-bad & బోయిన్‌పల్లిలో కావలెను. ఫోన్ : 6301138273, 8008082516 [H-778984]

■ కనీసం 15 సంవత్సరాలు డ్రైవింగ్‌లో అనుభవం కలిగి (డ్రై వింగ్ లైసెన్స్) Benz/ BMW/ Audi కార్లు నడుపుటకు డ్రైవర్లు కావలెను. గచ్చిబౌలి, మణికొండ, నార్సింగ్, నానక్‌రామ్‌గూడ, షేక్‌పేట్, పరిసరప్రాంతాల వారికి ప్రాధాన్యత ఆసక్తి గలవారు ఉ॥ 9.30 నుండి 5.30 గం. లోపు సంప్ర: 040-27150282. 27173663, 8179987124 [H-797656]

■ సికింద్రాబాద్ ఆల్వాల్ లో రిహాబిలిటేషన్ సెంటర్‌లో పనిచేయుటకు 1 వార్డ్ బాయ్, 1 ఆయా, (భార్యా-భర్తలైనా పర్వాలేదు.) 1 ఆడ సిస్టర్, 1 మగ బ్రదర్ మరియు 10th గానీ, ఇంటర్ గానీ చదివిన 1 మగ మనిషి కావలెను. ఉండుటకు వసతి+భోజనం ఉచితం.: 9000554464 [HA-92917]

■ హైదరాబాద్‌లో ఇంటిపని, వంటపని & వృద్ధులను, పిల్లలను చూసుకొనుటకు ఉ॥ 9 నుండి సా॥ 6 గం. స్త్రీలు మాత్రమే అర్జెంటుగా కావలెను. జీతం: 15వేలు. సంప్ర: 9985159897 [H-797568]

■ హోటల్ రెస్టారెంట్‌లో పనికి బాయ్స్/గర్ల్స్, వెయిటర్స్, టిఫిన్ మాస్టర్స్, మీల్స్ మాస్టర్స్, స్టాల్ బాయ్స్, రుబ్బింగ్ మాస్టర్స్ కావలెను. హైదరాబాద్, కావలి, సిద్దిపేట, ఏలూరు. సంప్ర : 9704731479 [H-793550]

■ CM హోమ్‌కేర్ సర్వీస్: బేబీకేర్, ఇంటి, వంట, పేషెంట్స్ చూసుకోవడానికి కేర్ టేకర్స్, ఇంటికి పంపబడును. 20-50y స్త్రీ/పు, 24/7 మా వద్దనే ఉండి లాంగ్ టైమ్ డైవర్ వర్కర్స్ కావలెను. జీ: 16-20K. 6309807798, 9121099519 [H-797517]

■ 24గం॥ ఇంట్లోనే ఉంటూ ఇంటి, వంట, బేబి కేర్, వృద్ధుల సేవ చేయుటకు అర్జెంటుగా 18-50సం॥ లోపు అనుభవం ఉన్నా / లేకున్నా స్త్రీ /పు కా. జీతం: 15-18వేలు, రూం+భోజనం ఫ్రీ. 9398165519 [H-797570]

■ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు షెఫ్ఫీ ఆపరేటర్స్ & DTP, ఆపరేటర్స్ & హెల్పర్స్. Only జెంట్స్ కావలెను. Age: 18-35 సం॥లోపు, సికింద్రాబాద్. ఫోన్: 9705575608, 8886024602 [H-793411]

■ టైలర్స్ కావలెను: టీషర్ట్స్, స్పోర్ట్స్ యూనిఫామ్స్ కుట్టుటకు అనుభవంగల M/F టైలర్స్ కావలెను @ Kothapet, Hyd. Contact : 9908611486 [H-793643]

■ ఫార్మా ఆఫీస్ లో బిల్లింగ్ ఆపరేటర్, డ్రైవర్, హెల్పర్స్ కావలెను. Walk Ins @ 195, వాయుపురి (ECIL దగ్గర) ఫోన్ : 9701420745 [HA-92815]

■ హైదరాబాదులో ఇంట్లోనే ఉంటూ ఇంటిపని, వంటపని మరియు పిల్లలను చూసుకొనుటకు ఆడవారు కావలెను. వయస్సు 40 సం.ల లోపు, వసతి, భోజనం కలదు. ఫోన్ : 9063005675. [HA-13933]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-10726]

■ కరీంనగర్ జిల్లా వేములవాడలో వంటకు బ్రాహ్మణ వంటమనిషి కావలెను. పిల్లలుంటే స్కూల్ విద్య ఉచితం, ఉచిత వసతి, భోజనం. సెల్: 9246932088 [K-1219810]

■ ఇంటర్‌మీడియట్ కాలేజీలో పని చేయుచున్న లెక్చరర్లు, స్టాఫ్, స్కూల్ టీచర్లు, PRO's సంప్రదించగలరు. సెల్ : 78426 66755 [B-62]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1165937]

■ శ్రీ లక్ష్మీ హోంకేర్: HYDలో వృద్ధులకు పేషంట్లకు సేవ చేయుటకు బేబికేర్ ఇంటి /వంటపని స్త్రీ/పు కావలెను. జీతం॥ 16-18వేలు, రూం+ మీల్స్ ఫ్రీ. 9347148051 [G-550]

■ Wanted Female Accountant Qlf.: B.Com Computer Knowledge Must, Near Nagole Area Preferable. Contact : 9989237575. [HA-2203]

■ Poojitha Restaurant and Bar Wanted Waiters and Captain's (Steward) Near Sanath Nagar Bus Stop, Hyd-18, Please Contact : 9849203465 [H-781359]

■ Urgently Required Experienced Male/Female Accountant, with Good Communication Skills at Cherlapally, Ph : 9701625409, 9949584403 [H-796842]

■ Req. Telecallers & Field Collection Exe (15-20K) Ameerpet, Yousafguda, Mehdipatnam to Work for Loans Cards, 2 Wheeler, Ph : 9542423344, 9391722255 [HA-10870]

■ Wanted Male / Female Helpers (Free Residence & Salary) Also Bible Trained Graduates as Ministry Assistants with interest in relief / social work Peace Mission, Malkajgiri. Ph : 9440965161 [H-796840]

■ Wanted Female Telecallers, Freshers or Experienced. Fixed Salary. Good Incentives. Call: 9553800026, 9121599893 [H-797457]

■ JB Infra Group Required Marketing Executives Effective Communication Skills, Experience in Real Estate Contact: Ph : 8919654821 [HA-5331]

■ Urgently Required Male Security Guards Location Ghatkesar, Tharamathipet, Shameerpet Free Uniform, Accommodation Available, Qly: 10th above, Ph:9989187157, 9985095955 [H-796839]

■ Wanted AC, Fridge, WM, TV, CCTV, Moter Mechanic and Electrician and Helpers, Contact: 7989668128, 9030190919 [HA-10397]

FACULTY TEACHERS

■ Wanted Teachers For Pre-primary & High school. Maths, social, Physics & Eng Subjects. SVR High School, Road no 12,B.Hills. Ph: 7032972345, 6305095499 [H-797569]

■ Urgently Required H.M. & Teachers for All Subjects I to VII at Vanasthalipuram. Contact: 9000977413, 9000405997 [H-781408]

■ Teachers Required to Teach all Subjects from Nursery to 10th Class. Kukatpally. Ph : 9848828953, 8500422622 [H-792865]

■ Raj Elit Academy, Tutions 1 St. to Inter Teachers Vacancy for all Subjects I-X, Inter, IIT & Marketive Executives Required L.B. Nagar, Ph: 9912955610 [H-793658]

■ Exp. Teachers for Pre Primary & Primary classes, All subjects, English Medium (CBSE) Sanskriti Global Preschool, Road No. 3, Sainagar, Nagole : ✆ 96422 58258 [B-716]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్
3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు), ప్రతి అదనపు లైనుకు రూ. 540/-

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహిదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

జోన్ సెంటర్స్

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

క్లుప్తంగా...

రంజాన్ కానుకల పంపిణీ



పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

వెంకటేశ్వరకాలనీ: బంజారాహిల్స్ రోడ్ నెం. 10లోని మదీనా ఈ మసీదు వద్ద శనివారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రంజాన్ తోఫాలను ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరికీ తోఫాలు అందుతాయని ఏ ఒక్కరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. అవసరమైతే ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తామని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, నేతలు రాములు చౌహాన్, జావెద్ తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణకు దళితరత్న అవార్డు



సత్యనారాయణకు అవార్డును అందిస్తున్న దృశ్యం

వెంగళరావునగర్: యూసుఫ్‌గూడ డివిజన్‌కు చెందిన సమాజ సేవకులు, టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సత్తారం సత్యనారాయణకు దళితరత్న అవార్డు లభించింది. బాబూ జగ్జీవన్‌రామ్-అంబేడ్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ మేడి పాపయ్య ఆయనకు ఈ అవార్డును బహూకరించారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా శనివారం యూసుఫ్‌గూడలో సత్తారం సత్యనారాయణ విలేకరులతో మాట్లాడుతూ... దళితరత్న అవార్డుకు తనను ఎంపిక చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

డెంటల్ క్లినిక్ ప్రారంభం



క్లినిక్‌ను ప్రారంభిస్తున్న నటి లక్ష్మి మంచు

బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నెం. 10లో డాక్టర్ అఫ్రీన్ భాను ఏర్పాటు చేసిన బ్రిల్లారే హెయిర్, స్కిన్, డెంటల్ క్లినిక్‌ను శనివారం నటి లక్ష్మి మంచు ప్రారంభించారు. ఓరల్, చర్మ, ఆరోగ్య సంబంధమైన చికిత్సల కోసం అత్యంత నైపుణ్యం కలిగిన వైద్యులు ఇక్కడ ఉన్నారని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. జుట్టు, చర్మ, దంత ఆరోగ్యానికి సమగ్రమైన చికిత్సను ఇక్కడ అందిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి క్లినిక్ అందుబాటులోకి రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా లక్ష్మీ మంచు ఆస్పత్రి బృందాన్ని ప్రశంసించారు.

సందడిగా ఇఫ్తార్



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంఐఎం నేత అన్వర్

శ్రీనగర్‌కాలనీ: ఎల్లారెడ్డిగూడలో ఎంఐఎం శ్రీనగర్‌కాలనీ శాఖ ప్రెసిడెంట్ షేక్ జాఫర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు సందడిగా సాగింది. ఇఫ్తార్‌లో ఎంఐఎం సీనియర్ నేత అన్వర్ సదత్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నేతలు మాజిద్, యూసుఫ్, హుస్సేన్, నిజాం, సల్మాన్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

రహమత్‌నగర్: తాగు నీరు, సీవరేజి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్నామని జలమండలి డీజీఎం వాహబ్ తెలిపారు. హబీబ్ ఫాతీమానగర్ ఫేజ్-2 బస్తీలో సీవరేజి సమస్యలను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా డీజీఎం మాట్లాడుతూ... వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నామన్నారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పైప్‌లైన్ల మరమ్మతులు చేపడుతున్నామన్నారు. జలమండలి మేనేజర్ రాజేందర్, బస్తీ బీఆర్ఎస్ నాయకులు గని, జాఫర్ హుస్సేన్, జలమండలి సిబ్బంది పాల్గొన్నారు.

పందికొక్కులు బాబోయ్!

- కాలనీ సమావేశాల్లో స్థానికుల ఫిర్యాదులు
- కంగుతింటున్న అధికారుల బృందాలు
- తమ వద్ద పరిష్కారం లేదని చేతులెత్తేసిన వైనం
- త్వరలో కనుగొంటామంటూ వెళ్లిపోయిన అధికారులు



ఆనంద్‌బంజారా కాలనీలో పర్యటిస్తున్న అధికారులు

బంజారాహిల్స్: వీధి కుక్కల గొడవ, పందుల గొడవ, చెత్తాచెదారం, వీధి దీపాలు ఇలాంటి సమస్యలు సాధారణంగా అందరూ చెప్పేవే. అయితే ఫిలింనగర్ కాలనీలో మాత్రం తాము తీవ్రంగా ఎదుర్కొంటున్న సమస్య అధికారుల ముందు పెట్టి పరిష్కరిస్తారా లేదా అంటూ ప్రశ్నించారు.

> పందికొక్కులు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి... తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.. ఇంట్లో సామాన్లు అన్నీ పాడవుతున్నాయి.. వీటిని అంతమొందించేందుకు మీ దగ్గర ఏదైనా మందు ఉందా..? లేకపోతే ఏదైనా మందు పేరు చెబితే మేమైనా తెప్పించుకొని స్ప్రే చేస్తాం.. అంటూ ఫిలింనగర్ కాలనీవాసులు తమ వద్దకు వచ్చిన వివిధ శాఖల అధికారుల బృందం ముందు గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సరి కొత్త బెడదను తెలుసుకున్న అధికారులు కంగుతిన్నారు.

- ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, ఎంటమాలజీ తదితర విభాగాల అధికారుల బృందం కాలనీ పర్యటనలు చేపట్టి అక్కడ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నది.
- కాలనీ సంక్షేమ సంఘాలతో ఏర్పాటు చేస్తున్న ఈ సమావేశాల్లో భాగంగా ఫిలింనగర్ కాలనీలో కూడా అధికారులు సమావేశం ఏర్పాటు చేసి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మెజార్టీ కాలనీవాసులు తాము పందికొక్కుల బెడదను తీవ్రంగా ఎదుర్కొంటున్నట్లు వెల్లడించారు. ఈ సమస్యకు ఇప్పటికిప్పుడు తమ వద్ద పరిష్కారం లేదని ఆలోచించి తెలియజేస్తామని ఆ క్షణంలో అధికారులు తప్పించుకున్నారు.
- ఫిలింనగర్ కాలనీలో రోడ్లు ఇరుకుగా ఉన్నాయని రోడ్లకు రెండువైపులా అక్రమ పార్కింగ్‌ల సమస్య తీవ్రంగా ఉందని సొసైటీ కార్యదర్శి కాజా సూర్యనారాయణ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా ఫిలింనగర్ రోడ్ నెం. 7లో ఫైర్ స్టేషన్ ఉందని ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఫైర్ ఇంజన్లు రోడ్డెక్కాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలియజేశారు. కొన్ని చోట్ల వీధి దీపాలు వెలగడం లేదని గుర్తు చేశారు.
- అలాగే గార్బేజ్ సమస్య కూడా పలుచోట్ల తలెత్తుతుందని వెల్లడించారు. సొసైటీ కాంప్లెక్స్, అపోలో జనరల్ ఆస్పత్రి రోడ్డులో ఫుట్‌పాత్ ఆక్రమణలు పెరిగిపోయాయని, జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారని ఆరోపించారు.
- రోడ్ నెం. 6లో ప్లాస్టిక్ కవర్లలో చెత్తాచెదారాన్ని తీసుకొచ్చి రోడ్ల పక్కన విసిరేస్తున్నారని మహిళలు ఆరోపించారు. సాయిబాబా గుడి నుంచి ప్రధాన రోడ్డు వరకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఇక్కడ నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయిన ఆధారాలతో సహా వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో మంచినీటి సమస్య నెలకొందన్నారు. ఇంకొన్ని చోట్ల వీధి కుక్కల బెడద తీవ్రరూపం దాల్చిందని బయటికి వెళ్లాలంటే భయంభయంగా ఉందంటూ అధికారులకు వెల్లడించారు. చెట్ల కొమ్మలు అడ్డుగా ఉంటూ రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందన్నారు.



ఫిలింనగర్ కాలనీలో సమావేశమైన వివిధ శాఖల అధికారులు

- సమావేశంలో కాలనీవాసులు, సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ, 'మా' ఉపాధ్యక్షులు మాదాల రవి, సొసైటీ సభ్యుడు నిరంజన్, భాస్కర్ నాయుడు, బాలరాజు, రఘు, అద్దాల చంటి, ఆర్టిస్ట్ అనిల్, నాగేశ్వర్‌రావు, రాంమోహన్‌రావు, పురుషోత్తంరెడ్డి, రామకృష్ణతో పాటు అధికారులు పాల్గొన్నారు.

ఆనంద్ బంజారా కాలనీలో...

కాలనీ ముంగిట్లోకే అధికారుల బృందం కార్యక్రమంలో భాగంగా నోడల్ అధికారి మణిపాల్ ఆధ్వర్యంలో శనివారం బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని ఆనంద్‌బంజారా కాలనీలో స్థానికులతో అధికారులు సమావేశం అయ్యారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా గార్బేజ్ సమస్యను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని చోట్ల వీధి దీపాలు వెలగడం లేదని ఆరోపించారు.

నేడు సరన్‌నగర్‌లో టెడెక్స్ ప్రదర్శన

బంజారాహిల్స్: దయాల్‌బాగ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్స్ (డీఈఐ), డీమ్డ్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల ప్లేస్‌మెంట్ అసిస్టెంట్స్ సెల్ (అపాక్) ఆధ్వర్యంలో ఆదివారం కొంపల్లి సైనిక్‌స్కూల్ సమీపంలో ఉన్న సరన్‌నగర్ కాలనీ ఫేజ్-2లో ప్రత్యేక ఎగ్జిబిషన్ (టెక్స్‌టైల్స్ అండ్ డ్రెస్ ఎగ్జిబిషన్-టెడెక్స్) ఏర్పాటు చేసినట్లు రాధాస్వామి సత్సంగ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.వి.రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సందర్శకులకు అనుమతి ఉంటుందన్నారు. ఈ ఎగ్జిబిషన్‌కు ప్రవేశం ఉచితమన్నారు. తెలంగాణ టెక్స్‌టైల్స్ శాఖ జాయింట్ డైరెక్టర్ ఇందుమతి ఈ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తారని, హ్యాండీక్రాఫ్ట్స్, టెక్నికల్, ట్రైనింగ్ హెడ్ ప్రొఫెసర్ పరుల్ భట్నాగర్ కూడా ఈ ప్రదర్శనకు హాజరవుతారని తెలిపారు. టెడెక్స్, డీఈఐకి చెందిన దుస్తుల డిజైనింగ్, టెక్స్‌టైల్ డిజైనింగ్ కోర్సుల వ్యవస్థాపకులు, విద్యార్థులు తయారు చేసిన ఉత్పత్తులు ఇక్కడ ప్రదర్శిస్తారని, విక్రయాలు కూడా ఉంటాయన్నారు. ఈ ప్రదర్శన ద్వారా మహిళా సాధికారత, జీవనోపాధికి కృషి చేస్తున్నామన్నారు. బ్లాక్ ప్రింటింగ్ చీరలు, దుప్పట్టాలు, బెడ్‌షీట్‌లు, దివాన్‌సెట్లు, పిల్లో కవర్లు, జ్యూట్ కాన్వాస్ బ్యాగులు, జెంట్స్ కుర్తాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవబోతున్నాయని అన్నారు. విశాఖపట్నం, ముంబై, విజయనగరం, సికింద్రాబాద్, ఫరీదాబాద్, విజయవాడ, కర్నూలు, దయాల్‌బాగ్, బొల్లారం తదితర ప్రాంతాల్లోని దయాల్‌బాగ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్‌ల విద్యార్థులు పాల్గొంటున్నారని వెల్లడించారు.

కరోనా కొత్త రూపం దాల్చింది.. జాగ్రత్త సుమా!

కలియుగ సిద్ధ గురువు మర్మ యోగి మన్ సిద్ధర్ హెచ్చరిక



మాట్లాడుతున్న మర్మ యోగి మన్ సిద్ధర్

పంజగుట్ట: కరోనా మహమ్మారి రూపాంతరం చెంది కొత్త వేరియంట్స్‌గా త్వరలోనే మరోమారు విజృంభించనుందని రాబోయే రెండు, మూడు నెలలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలియుగ సిద్ధ గురువు మర్మ యోగి మన్ సిద్ధర్ తెలిపారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఓపెన్ సొసైటీ ఫర్ స్పిరిచువల్, సైన్స్ రీసెర్చ్ అండ్ అవేకనింగ్ (ఓప్ర) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కరోనా వస్తుందని గతంలో తాను ముందే చెప్పానని గుర్తుచేశారు. మహమ్మారి విషయంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కరించండి



సమస్యలు తెలుసుకుంటున్న విజయారెడ్డి

పంజగుట్ట: అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కాలనీల్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి అధికారులకు సూచించారు. ప్రజలతో నేరుగా సంప్రదింపుల కార్యక్రమంలో భాగంగా శనివారం వివిధ శాఖల అధికారులతో కలిసి సోమాజిగూడ బస్తీ, సంగీత్‌నగర్‌లలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలు ఆమె దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులు అక్కడే నోట్ చేసుకుని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు కృష్ణబాబు, డాక్టర్ ఇసాక్, భాస్కర్, మమత, వినోద్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రశ్నించే గొంతుకను నొక్కేస్తున్న బీజేపీ'

లిబర్టీ: ప్రశ్నించే గొంతుకలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అణచివేస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ కోర్ కమిటీ సభ్యుడు డాక్టర్ డి.సుధాకర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థ లక్ష్యానికి విరుద్ధంగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇప్పటికే పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలపై, మంత్రులపై కేసులు నమోదు చేసిన బీజేపీ ప్రభుత్వం తాజాగా ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కి సీబీఐ సమన్లు జారీ చేయటాన్ని ఆయన తప్పుపట్టారు. శనివారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... సీబీఐ, ఐటీ, ఈడీ తదితర వ్యవస్థలను కేంద్ర ప్రభుత్వం వినియోగించుకొని విపక్షాలపై దాడికి పాల్పడుతోందన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తూ కేంద్రంలోని ప్రధాన సంస్థలను ప్రధాని నరేంద్రమోదీ తన గుప్పిట్లో పెట్టుకొని తన మాట వినని వారిపై కేసులు నమోదు చేస్తూ అరెస్టులు చేయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ప్రజల ఆదరణతో నిర్దోషులుగా బయటకు వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

జనాభాకు అనుగుణంగా ఎంపీల సంఖ్య పెంచాలి



బంజారాహిల్స్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలను శనివారం అంబేడ్కర్ యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బీఎస్. రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అంబేడ్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి 'డాక్టర్ బీఆర్ అంబేడ్కర్-ఓబీసీ కమ్యూనిటీలు' అనే అంశంపై స్మారక ఉపన్యాసం చేశారు. డాక్టర్ అంబేడ్కర్ ఓబీసీలకు విద్యను అందుబాటులో ఉంచాలని అనేక సందర్భాల్లో ప్రస్తావించారని అన్నారు. ఇప్పుడిప్పుడే ఓబీసీలు క్రమంగా అభివృద్ధి చెందుతూ మేల్కొంటున్నారని అన్నారు. దేశ జనాభాలో 50 శాతానికి పైగా వారేనని, వారిపైనే దేశ భవిష్యత్ ఆధారపడిందనే విషయం మరువకూడదని అన్నారు. దేశ జనాభాకు అనుగుణంగా ఎంపీల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని, అప్పుడే బీసీలకు చట్టసభల్లో సరైన ప్రాధాన్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ప్రొఫెసర్ కె.సీతారామారావు, డాక్టర్ ఏవీఎన్.రెడ్డి, ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, డాక్టర్ రజిని, వడ్లాణం శ్రీనివాస్, ఆనంద్ పవార్, ఎన్వీకే రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి కల్యాణం

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్‌లోని టీటీడీ టెంపుల్‌లో ప్రతి శనివారం శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం కల్యాణోత్సవాలను కనుల పండువగా అర్చకులు నిర్వహించారు. రూ. వెయ్యి రుసుము చెల్లించిన దంపతులు శ్రీవారి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చని, తిరుమల తరహాలోనే ఇక్కడా శ్రీవారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఏఈవో జగన్మోహనాచార్యులు వెల్లడించారు. ప్రతి శనివారం వేడుకల్లో పాల్గొనేందుకు, శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణం కనులారా తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో విచ్చేస్తున్నారన్నారు. ఇందుకు ఆలయంలో సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



అక్రమాలను ప్రశ్నిస్తే బేడీలా

ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ

పంజగుట్ట: రాష్ట్రంలో అన్యాయాలు, అక్రమాలు చేసేవారు హాయిగా ఉంటే, విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసే ఏబీవీపీ విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు బనాయించి చేతులకు బేడీలు వేసి రోడ్డుపై తీసుకెళ్తున్నారని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రేటర్ సెక్రటరీ శ్రీకాంత్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కమల్‌సురేష్‌తో కలిసి ఆమె మాట్లాడుతూ... ఇటీవల సిరిసిల్ల జిల్లాలో ఓ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థిని స్కూల్ ఫీజు కట్టలేదని నడిరోడ్డుపై వదిలేసిన తీరుపై ఏబీవీపీ స్పందించి స్కూల్ యాజమాన్యాన్ని ప్రశ్నించిన విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు బనాయించి రిమాండ్‌కు తరలించారన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలు, విద్యార్థుల సమస్యలపై పోరాడితే బేడీలు వేసి చెప్పులు లేకుండా రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్తారా? అప్పుడు ఖమ్మంలో రైతులకు బేడీలు వేసి రోడ్డుపై తీసుకెళ్లారు.. ఇప్పుడు విద్యార్థి సంఘం నాయకులకు బేడీలు వేసి తీసుకెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఎంతమందిని అరెస్టు చేసినా వైఫల్యాలను ఎత్తిచూపుతూనే ఉంటామని అరెస్టులు చేస్తే మీ జైళ్లు కూడా సరిపోవన్న విషయాన్ని గ్రహించాలన్నారు. టీఎస్‌పీఎస్సీ లీకేజీ బయటపడి నెల గడుస్తున్నా ఇప్పటివరకు ముఖ్యమంత్రి స్పందించలేదని, ఒకప్పుడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగాలు చేస్తే ఇప్పుడు ఉద్యోగాల కోసం ప్రాణత్యాగాలు చేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. టీఎస్‌పీఎస్సీ లీకేజీ చేసినవారిని గుర్తించి వారికి బేడీలు వేసి తీసుకెళ్లాలని, టీఎస్‌పీఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని, సిట్టింగ్ జడ్జి లేదా సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

జూబ్లీహిల్స్‌లో 'బీఆర్ ప్యానెల్స్'



బీఆర్ ప్యానెల్స్ స్కూలర్ నెక్స్‌ను ఆవిష్కరిస్తున్న సాగరిక తదితరులు

బంజారాహిల్స్: మాడ్యూలర్ కిచెన్, వార్డ్‌రోబ్ తయారీదారు ఇటీరియర్ డిజైన్ కంపెనీ అయిన బీఆర్ ప్యానెల్స్ త్వరలో జూబ్లీహిల్స్‌లో తమ ఎక్స్‌పీరియన్స్ ఎంటర్‌లో స్కూలర్ నెక్స్ట్ జర్మన్ ప్రీమియం కిచెన్లను అందుబాటులోకి తీసుకురానుందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.సాగరిక తెలిపారు. ఇందుకు సంబంధించిన ఆవిష్కరణ కార్యక్రమం శనివారం జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన డిజైన్ అవార్డ్స్ సందర్భంగా సంస్థ ప్రకటించింది. మున్సిపల్ పరిపాలనా శాఖ ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ సమక్షంలో ఈ ప్రకటన చేయడమే కాకుండా ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాగరిక మాట్లాడుతూ... మాడ్యులర్ కిచెన్లు, వార్డ్‌రోబ్‌ల కోసం కస్టమర్ల అవసరాలను మరింత మెరుగ్గా అర్థం చేసుకోవడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. డిజైనర్లకు ప్రత్యేకంగా డిజైన్ అవార్డులను ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు.

పూలే దంపతుల 150 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

లిబర్టీ: సామాజిక విప్లవకారుడు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన జ్యోతిరావుపూలే దంపతుల 150 అడుగుల విగ్రహాన్ని తెలంగాణ ప్రభుత్వం నగర నడిబొడ్డులో ఏర్పాటు చేయాలని బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు డి.కుమారస్వామి విజ్ఞప్తి చేశారు. బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాన్ని ధారపోసిన సామాజిక సంస్కర్త పూలే అని ఆయన అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ప్రధానంగా అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ చరిత్రలో నిలిచిపోయారన్నారు. అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన తరహాలోనే హైదరాబాద్ మహానగరంలోని ప్రధాన కూడలిలో సామాజిక విప్లవ యోధుడు పూలే దంపతుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి దేశానికి 70 కోట్ల మంది బీసీల ఆదరణ పొందాలని సూచించారు.

బస్తీల్లో తాగునీటి సరఫరాపై పర్యవేక్షణ అవసరం



మసీదుగడ్డలో పర్యటిస్తున్న కార్పొరేటర్ దేదీప్య విజయ్

వెంగళరావునగర్: వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా, లోప్రెషర్ ఇతరత్రా అంశాలపై ఎదురయ్యే ఇబ్బందులపై నిరంతరం బస్తీల్లో పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జలమండలి సిబ్బందికి కార్పొరేటర్ దేదీప్య విజయ్ సూచించారు. కొంతకాలంగా ఈస్ట్ రహమత్‌నగర్, జవహర్‌నగర్, మసీదుగడ్డ తదితర ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు, మురుగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నట్టు పలువురు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ దేదీప్య విజయ్ శనివారం ఆయా ప్రాంతాలను సందర్శించారు. అనంతరం స్థానికులను తమ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోజుమార్చి రోజు రావాల్సిన మంచినీరు సరిగ్గా రావడం లేదని వారు ఆమెకు తెలియజేశారు. సరిగ్గా అరగంట కూడా నీరు ఇవ్వడం లేదని అన్నారు. దాంతో ఆమె జలమండలి సిబ్బందిని పిలిపించి వారికి సమస్యను వివరించారు. రోజుమార్చి రోజు నీటిని సరఫరా అయ్యేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. టీఆర్ఎస్ నాయకులు విజయ్‌కుమార్, జహంగీర్, కృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆకలి తీర్చే దారేది?

> నిరాశ్రయులు, యాచకులు, అనాథలు, రోగుల సహాయకులకు 24 గంటల పాటు ఆహారం అందుబాటులో ఉండాలని... ఏ ఒక్కరూ ఆకలితో ఉండదారనే మహోన్నతాశయంతో ఫీడ్ ద నీడ్ సంస్థ రద్దీ ప్రాంతాల్లో ఆపిల్ ఫ్రిడ్జ్ పేరుతో రిఫ్రిజిరేటర్లను జీహెచ్ఎంసీ సహకారంతో ఏర్పాటు చేసింది. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఫీడ్ ద నీడ్ ఆపిల్ ఫ్రిడ్జ్‌లు ప్రారంభంలో మంచి ఆదరణ చూరగొన్నాయి. అయితే క్రమేపీ వాటి నిర్వహణలో నిర్లక్ష్యం.. ఇతరత్రా కారణాలతో అవి అలంకారప్రాయంగా తయారయ్యాయి.



బసవతారకం కేన్సర్ ఆస్పత్రి వద్ద నిరుపయోగంగా ఫీడ్ ద నీడ్ ఆపిల్ ఫ్రిడ్జ్

- నిరుపయోగంగా ఆపిల్ ఫ్రిడ్జ్‌లు
- జీహెచ్ఎంసీ నిర్వాకంతో మట్టికొట్టుకుపోయిన పెద్దు
- వినియోగంలోకి తీసుకురావాలంటున్న పేదలు

బంజారాహిల్స్: ఇళ్లల్లో మిగిలిపోయిన ఆహార పదార్థాలు, బ్రెడ్, బిస్కెట్లు, అల్పాహారాలను పలువురు ఆయా ఫ్రిడ్జ్‌లలో పెడితే అవసరమైన వారు వాటిని తీసుకొని తినేలా ఏర్పాట్లు చేశారు. కొంత మంది తమ పుట్టిన రోజులు, వివాహ మహోత్సవాలు, శుభకార్యాల సందర్భంగా కూడా ఆహారాన్ని తీసుకొచ్చి ఇందులో ఉంచేవారు.

- అవసరమైన వారంతా ఈ ఆహారాన్ని తినేవారు. 2019 జనవరి 31వ తేదీన మొట్టమొదటి ఆపిల్ ఫ్రిడ్జ్‌ను జూబ్లీహిల్స్ చెక్‌పోస్టులో చిరంజీవి బ్లడ్ బ్యాంకు పక్కన అట్టహాసంగా ప్రారంభించారు. ఈ పథకం చాలా మందికి నచ్చింది. ఎంతో మంది దాతలు ముందుకొచ్చారు.
- ఈ క్రమంలో బంజారాహిల్స్‌లోని బసవతారకం కేన్సర్ ఆస్పత్రి వద్ద రెండో రిఫ్రిజిరేటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇలా ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రి, శ్రీనగర్ కాలనీ, ఫిలింనగర్, ఖైరతాబాద్, సోమాజిగూడ తదితర ప్రాంతాల్లో కూడా డజనుకు పైగా ఆపిల్ ఫ్రిడ్జ్‌లు ఏర్పాటయ్యాయి.
- పట్టుమని పది నెలలు కూడా ఇవి అందుబాటులో లేకుండా పోయాయి. మెల్లమెల్లగా ఆహారం అవసరమైన వారికి దూరం కాసాగాయి. వీటిని జీహెచ్ఎంసీ అధికారులు పర్యవేక్షించేవారు. నిత్యం జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య సిబ్బంది ఈ ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకున్నారు.
- ఏడాది తిరగకుముందే ఈ ఫ్రిడ్జ్‌లు దుమ్ముపట్టిపోయి కొన్ని శిథిలావస్థకు చేరాయి. మరి కొన్ని మురికి కుపాలకు నిలయంగా మారాయి.
- నిర్వహణలేక దుర్గంధ భరితంగా తయారై అధ్వాన స్థితికి చేరుకున్నాయి. ప్రస్తుతం నగర వ్యాప్తంగా ఉన్న 36కుపైగా ఆపిల్ ఫ్రిడ్జ్‌లు ఆహారం అవసరమైన వారికి పూర్తిగా దూరమయ్యాయి.
- 24 గంటల పాటు ఆహారాన్ని అందించే విధంగా ఏర్పాట్లు చేసిన ఈ ఆపిల్ ఫ్రిడ్జ్‌లు ప్రస్తుతం పూర్తిగా తెరమరుగయ్యాయి. జీహెచ్ఎంసీ, సంబంధిత స్వచ్ఛంద సంస్థ నిర్లక్ష్యానికి ఈ ఆపిల్ ఫ్రిడ్జ్‌లు బలయ్యాయని చెప్పాలి.
- ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వీటిని వినియోగంలోకి తీసుకురాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తద్వారా ఎంతో మంది ఆకలి తీరే అవకాశం ఉంది.

రామోజీరావు ఓ విషసర్పం

చంద్రబాబు కరపత్రం.. ఈనాడు

- అక్రమాలకు వజ్రాయుధం.. ఈ పత్రిక
- మార్గదర్శిలో రూ.వేల కోట్ల డిపాజిట్లు మళ్లించిన మాట వాస్తవమే..
- డిపాజిటర్ల భవిష్యత్తు కోసం ప్రభుత్వం మార్గదర్శిపై విచారణ చేయడం మంచి పని
- ఎన్టీఆర్‌ని చాలా వేధించారు.
- చంద్రబాబు ఏడ్వడానికి.. రామోజీ మంచంపై పడుకోవడానికి కారణం అదే
- చేసిన పాపాలు తిరిగి తగులుతాయని రామోజీ, బాబును చూస్తే తెలుస్తోంది
- 'సాక్షి' ఇంటర్వ్యూలో రామోజీరావు తోడల్లుడు, డాల్ఫిన్ అప్పారావు సంచలన వ్యాఖ్యలు



సాక్షి, విశాఖపట్నం: రామోజీరావు ఓ విషసర్పమని ఆయన తోడల్లుడు డాల్ఫిన్ అప్పారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈనాడును అడ్డుపెట్టుకుని రాయలసీమ, ఉత్తరాంధ్రలపై విషం కక్కుతున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా అమరావతిలో కొన్ని భూముల కోసం విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. ఈనాడు పత్రిక చంద్రబాబు కరపత్రికగా మారిపోయిందన్నారు. గతంలో ఎన్టీఆర్‌ను పదవీచ్యుతుడిని చేసినట్టే ఇప్పుడు సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజల గుండెల్లో కొలువైన వైఎస్ జగన్‌ను కూడా గద్దె దించాలని కుట్రలు చేస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. మార్గదర్శి చిట్‌ఫండ్స్ అక్రమాల కేసులో సీఐడీ అధికారులు ఏ–1గా ఉన్న రామోజీరావును, ఏ–2గా శైలజా కిరణ్‌ను విచారిస్తున్న నేపథ్యంలో సంస్థలో లోపాలు, నిధుల మళ్లింపులను మార్గదర్శిలో చాలా కీలకంగా వ్యవహరించిన రామోజీరావు తోడల్లుడు డాల్ఫిన్ అప్పారావు వివరించారు. ఈ మేరకు 'సాక్షి'కి ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే..

ఈగో ఫీలింగ్‌తో ఈనాడు ప్రారంభమైంది..

ఒకసారి కేఎల్ఎన్ ప్రసాద్‌తో రామోజీరావు మాట్లాడుతున్న సమయంలో మాటామాటా పెరిగింది. పేపర్ ప్రారంభించడమంటే సులభం కాదన్న మాటలతో రామోజీలో ఈగో ఫీలింగ్ తలెత్తింది. ఎందుకు సులభం కాదో చూద్దామని మొదలుపెట్టాలని నిర్ణయించుకున్నారు. 1974 ఆగస్టు 10న ఫౌండర్ ఎండీగా నేను వ్యవహరిస్తూ ఈనాడు ప్రారంభించాం. నంబర్‌వన్ పేపర్‌గా వచ్చేంత వరకూ నేను కృషి చేశాను.

రామోజీ దీన్ని ఓర్వలేకపోయారు..

మార్గదర్శి చిట్‌ఫండ్స్ చిన్నగా ప్రారంభమైంది. ఆ తర్వాత రామోజీకి బ్రాంచ్‌లు విస్తరించాలన్న ఆలోచన వచ్చింది. విజయవాడ వచ్చినప్పుడు నన్ను పిలిచి మార్గదర్శి చిట్‌ఫండ్స్ విస్తరిస్తామని చెప్పారు. విజయవాడలో మొదటి బ్రాంచ్ ఏర్పాటు పనుల్ని రెండు మూడు నెలల్లోనే ప్రారంభించాం. ఆ తర్వాత విశాఖపట్నం, గుంటూరు, రాజమండ్రి, నెల్లూరు సహా 8 బ్రాంచ్‌లను వెంటనే మొదలుపెట్టాం. క్రమంగా చిట్స్ పెరిగాయి. అప్పట్లో ఆ నగదును ఎటూ మళ్లించకపోవడంతో మార్గదర్శి బాగానే ఉంది. ఇంతలో ఈనాడు క్రమంగా విస్తరించి నంబర్‌వన్‌గా మారింది. ఆ తర్వాత డాల్ఫిన్ హోటల్‌పై దృష్టిసారించాం. ఆ బాధ్యతలు కూడా నేనే తీసుకొని.. అద్భుతంగా తీర్చిదిద్దాను. ఈనాడు, డాల్ఫిన్.. ఇలా అన్నింటిని లీజుకు తీసుకున్న స్థలాల్లోనే నడిపాం. అందుకే మాకు లీజు మాస్టర్లు అని పేరొచ్చింది. నన్ను చూసే ఆ స్థల యజమానులు లీజులకు ఇచ్చారు. దీన్ని కూడా రామోజీ ఓర్వలేకపోయారు. నేను ఎదిగిపోతానేమోననే భయం రామోజీని వెంటాడింది.

అప్పటికే రూ.వేల కోట్లు మళ్లించేశారు..

ఒక స్థాయి వరకూ డిపాజిట్లు తీసుకునేంత వరకూ మార్గదర్శి చిట్‌ఫండ్స్ బాగానే ఉంది. ఈ డిపాజిట్లను మొదట ఈనాడు, డాల్ఫిన్ విస్తరణకు తరలించాం. ఎక్కడా ఇబ్బంది కలగకుండా.. లాభాలు రాగానే తిరిగి మళ్లీ మార్గదర్శిలోకి మళ్లించేవాళ్లం. అయితే.. సుప్రీంకోర్టు నిబంధనలను కఠినతరం చేసింది. ఆ సమయంలో ఒక సుప్రీంకోర్టు జడ్జి అభిప్రాయాల్ని తీసుకున్నాం. దాని లూప్‌హోల్‌ని పసిగట్టిన రామోజీరావు మార్గదర్శి డిపాజిట్లను మళ్లించడం మళ్లీ మొదలు పెట్టారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) హెచ్చరించడంతో నిధుల మళ్లింపును నిలుపుదల చేశారు. అయితే అప్పటికే రూ.వేల కోట్లు మళ్లించేశారు. ఈనాడు అప్పటికే అగ్రస్థానానికి చేరుకోవడంతో ఎవరూ అడ్డు చెప్పలేకపోయారు. ఆ సమయంలో ఉండవల్లి అరుణ్ కుమార్ దీనిపై పోరాటం మొదలుపెట్టారు.

వైఎస్సార్ చొరవతో కొంతమందికి చెల్లింపు

2,600 మంది కష్టమర్ల సొమ్ముని వెంటనే కట్టాలని ఆర్‌బీఐ మార్గదర్శకాలు జారీ చేసింది. అప్పటికప్పుడు సొమ్ములు తిరిగి వెనక్కు తీసుకురాలేని తరుణంలో వివిధ అంతర్జాతీయ కంపెనీలతో రామోజీరావు చర్చలు జరిపారు. అయితే అంత పెద్దమొత్తం ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రాలేదు. దీంతో రామోజీ.. చంద్రబాబుని సంప్రదించారు. ఆయన రిలయన్స్‌ని, నిమేష్ అంబానీ అనే బ్రోకర్‌ని పట్టుకున్నారు. రామోజీ సంస్థల షేర్లు ఒక్కోటి రూ.500గా ఉంటే రూ.5 వేలుగా చూపించి నిధులు తెచ్చారు. తద్వారా 2,600 మంది కష్టమర్లలో కొంతమందికి చెల్లించారు. అయితే ఎంతమందికి ఇచ్చామనే వివరాల్ని ఇప్పటికీ రామోజీ బయటపెట్టలేదు. పైగా ఎవరూ ఫిర్యాదు చేయలేదని వాదిస్తుంటారు. అంత పెద్ద వ్యక్తిపైన ఫిర్యాదు చేస్తే.. తమ భవిష్యత్తు ఏమవుతుందనే భయంతోనే డిపాజిటర్లు వెనకడుగు వేశారు. అది కూడా ఆ రోజుల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం అప్రమత్తమవ్వడంతోనే కొంతమందికి చెల్లించారు.

లెక్కలన్నీ పక్కాగా ఉంటే భయమెందుకు?

వచ్చిన చిట్స్ మొత్తాన్ని రామోజీ ఇష్టం వచ్చినట్లు మళ్లించేస్తుంటే.. భవిష్యత్తులో ఏ చిన్న పొరపాటు జరిగినా లక్షల మందికి ఎలా చెల్లించగలరు? ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొనాల్సిన అవసరం ఉంది. మార్గదర్శి డిపాజిటర్ల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకే ప్రభుత్వం మార్గదర్శిపై విచారణ ప్రారంభించడం చాలా మంచిపని. లెక్కలన్నీ పక్కాగా ఉన్నప్పుడు రికార్డులు ఇవ్వడానికి భయమెందుకు?

మూడో వ్యక్తికి తెలియకుండా రామోజీ, శైలజ జాగ్రత్తపడ్డారు..

మార్గదర్శిలో మేనేజర్లు అకౌంట్స్ చేయడం, రిజిస్టర్స్ నిర్వహించడం మొదలైనవన్నీ చేయాల్సి ఉంటుంది. కానీ.. వారందర్నీ రామోజీ డమ్మీలుగా చేసేశారు. ఏ బ్రాంచ్‌లో డబ్బులు వచ్చినా ప్రధాన కార్యాలయానికి పంపించాలనే హుకుం జారీ చేశారు. వివిధ జిల్లాల్లో వసూలైన చిట్స్ డబ్బులు మొత్తం ప్రధాన కార్యాలయంలోనే ఉంటాయి. ఏ జిల్లాలో ఎన్ని డిపాజిట్లు ఉన్నాయి.. ఎంత మొత్తం వస్తుంది.. అనేది ఎవరికీ తెలీదు. ఇందులో ఏం జరుగుతుందనేది మూడో వ్యక్తికి కూడా తెలియకుండా రామోజీ, శైలజ జాగ్రత్తపడ్డారు.

రామోజీ భయపడ్డారు..

మార్గదర్శిపై సీఐడీ దాడులతో రామోజీ భయపడ్డారు. అందుకే మంచం పట్టినట్లు కనిపించారు. దాని వల్ల ఎక్కువగా ప్రశ్నించరని అనుకున్నారు. కానీ.. అది వర్కవుట్ కాలేదు. ఆ ఫొటో (మంచంపై పడుకున్న రామోజీని సీఐడీ విచారిస్తున్న) చూశాక నాకే ఆశ్చర్యమనిపించింది. ఆ స్థితిని చూసినప్పుడు ఈ మధ్య చంద్రబాబు ఏడ్చిన విషయం గుర్తొచ్చింది. గతంలో ఆరోగ్యం కూడా బాగోలేని ఎన్టీఆర్‌ని చంద్రబాబు, రామోజీ కలిసి ఏడిపించారు. చాలా మానసిక వేదనకు గురిచేశారు. రామోజీ మంచంపై పడుకోవడానికి.. చంద్రబాబు ఏడవడానికి కారణం కూడా అదే. చేసిన పాపాలు మనకు తిరిగి తగులుతాయని వీళ్లని చూస్తే తెలుస్తుంది. సుమన్ ఉండి ఉంటే.. మార్గదర్శికి సంబంధించి అప్పుడే గొడవలు జరిగి ఉండేవేమో. ఎందుకంటే సుమన్‌కి ఈ తరహా మోసాలు అసలు నచ్చవు.

అక్రమాలకు వజ్రాయుధంగా ఈనాడు..

అన్యాయాలు జరిగినప్పుడు, అక్రమాలు జరిగినప్పుడు ఈనాడుని ఉపయోగిస్తే చాలా బాగుంటుంది. గతంలో అలానే ఉపయోగపడింది. కానీ.. రానురానూ ఈనాడుని స్వార్థానికి ఉపయోగించడం మొదలుపెట్టారు. ఇప్పటికే అదే పంథాని కొనసాగిస్తున్నారు. తమ అక్రమాలకు పత్రికని వజ్రాయుధంగా మార్చుకున్నారు. ఎన్టీఆర్ రాజకీయంలో అడుగులు వేస్తున్న సమయంలో.. ఈనాడు ఎంతో ఉపయోగపడింది. ఎన్టీఆర్ అసెంబ్లీ టికెట్లు ఇచ్చే విషయంలో ఈనాడు రిపోర్టర్ల ద్వారా అభ్యర్థుల పేర్లని ఎంపిక చేసి నేనే ఉత్తరాంధ్ర నుంచి 37 పేర్లు పంపించాను. దాన్నే ఎన్టీఆర్ పరిగణనలోకి తీసుకోవడం.. వారంతా విజయం సాధించడంతో నాపై ఆయనకు నమ్మకం కలిగింది. ఆ సమయంలో నాకు ఎంపీ టికెట్ ఇవ్వాలని భావించారు. ఆ పేర్ల జాబితాని రామోజీరావుకు ఎన్టీఆర్ వినిపించడంతో.. రామోజీ నన్ను ఫోన్ చేసి అడిగారు. నాకు తెలీదని చెప్పాను. ఎక్కడ రాజకీయాల్లో ఎదిగిపోతానో అనే భయంతో రాజకీయాల్లోకి వద్దని అడ్డుకున్నారు.

టీడీపీకి కరపత్రంగా ఈనాడు మారిపోయింది

ప్రస్తుతం మార్గదర్శిలో జరిగిన అవకతవకలు బయటపడతాయన్న విషయాన్ని రామోజీ గ్రహించారు. వాటిని ప్రజల్లోకి వెళ్లకూడదని భావించారు. అందుకే... టీడీపీ నేతలు, తెలిసినవారితో పత్రికపై దాడి చేస్తున్నారంటూ మాట్లాడిస్తున్నారు. డిపాజిట్లు అంటే ఏమిటో, చిట్స్ అంటే ఏమిటో తెలియనివారు కూడా మీడియా ముందుకు వచ్చి ఈనాడుపై దాడి, మార్గదర్శిపై దాడి అని మాట్లాడుతున్నారు. ఈనాడు తెలుగుదేశం పార్టీకి కరపత్రంగా ఉంది. కాబట్టి.. వారు దీన్ని కప్పిపుచ్చాలని భావిస్తున్నారు. సుప్రీంకోర్టులో ఏం జరుగుతుందనేది చూడాలి. ఇది కరెక్టో, కాదో.. డిపాజిటర్లని విచారించాలి. ప్రతివాదుల్ని పిలవకుండా.. గతంలో కేసు కొట్టించేశారు. ఇప్పుడు మళ్లీ పోరాటం జరుగుతోంది. న్యాయం ఆలస్యమవ్వొచ్చు కానీ.. ధర్మం ఎప్పటికైనా గెలుస్తుంది. ఇప్పుడు మార్గదర్శికి ఈ పరిస్థితి వచ్చిందంటే దానికి రామోజీరావే ప్రధాన కారణం.

రామోజీకి తానే చక్రవర్తిననే అహం పెరిగిపోయింది..

ఇదంతా.. తన సామ్రాజ్యం.. ఇందులో వేరెవరికీ చోటుండకూడదని రామోజీరావు ఎప్పుడూ భావిస్తుంటారు. దీనికి చంద్రబాబు సహకారం అందించారు. ఎన్టీఆర్‌ని పదవీచ్యుతుడిని చేశాక ఇద్దరూ ఒక్కటైపోయారు. అప్పటి నుంచి రామోజీకి తానే చక్రవర్తిననే అహం పెరిగిపోయింది. ఫిల్మ్‌సిటీని 1,000 నాగళ్లతో దున్నించేస్తానని కేసీఆర్ చెప్పడంతో.. ఆయనను మభ్యపెట్టేందుకు కేసీఆర్‌తో చర్చలు జరిపారు. ఓం సిటీ కడతానని ప్లాన్లు చూపించారు. ఇది ఫిల్మ్‌సిటీని మించిపోతుందని నమ్మించారు. దాన్ని మోదీకి కూడా చూపించారు. కానీ.. ఓం సిటీ ఏమైంది..? పేపర్లకే పరిమితమైంది.

రామోజీ.. కీలక 'లేఖ'పై కిమ్మనరెందుకు?

వివేకా హత్య కేసులో అసలు నిజాలు ఎందుకు రాయరు?

- అప్పుడే దానిని పోలీసులకు ఎందుకు ఇవ్వలేదని ఎప్పుడైనా రాశారా?
- తామొచ్చే వరకు దాచి పెట్టండని వివేకా అల్లుడు, అతని అన్న ఎందుకు చెప్పారు?
- కీలకమైన ఈ విషయంపై దర్యాప్తు సాగడం లేదని ఎందుకు చెప్పరు?
- వివేకా చనిపోయారని అందరికీ చెప్పింది వివేకా అల్లుడు, అతని అన్న కాదా?
- ఈ విషయాలన్నీ వదిలి దర్యాప్తును పక్కదోవ పట్టించేలా మీ రాతలేంటి?
- ఎవరిని తప్పించాలని.. ఎవరిని ఇరికించాలని ఈ రాతలు?

ఫ్యాక్ట్ చెక్

సాక్షి, అమరావతి: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో దర్యాప్తు సంస్థను తప్పుదోవ పట్టించడమే లక్ష్యంగా ఈనాడు రామోజీ కంకణం కట్టుకున్నారు. ఘటనా స్థలంలో దొరికిన అత్యంత కీలకమైనవిగా భావిస్తున్న లేఖ, సెల్‌ఫోన్‌ను వెంటనే ఎందుకు పోలీసులకు స్వాధీనం చేయలేదనే అంశాన్ని ఏనాడైనా రాశారా రామోజీ? ఈ కేసులో తొలి నుంచీ ప్రతి విషయంలో మీ వక్రీకరణ కనిపిస్తూనే ఉంది. ఎప్పుడు ఏ చిన్న విషయం తెలిసినా.. దానిని ప్రభుత్వానికి, ఎంపీ అవినాశ్‌రెడ్డికీ ముడిపెట్టి లేనిపోని విషయాలు కలిపి చెలరేగిపోతూ వండివార్చడమే మీరు పనిగా పెట్టుకోవడం నిజం కాదా? అసలు వివేకా కేసులో ఇంత గందరగోళానికి కారణం ఏమిటని ఏనాడైనా తొంగి చూశారా? వైఎస్ వివేకానందరెడ్డిపై తీవ్రంగా దాడి చేసిన ఆగంతకులు ఆయనతో బలవంతంగా ఓ లేఖ రాయించారు. తనను డ్రైవర్ ప్రసాద్ తీవ్రంగా గాయ పరచినట్టుగా ఆ లేఖలో వివేకా రాసినట్టుగా ఉంది. ఆ లేఖ ఆయన పీఏ కృష్ణారెడ్డి ఆ రోజే అంటే 2019 మార్చి 15న ఉదయమే గుర్తించారు. వివేకానందరెడ్డి మృతదేహాన్ని మొదటగా చూసింది ఆయనే. ఆ లేఖతో పాటు వివేకానందరెడ్డి సెల్‌ఫోన్‌ను కూడా ఆయన స్వాధీనం చేసుకున్నారు. వివేకానందరెడ్డి మరణించిన సమాచారాన్ని ఆయన భార్య సౌభాగ్యమ్మ, కుమార్తె సునీత, అల్లుడు నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, పెద్ద బావమరిది శివ ప్రకాశ్‌రెడ్డిలకు ఫోన్ చేసి చెప్పారు. వివేకానందరెడ్డి మృతదేహం ఫొటోలను కూడా వాట్సాప్ చేశారు. ఆ ఫొటోలు చూస్తే ఎవరికైనా అది హత్య అని సులువుగా తెలుస్తుంది. ఆ లేఖను తాము వచ్చే వరకు ఎవరికీ ఇవ్వొద్దని.. ఆ విషయం బయటకు చెప్పొద్దని వివేకానందరెడ్డి కుమార్తె సునీత, అల్లుడు నర్రెడ్డి రాజశేఖరరెడ్డి పీఏ కృష్ణారెడ్డితో చెప్పారు. దాంతో ఆ లేఖ విషయం ఆయన పోలీసులకుగానీ ఇతరులకుగానీ చెప్పనే లేదు. అనంతరం వివేకానందరెడ్డి పెద్ద బావమరిది నర్రెడ్డి శివ ప్రకాశ్ రెడ్డి ఫోన్ చేసి చెప్పడంతో ఎంపీ అవినాశ్‌రెడ్డికి విషయం తెలిసింది. దాంతో ఎన్నికల ప్రచారానికని బయలు దేరిన ఆయన వెనుదిరిగి వివేకా నివాసానికి చేరుకున్నారు. అప్పుడు కూడా వివేకానందరెడ్డి రాసిన లేఖ విషయాన్ని పీఏ కృష్ణారెడ్డి ఎవరికీ చెప్పనే లేదు. ఆ లేఖ విషయం అప్పుడే చెప్పి ఉంటే వివేకానందరెడ్డిది హత్య అని వెంటనే తెలిసేది. ఈ విషయం కదా తొలుత తేలాల్సింది. అది తేలితే తర్వాత కథ వేరుగా ఉండేది. ఈ విషయాలపై దర్యాప్తు సాగాలని ఏనాడైనా ఈనాడు రాసిందా? అంటే మీ ఉద్దేశం అసలు దోషులను తప్పించి.. ఇంకెవరినో ఇరికించాలనేగా! ఆ దిశగా దర్యాప్తు సాగేలా.. దర్యాప్తు సంస్థను ప్రభావితం చేసేలా తప్పుడు కథనాలు వండివార్చుతున్నది అందుకేగదా..

ఇది మీకు కనిపించలేదా?

సునీత, నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, శివ ప్రకాశ్ రెడ్డి ఆ రోజు అంటే 2019 మార్చి 15న మధ్యాహ్నం 12 – ఒంటి గంట మధ్య పులివెందులకు చేరుకున్నారు. అప్పుడు పీఏ కృష్ణారెడ్డి ఆ లేఖను వారికి అందించారు. వారు దానిని సాయంత్రం 5 గంటల వరకు వారి వద్దే ఉంచుకున్నారు. ఆ తర్వాత తిరిగి వాటిని కృష్ణారెడ్డి ద్వారా పోలీసులకు అందించారు. ఆ సెల్‌ఫోన్‌లోని మెసేజ్‌లు, ఇతర డాటాను డిలీట్ చేసి మరీ పోలీసులకు ఇచ్చినట్టు సమాచారం. సహజంగా ఆ లేఖ విషయాన్ని వెంటనే చెప్పకుండా గోప్యంగా ఉంచిన పీఏ కృష్ణారెడ్డిని తొలుత ఎందుకు ప్రశ్నించలేదని, ఎవరి ఆదేశాల మేరకు ఆ లేఖ విషయాన్ని రహస్యంగా ఉంచారో ఎందుకు తెలుసుకోలేదని.. అందువల్లే ఈ కేసులో కీలకమైన చిక్కుముడి విడిపోవడం లేదని ఎందుకు మీ రాతల్లో కనిపించదు రామోజీ? విషయం అందరికీ తెలిశాక.. ఘటనా స్థలానికి చేరుకున్న వారిని లక్ష్యంగా చేసుకుని.. వారిని దోషులుగా చూపుతూ దుష్ప్రచారం చేయడం మీకే చెల్లింది. వివేకా హత్య జరిగిన రోజు ఎన్నికల ప్రచారానికి వెళ్లడానికి అవినాశ్ రెడ్డి ఇంటి వద్దకు వెళ్లానని ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆ రోజూ చెప్పారు. ఈ రోజూ అదే చెబుతున్నారు. ఓ పని కోసం ఎంపీ ఇంటికి వెళ్లానని మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శశికళ కూడా ఆరోజు, ఈ రోజు అదే చెబుతోంది. ఎంపీ ఇంటి వద్ద ఉన్నామని వాళ్లే స్వయంగా చెబుతున్నప్పుడు.. ఆ విషయం కొత్తగా కనిపెట్టినట్లు మీరు చెప్పడం ఏమిటో!

ఉదయ్‌ను పోలీస్ కస్టడీకి ఇవ్వండి

వివేకా హత్య కేసులో అరెస్టయిన గజ్జల ఉదయ్ కుమార్‌రెడ్డిని కస్టడీకి ఇవ్వాలని కోరుతూ హైదరాబాద్ సీబీఐ కోర్టులో కేంద్ర దర్యాప్తు సంస్థ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం విచారణ జరిగే అవకాశం ఉంది.

నగర వార్తలు

పువ్వాడను పరామర్శించిన మంత్రి హరీష్ రావు



రాంగోపాల్‌పేట్: గత రెండు వారాలుగా అస్వస్థతకు గురై హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీపీఐ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు (మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తండ్రి)ను శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా పువ్వాడ నాగేశ్వరరావు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనకు అందిస్తున్న చికిత్స వివరాలను మంత్రికి వైద్యులు వివరించారు. పువ్వాడ నాగేశ్వరరావు త్వరగా కోలుకుని ఆరోగ్యంతో తిరిగి రావాలని హరీష్ రావు ఆకాంక్షించారు.

వైద్య వృత్తిలో నాణ్యత ముఖ్యం

మాదాపూర్: వైద్య వృత్తిలో నాణ్యత స్పృహ తప్పనిసరి అని, ఆరోగ్య సంరక్షణ రంగంలో అడుగిడే వారు తొలిరోజునే దీన్ని గుర్తించి ముందుకు సాగాలని అక్రెడిటెడ్ హెల్త్‌కేర్ ఆర్గనైజేషన్స్ కన్సార్టియం(సిఏహెచ్‌ఓసీఓఎన్) ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ బి.భాస్కర్ అన్నారు. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో శనివారం కన్సార్టియం ఆఫ్ అక్రెడిటెడ్ హెల్త్‌కేర్ ఆర్గనైజేషన్స్ –2023 అంతర్జాతీయ సదస్సును క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెక్రటరీ జనరల్ డాక్టర్ రవి పి.సింగ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతను ప్రోత్సహించడానికి క్యూసీఐ దేశంలోని 1000 ఎన్ఏబీఎల్ గుర్తింపు పొందిన ఆసుపత్రులకు రేటింగ్, ర్యాంకింగ్ ఇవ్వాలని యోచిస్తోందన్నారు. ఈ ఏడాది జూలైలో ఈ పనులను ప్రారంభించనున్నట్టు తెలిపారు. టాప్ ర్యాంకులలో ఉన్న ఆస్పత్రులకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్టేటస్ అందజేస్తామన్నారు. అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతారెడ్డి మాట్లాడుతూ ఎన్ని ఆస్పత్రులు నిర్మించాం..ఎంత గొప్పగా నిర్మించామన్నది ముఖ్యం కాదని, రోగి ఆరోగ్యం, సంరక్షణపై నిబద్ధతే అతి ముఖ్యమన్నారు. ఆరోగ్య సంరక్షణలో నాణ్యతపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం 'ఇన్సిడెంట్ టు యాక్షన్ ఇన్ హాస్పిటల్స్, హ్యాండ్ బుక్ అండ్ హైజీన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ ఇన్ హెల్త్‌కేర్ ఫెసిలిటీ, సావనీర్ కాహోకాన్–2023' పుస్తకాలను ఆవిష్కరించారు.



స్టార్టప్‌లకు ప్రోత్సాహం అభినందనీయం

- మంత్రి కేటీఆర్
- ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌లో 'స్టార్టప్ చాలెంజ్' విజేతలకు బహుమతుల ప్రదానం



స్టార్టప్ చాలెంజ్ విజేతలకు చెక్కు అందజేస్తున్న మంత్రి కేటీఆర్

బంజారాహిల్స్: దేశంలోనే తొలిసారిగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో నేత్ర సంరక్షణ రంగంలోని స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు ప్రవేశపెట్టిన 'స్టార్టప్ చాలెంజ్' విజేతలకు మంత్రి కేటీఆర్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. శనివారం బంజారాహిల్స్‌లోని ఎల్వీప్రసాద్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్టార్టప్ విజేతలను మంత్రి కేటీఆర్ ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం టీ హబ్ ఏర్పాటు చేసిందని, వేలాది స్టార్టప్ సంస్థలకు టీ హబ్ ఊపిరి పోసిందన్నారు. స్టార్టప్ సంస్థలకు ప్రోత్సహించేందుకు ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రి చేపట్టిన కార్యక్రమాన్ని అభినందిస్తున్నామన్నారు. కాగా అత్యుత్తమ స్టార్టప్ కింద ఆర్టిఫీషియల్ లెర్నింగ్ సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూపొందించిన 'ఆప్టికల్ కోహెరెన్స్ టోమోగ్రఫీ' పరికరం ఎంపికైంది. మొదటి రన్నరప్‌గా న్యూరాసిమ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూపొందించిన ఇమ్మర్సివ్ వర్చువల్ రియాల్టీ థెరపీ ఎంపికయ్యింది. రెండో రన్నరప్‌గా ఎలియన్ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూపొందించిన దృష్టిలోపం ఉన్నవారికి ఉపయోగపడే పరికరాన్ని ఎంపిక చేశారు. కార్యక్రమంలో రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ డైరెక్టర్ జనరల్ అజిత్ రంగ్నేకర్, ప్రముఖ పారిశ్రామిక వేత్త బీవీఆర్ మోహన్‌రెడ్డి, టీ హబ్ సీఈవో శ్రీనివాస్‌రావు, ఎల్వీపీఈఐ చైర్మన్ డా.గుళ్లపల్లి ఎన్.రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.గార్గ్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా గన్‌మెన్..ఆపై వీఐపీ జోన్‌లోకి ప్రవేశం

ముగ్గురిపై కేసు నమోదు..రిమాండ్


ఎక్స్ సర్వీస్‌మెన్ గురు సాహెబ్ సింగ్ నుంచి స్వాధీనం చేసుకున్న వెపన్స్, బుల్లెట్లు

ఖైరతాబాద్: ఎలాంటి అనుమతులు లేకుండా ప్రైవేటు గన్‌మెన్‌ను పెట్టుకొని తిరగడమే కాకుండా..125 అడుగుల అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ రోజున ముఖ్యమంత్రి, మంత్రుల వీఐపీ జోన్‌లోకి ప్రవేశించిన వారిపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ సత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం..ఖైరతాబాద్‌లో నివాసముండే మధుయాదవ్ ఎలాంటి అనుమతులు లేకుండా ఎక్స్ సర్వీస్‌మెన్ గురు సాహెబ్ సింగ్‌ను గన్‌మెన్‌గా నియమించుకున్నాడు. శుక్రవారం అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రులు విచ్చేసిన సమయంలో మధుయాదవ్‌తో పాటు గన్‌మెన్ వెపన్‌తో లోపలికి వెళ్లాడు. కారులో ఉన్న మరో పెద్ద వెపన్‌తో డ్రైవర్ శివ ప్రకాష్ కూడా సభాప్రాంగణంలోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీనిపై ఆరా తీయగా మధుయాదవ్ గన్‌మెన్‌ను అని చెప్పడంతో వెంటనే మధుయాదవ్‌ను పిలిపించి విచారించారు. అతను ఎలాంటి అనుమతి లేకుండా గన్‌మెన్‌ను పెట్టుకున్నాడని, గురు సాహెబ్ సింగ్ లైసెన్స్ గన్ జమ్ము కాశ్మీర్‌లో రిజిస్టర్ అయిందని గుర్తించారు. అనంతరం అనుమతులు లేకుండా గన్‌మెన్‌ను పెట్టుకున్నందుకు మధుయాదవ్‌పై, వెపన్ రిజిస్ట్రేషన్ హైదరాబాద్‌లో మెజిస్ట్రేట్ వద్ద రిజిస్టర్ చేసుకోకుండా విధులు నిర్వహిస్తున్నందుకు గురు సాహెబ్ సింగ్, ఎలాంటి శిక్షణ లేకుండా జనం మధ్యలోకి వెపన్ తీసుకొని వెళ్లినందుకు డ్రైవర్ శివ ప్రకాష్‌పై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

- మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

చిక్కడపల్లి: తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తోందని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ చెప్పారు. తెలంగాణ కీర్తి పతాకాలను ప్రపంచవ్యాప్తంగా ఎగురవేస్తున్న క్రీడాకారులకు ప్రభుత్వం ఎప్పటికీ అండగా ఉంటుందన్నారు.

తెలంగాణ మాస్టర్స్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లి పీఅండ్‌టీ కాలనీ బీఎస్ఎన్ఎల్ కమ్యూనిటీహాల్‌లో తెలంగాణ మాస్టర్స్ స్టేట్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. ఐదు రాష్ట్రాల నుంచి 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ క్రీడలతో మంచి ఆరోగ్యం సొంతమవుతుందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు కూడా రాణించాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకురాలు ఎం.శ్రుతి, అధ్యక్షుడు పీవీఆర్ నాయుడు, సి.నాగరాజు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ సంస్థ చైర్మన్ ఈడిగ ఆంజనేయగౌడ్, బీసీ కమిషన్ సభ్యులు కిషోర్‌గౌడ్, గొర్రెలు, మేకల పెంపకదారుల కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాల్‌రాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బంజారా సాహిత్య అకాడమీని ఏర్పాటు చేయండి

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలో బంజారా సాహిత్య అకాడమీని ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ ప్రొ.సీతారాంనాయక్ పేర్కొన్నారు. శనివారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ పొలిటికల్ సైన్స్ విభాగంలో 'బంజారా సాహిత్యం–పరిరక్షణ మార్గాలు' అనే అంశంపై సమావేశం జరిగింది. కార్యక్రమానికి పొలిటికల్ సైన్స్ హెడ్ ప్రొ.చంద్రునాయక్, తెలంగాణ బంజారా సాహిత్య అకాడమీ వ్యవస్థాపకులు ధనుంజయ్ నాయక్ అధ్యక్షత వహించగ మాజీ ఎంపీ సీతారాంనాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. భాష, సంస్కృతి, సాహిత్యాలను పరిరక్షించడానికి రాజ్యాంగంలోని 8వ షెడ్యూలులో బంజారా భాషను చేర్చాలని డిమాండ్ చేశారు.

పోలీసు శాఖలో మహిళలు ధైర్యంగా పనిచేయాలి

సీపీ సీవీ ఆనంద్


భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న సీపీ సీవీ ఆనంద్

దూద్‌బౌలి: పోలీసు శాఖలో మహిళలు ధైర్యంగా పని చేయాలని, అందుకు పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని నగర పోలీసు కమిషనర్ సి.వి.ఆనంద్ అన్నారు. శనివారం పేట్లబురుజు సీపీఆర్ హెడ్ క్వార్టర్స్‌లో సీఎస్ఆర్ ప్రాజెక్టులో భాగంగా మెఘా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) ఫౌండేషన్ సహకారంతో రూ.4.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న శిశు సంరక్షణ కేంద్రం(క్రెచ్) నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పోలీసు శాఖలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని, వారు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ సక్రమంగా విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. విధి నిర్వహణలో భాగంగా మహిళా ఉద్యోగులు తమ పిల్లలతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఈ విషయమై షీ టీమ్ డీసీపీ శిరీష స్పందించి సీఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో క్రెచ్ ఏర్పాటుకు కృషి చేశారని కొనియాడారు. మహిళా ఉద్యోగులకు తగిన వసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తామని సీపీ ఆనంద్ హామీ ఇచ్చారు. సీఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో దాదాపు 600 మంది మహిళా ఉద్యోగులు ఉన్నారని చెప్పారు. ఈ భవనాన్ని మేఘా ఇంజనీరింగ్ వారు నవంబర్ 14వ తేదీన బాలల దినోత్సవం సందర్భంగా ప్రారంభిస్తామన్నారు. ఈ భవనంలో అన్ని హంగులతో సకల ఏర్పాట్లు ఉన్నాయన్నారు. మేఘా ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఆసుపత్రిని నిర్మిస్తామని.. దానికి తమ పూర్తి సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. ఐసీసీసీలో త్వరలో క్రెచ్‌ను ప్రారంభిస్తామని.. అందులో 700 మంది సిబ్బంది పని చేస్తున్నారని తెలిపారు. సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ జాయింట్ సీపీ ఎం.శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

రూ.2 వేల నోటు రద్దవుతుందని.. నమ్మించి మోసం

రూ.1.9 కోట్లు కొట్టేసేందుకు కుట్ర

- దాడి చేసి పట్టుకున్న రాచకొండ పోలీసులు
- నలుగురి అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

సాక్షి, సిటీబ్యూరో: కేంద్ర ప్రభుత్వం రూ.2 వేల నోట్లను రద్దు చేయనుందని, తమ వద్ద భారీ మొత్తంలో ఈ నోట్లు ఉన్నాయని, రూ.500 నోట్లు ఇస్తే 20 శాతం అదనపు సొమ్ము చెల్లిస్తామని ఆశ చూపించి రూ.1.9 కోట్లు కొట్టేసేందుకు యత్నించిన మోసగాళ్లను పోలీసులు పట్టుకున్నారు. వారి కుట్రను అడ్డుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి రాచకొండ పోలీసు కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

- ఏపీలోని శ్రీకాళహస్తికి చెందిన షేక్ రోషన్ మహబూబ్ హోటల్ వ్యాపారి. గతంలో ఇతనిపై ఎల్బీనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో నకిలీ కరెన్సీ తయారీ, చీటింగ్ కేసులున్నాయి. నార్సింగిలోని హిమగిరికాలనీకి చెందిన కొలంపల్లి శ్రీనివాస్, ఉప్పల్‌లోని భరత్‌నగర్ కాలనీకి చెందిన బింగివాసు, నాగోల్‌లోని బ్లైండ్ కాలనీకి చెందిన సింగం శెట్టిలతో కలిసి..ఒక రోజు సంతోష్‌నగర్‌లోని రక్షాపురం కాలనీకి చెందిన వ్యాపారి ఎదులకంటి ప్రభాకర్ గౌడ్‌ను కలిశారు.
- త్వరలోనే కేంద్రం రూ.2 వేల నోట్లను రద్దు చేయనుందని, రూ.500 నోట్లతో మార్పిడి చేస్తే 20 శాతం అదనపు సొమ్ము చెల్లిస్తామని ప్రలోభాలకు గురి చేశారు. దీంతో నిందితుల మాయ మాటలు నమ్మిన ప్రభాకర్..తన స్నేహితులు, బంధువుల నుంచి రూ.1.9 కోట్లు నగదు సమీకరించాడు. ఈ విషయాన్ని నిందితులకు తెలపడంతో వారి సూచన మేరకు ఈ డబ్బును మార్పిడి చేసేందుకు శనివారం ఉదయం ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వద్దకు చేరుకున్నాడు. ఈ మోసంపై ఎల్బీనగర్ స్పెషల్ ఆపరేషన్ టీం (ఎస్ఓటీ), ఎల్బీనగర్ పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందడంతో దాడులు చేసి నలుగురు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. నగదును సీజ్ చేశారు.

సాక్షి ఫ్యామిలీ
హైదరాబాద్
ఆదివారం ॥ 16-4-2023

వైరల్



చందమామ రావే... రోలర్ కోస్టర్ తేవే!

పిల్లల ఆనందానికి మించి తల్లిదండ్రులకు ఆస్తులు ఏం ఉంటాయి? ఈ ఇన్‌స్టాగ్రామ్ వైరల్ వీడియోను చూస్తే... 'నిజమే సుమీ!' అనిపిస్తుంది. పిల్లలు ఎంజాయ్ చేసే వాటిలో రోలర్ కోస్టర్ రైడ్ కూడా ఒకటి. అయితే బయటికి పిల్లల్ని తీసుకెళ్లి ఆ ఆనందంలో భాగం చేయడానికి టైమ్ సరిపోవడంతో పాటు డబ్బులు కూడా సరిపోవాలి.

ఈ వైరల్ వీడియో దంపతులు తమ ఇంట్లో ఉన్న పెద్ద ఎల్ఈడీ టీవీతో 'రోలర్ కోస్టర్ రైడ్'ను ఇంట్లోకి తీసుకు వచ్చారు. సాఫ్ట్ కుషన్‌తో కూడిన టబ్‌లో పాపను కూర్చోబెట్టారు. చెరో పక్క పట్టుకొని టీవీ దగ్గరకు తీసుకువెళ్లారు. టీవీలో రోలర్ కోస్టర్ వర్చువల్ వీడియోను ప్లే చేశారు. పాప ఆ రైడ్‌లో భాగం అయింది. సంతోషంతో నవ్వుతూనే ఉంది!

మన రోల్ మోడల్





పండ్లు అమ్మే ఒక మహిళకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

కర్ణాటకలోని అంకోలా బస్టాండ్‌లో పండ్లు అమ్మే ఒక మహిళ 'పండ్లు అమ్మడమే కాదు పరిసరాల పరిశుభ్రత కూడా నా బాధ్యత' అంటోంది.

బస్ స్టాండ్ పరిసరాల్లో ఎక్కడ పండ్ల తొక్కలు కనిపించినా వాటిని తీసుకువచ్చి చెత్త డబ్బాలలో వేస్తూ ఉంటుంది.

'ఇలా చేయమని ఎవరైనా చెప్పారా?' అని అడిగితే–

'ఒక మంచి పనికి ఎవరో చెప్పడం ఎందుకూ' అంటుంది.

ఈ మహిళ వీడియో క్లిప్‌ను ఆదర్శ్ హెగ్డే అనే యువకుడు ట్విట్టర్‌లో షేర్ చేస్తే వైరల్ అయింది.

నెటిజనులు ఆమెను ప్రశంసలతో ముంచెత్తారు.

'మన రోల్ మోడల్'

'ఎంత గొప్ప మనసో!'

'రియల్ ఉమెన్ ఎంపవర్‌మెంట్'


'నిజమైన హీరో కోసం ఎన్నో ఏళ్లుగా వెదుకుతున్నాను. ఇవాళ్టికి దొరికింది'... ఇలాంటి కామెంట్స్ ఎన్నో కనిపించాయి.

500 రోజులు ఒక్కత్తే.. గుహలో...

స్పెయిన్ అథ్లెట్ 50 ఏళ్ల బీట్రస్ ఒక ఆరోగ్య ప్రయోగంలో భాగంగా 500 రోజులు గుహలో ఒక్కత్తే గడిపి మొన్న (శుక్రవారం) బయటకు వచ్చింది. బయట నుంచి మాత్రమే నిపుణుల పర్యవేక్షణ ఉన్నా 260 అడుగుల లోతు గుహలో అదరక బెదరక జీవించింది. ఎక్కువ రోజులు గుహలో ఒంటరిగా జీవించిన ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్న బీట్రస్ కథా కమామీషు...

గుహ నుంచి బయటకు వస్తున్న బీట్రస్





గుహలో బీట్రస్

'లోపలకు వెళ్లాక రెండు నెలల వరకూ లెక్క బెట్టాను. ఆ తర్వాత రోజుల్ని లెక్క బెట్టుకోవడం మానేశాను. సహాయక బృందం లోపలికి వచ్చి నన్ను బయటకు తెచ్చే వరకు ఏ 160 రోజులో ఉన్నాననుకున్నాను. కాని 500 రోజులు ఉన్నాను. కాలం ఇట్టే గడిచిపోయింది' అంది బీట్రస్ ఫ్లెమినీ.

తన 48వ ఏట నవంబర్ 21, 2021 తేదీన స్పెయిన్‌లోని గ్రనాడా పట్టణం సమీపంలో ఉన్న ఒక గుహలోకి బీట్రస్ అడుగుపెట్టింది. మళ్లీ 50వ ఏట ఏప్రిల్ 14, 2023న బయటకు వచ్చింది. ఒకటిన్నర సంవత్సరం గుహలో ఒక్కత్తే గడిపింది. 'ఈ కాలంలో బయట ఏం జరిగిందో నాకు తెలియదు' అందామె.

గ్రనడా యూనివర్సిటీ, అల్మేరియా యూనివర్సిటీలోని శాస్త్ర నిపుణులు గుహలలో, పర్వతారోహణలో ఒక్కరిగా చిక్కుకుపోయినప్పుడు మనిషి 'సర్కేడియన్ రిథమ్' (వెలుతురు, చీకటిని బట్టి మానవ శరీర, మానసిక స్థితుల్లో 24 గంటల్లో వచ్చే మార్పు) అధ్యయనం చేయడానికి బీట్రస్‌ను గుహలోకి పంపారు. క్యాలెండర్, గడియారం ఏమీ ఇవ్వలేదు. 60 పుస్తకాలు, వెయ్యి లీటర్ల నీరు, స్టవ్, ఆమె కదలికలను బయటి నుంచి గమనించడానికి సెన్సర్స్‌ను తీసుకొని ఆమె లోపలికి వెళ్లింది. 'నేను నాతో మాట్లాడుకుంటూ గడిపాను, వ్యాయామం, టోపీలు అల్లడం, పుస్తకాలు చదవడం, బొమ్మలు వేయడం... వీటితో టైమ్ సరిపోయింది. ఒక్కోసారి భ్రాంతి కలిగేది' అని తెలిపింది.

ఆమె ద్వారా వచ్చిన రీడింగ్స్‌ను శాస్త్రజ్ఞులు ఇప్పుడు క్రోడీకరించే పనిలో పడ్డారు.

మటన్ ఖీమా సమోసా

రంజాన్ స్పెషల్ రెసిపీ



కావలసినవి: మటన్ కీమా – అర కేజీ; **పచ్చి బఠాణీ**– 100 గ్రాములు; **ఉల్లిపాయ** – 1 (తరగాలి); **ఉప్పు** – టీ స్పూన్ లేదా రుచిని బట్టి; **అల్లం వెల్లుల్లి పేస్ట్** – టేబుల్ స్పూన్; **పచ్చి మిర్చి** – 2 (సన్నగా తరగాలి); **మిరప్పొడి**– టీ స్పూన్; **ధనియాల పొడి**– టీ స్పూన్; **జీలకర్ర పొడి** – టేబుల్ స్పూన్; **బంగాళ దుంపలు** – 2; **కొత్తిమీర తరుగు** – కప్పు; **నూనె** – పావు కేజీ; **గోధుమ పిండి** – పావు కేజీ.

తయారీ: ● గోధుమ పిండిలో చిటికెడు ఉప్పు, వేడి నీటిని పోసి చపాతీలకు కలుపుకున్నట్లు ముద్దలా కలుపుకుని తడి వస్త్రాన్ని కప్పి పక్కన పెట్టాలి. ● బంగాళదుంపలను కడిగి చెక్కు తీసి చిన్న ముక్కలుగా తరగాలి. ● పచ్చి బఠాణీలను కడిగి చిటికెడు చక్కెర వేసి ఒక మోస్తరుగా ఉడికించి పక్కన పెట్టాలి. ● ఖీమాను శుభ్రంగా కడిగి కొద్దిగా ఉప్పు, పసుపు వేసి మరోసారి కడగాలి. ● మందపాటి పెనంలో టీ స్పూన్ నూనె వేసి ఖీమా వేసి రంగు మారేవరకు సన్నమంట మీద వేయించాలి. ఆ తర్వాత అందులో ఉల్లిపాయ ముక్కలు, బంగాళదుంప ముక్కలు, బఠాణీ, అల్లంవెల్లుల్లి పేస్ట్, పచ్చిమిర్చి ముక్కలు, మిరప్పొడి, ధనియాల పొడి, జీలకర్ర పొడి, ఉప్పు వేసి కలిపి మూత పెట్టి పదిహేను నిమిషాల సేపు సన్న మంట మీద ఉడికించాలి. ఖీమా, బంగాళదుంప ముక్కలు ఉడికిన తర్వాత కొత్తిమీర తరుగు వేసి కలిపి ఒకసారి రుచి చూసి అవసరం అనిపిస్తే మరికొంత ఉప్పు, మిరప్పొడి కలుపుకోవాలి. చివరగా కొద్దిసేపు మూత తీసి మంట పెంచి కలుపుతూ ఉడికించాలి. తేమ ఆవిరై పోయి ఖీమా కర్రీ సమోసా స్టఫ్ చేయడానికి తగినట్లు రావాలి. ● గోధుమ పిండిని చపాతీల్లా వత్తుకుని ఒక్కో చపాతీని సగానికి కట్ చేసుకోవాలి. ఒక ముక్కని ఐస్‌క్రీమ్ కోన్ లాగ చేసుకోవాలి. టీ స్పూన్ ఖీమా కర్రీ పెట్టి అంచులను అతికిస్తే సమోసా ఆకారం వస్తుంది. ఒక చపాతీతో రెండు సమోసాలన్న మాట. ● అన్నింటినీ ఇలాగే చేసుకుని ఆ తర్వాత బాణలిలో నూనె వేడి చేసి సమోసాలను దోరగా కాల్చుకోవాలి. ● ఈ సమోసాల్లోకి పుదీనా చట్నీ మంచి కాంబినేషన్.



కురిసింది వానా... కోట్లలోనా!

సినిమాకు ప్లస్ అయ్యే పాటను 'కోటి రూపాయల పాట' అనడం మనకు తెలుసు. మాటలకే పరిమితమైన ఈ విశేషణాన్ని తన పాటలతో నిజం చేసింది గీతా రబరి. 'కచ్ కోయిల'గా పేరుగాంచిన గీత కచ్ (గుజరాత్) జిల్లాలోని రాపర్ పట్టణంలో ఒక రాత్రి మొత్తం పాటల కచేరి నిర్వహించింది. భజనల నుంచి జానపదాల వరకు ఎన్నో పాటలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ఆమె పాటలకు మైమరచిపోయిన ప్రేక్షకులు నోట్లు వెదజల్లుతూనే ఉన్నారు. కార్యక్రమం పూర్తయ్యేసరికి అలా వచ్చి చేరిన నోట్ల విలువ నాలుగు కోట్ల పై మాటే. గీతపై నోట్ల వర్షం కురిపిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

కచ్ జిల్లాలోని ఒక గ్రామంలో పుట్టిన గీత అయిదవ తరగతి నుంచే భజనలు, జానపదాలు పాడేది. 'రోమా సేర్‌మా' పాటతో జిల్లావ్యాప్తంగా పేరు తెచ్చుకుంది.

సైరా... సైకిల్ సవారీ



ఉత్తర కర్ణాటకలోని గోకర్ణకు చెందిన జ్యోత్స్న కాగల్‌ను చూస్తే '74 సంవత్సరాలు' అని నమ్మడం చాలా కష్టం. దీనికి కారణం ఆమె చలాకీతనం. 74 ఏళ్ల వయసులో కొందరికి నడవడం కష్టం కావచ్చు. అయితే జ్యోత్స్న మాత్రం వేగంగా నడవడంతో పాటు వేగంగా సైకిల్ తొక్కుతూ వీధి వీధీ తిరుగుతుంది.

1968లో తన తొలి సైకిల్‌ను కొన్నది.

ఆ రోజుల్లో ఆడవాళ్లు సైకిల్ తొక్కడం అనేది అతి అరుదైన దృశ్యం. అలాంటి రోజుల్లో సైకిల్‌పై మెరుపు వేగంతో దూసుకుపోయే జ్యోత్స్నను చూసి సర్వజనులు ఆశ్చర్యంతో నోరెళ్లబెట్టేవారు. ఆమె పేరు తెలియక 'సైకిల్ అమ్మాయి' అని పిలిచేవారు.

ఆమె గోకర్ణలోని మహాబలేశ్వర్ కో–ఆపరేటివ్ సొసైటీకి తొలి మహిళా అధ్యక్షురాలిగా పనిచేసింది. ధ్యానం, యోగాలతో జ్యోత్స్న దినచర్య మొదలవుతుంది. సైకిల్ సవారీ తన విజయ రహస్యం అని చెబుతున్న జ్యోత్స్న కాగల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

హెల్త్

కంటి థైరాయిడ్..!



థైరాయిడ్ గ్రంథికీ, కంటికి కూడా సంబంధం ఉందంటే కాస్త విచిత్రంగా అనిపించినా అది వాస్తవం. థైరాయిడ్ గ్రంథి పనితీరులోని అపసవ్యతల వల్ల కంటికీ సమస్యలు వస్తాయి. థైరాయిడ్ అపసవ్యమైన పనితీరుతో కంటికి వచ్చే ఈ సమస్యను థైరాయిడ్ ఐ డిజార్డర్/థైరాయిడ్ ఐ డిసీజ్ అని అంటారు. థైరాయిడ్ గ్రంథి లోపభుయిష్టమైన పనితీరు వల్ల కంటిపై పడే దుష్ప్రభావాల గురించి తెలిపేదే ఈ కథనం.

కొందరిలో కన్ను బాగా ముందుకు పొడుచుకు వచ్చినట్లుగా కనిపిస్తుంది. ఇలా కనిపించడాన్ని ప్రాప్టోసిస్/ఎక్స్ ఆఫ్తాల్మాసిస్ అంటారు. మునుపు అలా లేకుండా, కొత్తగా ఈ కండిషన్ కనిపిస్తున్నప్పుడు థైరాయిడ్ ఐ డిజార్డర్ కావచ్చని అనుమానించాలి.

థైరాయిడ్ ఐ డిసీజ్ లక్షణాలు...

కన్ను పొడిబారడం (డ్రై ఐ) : కంటిని ఎప్పుడూ తడిగా ఉంచడానికి కన్నీళ్ల గ్రంథి (ల్యాక్రిమల్ గ్లాండ్) తోడ్పడుతుంది. దీంట్లోంచి నిత్యం తగినంత నీరు ఊరుతూ కంటిని అవసరమైన మేరకు తడిగా ఉంచుతూ... తద్వారా సురక్షితంగానూ ఉంచుతుంది. ఒక్కోసారి తమలోని వ్యాధి నిరోధకవ్యవస్థ తమపైనే ప్రతికూలంగా పనిచేయవచ్చు. దాంతో అది ల్యాక్రిమల్ గ్రంథినీ దెబ్బతీయవచ్చు. ఫలితంగా కంటిలో నీరు ఊరడం తగ్గిపోవచ్చు. ఈ దుష్ప్రభావం వల్ల కన్ను పొడిబారుతుంది. దీనివల్ల కళ్లు ఎర్రబారడం, మండటం, కంట్లో ఇసక పడ్డ ఫీలింగ్, కంటి నొప్పి, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి.

ఒకే వస్తువు రెండుగా కనపడటం : కంటి కండరం ఉబ్బినప్పుడు అది కనుగుడ్డును నొక్కుతూ, కంటి కదలికలను పరిమితం చేస్తుంది. ఫలితంగా రెండు కళ్లూ పూర్తి సమన్వయంతో కదలవు. ఇలాంటివారు ఒక వస్తువును చూసినప్పుడు వారి రెండు కళ్లలో కనిపించే ప్రతిబింబాలు... మెదడుకు వేర్వేరుగా సమాచారాన్ని పంపిస్తాయి. ఫలితంగా ఒకే వస్తువు రెండుగా కనిపిస్తుంది. ఇలాంటివాళ్లలో చదవడానికి ఇబ్బంది కలుగుతుంది. డ్రైవింగ్ చాలా ప్రమాదకరమవుతుంది.

ప్రాప్టోసిస్ : కనురెప్ప ఉబ్బినట్లుగా కనిపిస్తుంటుంది. దాని వెనక ఉండే కణజాలం కూడా బాగా ఉబినట్లు అవుతుంది. దాంతో కనుగుడ్డు ముందుకు పొడుచుకు వచ్చినట్టు కనిపిస్తుంది. ఈ కండిషన్‌ను 'ఎక్స్ ఆప్తాల్మస్' అంటారు.

ఎక్స్‌పోజర్ కెరటైటిస్ : కంటి రెప్ప ఉబ్బడం చాలా ఎక్కువగా ఉన్నప్పుడు కన్ను ముందుకు పొడుచుకురావడంతో కంటిని... కనురెప్ప పూర్తిగా మూయలేదు. ఫలితంగా కార్నియాకు రక్షణ లోపిస్తుంది. దాంతో ఒక్కోసారి చూపు శాశ్వతంగా దెబ్బతినే ప్రమాదం కూడా ఉంది.

ఆప్టిక్ న్యూరోపతి : కొంతమందిలో, ముఖ్యంగా చిన్న వయసు వాళ్లలో కంటి కండరాలు బలంగా ఉంటాయి. ఆ బలం కారణంగా ఆ కండరాలు కనుగుడ్డును ముందుకు పొడుచుకురానివ్వవు. దాంతో ఆ ప్రతికూల ప్రభావం వెనకవైపు పడి, కంటి నరం ఒత్తిడికి లోనవుతుంది. ఫలితంగా ఇలాంటివాళ్లలో మొదట రంగులు చూడగల సామర్థ్యం తగ్గుతుంది. తర్వాత విజువల్ ఫీల్డ్ తగ్గుతుంది. ఆ తర్వాత పూర్తిగా చూపు పోయే ప్రమాదమూ ఉంటుంది.

ఇటీవల అందుబాటులోకి వచ్చిన మరికొన్ని కొత్త పరీక్షలు :

● కన్నీటిలోని ప్రోటీన్‌ను విశ్లేషించడం ('ప్రోటీన్ అనాలిసిస్ ఆఫ్ టియర్స్')తో పాటు 'లిపిడ్ ఎనాలసిస్ ఇన్ సీరమ్ అండ్ యూరిన్'. ● వ్యాధి వల్ల ప్రభావితమైన కోరాయిడ్ తాలూకు మందం (ఓసీటీ మెజర్ కోరాయిడల్ థిక్‌నెస్. కంటి మధ్యలో స్క్లెరా, రెటీనా మధ్యన ఉండే పొరను కోరాయిడ్ అంటారు. ఈ పరీక్ష ద్వారా థైరాయిడ్ ఐ డిజీస్‌ను మొదట్లోనే కనుగొనవచ్చు.) ● వ్యాధి చురుగ్గా మారుతున్న దశలో కంటిల్లో ఏదైనా ఇన్‌ఫ్లమేషన్ ఉందా అని నిర్ధారణ చేసేందుకు 'ఆక్టియోటైడ్ సింటిలోగ్రఫీ' అనే పరీక్ష.

దశలు

ఈ థైరాయిడ్ కంటి వ్యాధిలో రెండు దశలు ఉంటాయి. మొదటిది యాక్టివ్ లేదా అక్యూట్ స్టేజ్ రెండోది ఇన్‌యాక్టివ్ లేదా క్విసెంట్ స్టేజ్. అయితే యాక్టివ్ స్టేజ్ దాదాపు ఆర్నెల్ల నుంచి రెండేళ్ల పాటు ఉంటుంది. ఈ దశలో ఎలాంటి శస్త్రచికిత్సలు చేయరు. మందులు ఇవ్వడం/కీమో అండ్ రేడియో వంటి ప్రక్రియలు నిర్వహించడం చేస్తారు. ఇక రెండోదైన ఇన్‌యాక్టివ్ లేదా క్రానిక్ దశలో అవసరమైతే శస్త్రచికిత్సలు చేస్తారు.



డాక్టర్ రవికుమార్ రెడ్డి
సీనియర్ కంటి వైద్యులు

ఎవరికి ముప్పు ఎక్కువంటే...

● హైపర్ థైరాయిడ్ సమస్య ఉన్నవారు... ముఖ్యంగా మహిళలు. ● పురుషుల్లో వయసు అరవై పైబడినవారు ● పొగతాగేవారు

అవసరమైన వైద్య పరీక్షలు :

థైరాయిడ్ ఫంక్షన్ టెస్ట్ (టీఎఫ్‌టీ) : థైరాయిడ్ ఫంక్షన్ టెస్ట్ చేయించాలి. దీనితో థైరాయిడ్ స్రవించే హార్మోనులు.... టీ3, టీ4, టీఎస్‌హెచ్ మోతాదులను తెలుసుకోవచ్చు.

విజన్ టెస్ట్ : కంటి చూపు ఎలా ఉందో తెలుసుకునే పరీక్ష.

ప్రాప్టోసిస్ : ఎక్స్ ఆప్తాల్మోమీటర్ సహాయంతో కనుగుడ్డు ఎంత ఉబ్బిందో/ముందుకు వచ్చిందో తెలుసుకోవచ్చు.

విజువల్ ఫీల్డ్ పరీక్ష : చుట్టూ చూడగల సామర్థ్యం ఏ మేరకు తగ్గిందో తెలుసుకునే పరీక్ష.

కలర్ విజన్ టెస్ట్‌లు : రంగులను ఏ మేరకు గుర్తుపడుతున్నారో తెలుసుకునేందుకు చేసే పరీక్షలు.

ఇంట్రా ఆక్యులార్ ప్రెషర్ : కంటిలోని ద్రవాలూ కొంత ఒత్తిడిని కలగజేస్తాయి. రక్తపోటు లాగే ఈ ఒత్తిడి కూడా నిర్దీత విలువల మధ్య స్థిరంగా ఉండాలి. కంట్లోని ద్రవాలు కలగజేసే ఒత్తిడిని 'ఇంట్రా ఆక్యులార్ ప్రెషర్' అంటారు. ఈ ఒత్తిడి... పరిమితులకు లోబడే ఉందా లేక పెరిగిందా అన్న పరీక్ష చేయాల్సి ఉంటుంది. దీన్నే 'టోనోమెట్రీ పరీక్ష' అంటారు.

కార్నియా పరీక్ష : స్లిట్ ల్యాంప్ అనే ఉపకరణం సహాయంతో కంటిలోని నల్లగుడ్డు (కార్నియా)ను పరీక్షిస్తారు.

ఆక్యులార్ మూవ్‌మెంట్స్ : రెండు కళ్లూ ఒకేలా కదులుతున్నాయా, అవి రెండూ ఒకే రకమైన ప్రతిబింబాలను సృష్టిస్తున్నాయా, ఆ రెండు ప్రతిబింబాల సమాచారాన్ని మెదడుకు పంపే ప్రక్రియలో ఏమైనా తేడాలు ఉన్నాయా అని తెలుసుకునేందుకు చేసే పరీక్షలివి.

ఫండోస్కోపీ : కంటి నరంపై ఏదైనా ఒత్తిడి పడుతోందా అనేది తెలిపే పరీక్ష ఇది. ఈ ఒత్తిడి కారణంగా కంటి నరం దెబ్బతిన్నదా, ఒకవేళ దెబ్బతింటే ఏ మేరకు అన్న విషయాలను తెలుసుకుంటారు. కంటిలో ఏదైనా వాపు ఉందా, ఆప్టిక్ నర్వ్ అట్రోఫీ ఉందా అని కూడా పరీక్షిస్తారు.

సీటీ స్కాన్ / ఎమ్మారై స్కాన్ : మన తలలో కనుగుడ్డు అమరి ఉండే స్థానాన్ని 'ఆర్బిట్' అంటారు. కనుగుడ్డు ఆ కంటిగూడులో స్థిరంగానే ఉందా, కంటి కండరాలు ఉబ్బి ఉన్నాయా అనేది సీటీ స్కాన్ / ఎమ్మారై పరీక్ష ద్వారా తెలుసుకుంటారు.

ఒకే వస్తువు రెండుగా కనిపిస్తుంటే... :

● రెండు కళ్లలో పడే రెండు ప్రతిబింబాలు ఒకటిగా కనిపించేందుకు అవసరమైన శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుంది. ● కొందరిలో కళ్లద్దాలలో ప్రిజమ్స్ అమర్చాల్సిరావచ్చు.

ఆప్టిక్ న్యూరోపతి : కంటి నరంపై పడే ఒత్తిడిని శస్త్రచికిత్సతో తగ్గించాల్సి ఉంటుంది. కొందరిలో ఈ శస్త్రచికిత్సను అత్యవసరంగా చేయాల్సి రావచ్చు.

చికిత్స : ● థైరాయిడ్ ఐ డిసీజ్ వచ్చినప్పుడు ముందుగా థైరాయిడ్ సమస్యను సరిచేసేందుకు యాంటీ థైరాయిడ్ మందులు ఇస్తారు. ఇందులో భాగంగా కొన్నిసార్లు అవసరాన్ని బట్టి థైరాక్సిన్ హార్మోన్‌ను ఇవ్వాల్సి రావచ్చు. ● అవసరాన్ని బట్టి శస్త్రచికిత్స ● అవసరమైన కేసుల్లో రేడియోథెరపీ. ● కన్నుపొడిబారిన సందర్భాల్లో... కృత్రిమంగా కన్నీళ్లు మందులు ఇవ్వాలి. ● కన్ను ముందుకు వచ్చినప్పుడు... కంటి రెప్పలు దగ్గరగా ఉండేలా కుట్లు వేస్తారు. బాగా అరుదుగా చేసే ఈ సర్జరీని 'టార్సోర్ఫీ' అంటారు.

ప్రాప్టోసిస్ : కంటి చుట్టూ ఉండే కణజాలం పెరిగి కనుగుడ్డు ఉండే ప్రాంతాన్ని ఆక్రమిస్తుంది. దాంతో కంటి గుడ్డుపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కండిషన్‌లో కొన్నిసార్లు...

● అవసరాన్ని బట్టి స్టెరాయిడ్స్ ఇవ్వాల్సి రావచ్చు. ● కొందరిలో వ్యాధి నిరోధక శక్తిని తగ్గించే మందులు (ఇమ్యూనోసప్రెసెంట్స్) ఇవ్వాల్సి ఉంటుంది. ● మరికొందరిలో రేడియోథెరపీ ఇవ్వాల్సి ఉంటుంది. ● ఇంకొందరిలో శస్త్రచికిత్స చేసి కనుగుడ్డుపై పడే ఒత్తిడిని తగ్గించాల్సి ఉంటుంది. ఈ శస్త్రచికిత్స ప్రక్రియను 'ఆర్బిటల్ డీకంప్రెషన్' అంటారు.

ఇటీవల అందుబాటులోకి వచ్చిన కొత్త రకం చికిత్సలు:

ఇది అనేక అంశాల ద్వారా వచ్చే వ్యాధి కావడంతో సాంప్రదాయికంగా చేసే చికిత్సలు అంతగా ప్రభావం చూపవు. అందుకే ఇటీవల మోనోక్లోనల్ యాంటీ బాడీస్ రూపంలో దీనికి 'టార్గెటెడ్ ట్రీట్‌మెంట్'గా మరింత ప్రభావపూర్వకమైన చికిత్సలు / మందులు అందుబాటులోకి వచ్చాయి. అవి...

● ఇన్సులిన్‌లా ప్రభావం చూపే గ్రోత్ ఫ్యాక్టర్ అయిన టెప్రోటుముమాబ్ ● ఐఎల్–6 మోనోక్లోనల్ యాంటీబాడీ అయిన 'టోసిలిజుమాబ్ ● సీడీ–20కి వ్యతిరేకమైన రిటుక్సిమాబ్ ● సైటోకైన్ చర్యలకు ప్రతిచర్యగా పనిచేసి, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించేందుకు ఉపయోగించే ఎంటర్నెసెప్ట్ ● కంటికి యాంటాక్సిడెంట్స్ రూపంలో పని చేసే సూక్ష్మ పోషకమైన సెలీనియమ్ (ఇది గుడ్లలో, సముద్రపు చేపల్లో పుష్కలంగా ఉంటుంది). ● అవసరాన్ని బట్టి కనుగుడ్డు తాలూకు గూడులోకి చేసే ఇంజెక్షన్ 'ట్రయాంసినోలోన్'.

మోషన్ సిక్‌నెస్ అంటే...

కారు, విమానం... ఇలా దేని ద్వారా అయినా ప్రయాణాలు చేసేప్పుడు కొందరికి ఆ ప్రయాణం సరిపడదు. మనం నడుస్తున్నప్పుడు పరిగెడుతున్నప్పుడూ దేహం కదలికల్లో భాగంగా పక్కకు, ముందుకు ఒరగడం జరుగుతాయి. ప్రయాణ వేగానికి అనుగుణంగా ఇలాంటి శరీరకదలికలు జరగాలి కాబట్టి... మన ప్రయాణం, వేగం గురించి మెదడుకు తెలియడం అవసరం. దేహం కదలికలకు అనుగుణంగా పడిపోకుండా ఉండేందుకు కండరాలు బలంగా మారడం, వాటి స్ట్రెచింగ్ వంటివి అవసరం కాబట్టి... మన వేగాన్ని, కదలికల్ని తెలుసుకునేందుకు లోపలి చెవిలో రిసెప్టార్‌లు ఉంటాయి. వీటితోపాటు కళ్ల నుంచి వచ్చే సమాచారాన్ని బట్టి కూడా కండరాల కదలికల్ని మెదడు నియంత్రిస్తుంది.



అయితే కారులో గాని బస్సులో గాని లేదా ఇతర వాహనాల్లో ప్రయాణిస్తున్నప్పుడు చెవిలోని రిసెప్టార్స్ ఇచ్చే ఇన్ఫర్మేషన్‌కి కంటి నుంచి వచ్చే సమాచారానికి మధ్య సమన్వయం ఉండదు. ఈ సమన్వయ లోపం వల్ల మెదడులో వచ్చే కన్ఫ్యూజన్ ఫలితంగా వారిలో ఇబ్బంది, అలసట, తల తిరుగుతున్న భావన, వికారం, కొందరిలో వాంతులు అవుతాయి. ఈ కండిషన్‌ను 'మోషన్ సిక్‌నెస్' అంటారు. ఇది ప్రాణాంతకం కాకపోయినా ఇబ్బంది కలిగిస్తుంది. తేలికైన సూచనల ద్వారా దీన్ని అధిగమించడం సాధ్యం. అవి... ● వాహనం ప్రయాణం చేస్తున్న వైపునకే ముఖం చేసి కూర్చోవాలి. ● దృష్టిని వాహనం పక్కనుండే అంశాలవైపు కాకుండా దూరంగా దిగంతం వైపునకు చూస్తూ కూర్చోవాలి. పక్కనుండే వస్తువులు గబగబా కదలిపోతుంటాయి. దాంతో మోషన్ సిక్‌నెస్ ఎక్కువవుతుంది. కానీ దూరంగా ఉండే దిగంతం అంత త్వరగా కదలదు కాబట్టి దాని ప్రభావం అంతగా ఉండదు. ● గాలి బాగా వచ్చే ప్రదేశంలో కూర్చోవాలి. గుండెల నిండా గాలి పీల్చుకుంటూ ఉండాలి. ● తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారాలు తీసుకోవాలి ● సంగీతం వినడం లేదా సంభాషణల్లో పాల్గొనడం ద్వారా చేసే ప్రయాణాన్ని మరిపించుకోవడం కూడా బాగానే ఉపయోగపడుతుంది. ● యాంటీహిస్టమైన్స్ మోషన్ సిక్‌నెస్‌ను బాగా నివారిస్తాయి. డాక్టర్‌ను సంప్రదించి, ప్రయాణం సరిపడనప్పుడు తీసుకోవాల్సిన మందు పేరు తెలుసుకుని, ప్రతిసారీ ప్రయాణానికి కొద్దిసేపటి ముందర దాన్ని వాడుకోవచ్చు.

మోకాళ్ల నొప్పుల నివారణకు

హెల్త్ టిప్



మోకాళ్ల నొప్పులతో బాధపడేవారిలో చాలామంది తాము మరింత ఎక్కువగా నడుస్తూ ఉంటే మోకాళ్లు ఇంకా అరిగిపోతాయేమోనని, దాంతో తమ నొప్పులు మరింతగా ఎక్కువవుతాయేమోనని అపోహపడుతుంటారు. నిజానికి మన మోకాళ్ల కదలికలు ఎంత ఎక్కువగా ఉంటే, ఆ భాగంలో అంతగా రక్తప్రసరణ జరిగి కీళ్లకు మంచి పోషణ అందుతుంది. దాంతో మోకాలి ఎముకలతో పాటు, మన ఇతర కండరాలూ, దేహంలోని ఎముకలూ బలపడతాయి.

మోకాలి నొప్పులను నివారించాలంటే...

మోకాళ్ల నొప్పులున్నవారు ఈ కింద పేర్కొన్న పనులేవీ చేయకూడదు... ● ఒక అంతస్తు కంటే ఎక్కువగా మెట్లు ఎక్కి దిగడం ● ఎగుడుదిగుడుగా ఉండే నేలపై నడక (వాకింగ్‌లోనూ సమతలంగా ఉండే నేలపైనే నడవాలి). ● నేలపై కాళ్లు రెండూ మడత వేసుకుని కూర్చోవడం / లేవడం (స్కాటింగ్) ● నేల మీది వస్తువుల్ని, బరువుల్ని నడుము వంచి గభాల్న లేవడం. అలా లేపాలనుకున్నప్పుడు కూర్చుని నింపాదిగా లేపాలి. ● ఈ జాగ్రత్తలు పాటిస్తున్నప్పటికీ మోకాళ్ల నొప్పిగా ఉంటే ఒకసారి ఆర్థోపెడిక్ నిపుణుడిని సంప్రదించాలి.



జ్యోతికశ్రీకి స్వర్ణం, రజితకు రజతం

బెంగళూరులో జరుగుతున్న జాతీయ అథ్లెటిక్స్ ఇండియన్ గ్రాండ్ ప్రి ఈవెంట్‌లో ఆంధ్రప్రదేశ్ అథ్లెట్లు మెరిశారు. మహిళల 400 మీటర్ల పరుగులో దండి జ్యోతికశ్రీ స్వర్ణ పతకం సాధించగా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కుంజా రజితకు రజతం దక్కింది. జ్యోతిక 54.15 సెకన్లతో అగ్రస్థానంలో, రజిత 55.57 సెకన్లతో రెండో స్థానంలో నిలిచారు. మరో ఆంధ్రప్రదేశ్ అమ్మాయి రొంగలి స్వాతి త్రుటిలో కాంస్యం చేజార్చుకుంది. 56.84 సెకన్ల టైమింగ్ నమోదు చేసిన స్వాతి నాలుగో స్థానంలో నిలిచింది. ఈ ఈవెంట్‌లో ట్వింకిల్ పుండిర్ (మధ్యప్రదేశ్ - 56.75 సెకన్లు) మూడో స్థానం సాధించింది.

పంజాబ్‌దే పైచేయి

- 2 వికెట్లతో లక్నోపై గెలుపు
- రాణించిన సికందర్ రజా



సికందర్ రజా

లక్నో: ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్‌కు కీలక విజయం దక్కింది. చివరి వరకు మలుపులు తిరుగుతూ ఆసక్తికరంగా సాగిన మ్యాచ్‌లో పంజాబ్ 2 వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్‌ను ఓడించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన లక్నో 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. కెప్టెన్ కేఎల్ రాహుల్ (56 బంతుల్లో 74; 8 ఫోర్లు, 1 సిక్స్) అర్ధసెంచరీ సాధించగా, కైల్ మేయర్స్ (23 బంతుల్లో 29; 1 ఫోర్, 3 సిక్స్‌లు) రాణించాడు. స్యామ్ కరన్ 3 వికెట్లు పడగొట్టగా, రబడకు 2 వికెట్లు దక్కాయి. అనంతరం పంజాబ్ 19.3 ఓవర్లలో 8 వికెట్లకు 161 పరుగులు సాధించింది.



షారుఖ్

'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సికందర్ రజా (41 బంతుల్లో 57; 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) హాఫ్ సెంచరీ చేయగా, మాథ్యూ షార్ట్ (22 బంతుల్లో 34; 5 ఫోర్లు, 1 సిక్స్) అండగా నిలిచాడు. చివర్లో షారుఖ్ ఖాన్ (10 బంతుల్లో 23 నాటౌట్; 1 ఫోర్, 2 సిక్స్‌లు) మెరుపులు జట్టును గెలిపించాయి. రవి బిష్ణోయ్, యుధ్‌వీర్ సింగ్, మార్క్‌వుడ్ తలా 2 వికెట్లు పడగొట్టారు. భుజం నొప్పితో ఈ మ్యాచ్‌కు శిఖర్ ధావన్ దూరం కాగా, స్యామ్ కరన్ పంజాబ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు.

స్కోరు వివరాలు

లక్నో సూపర్ జెయింట్స్ ఇన్నింగ్స్: రాహుల్ (సి) (సబ్) ఎలిస్ (బి) అర్ష్‌దీప్ 74; మేయర్స్ (సి) హర్‌ప్రీత్ సింగ్ (బి) హర్‌ప్రీత్ బ్రార్ 29; హుడా (ఎల్బీ) (బి) రజా 2; కృనాల్ (సి) షారుఖ్ (బి) రబడ 18; పూరన్ (సి) షారుఖ్ (బి) రబడ 0; స్టొయినిస్ (సి) జితేశ్ (బి) కరన్ 15; బదోని (నాటౌట్) 5; గౌతమ్ (సి) రజా (బి) కరన్ 1; యుధ్‌వీర్ (సి) షారుఖ్ (బి) కరన్ 0; బిష్ణోయ్ (నాటౌట్) 3; ఎక్స్‌ట్రాలు 12; **మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 159. వికెట్ల పతనం:** 1-53, 2-62, 3-110, 4-111, 5-142, 6-150, 7-154, 8-154. **బౌలింగ్:** షార్ట్ 2-0-10-0, అర్ష్‌దీప్ 3-0-22-1, రబడ 4-0-34-2, స్యామ్ కరన్ 4-0-31-3, హర్‌ప్రీత్ బ్రార్ 2-0-10-1, రజా 2-0-19-1, చహర్ 3-0-28-0.

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్: అథర్వ (సి) అవేశ్ (బి) యుధ్‌వీర్ 0; ప్రభ్‌సిమ్రన్ (బి) యుధ్‌వీర్ 4; షార్ట్ (సి) స్టొయినిస్ (బి) గౌతమ్ 34; హర్‌ప్రీత్ సింగ్ (సి) (సబ్) ప్రేరక్ (బి) కృనాల్ 22; రజా (సి) స్టొయినిస్ (బి) బిష్ణోయ్ 57; కరన్ (సి) కృనాల్ (బి) బిష్ణోయ్ 6; జితేశ్ (సి) రాహుల్ (బి) వుడ్ 2; షారుఖ్ (నాటౌట్) 23; హర్‌ప్రీత్ బ్రార్ (సి) పూరన్ (బి) వుడ్ 6; రబడ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 7; **మొత్తం (19.3 ఓవర్లలో 8 వికెట్లకు) 161.**
వికెట్ల పతనం: 1-0, 2-17, 3-45, 4-75, 5-112, 6-122, 7-139, 8-153. **బౌలింగ్:** యుధ్‌వీర్ 3-0-19-2, అవేశ్ 3-0-24-0, మార్క్‌వుడ్ 4-0-35-2, గౌతమ్ 4-0-31-1, కృనాల్ 3-0-32-1, రవి బిష్ణోయ్ 2.3-0-18-2.

అటు విరాట్... ఇటు వైశాక్...

- సొంతగడ్డపై బెంగళూరు కీలక విజయం
- 23 పరుగులతో ఓడిన ఢిల్లీ
- విరాట్ కోహ్లి అర్ధ సెంచరీ
- క్యాపిటల్స్‌కు వరుసగా ఐదో ఓటమి



వైశాక్

సీజన్‌లో నాలుగు ఐపీఎల్ మ్యాచ్‌లలో మూడో అర్ధ సెంచరీతో విరాట్ కోహ్లి జోరు...తొలి ఐపీఎల్ మ్యాచ్‌లోనే మూడు కీలక వికెట్లతో సత్తా చాటిన కొత్త పేస్ బౌలర్ విజయ్ కుమార్ వైశాక్...అండగా సిరాజ్ కట్టుదిట్టమైన బౌలింగ్ వెరసి చిన్నస్వామి మైదానంలో రాయల్ చాలెంజర్స్ విజయంతో మెరిసింది... వరుసగా రెండు ఓటముల తర్వాత మళ్లీ గెలుపు బాట పట్టింది... మరో వైపు గెలుపు బోణీ చేసే దారి తెలియక గందరగోళంలో ఉన్న ఢిల్లీపై మరో దెబ్బ పడింది. ఎప్పటిలాగే పేలవ బ్యాటింగ్‌తో తిప్పలు పడుతున్న ఆ జట్టు మరో ఓటమిని ఆహ్వానించింది. 2 పరుగులకే తొలి 3 వికెట్లు కోల్పోయిన క్యాపిటల్స్ ఆపై కోలుకోలేక సీజన్‌లో వరుసగా ఐదో మ్యాచ్‌లో పరాజయంపాలైంది.

బెంగళూరు: గత మ్యాచ్‌లో అనూహ్యంగా చివరి బంతికి లక్నో చేతిలో ఓడిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు వెంటనే కోలుకుంది. శనివారం జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు 23 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' విరాట్ కోహ్లి (34 బంతుల్లో 50; 6 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీ సాధించాడు. అనంతరం ఢిల్లీ 20 ఓవర్లలో 9 వికెట్లకు 151 పరుగులే చేయగలిగింది. మనీశ్ పాండే (38 బంతుల్లో 50; 5 ఫోర్లు, 1 సిక్స్) మినహా అంతా విఫలమయ్యారు. విజయ్ కుమార్ వైశాక్ (3/20) కీలక వికెట్లతో ఆకట్టుకున్నాడు.

శుభారంభం...

కోహ్లి, డుప్లెసిస్ (16 బంతుల్లో 22; 3 ఫోర్లు, 1 సిక్స్) ఆర్‌సీబీకి శుభారంభం అందించారు. వీరిద్దరు 28 బంతుల్లో 42 పరుగులు జోడించిన అనంతరం కెప్టెన్ వెనుదిరిగాడు. 36 పరుగుల వద్ద కుల్దీప్ రిటర్న్ క్యాచ్ వదిలేయడంతో బతికిపోయిన కోహ్లి ముస్తఫిజుర్ ఓవర్లో 4, 6తో 33 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మహిపాల్ లోమ్రోర్ (18 బంతుల్లో 26; 2 సిక్స్‌లు) కూడా ఆకట్టుకోగా, కోహ్లి అవుటయ్యాక వచ్చిన మ్యాక్స్‌వెల్ (14 బంతుల్లో 24; 3 సిక్స్‌లు) లలిత్ ఓవర్లో రెండు సిక్స్‌లతో ధాటిని ప్రదర్శించాడు. ఒక దశలో ఆర్‌సీబీ స్కోరు 117/2. అయితే ఢిల్లీ బౌలర్లు కట్టడి చేయడంతో 12 బంతుల వ్యవధిలో 4 వికెట్లు కోల్పోయింది.

పాండే మినహా...

తొలి 3 ఓవర్లలోనే ఢిల్లీ రాత తేలిపోయింది. ఒక్కో ఓవర్‌లో ఒక్కో వికెట్ చొప్పున ఆ జట్టు కోల్పోయింది. పృథ్వీ షా (0) రనౌట్ కాగా, మార్ష్ (0), ధుల్ (1) వెంటవెంటనే అవుటయ్యాడు. సిరాజ్ ఓవర్లో వరుసగా 3 ఫోర్లు కాస్త ధాటిని పెంచిన డేవిడ్ వార్నర్ (19) కూడా ఎక్కువసేపు నిలబడలేకపోవడంతో పవర్‌ప్లే ముగిసే సరికి స్కోరు 32/4కు చేరింది. ఆ తర్వాత మనీశ్ పాండే కాస్త ఆదుకునే ప్రయత్నం చేశాడు. హసరంగ ఓవర్లో వరుస బంతుల్లో 4, 6, 4 బాది 37 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించిన పాండే అదే ఓవర్ చివరి బంతికి ఎల్బీగా వెనుదిరిగాడు. పాండే అవుట్‌తో ఢిల్లీ ఓటమి లాంఛనమే అయింది.



కోహ్లి

స్కోరు వివరాలు:

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: కోహ్లి (సి) ధుల్ (బి) లలిత్ 50; డుప్లెసిస్ (సి) అమాన్ (బి) మార్ష్ 22; లోమ్రోర్ (సి) పొరేల్ (బి) మార్ష్ 26; మ్యాక్స్‌వెల్ (సి) వార్నర్ (బి) కుల్దీప్ 24; హర్షల్ (సి) పొరేల్ (బి) అక్షర్ 6; షహబాజ్ (నాటౌట్) 20; కార్తీక్ (సి) లలిత్ (బి) కుల్దీప్ 0; రావత్ (నాటౌట్) 15; ఎక్స్‌ట్రాలు 11; **మొత్తం (20 ఓవర్లలో 6 వికెట్లకు) 174. వికెట్ల పతనం:** 1-42, 2-89, 3-117, 4-132, 5-132, 6-132.
బౌలింగ్: నోర్జే 4-0-31-0, అక్షర్ 3-0-25-1, ముస్తఫిజుర్ 3-0-41-0, మార్ష్ 2-0-18-2, లలిత్ 4-0-29-1, కుల్దీప్ 4-1-23-2.

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: వార్నర్ (సి) కోహ్లి (బి) వైశాక్ 19; పృథ్వీ షా (రనౌట్) 0; మార్ష్ (సి) కోహ్లి (బి) పార్నెల్ 0; ధుల్ (ఎల్బీ) (బి) సిరాజ్ 1; మనీశ్ పాండే (ఎల్బీ) (బి) హసరంగ 50; పొరేల్ (సి) పార్నెల్ (బి) హర్షల్ 5; అక్షర్ (సి) సిరాజ్ (బి) వైశాక్ 21; అమాన్ (సి) కోహ్లి (బి) సిరాజ్ 18; లలిత్ (సి) మ్యాక్స్‌వెల్ (బి) వైశాక్ 4; నోర్జే (నాటౌట్) 23; కుల్దీప్ (నాటౌట్) 7; ఎక్స్‌ట్రాలు 3; **మొత్తం (20 ఓవర్లలో 9 వికెట్లకు) 151.**
వికెట్ల పతనం: 1-1, 2-1, 3-2, 4-30, 5-53, 6-80, 7-98, 8-110, 9-128.
బౌలింగ్: సిరాజ్ 4-0-23-2, పార్నెల్ 4-0-28-1, వైశాక్ 4-0-20-3, షహబాజ్ 1-0-11-0, హసరంగ 3-0-37-1, హర్షల్ 4-0-32-1.

ఓటమితో ముగించిన భారత్



తాష్కెంట్: బిల్లీ జీన్ కింగ్ కప్ ఆసియా ఓసియానియా మహిళల గ్రూప్-1 టెన్నిస్ టోర్నీని భారత్ ఓటమితో ముగించింది. శనివారం జరిగిన ఆఖరి పోరులో భారత్ 2-1 తేడాతో కొరియాపై విజయం సాధించింది. తొలి సింగిల్స్‌లో భారత్‌కు చెందిన వైదేహి చౌదరి 6-2, 4-6, 4-6 తేడాతో కిమ్ డాబిన్ చేతిలో పరాజయంపాలైంది. అయితే రెండో సింగిల్స్‌లో రుతుజ భోస్లే 7-5, 2-6, 6-2 తేడాతో క్యూ యాన్స్‌వును ఓడించింది. అనంతరం జరిగిన డబుల్స్ మ్యాచ్‌లో కొరియా జోడి కిమ్ డాబిన్ - జీ హీ చొయ్ 6-4, 2-6, 6-3తో భారత ద్వయం అంకితా రైనా - రుతుజ భోస్లేపై విజయం సాధించింది. ఈ టోర్నీలో తొలి రెండు మ్యాచ్‌లలో థాయిలాండ్, ఉజ్బెకిస్తాన్‌లపై గెలుపొందిన భారత అమ్మాయిలు ఆ తర్వాత వరుసగా మూడు సమరాల్లో చైనా, జపాన్, కొరియా చేతుల్లో ఓడిపోయారు.

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.
రాజస్తాన్	4	3	1	6	1.588
లక్నో	5	3	2	6	0.761
గుజరాత్	4	3	1	6	0.341
పంజాబ్	5	3	2	6	-0.109
కోల్‌కతా	4	2	2	4	0.711
చెన్నై	4	2	2	4	0.225
బెంగళూరు	4	2	2	4	-0.316
హైదరాబాద్	4	2	2	4	-0.822
ముంబై	3	1	2	2	-0.879
ఢిల్లీ	5	0	5	0	-1.488

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.-నెట్ రన్‌రేట్

ఐపీఎల్‌లో నేడు

ముంబై × కోల్‌కతా (మధ్యాహ్నం గం. 3:30 నుంచి)
గుజరాత్ × రాజస్తాన్ (రాత్రి గం. 7:30 నుంచి)
స్టార్ స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం

పాకిస్తాన్‌దే తొలి టి20



లాహోర్: న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టి20 మ్యాచ్‌లో పాకిస్తాన్ 88 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాక్ 19.5 ఓవర్లలో 182 పరుగులకు ఆలౌటైంది. సయీమ్ అయూబ్ (47), ఫఖర్ జమాన్ (47) టాప్ స్కోరర్లుగా నిలిచారు. మ్యాట్ హెన్రీ 3 వికెట్లు పడగొట్టగా...లిస్టర్, మిల్నే చెరో 2 వికెట్లు తీశారు. అనంతరం కివీస్ 15.3 ఓవర్లలో 94 పరుగులకే కుప్పకూలింది. మార్క్ చాప్‌మన్ (34)దే అత్యధిక స్కోరు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' హారిస్ రవూఫ్ (4/18) నాలుగు వికెట్లతో ప్రత్యర్థిని దెబ్బ తీయగా, ఇమాద్ వసీమ్‌కు 2 వికెట్లు దక్కాయి.

సినిమా



కమల్‌హాసన్

హీరోలు స్క్రీన్‌పై సింగిల్‌గా కనిపించినా అభిమానులు పండగ చేసుకుంటారు. ఇక డబుల్ రోల్స్‌లో కనబడితే పండగే పండగ. ఒకే సినిమాలో డ్యూయల్ రోల్ అంటే స్టార్ హీరోల ఫ్యాన్స్‌కు డబుల్ ధమాకానే. ఇలా ఫ్యాన్స్‌ను, ఆడియన్స్‌ను అలరించేందుకు రెండు పాత్రల్లో కనిపించే చిత్రాల్లో నటిస్తున్న స్టార్స్ గురించి తెలుసుకుందాం.



రామ్‌చరణ్

డబుల్ ధమాకా



ప్రభాస్



ఎన్టీఆర్

- కమల్‌హాసన్ కెరీర్‌లో వన్నాఫ్ ది బెస్ట్ హిట్స్‌గా నిలిచిన చిత్రాల్లో 'ఇండియన్' ఒకటి. శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో సేనాపతిగా, ఆయన కొడుకు చంద్రబోస్‌గా రెండు పాత్రల్లో మెప్పించారు కమల్‌హాసన్. ప్రస్తుతం కమల్, శంకర్ కాంబినేషన్‌లోనే 'ఇండియన్'కు సీక్వెల్‌గా 'ఇండియన్ 2' తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో కూడా కమల్ రెండు పాత్రలు చేస్తున్నట్లుగా తెలిసింది. 'ఇండియన్'లో మాదిరిగానే 'ఇండియన్ 2'లోనూ కమల్ తండ్రీకొడుకుగా కనిపించనున్నారని టాక్. ఈ సినిమా కథ స్వాతంత్ర్యానికి పూర్వం ఉంటుందట.
- ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ 'సలార్'. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో శ్రుతీహాసన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. రెండు భాగాలుగా ఈ చిత్రం విడుదల కానుందనే ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా నుంచి ప్రభాస్‌కు చెందిన రెండు లుక్స్ రిలీజయ్యాయి. దీంతో 'సలార్'లో ప్రభాస్ డ్యూయల్ రోల్ చేస్తున్నారనే టాక్ తెరపైకి వచ్చింది. ఈ చిత్రం సెప్టెంబరు 28న రిలీజ్ కానుంది.
- శంకర్ దర్శకత్వంలోని 'గేమ్ చేంజర్' చిత్రంలో డబుల్ రోల్‌లో కనిపించనున్నారు హీరో రామ్‌చరణ్. ఇందులో కియారా అద్వానీ హీరోయిన్. ఐఏఎస్ ఆఫీసర్ల బ్యాక్‌డ్రాప్‌లో పొలిటికల్ టచ్ ఉన్న ఈ చిత్రంలో రామ్‌చరణ్ తండ్రీకొడుకుగా నటిస్తున్నారని తెలిసింది. 1920 నేపథ్యంలో సాగే ఈ చిత్రంలోని ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్స్‌లో ఓ రాజకీయ పార్టీ ప్రతినిధిగా, సమకాలీన పరిస్థితుల్లో ఐఏఎస్ ఆఫీసర్‌గా రామ్‌చరణ్ కనిపిస్తారని ఫిల్మ్‌నగర్ ఖబర్. అలాగే రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో ఓ స్పోర్ట్స్ డ్రామా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇందులో రామ్‌చరణ్ అన్నదమ్ముల పాత్రల్లో కనిపిస్తారనే ప్రచారం జరుగుతోంది.



సమంత

ట్రీట్ ఉందా?

అధికారిక ప్రకటన రాలేదు కానీ ఓ సినిమాలో ఎన్టీఆర్, ఒక హిందీ చిత్రంలో సమంత రెండు పాత్రల్లో కనిపిస్తారనే వార్త ప్రచారంలో ఉంది. మరి.. ఈ ఇద్దరి నుంచి డబుల్ ట్రీట్ ఉందా? అనేది త్వరలో తెలుస్తుంది.

- దాదాపు ఇరవై సంవత్సరాల క్రితం విడుదలైన 'ఆంధ్రావాలా' సినిమాలో తండ్రీకొడుకుగా ఎన్టీఆర్ డ్యూయల్ రోల్ చేశారు. మరోసారి తండ్రీకొడుకుగా ఎన్టీఆర్ డబుల్ రోల్ చేయనున్నారనే టాక్ ఫిల్మ్‌నగర్‌లో వినిపిస్తోంది. 'జనతా గ్యారేజ్' చిత్రం తర్వాత ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లోనే ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేస్తున్నారట. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 5న రిలీజ్ కానుంది.
- 'ది ఫ్యామిలీమ్యాన్ సీజన్ 2' వెబ్ సిరీస్‌తో హిందీ ఆడియన్స్‌లో క్రేజ్ దక్కించుకున్నారు సమంత. ఇప్పుడు ఇండియన్ వెర్షన్ 'సిటాడెల్' వెబ్ సిరీస్‌లో నటిస్తున్నారామె. ఇక సమంత నటించనున్న తొలి హిందీ చిత్రంపై ఇప్పటికే పలు వార్తలు తెరపైకి వచ్చాయి. కాగా హిందీ హిట్ 'స్త్రీ '(2018) ఫేమ్ అమర్ కౌశిక్ దర్శకత్వంలో ఓ హారర్ ఫిల్మ్ తెరకెక్కనుందని, 'వాంపైర్స్ ఆఫ్ విజయ్‌నగర్' టైటిల్‌తో తెరపైకి వెళ్లనున్న ఈ చిత్రంలో ఆయుష్మాన్ ఖురానా హీరోగా నటిస్తారని టాక్. ఈ ఏడాది చివర్లో సెట్స్‌కి వెళ్లనున్న ఈ చిత్రంలో సమంత డ్యూయల్ రోల్ చేయనున్నారని సమాచారం. ఓ పాత్రలో సమంత ప్రేతాత్మగా కనిపిస్తారట. ఈ సినిమా గురించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది.

నా జీవితాన్ని మార్చేసిన చిత్రం ఏజెంట్ - అఖిల్




సాక్షీ వైద్య, అఖిల్, అనిల్ సుంకర, సురేందర్ రెడ్డి

''ఏజెంట్' విషయంలో ఓ హ్యూమన్ బీయింగ్‌గా నేను కాస్త అలసటకు లోనయ్యాను. కానీ ఈ అలసటలో నాకు ఓ ఎంజాయ్‌మెంట్, ఆత్మసంతృప్తి ఉన్నాయి. 'ఏజెంట్' కోసం నేను ఏదైతే చేయగలనో అంతా చేశాననే ఫీలింగ్ నా గుండెల్లో ఉంది. ఆ ఫీలింగే నాకు విక్టరీ. 'ఏజెంట్' సినిమా హిట్ కావడం, కాకపోవడం అనేది ఆడియన్స్ చేతుల్లో ఉంది. క్రమశిక్షణ, డైట్‌తో వ్యాయామాలు చేస్తే ఎవరైనా శారీరకంగా బలంగా తయారు కావొచ్చు. కానీ ఈ సినిమా వల్ల మానసిక స్థైర్యం వచ్చింది. మానసికంగా, శారీరకంగా నా జీవితాన్ని పూర్తిగా మార్చేసిన చిత్రం 'ఏజెంట్'' అన్నారు అక్కినేని అఖిల్. సురేందర్ రెడ్డి దర్శకత్వంలో అఖిల్ హీరోగా నటించిన చిత్రం 'ఏజెంట్'. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్మెంట్స్, సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 28న విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్‌ను ఈ నెల 18న విడుదల చేస్తున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. ఈ సందర్భంగా శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో అఖిల్ మాట్లాడుతూ- '' సెట్స్‌లో సురేందర్‌రెడ్డిగారిని ఫాలో అయ్యాను. ఓ యాక్టర్‌గా, పెర్ఫార్మర్‌గా నాకు ఉన్న బౌండరీ లైన్స్‌ను 'ఏజెంట్'తో దాటాననే నేను భావిస్తున్నాను. సెట్స్‌లో మమ్ముట్టి గారు నాకు స్ఫూర్తిగా నిలిచారు. నా ఇమేజ్‌ని నేను పెంచుకోలేను. నా నుంచి మంచి చిత్రాలు వస్తే ప్రేక్షకులే నా ఇమేజ్‌ను పెంచుతారని నేను నమ్ముతున్నాను. స్క్రిప్ట్ దొరికితే అన్నయ్య (నాగచైతన్య)తో సినిమా చేస్తాను'' అన్నారు. ''ఏజెంట్' షూటింగ్ చాలా లేట్ అయింది అంటున్నారు. కానీ రెండేళ్ల కాలంలో మేం ఈ సినిమాకు వర్క్ చేసింది వంద రోజులే. కరోనా వల్ల ఏడాదిన్నర వృథా అయిపోయింది. బుడాపెస్ట్ షూటింగ్ సమయంలో నాకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయ్యి, ఇరవై రోజులు వెంటిలేటర్‌పై ఉన్నాను. అఖిల్‌కి నెక్ట్స్ లెవల్ మూవీ ఇది. యాక్షన్, కామెడీ.. అన్ని రకాల పెర్ఫార్మెన్స్‌లు అఖిల్ చేయగలడు. ఓ డైరెక్టర్‌గా నేను యాభై శాతం మాత్రమే వినియోగించుకున్నాను. అఖిల్ కోసమే ఈ సినిమా చేశాను. 'ఏజెంట్' చిత్రం కోసం ఎక్కువగా కష్టపడింది అఖిల్‌గారే. ఏడాదిన్నర నుంచి ఒకే ఫిజిక్ మెయిన్‌టైన్ చేయడమంటే చాలా కష్టం'' అన్నారు సురేందర్ రెడ్డి. ''ఇండోర్ లొకేషన్స్, సెట్స్‌లో షూటింగ్ జరిపితే మిగతా సినిమాల మాదిరిగా మా సినిమా కూడా పూర్తయ్యేది. కానీ మేం ఫారిన్‌లో షూట్ చేశాం. లొకేషన్ పర్మిషన్స్, ట్రావెల్.. ఇలా చాలా విషయాలు ఉన్నాయి'' అన్నారు అనిల్ సుంకర. ''ఇది నా తొలి తెలుగు సినిమా. అఖిల్ ఫెంటాస్టిక్ కో స్టార్'' అన్నారు డినో మోరియా. ''అఖిల్ స్టైలిష్‌గా కనిపిస్తారు. అంతే స్టైలిష్‌గా సినిమాను తీశారు సురేందర్ రెడ్డిగారు'' అని రసూల్ ఎల్లోర్ అన్నారు.

> 'ఏజెంట్' కోసం ఓ చిన్న సెట్ వేశాం. షూటింగ్‌లో సడన్‌గా గాలి రావడంతో ఆ సెట్ కదిలింది. అప్పుడు సురేందర్‌రెడ్డిగారు నన్ను రక్షించడానికి వచ్చారు. ఆయన కాలిపై మెటల్ పడింది. నాకు తగలాల్సిన దెబ్బ ఆయనకు తగిలింది. దాంతో షూటింగ్ రెండు నెలలు వాయిదా పడింది.
> - అఖిల్

దీర్ఘాలోచనలో...



శ్రద్ధా శ్రీనాథ్

క్యాబ్‌లో వెళుతోంది మనోజ్ఞ. కారులోనే లంచ్ ముగించాలనుకుంది. బాక్స్ ఓపెన్ చేసింది కానీ ఏదో దీర్ఘాలోచనలో పడింది. ఏ విషయం గురించి మనోజ్ఞ ఆలోచిస్తోందో 'సైంధవ్' చిత్రంలో తెలుస్తుంది. వెంకటేశ్ హీరోగా శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఆమె పాత్ర పేరు మనోజ్ఞ. ఈ పాత్రను పరిచయం చేస్తూ, శనివారం లుక్‌ని విడుదల చేశారు. వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రం తాజా షెడ్యూల్ వైజాగ్‌లో జరుగుతోంది. ''ఇప్పటివరకూ శ్రద్ధా శ్రీనాథ్ చేసిన పాత్రల్లో మనోజ్ఞ బెస్ట్ అని చెప్పొచ్చు. నటనకు పూర్తిగా అవకాశం ఉన్న పాత్ర ఆమెది'' అని చిత్రబృందం పేర్కొంది. హిందీ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ తెలుగు తెరకు పరిచయంకానున్న ఈ చిత్రం దక్షిణాది భాషల్లోను, హిందీలోనూ డిసెంబర్ 22న విడుదల కానుంది.

డేట్ ఫిక్స్



నాని

క్రిస్మస్ ఫెస్టివల్‌కు థియేటర్స్‌కు రానున్నారు నాని. ఆయన హీరోగా శౌర్యువ్ దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో 'సీతారామం' ఫేమ్ మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. చెరుకూరి మోహన్, విజయేందర్‌రెడ్డి, మూర్తి కలగర నిర్మిస్తున్న చిత్రం ఇది. తండ్రీకూతుళ్ల ఎమోషన్ నేపథ్యంలో సాగే ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం గోవాలో జరుగుతోంది. నాని, మృణాల్‌లపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. కాగా ఈ సినిమాను క్రిస్మస్ సందర్భంగా డిసెంబరు 21న విడుదల చేస్తున్నట్లుగా ప్రకటించి, కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. ''ఈ ఏడాది ఓ సెలబ్రేషన్ (సినిమా రిలీజ్‌ను ఉద్దేశిస్తూ...)తో ముగుస్తుంది'' అని నాని పేర్కొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఈవీవీ సతీష్.

మోహన్‌లాల్ యువకుడు!



మోహన్‌లాల్

ఆరు పదుల వయసులో ఉన్న మోహన్‌లాల్‌ని యువకుడు అంటున్నారు దర్శకుడు లిజో జోస్ పెల్లిసరీ. మోహన్‌లాల్ టైటిల్ రోల్‌లో లిజో జోస్ పెల్లిసరీ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'మలైకోట్టై వాలిబన్' (మలైకోట యువకుడు అని అర్థం). ఈ చిత్రంలోని మోహన్‌లాల్ లుక్‌ని విడుదల చేశారు. ఓ యాక్షన్ సీన్‌కి సంబంధించిన లుక్ ఇది. ''జనవరి 18న రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో ఈ చిత్రం షూటింగ్‌ని ఆరంభించాం. హై బడ్జెట్‌తో రూపొందిస్తున్న ఈ చిత్రాన్ని మలయాళంతో పాటు ఇతర ప్రముఖ భాషల్లో విడుదల చేస్తాం'' అని చిత్రనిర్మాతలు షిబు బేబీ జాన్, కొచుమొన్, అనూప్ పేర్కొన్నారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



2వ పెళ్ళి/కుల ప్రసక్తి లేదు/50yrs/BE/Govt. ఆఫీసర్, 3 లక్షలు (PM) ఏ బాదర బందీలేని 50 కోట్ల ఆస్తి గల వెల్ సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. (పిల్లలు ఉన్నా OK) సంప్ర: 8519990447 [H-797660]

SC హిందు మాదిగ/కట్న ప్రసక్తిలేదు/B.Tech/ C.Govt. మేనేజర్/ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/ 1 Lakh pm/ 5'10" ఎత్తు, 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-10854]

క్రిస్టియన్ మాల/కట్న ప్రసక్తిలేదు/B.Tech/ C.Govt. ఇన్స్‌స్పెక్టర్/ కస్టమ్స్ Dept./ 75,000/-pm/ 5'10" ఎత్తు, 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-10854]

యాదవ/M.Tech/ C.Govt. Income Tax Inspector/ 1 Lakh pm/ 5'8" ఎత్తు, 28 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 8008965895 [HA-10865]

మాల క్రిస్టియన్/M.Tech/ C.Govt. Asst. Engineer (IOCL)/ 80,000/-pm/ 5'8" ఎత్తు, 28 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9866034870 [HA-10865]

మాల హిందూ/B.Tech/ C.Govt. Manager (Canara Bank)/ 80,000/-pm/ 5'8" ఎత్తు, 28 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9866034870 [HA-10865]

CNB/మున్నూరుకాపు/ 29/5'10"/ MA, LLB/ బిజినెస్/30 Lakhs PA/ కోట్ల ఆస్తి గల వరునికి అందము, తెలుపు & వెల్‌సెటిల్డ్ వధువు కావలెను. Ph: 9247217621 [HA-13723]

క్రిస్టియన్/2వ పెళ్ళి/ కుల ప్రసక్తిలేదు/ M.Tech/ C.Govt. Asst. మేనేజర్/ IOCL/ 1 Lakh pm/ 5'7" ఎత్తు/ 33 సం॥ల పిల్లలు లేని వరునికి వధువు కావలెను. Ph: 9550650024 [HA-13723]

మాదిగ/M.Tech/ Govt. AE/ జెన్‌కో/ 1 Lakh pm/ 5'10" ఎత్తు/ 28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 9642459724 [HA-13723]

యాదవ/కట్న ప్రసక్తిలేదు/B.Tech, NIT/ C.Govt. Asst. మేనేజర్/IOCL/15 Lakhs PA/ 5'9" ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9515755529 [HA-13723]

SC మాల & క్రిస్టియన్/కట్న ప్రసక్తిలేదు/ M.Tech (EEE)/ C.Govt. డిప్యూటీ మేనేజర్/ SBI / 10 Lakhs PA/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9676995093 [HA-13723]

SC మాదిగ & క్రిస్టియన్/B.Tech (EEE)/ C.Govt. డిప్యూటీ మేనేజర్/యూనియన్ బ్యాంక్/ 85,000/- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 9515755529, 9912280929 [HA-13723]

2వ పెళ్ళి/B.Tech/ C. Govt. మేనేజర్/ 1 Lakh pm/ 5'11" ఎత్తు/ 33 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9963757612 [HA-13722]

రజక/కట్న ప్రసక్తిలేదు/B.Tech/ C. Govt. స్కేల్-II ఆఫీసర్/ యూనియన్ బ్యాంక్/ 60,000/-pm/ 5'8" ఎత్తు/ 30 సం॥ల వరునికి అందమైన వధువు కావలెను. Ph: 8897389698 [HA-13722]

వడ్డెర/కట్న ప్రసక్తిలేదు/B.Tech/ C. Govt. బ్యాంక్ మేనేజర్/ ఆంధ్రాబ్యాంక్/80,000/-pm/ 5'10" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-13722]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/B.Tech/MS/Business/Hyd/ 1988/5'8"/9L/M Rents/3Cr/yr income / 200Cr. * Cont : K.C. Reddy -Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/Business/1991/6'/ Very Handsome Boy/200Cr. *Cont: K.C. Reddy- Mar-Bureau-Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/BE/BITS PILANI/Very Handsome Boy/Business/Hyd/1993/5'7"/ 50Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau - Hyd Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/1991/5'11"/200Cr. *1995/6'/140K/200Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Sc/UK/Business/Hyd / 1994/ 5'11"/250Cr. * B.Tech/ 1997/ 5'11"/ 100Cr/Business/Hyd. Cont: K.C. Reddy - Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/MBBS/PG *DM/ CARD/ 1994/ 5'10"/75Cr *Gastro/ 1993/ 5'10"/50Cr *1999/5'10"/400Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/(Divorcee)/BS/MS/USA/1986 /5'11"/380K/40Cr *1986/ 6'/220K/ 15 Cr *1988/ 5'11"/150K/100Cr. * Cont: K.C.Reddy-Hyd. Ph: 9849321309

Reddy/(Divorcee) India/B.Tech/MBA/ 1994/5'10"/300Cr *MD/Doc/1994/ 5'9"/50Cr *1985/5'8"/50Cr *B.Tech/1979/ 5'9"/300Cr. *Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/B.Tech/MBA/Business/1989/ 5'11"/400Cr *1990/6'/1000Cr *1992/ 6'/ 100 Cr *1995/5'8"/250Cr. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Australia Citizen/Parents Also Citizens/1994/5'8"/150K/30Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

వరుడు కావలెను

Reddy/ (Divorcee) Most Beautiful/ B.Tech/1988/5'6"/30Cr. *1991/ 5'4"/ 10Cr. 1989/5'5"/20Cr. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/B.Tech/MS/H1/USA/1996/5'7"/ *1997/5'7"/10Cr. *1996/5'8"/ 15Cr. *Cont: K.C. Reddy - Mar-Bureau-Hyd Ph: 9849321309/9347807015

Reddy/IIT/BITS/H1/USA. *1994/5'4"/ 10Cr. *1990/5'8"/160K/30Cr. 1995/5'1"/ 150K. *1995/5'6". *Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/1994/5'7"/SWE/Hyd/ Most Beautiful/20Cr. *1997/5'5"/ 25 Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/Job India/Most Beautiful/1990/5'3"/50Cr * needs any well settled; *Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309

Reddy/MBBS/Most Beautiful/ 1998/5'9"/50Cr * Needs Doctor or Business Well Settled *Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/BBA/Most Beautiful/ 1997/ 5'4"/100Cr-*Cont: K.C. Reddy-Mar- Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/MBBS /MD /Final yr/ 1995/ 5'5"/100Cr-Needs Doc or any Business. *Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Most Buautiful/1996/5'9"/100Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/1993/5'3"/1000Cr. *IIT/B.Tech/1994/5'7"/1500Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3-B.Hills-Hyd. Ph: 9849321309

[P-809]

క్రిస్టియన్ మాల/కట్న ప్రసక్తిలేదు/B.Tech/ C. Govt. Asst. ఇంజనీర్/ రైల్వే/90,000/-pm/ 5'9" ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-13722]

నాయిబ్రాహ్మణ/B.Tech/C. Govt. Asst. మేనేజర్/ ఇండియన్ బ్యాంక్/78,000/-pm/ 5'9" ఎత్తు/ 28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 9515942275 [HA-13722]

ముదిరాజ్/B.Tech / C. Govt. J.E/ రైల్వే/75,000/-pm/ 5'10" ఎత్తు / 28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9515942275 [HA-13722]

యాదవ/కరుమ 30/MS USA S.W Ban 20L/ 10Cr ప్రాపర్టీ, 20/5.8/ MBBS P.G/20L PA, 29/5.8, B.Tech/S.W/10L PA 8Cr ప్రాపర్టీ, 29/5.6/M.S/AUS సం॥ శ్రీ కృష్ణ 9849306274 [G-785911]

USA/SWE / గ్రీన్‌కార్డు / 6'1' / 35yrs పద్మశాలి వరునికి, 5'3" ఎత్తు, సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్ వధువు కావలెను. ఫోన్: 7330622812 [DA-8517]

శ్రీ రిజిస్ట్రేషన్: 1వ, 2వ, లేట్ మ్యారేజ్ వధువులు కావలెను. అన్ని కులాల (OC,BC,SC,ST మైనారిటీ) వారు సంప్ర/ వాట్సాప్ నెం. 7207211109/ 8919607701. వివరాలు సెండ్ చేయండి. సంబంధాలు ఫాస్ట్‌గా చూడబడును. [HA-1036]

Single Independent Healthy Educated 59 Muslim Male, 1.5L/pm needs Independent Educated Female soulmate No BARS NO MEDIATION Ph: 8125651881 [H-00487]

Reddy, Now Hyd-28/5'10"/B.Tech-MS-USA. *32/5'10"/MBBS Residency USA. *28/5'10"/B.Tech IIT-MS-USA-350K/ Rich. Cont: P.P.Reddy-9391198332. [H-797617]

Reddy, 25/5'4"/M.Com. *22/ 5'4"/B.Com. *26/ 5'4"/B.Tech/SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-797617]

Reddy, 2nd Marriage-42/5'9"/ B.Tech-MS-USA Citizen. *32/5'10"/ B.Tech-MS USA. *32/5'9"/B.Tech-SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-797617]

★

రెడ్డి/లేట్ మ్యారేజ్/35y/నెలకు లక్ష రూపాయల ఆదాయం సొంత ఇల్లు, కోట్ల ప్రాపర్టీ గల హైదరాబాద్ వరుడికి కుల, కట్న ప్రసక్తి లేని అమ్మాయి కావలెను. డైవర్సీ/విడో అయినా OK డైరెక్ట్. Ph: 7989079290 [H-792998]

★★

కుల, కట్న ప్రసక్తిలేని/43/5'8"/ B.Tech/ SWE/Hyd/ 60K pm కోట్ల ఆస్తి గల వరుడికి తగిన వధువు కావలెను. (భార్య చనిపోయింది) పిల్లలున్నారు, Fake Ad కాదు. Ph: 9494252545 [H-781602]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి MBBS, MD, 28, 6' 0", PG Doctor, Hyd, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE, 25, 6' 0", SWE, 9 L P/A, 6 Crores, Handsome. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 9", SWE, 175 K, 8 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5' 11", SWE, 138 K, 10 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Bhumanchi, BE, 24, 5' 4", 22 L P/A, 10 Crores, Hyd, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 5", Data Scientist, 140 K, 8 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS (USA), 27, 5' 7", Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 26, 5' 4", SWE, 20 L P/A, 20 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి Citizen, BS, 25, 6' 1", SWE, 100 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 35, 6' 0", SAP Consultant, 17.8 L P/A, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 5' 11", Doctor, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, MBA, 31, 6' 1", SWE, H1, 180 K, 10 Crores, USA Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 25, 5' 5", Sr SWE, 16 L P/A, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి USA Citizen, BS, 27, 5' 3", Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 4", 135 K, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, MS, 31, 5' 7", SWE, 200 K, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

BC/ కుల ప్రసక్తి లేదు / 50 yrs / B.Tech, MBA / Govt. Engineer 2 LC PM / 2 పిల్లలు ఉన్నారు / Divorce / వరునికి తగిన వధువు కావలెను.No brokers.Ph : 62810 06161 [B-1166887]

రెడ్డి/32 సం॥/ 5:10/ ఫెయిర్/ MS USA/ 20L Per Year/2.5 కోట్లు ప్రాపర్టీ గల వరునికి డిగ్రీ చదివిన 26+ వయస్సు గల చురుకైన వధువు కావలెను. సంప్ర: 94932 42896 [G-795372]

దేవాంగుల వెల్ సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. లేట్ మ్యారేజెస్, కస్టరైట్, రెండవ వివాహ సంబంధములు కూడా అన్ని కులముల వారికి చూడబడును. మణి శ్రీ మ్యారేజ్ బ్యూరో (8), పత్తేబాద-ఏలూరు, దేశ వ్యాప్తంగా నెట్‌వర్క్ కల్గిన సంస్థ. సంప్ర : 93907 67614 [G-1323]

2nd మ్యారేజ్ హిందూకులం వడ్డీరా వయస్సు 39 సం॥ H-5'8" B.Tech., సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నెలకు 1.30 వేలు జీతం వరుడికి వధువు MBA, MCA, B.Tech., M.Sc., చదువుకున్న అమ్మాయి కావలెను. ✆ 98769 82230 [R-1756]


కమ్మ 37/5'9"/ M.Sc / 12L PA / బిజినెస్ చేయు వరుడుకి తగిన 1st, 2nd విడో వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు. పిల్లలు ఉన్న OK. ఫోన్: 87906 41404 [V- 778130]

USA/SWE / గ్రీన్‌కార్డు / 6'1'/ 35yrs పద్మశాలి వరునికి, 5'3" ఎత్తు, సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్ వధువు కావలెను. ఫోన్: 7330622812 [H-085]

సగర – ఉప్పర / 5.6"/44 సం॥ /Govt. జాబ్ / 12L P.M. / వెల్ సెటిల్డ్ వరునికి తగిన, రిచ్ ఫ్యామిలీ / వెల్ సెటిల్డ్ OC / BC కులానికి చెందిన వధువు కావలెను. డైరెక్ట్ 6305381643, కర్నూలు. [A-734384]

Christian Parents having own Ministry in Hyderabad seeking a Telugu bride for their elder son, 32 Years, MBBS & PG Diploma in Family Medicine, now doing MD (Community Medicine) Suitable Bride shall be minimum MBBS, PG desirable, Protestant Christian with interest in fulltime ministry. Please contact/What's App directly: 9849137344 with your details. No brokers/bureau please [H-797662]

వరుడు కావలెను



No Caste bar, 1,2 వ 1కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు, వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK త్వరగా చూసుకునే వారికోసం మాత్రమే Ph: W: 7794960803 [H-796835]

2వ పెళ్ళి/కుల పట్టింపు లేదు/34yrs/ Govt.ఎంప్లాయ్/250000/- (PM) బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను. సంప్రదించండి: 9959815362 [H-797660]

కుల పట్టింపు లేదు/2వ పెళ్లి/35yrs/ MCA చదివిన 10 కోట్ల ఆస్తి గల బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం & పిల్లలు ఉన్నా OK) సంప్రదించండి: 9502046384 [H-797660]

రెడ్డి/46yrs/కుల పట్టింపు లేదు/ఫెయిర్/Govt. ఎంప్లాయ్/1.50లక్షలు(PM)/వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ బిజినెస్ & 2 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 9492081545 [H-797660]

రెడ్డి/విడో/ ఒంటరి /52y/5'3"/ఇంటర్/సొంత స్వీట్ షాప్/బేకరీ/2L PM/రెంట్స్/మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. (నో బ్రోకర్స్). 7799083500, 7386660643 [H-797660]

ముదిరాజ్/M.Sc/ Govt. Jr. Asst./ రెవెన్యూ Dept./ 40,000/-pm/ 5'4" ఎత్తు, 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-10854]

క్రిస్టియన్ మాదిగ/M.Sc/ Agri/ Govt. AEO/ అగ్రికల్చర్ Dept./ 50,000/-pm/ 5'5" ఎత్తు, 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-10854]

SC హిందు మాల/ఏకైక కుమార్తె/M. Tech/ Govt. Asst. ఇంజనీర్/ఇరిగేషన్ Dept./ 60,000/-pm/ 5'4" ఎత్తు, 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [HA-10854]

యాదవ/B.Tech/ C.Govt. Asst. Manager (Bank of Baroda Bank)/ 50,000/-pm/ 5'4" ఎత్తు, 25 సం॥ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 8008965895 [HA-10865]

మాల క్రిస్టియన్ / B.Tech / C.Govt. Scientist (DRDO)/ 50,000/-pm/ 5'4" ఎత్తు, 26 సం॥ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 9866034870 [HA-10865]

ఒంటరి/2వ పెళ్లి/కాపు/CNB/ 40/5'5"/ ఫెయిర్/ 10th పిల్లలు లేరు/ మంచి మనసున్న వధువుకి మంచి మనసున్న ఓపెన్‌మైండ్ వరుడు కావలెను. వెరీ అర్జెంట్. Ph: 6303293337, వాట్సప్: 8187053655 [HA-13723]

బ్రాహ్మణ/2వ పెళ్లి/36/5'3"/ B.Sc/ Pvt. జాబ్/ 15,000/-pm/ పిల్లలు లేని అందమైన వధువుకు జాబ్/ బిజినెస్ వరుడు కావలెను. Ph: 9701743336 [HA-13723]

కాపు/ నాయుడు/60సం॥ / తెల్లని ఛాయ/ ప్రభుత్వ రిటైర్డ్/ Own House, గల, పిల్లలులేని ఒంటరి వధువుకు స్నేహ స్వభావం గల వరుడు కావలెను. ఫోన్ : 9550629225 [HA-781467]

బ్రాహ్మణ/విడో/58సం॥/Govt. Rtd./సొంత ఇల్లు & రెంట్స్/సాంప్రదాయ కుటుంబానికి చెందిన వెల్ సెటిల్డ్, ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. ఫోన్: 8297484478 [HA-781467]

నాయుడు/60సం॥/విడో/5'4"/ Govt. Rtd./ 50000/-PM. సొంత ఇల్లు/కమర్షియల్ కాంప్లెక్స్/ 1L/PM యాక్సిడెంట్‌లో ఫ్యామిలీని కోల్పోయిన వధువుకి వరుడు కావలెను. ఫోన్: 8125999406 [HA-781467]

క్షత్రియ/విడో/50సం॥/ MRO / 18 Acres Land/ కోట్ల ప్రాపర్టీ కలిగిన వధువుకి FC/BC వరుడు కావలెను. ఫోన్: 9989394054 [HA-781467]

SC మాల/ఏకైక కుమార్తె/ B.Tech/ Govt. Jr. ఇంజనీర్/ సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ Dept./ 55,000/-pm/ 5'3" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [HA-13722]

SC మాదిగ/MBA/ Govt. AEO అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్/ 45,000/-pm/ 5'5" ఎత్తు/ 27 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7032058965 [HA-13722]

వడ్డెర/B.Tech/ SWE/ 60,000/-pm/ 5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618679861 [HA-13722]

క్రిస్టియన్ మాల / B.Tech / C.Govt. అకౌంటెంట్ ఆఫీసర్/ DRDO/ 50,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [HA-13722]

బ్రాహ్మణ/25/ 5'3"/ఇంటర్ *28/5'2"/B.Sc *30/5'3"/ఇంటర్ *27/5'3"/MBA వధువులకు వరులు కావలెను. జాబ్/బిజినెస్ Ok. పురోహితులకు సంబంధాలు కలవు. Ph: 7815999246 [HA-13723]

బ్రాహ్మణ/26/5'3"/ఇంటర్. *28/5'3"/MBA. *30/ 5'2"/B.Sc. *31/5'3"/B.Com కట్నం ఇవ్వలేని మధ్య తరగతి వధువులకు వరులు కావలెను. జాబ్/ బిజినెస్ /చదువుకున్న పురోహితులు అయినా సంప్ర: 7207634758 [HA-13723]

రెండవ పెళ్ళి/విడో/50y/ కాకినాడ/ Govt. టీచర్/Own House (Rents)/ Own Lands/ Well సెటిల్/ఏ బాదరబందీలేని అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 7997175138 [H-781654]

రెడ్డి/విడో/35 సం./5.3 ఎత్తు/18 ఎకరాల పొలం/సొంత ఇల్లు, స్థిరాస్తి కలిగి పిల్లలు లేని ఒంటరి వధువుకు వరుడు కావలెను (ఆస్తి కుల పట్టింపు లేదు) Send Photos Only Whatsapp 7207516654 [H-781654]

బ్రాహ్మణ, 24, 5'3", 10th, 27/MBA, 30/B.Sc, 28/Inter, మధ్య తరగతి వధువులకు బ్రాహ్మణ వరులు కావలెను. జాబ్ / పురోహితులు అయినా OK. సంప్ర॥ 76710 76288. [B-1201883]

డైరెక్ట్, రిచ్చు CNB 28 సం॥లు దొర M.Tech, 19 లక్షలు PA గల వధువుకు ఇంజనీరు, డాక్టర్లు వరుడు కావలెను. Whatsapp : 93810 93808 [V- 11556]

కుల ప్రసక్తి లేదు/Widow/46/Dept of Labour & Employment/1L PM/Own House/కోట్ల ప్రాపర్టీస్/20 ఎ॥ భూమి ఉన్న అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9866601839 [H-781409]

కుల ఆస్తి పట్టింపు లేదు/కమ్మ/లేట్ మ్యారేజ్/31/5'6"/బీ.టెక్/ఫెయిర్/పంక్షన్ హాల్స్ /3Lak PM/ స్థిరాస్తులు కల్గిన అందమైన వధువుకు వరుడు కావలెను. వాట్సాప్: Ph: 9985329555 [H-781409]

SC మాల/హిందు/డైవర్సీ/37 సం॥లు C.Govt. టీచర్ వధువుకు Any Govt. ఎంప్లాయ్ /బిజినెస్ సెటిల్డ్ ఐన 42 సం॥ల లోపు వరుడు కావలెను. Ph: 7013362957 [H-781409]

రెడ్డి/లేట్ మ్యారేజ్/Govt/VRS/54y/ 5'3" / V.Fair/ సొంత ఇల్లు/రెంట్స్/పెన్షన్ 5 ఎకరాల భూమి, కుల పట్టింపులేని వధువుకి వరుడు కావలెను. Ph: 7386162541 [H-781409]

క్రిస్టియన్ SC మాదిగ వధువులకు వరులు కావలెను. MA, M.Ed. 39 నుండి 42 మధ్య ఒకరు MA, B.Ed. 46 నుండి 49 మధ్య వయస్సు వున్న క్రైస్తవ భక్తిగల కుటుంబ వరులు కావలెను. Whatsapp Biodata : 80086 78969 [L-795038]

Reddy Br. 26/5'6"/B.Tech (Bits) MS-USA/200Cr. *24/5'5"/B.Tech- MS-USA. 20Cr. *25/5'6"/B.Tech, SWE, 20Cr. Cont: P.P.Reddy-9391198332 [H-797617]

Reddy/30/5'5"/MD (Pediatrics) 15Cr. *24/5'5"/MD (Radiology) 2nd yr. *25/5'5"/MD (Gynic). Cont : P.P.Reddy-9391198332 [H-797617]

★

గౌడ/33/5'5"/B.Tech, MS/H1B/USA *26/5'0"/ BPT/Govt. Doctor/Canada / 26/5'1"/B.Tech, MS/ USA/H1B *30/5'5"/B.Tech/Canada Student అమ్మాయిలకు తగిన వరులు కావలెను. సం॥ 'శుభమస్తు', DSNR, HYD. S.రాములు గౌడ్, Ph: 8790690309 [H-781469]

★★


మాల క్రిస్టియన్ వయస్సు 29 సం॥ 5'5", B.Tech. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నెలకు 1,50 వేల జీతం వధువుకి వరుడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావలెను. ✆ : 77949 11019 (క్రిస్టియన్ సోషల్ సర్వీస్ సంబంధాలు చూడబడును) [R-1757]

క్రిస్టియన్ మాల 36 / 5'4" / FAir / MA / Govt job / 70,000 PM / డైవర్సీ / No Kids. వరుడు కావలెను. Direct Call : 94406 08740 [V- 776765]

బలిజ కాపు: 27/5'0"/MBA HR Mumbai అందమైన అమ్మాయికి ఇండియాలో పనిచేయు సాంప్రదాయ కుటుంబం నుండి సాఫ్ట్‌వేర్ అబ్బాయి కావలెను సం॥ శుభమస్తు DSNR HYD. S. రాములు గౌడ్ 8790690309 [H-781468]

Christian (Mala)/ 32 Years, Master of Hospital Management, working as Manager in a big Hospital in Hyderabad, 40K per month seeks Christian groom. Should be Executive or Postgraduate Please Contact/What's App: 9959616684 [H-797661]

వేదికలు



మాదిగ వివాహ పరిచయ వేదిక: ప్రతి శని, ఆదివారాలు 12-6pm, ముందుగా మీ ప్రొఫైల్ రిజిస్టర్ చేసుకోవాలి *సికింద్రాబాద్ స్టేషన్ బ్లూసీ బ్యాక్. ఫోన్: 9347046175. [H-781467]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13736]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13736]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13736]

Kamma - Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13736]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13736]

నిత్య మ్యారేజ్ బ్యూరో. 1st, 2nd, లేట్ మ్యారేజెస్, డివోర్స్, విడోస్, సిటిజెన్స్, అన్ని కులాల వారికి అతి త్వరగా సంబంధాలు చూడబడును. Ph: 8500427582 [H-781654]

రెండవ పెళ్లి సంబంధాలు మాత్రమే. అన్ని కులాలకు వయస్సుతో నిమిత్తం లేకుండా మంచి పేరు, సాంప్రదాయ పద్ధతి మరియు ఇల్లరికం సంబంధాలు కలవు. Ph: 9346631045(A) [H-781654]

పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ: తెనాలి (గుంటూరు జిల్లా) వారి 12వ వివాహ పరిచయ వేదిక కార్యక్రమము 23.04.2023 ఆదివారము ఉ. 9 గం.ల నుండి. 9963924665, 9849851322. [T-1781]

పెళ్లి కాలేదని బాధపడుతున్నారా? సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, గ్రూప్ 1, 2 ఆఫీసర్స్, అబ్రాడ్ వారికి ఫాస్ట్‌గా పెళ్లి సంబంధాలు చూడబడును. పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, 7093722724 . [T-469]

15 రో॥ అన్ని కులాల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. info@rohinimarriages.com, ✆ 94418 29644, 94920 33897, 94407 85888 [B-939]

Registration Free. మీకు తగిన సంబంధాలు ఉంటేనే Subscription తీసుకోండి. 25 సంబంధాలు కేవలం రూ. 500/- మాత్రమే. www.jeelakarrabellam.com, 98497 44707 [G-45]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజనీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-781409]

శ్రీ: అన్ని కులములు/1st/2nd/లేటు వధూ/వరుల వివాహ సంబంధముల ఫాస్ట్ సెటిల్మెంటుకై వెంటనే ఫోటో, బయోడేటా పంపండి. సంప్ర: "మాసేవ" మ్యారేజ్ బ్యూరో: PH/WA: 9291503949. [H-781654]

మాల, మాదిగ స్పెషల్. IAS, IPS, IFS, IRS, గ్రూప్ I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్ USA, UK, Ph: 73969 15712 (A) [M-6986]

వడ్డెర వధువు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి: 9381553423 [HA-13908]

★

Free Registration బ్రాహ్మణ మరియు అన్నికులాల SWE Govt, Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704655103, 9533608887 (Whatsapp) [HA-026]

★★

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 9885144375 / 8555980066 [HA-10770]

క్రిస్టియన్ & హిందూ: మాల, మాదిగ మరియు (OC, BC, SC, ST) అన్ని కులములలో క్రైస్తవ విశ్వాసుల వివాహ (1st & 2nd) సంబంధముల కొరకు సంప్ర. ✆ 80746 35739 [B-1201781]

kalyanimatrimony.in కాపు, కమ్మ, రెడ్డి, గౌడ్, బ్రాహ్మణ, వైశ్య వారి సాంప్రదాయ వివాహ సంబంధాల కొరకు వెంటనే సంప్ర: 8500747535, 9533133969. [H-781456]

పద్మావతి వైద్య కళాశాలకు రూ.53.62 కోట్లు: వైవీ సుబ్బారెడ్డి



మాట్లాడుతున్న టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి చిత్రంలో కరుణాకరరెడ్డి, ధర్మారెడ్డి తదితరులు

తిరుమల: శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలలో టీబీ, చెస్ట్, స్కిన్ ఇతర ఐసోలేషన్ వార్డులు, స్టాఫ్ క్వార్టర్లు, హాస్టళ్ల నిర్మాణానికి రూ.53.62 కోట్లు మంజూరు చేసినట్టు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. టీటీడీ ట్రస్టు బోర్డు సమావేశం శనివారం తిరుమల అన్నమయ్య భవనంలో జరిగింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను చైర్మన్ మీడియాకు వెల్లడించారు. విదేశీ విరాళాల స్వీకరణ చట్టం (ఎఫ్‌సీఆర్‌ఏ) ప్రకారం విదేశీ భక్తుల విరాళాలు స్వీకరించడానికి అనుమతి 2020 జనవరికి ముగిసింది. దీని రెన్యువల్‌కు టీటీడీ దరఖాస్తు చేసింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అడిగిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాం. ఎఫ్‌సీఆర్‌ఏ, రాష్ట్ర దేవదాయ శాఖ చట్టాల మధ్య ఉన్న సాంకేతిక కారణాల వల్ల విరాళాల డిపాజిట్లపై వచ్చే వడ్డీని చూపించడంలో కొన్ని అభ్యంతరాలు తెలిపారు. ఇది సాంకేతిక కారణం మాత్రమే. ఎఫ్‌సీఆర్‌ఏ అధికారుల సూచన మేరకు త్వరగా లైసెన్స్ రెన్యువల్ చేసుకోవడానికి రూ.3 కోట్లు చెల్లించాం. ఈ సొమ్మును తిరిగి పొందడానికి కృషి చేస్తున్నామని చైర్మన్ సుబ్బారెడ్డి చెప్పారు.

ట్రస్టు బోర్డు తీసుకున్న మరికొన్ని నిర్ణయాలు..

- టీటీడీ విద్యా సంస్థల్లో రెగ్యులర్ బోధన సిబ్బంది నియామకానికి ఆమోదం. ఇప్పటికే పనిచేస్తున్న కాంట్రాక్టు బోధన సిబ్బందిని కొనసాగిస్తూనే రెగ్యులర్ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయం.
- తిరుపతిలో శ్రీనివాస సేతు పనులను త్వరితగతిన పూర్తి చేసి జూన్ 15కి అందుబాటులోకి తేవాలని నిర్ణయం
- అలిపిరి వద్ద నూతన గోడౌన్ల నిర్మాణానికి రూ.18 కోట్లు, కోల్డ్ స్టోరేజీ నిర్మాణానికి రూ.14 కోట్లు మంజూరు.
- గుంటూరుకు చెందిన ఆలపాటి తారాదేవి రూ.10 లక్షలతో వెండి కవచాన్ని బేడి ఆంజనేయస్వామి వారికి అందించేందుకు ఆమోదం.
- తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ ఆలయం ఆధునీకరణకు రూ.3.12 కోట్లతో టెండరుకు ఆమోదం.
- న్యూఢిల్లీలోని ఎస్వీ కళాశాల ఆడిటోరియం అభివృద్ధికి రూ.4 కోట్లు మంజూరు
- ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తుల కొనుగోలుకు ధరల నిర్ణయంపై రైతు సాధికార సంస్థ, మార్క్‌ఫెడ్‌తో చర్చించేందుకు బోర్డు సభ్యులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సనత్ కుమార్, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కమిటీ ఏర్పాటు.

బోయిన్‌పల్లి టు బోరజ్

- నాగ్‌పూర్ హైవేపై దిద్దుబాటు చర్యలు
- అండర్ పాస్‌లు, ఫ్లై ఓవర్ల నిర్మాణాలు
- ఏడాదిన్నరలో పూర్తి చేయాలని లక్ష్యం



సాక్షి, కామారెడ్డి: ''కామారెడ్డి జిల్లా కేంద్రానికి సమీపంలో టేక్రియాల్ చౌరస్తా వద్ద 2016లో రోడ్డు దాటే క్రమంలో కారును రెండు లారీలు ఢీకొట్టాయి. ఈ దుర్ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. తరువాత కూడా పలు ప్రమాదాలు జరిగాయి. ఇక్కడ బ్రిడ్జి నిర్మించాలన్న డిమాండ్ ఎన్నో ఏళ్లుగా ఉంది. ఎట్టకేలకు ఇప్పుడక్కడ అండర్ పాస్ నిర్మాణం జరుగుతోంది. బ్రిడ్జి పూర్తయితే ప్రమాదాలు ఆగిపోతాయని భావిస్తున్నారు'' ఇక్కడే కాదు.. హైదరాబాద్–నాగ్‌పూర్ కారిడార్‌గా పిలిచే 44వ నంబరు జాతీయ రహదారిపై పగలు, రాత్రి తేడా లేకుండా నిత్యం వేలాది వాహనాలు పరుగులు తీస్తుంటాయి. దీంతో రహదారిపై పలు పట్టణాలు, గ్రామాలు, చౌరస్తాల వద్ద నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు ఏడాదికేడాది పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించి, రోడ్డు ప్రమాదాలు నివారించడానికి భారత జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) నడుం కట్టింది. హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లి నుంచి తెలంగాణ రాష్ట్రం ముగిసి మహారాష్ట్రలోకి ప్రవేశించే బోరజ్ దాకా బ్లాక్ స్పాట్లను గుర్తించిన ఎన్‌హెచ్‌ఏఐ దిద్దుబాటు చర్యలు మొదలుపెట్టింది. ఇప్పటికే పలు చోట్ల సర్వీస్ రోడ్ల నిర్మాణాలు, రోడ్ల మరమ్మతులు చేపట్టారు. ప్రధాన సమస్యగా ఉన్న జంక్షన్లు, కూడళ్ల వద్ద అండర్ పాస్‌లు, వంతెనల నిర్మాణ పనులు మొదలుపెట్టారు. ఏడాది, ఏడాదిన్నర కాలంలో పనులన్నీ పూర్తి చేయాలని ఎన్‌హెచ్‌ఏఐ లక్ష్యంగా పెట్టుకుంది.

బోయిన్‌పల్లి నుంచి బోరజ్ దాకా....

బోయిన్‌పల్లి నుంచి మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల మీదుగా రాష్ట్ర సరిహద్దుల్లోని బోరజ్ దాకా 44వ నంబరు జాతీయ రహదారిపై ఎన్‌హెచ్‌ఏఐ పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టింది. బోయిన్‌పల్లి నుంచి కాళ్లకల్ దాకా 27 కిలోమీటర్ల మేర రూ.933 కోట్ల వ్యయంతో ఆరు వరుసల రహదారిని నిర్మిస్తోంది. ఇందులో ఐదు అండర్‌పాస్‌లు, నాలుగు ఫ్లై ఓవర్లున్నాయి. సుచిత్ర, డెయిరీ ఫాం, హైటెన్షన్ రోడ్డు, దూలపల్లి, కొంపల్లి, మేడ్చల్ ప్రాంతంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తారు. మెదక్ జిల్లా పరిధిలోకి వచ్చే రెడ్డిపల్లి, జప్తి శివునూర్, గోల్డెన్ దాబా ప్రాంతాల్లో మూడు అండర్ పాస్‌లు నిర్మిస్తున్నారు. జాతీయ రహదారి నుంచి కామారెడ్డి పట్టణంలోకి ఎంటర్ అయ్యే నర్సన్నపల్లి చౌరస్తా, పట్టణం నుంచి బయటకు వెళ్లే టేక్రియాల్ చౌరస్తా వద్ద రెండు అండర్ పాస్‌లు నిర్మిస్తున్నారు. సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడీ చౌరస్తా వద్ద కూడా అండర్ పాస్ నిర్మాణం పనులు మొదలయ్యాయి. నిర్మల్ జిల్లా కడ్తాల్ జంక్షన్, ఆదిలాబాద్ జిల్లాలోని గుడి హత్నూర్ జంక్షన్ల వద్ద అండర్ పాస్‌ల నిర్మాణాలు ప్రారంభించాల్సి ఉంది.

రూ. పదకొండు వందల కోట్లతో..

రోడ్ల విస్తరణ, అండర్‌పాస్‌లు, సర్వీస్ రోడ్లు, ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలకు రూ.పదకొండు వందల కోట్లకు పైగా ఖర్చు చేస్తోంది. బోయిన్‌పల్లి నుంచి కాళ్లకల్ దాకా వంతెనలు, ఆరువరుసల రోడ్ల నిర్మాణానికి రూ.933 కోట్లు కేటాయించారు. రెడ్డిపల్లి, జప్తి శివునూర్, గోల్డెన్ దాబా జంక్షన్, నర్సన్నపల్లి, టేక్రియాల్, పద్మా జివాడీ చౌరస్తా, కడ్తాల్, గుడి హత్నూర్ వద్ద అండర్ పాస్‌ల కోసం దాదాపు రూ.2 వందల కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేశారు. పలు అండర్ పాస్‌ల నిర్మాణ పనులు ఇప్పటికే మొదలయ్యాయి. కామారెడ్డి జిల్లాలో నర్సన్న పల్లి, టేక్రియాల్, పద్మాజివాడీ ఎక్స్‌రోడ్ల వద్ద పనులు వేగంగా నడుస్తున్నాయి. మెదక్ జిల్లాలోనూ పనులు కొనసాగుతున్నాయి.

ఏడాదిలోపు పూర్తి చేస్తాం...



ఏడాదిలోపు పూర్తి చేయాలన్న లక్ష్యంతో 44వ నంబరు జాతీయ రహదారిపై అండర్‌పాస్‌ల నిర్మాణ పనులు మొదలుపెట్టాం. చాలాచోట్ల సర్వీస్ రోడ్లను చేపట్టాం. హైదరాబాద్‌లో ఆరు వరుసల నిర్మాణం, ఫ్లై ఓవర్ల నిర్మాణాలు కూడా ఏడాదిన్నర లోపు పూర్తి చేస్తాం. ప్రమాదాల నివారణతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగి పోతాయి.
–శ్రీనివాసరావు, ప్రాజెక్టు డైరెక్టర్, ఎన్‌హెచ్‌ఏఐ

దాల్ మే కుచ్ కాలా హై!

▶ మొదటి పేజీ తరువాయి


గర్భిణులు, బాలింతలు 4,57,643 మంది, మూడేళ్ల నుంచి ఆరేళ్లలోపు చిన్నారులు 6,67,783 మంది నమోదయ్యారు. వారికి ఆరోగ్యలక్ష్మి కార్యక్రమం కింద సంపూర్ణ పోషకాహారాన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్నారు. గర్భిణి/బాలింతకు రోజుకు 30 గ్రాములు, మూడేళ్ల నుంచి ఆరేళ్లలోపు చిన్నారులకు రోజుకు 15 గ్రాముల చొప్పున కందిపప్పును ఆహారంలో కలిపి వడ్డిస్తున్నారు. ఈ లెక్కన నెలకు సగటున 500 మెట్రిక్ టన్నుల కందిపప్పు అవసరం. పప్పు సరఫరాకు రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ టెండర్ పద్ధతిలో కాంట్రాక్టర్‌ను ఎంపిక చేస్తుంది. ఒకసారి ఎంపికైన కాంట్రాక్టర్ ఆరు నెలలపాటు కందిపప్పును సరఫరా చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా ప్రస్తుత వార్షిక సంవత్సరం తొలి 6 నెలల కోసం గత నెల అధికారులు టెండర్ పిలవగా 8 మంది పాల్గొన్నారు. అయితే వారంతా కిలో కందిపప్పు ధరను రూ. 176కు కాస్త అటుఇటుగా పేర్కొన్నారు. గత టెండర్ ప్రక్రియలో కాంట్రాక్టర్ కోట్ చేసిన కనిష్ట ధర రూ. 114 కాగా... ఇప్పుడు ఆ ధర రూ.176కు పెరిగింది. అంటే ఏకంగా 54 శాతం అధికంగా ధర కోట్ అయింది. మరోవైపు బహిరంగ మార్కెట్‌లో కిలో కందిపప్పు ధర రూ. 120లోపే ఉంది. ఈ నేపథ్యంలో అధికారులు టెండర్ ప్రక్రియను రద్దు చేశారు.

భవిష్యత్తులో పెరుగుతుందనే అంచనాతో...

టెండర్‌లో పాల్గొన్న 8 మందిని వ్యక్తిగతంగా అధికారులు పిలిచి మాట్లాడగా మార్కెట్‌లో ప్రస్తుతం కందిపప్పు ధర తక్కువగా ఉన్నప్పటికీ భవిష్యత్తులో పెరుగుతుందనే ఆలోచనతో ఈ రకంగా ధర కోట్ చేశామని వారు పేర్కొన్నట్లు తెలిసింది. అయితే గత రెండేళ్లలో కందిపప్పు ధర ఈ స్థాయిలో లేకపోవడం, త్వరలో పంట ఉత్పత్తులు సైతం చేతికి అందే సమయం ఉన్నప్పుడు ఇంత ఎక్కువ ధరను కోట్ చేయడాన్ని తీవ్రంగా పరిగణించిన అధికారులు ఆ టెండర్‌ను రద్దు చేశారు. అలాగే ఈసారి కాంట్రాక్టర్ల మార్పుపైనా దృష్టి సారించినట్లు తెలిసింది. ఇందులో భాగంగా 'జెమ్'(గవర్నమెంట్ ఈ–మార్కెట్‌ప్లేస్) నేషనల్ పోర్టల్ ద్వారా టెండర్లు పిలిచే అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఇందుకు ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని... అప్పటివరకు పాత కాంట్రాక్టర్‌కే తాత్కాలికంగా సరఫరా బాధ్యత అప్పగించాలని భావిస్తున్నట్లు తెలిసింది.

సవాల్ విసురుతున్న గుండెపోట్లు

ప్రపంచవ్యాప్తంగా యువతలో 30 శాతం పెరిగిన కేసులు




గుండె రక్తనాళంలో ఆరోగ్యంగా ఉన్న రక్తనాళం

కొవ్వు ప్లాక్ వల్ల పాక్షికంగా మూసుకుపోయిన రక్తనాళం



కొవ్వు ప్లాక్ పగిలి రక్తం గడ్డకట్టడంతో మొత్తానికి మూసుకుపోయిన రక్తనాళం



సాక్షి ప్రతినిధి, కాకినాడ

కోవిడ్ అనంతరం గుండెపోటు మరణాలు పెనుసవాల్ విసురుతున్నాయి. కోవిడ్–19 బారినపడి పెద్దగా ప్రభావం చూపించని వారు కూడా గుండెపోటుకు గురవుతున్నారు. కోవిడ్‌కు ముందు గుండెపోటు వస్తే ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చేరడం లేదా అవసరాన్ని బట్టి స్టెంట్స్ వేయడం, బైపాస్ సర్జరీ వంటి చికిత్సలు చేసేందుకు అవకాశం ఉండేది. గుండెపోటు వచ్చినా బయటపడేందుకు కొంత సమయం ఉండేది. కోవిడ్ తరువాత ఆ అవకాశం ఇవ్వడం లేదు.

ప్రపంచమంతటా ఇదే పరిస్థితి

ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ ముందు సగటు మరణాలతో పోలిస్తే కోవిడ్ తరువాత మరణాలు ఎక్కువగా నమోదవుతున్నాయి. యూరప్‌లో కోవిడ్ ముందు మరణాల సగటుతో పోలిస్తే.. 6 నుంచి 16 శాతం అధికంగా మరణాలు నమోదవుతున్నాయి. అమెరికా, బ్రిటన్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో గుండెపోటు మరణాలే అధికంగా నమోదవుతున్నాయి. ఇటీవల 20 నుంచి 44 ఏళ్ల వారిలో గుండె జబ్బులు 30 శాతం పెరిగాయి.

లాస్ ఏంజెలిస్ కౌంటీ నివేదిక వెల్లడి

ప్రతి నలుగురిలో ఒకరికి రక్తనాళాలలో అవరోధం

కోవిడ్ అనంతరం గుండెపోటు ముప్పనకు ఏస్పిరిన్‌తో చెక్

ఈ విషయాన్ని అమెరికా లాస్ ఏంజెలిస్ కౌంటీ అధికారులు ప్రకటించడం గమనార్హం. విఖ్యాత వైద్య జర్నల్ 'ది లాన్సెట్', 'ది ఎకనామిస్ట్' పత్రికల నివేదికల ప్రకారం.. కోవిడ్‌కు ముందు మూడేళ్లతో పోలిస్తే.. కోవిడ్ తరువాత మూడేళ్లు (2020, 2021, 2022 సంవత్సరాలు) ప్రపంచవ్యాప్తంగా 2.50 కోట్ల మంది అధికంగా మృతి చెందారు. ఇందులో 70 లక్షల మంది కోవిడ్‌తో మరణించగా.. కోటీ80 లక్షల మంది కోవిడ్ సమయంలో ఇతర వైద్య చికిత్సలు అందక మృత్యువాతపడ్డారు.

రక్తం గడ్డ కడుతోంది

తేలికపాటి కోవిడ్ సోకి దానినుంచి బయటపడ్డా గుండె సంబంధ మరణాలు పెరిగాయని గతేడాది ఫిబ్రవరిలో సైన్స్ జర్నల్ 'నేచర్' నివేదిక స్పష్టం చేసింది. కోవిడ్‌తో సంభవించిన గుండె వాపు (మయోకార్డైటిస్)తో గుండెపోటు, ఊపిరితిత్తులు, మెదడు వంటి ఇతర అవయవాలలోనూ రక్తం గడ్డ కట్టడాన్ని గుర్తించినట్టు వైద్యులు వెల్లడించారు. గుండె రక్తనాళాలలో చేరిన ప్లాక్ పగలడం లేదా గాయపడటం వల్ల రక్తం గడ్డకట్టి నాళాన్ని పూడ్చి వేస్తోందని స్పష్టం చేశారు. ఫలితంగా గుండె భాగానికి రక్తం సరఫరా ఆగిపోయి గుండె పోటు సంభవిస్తోందని తేల్చారు. గుండె రక్తనాళాల(కొరోనరీ ఆర్టెరీస్)లో అడ్డు (ఎథెరోస్క్లెరోటిక్ ప్లాక్) లేకుండా ఉండటాన్ని కోవిడ్ తర్వాత సంభవిస్తున్న గుండెపోటు కేసుల్లో వైద్యులు గుర్తించారు. ఈ రకం 'మయోకార్డియల్ ఇన్ఫార్‌క్షన్ విత్ నాన్ అబ్‌స్ట్రక్టివ్ కొరోనరీ ఆర్టెరీస్' (ఎంఐఎన్ఓసీఏ) గతంలో 5 శాతం ఉండగా.. కోవిడ్ బాధిత గుండె పోటు బాధితులు (మహిళల్లో 35 శాతం, పురుషుల్లో 18 శాతం) పెరగడం ఆందోళన కలిగిస్తోంది. రక్తం చిన్న, చిన్న గడ్డలు కట్టి చిన్న రక్తనాళాలను అడ్డగించడంతో గుండెపోటు సంభవిస్తోందని గుర్తించారు.



'ఏస్పిరిన్‌తో చెక్ పెట్టొచ్చు'

రక్తపోటు, డయాబెటిస్, బ్రెయిన్ స్ట్రోక్, గుండెపోటు, అధిక కొలెస్ట్రాల్ సహా పలు ఆరోగ్య సమస్యలకు ఏస్పిరిన్ చెక్ పెడుతోంది. గుండెపోటు నివారణ, గుండెపోటుకి గురయ్యే అవకాశాలు (రిస్క్ ఫ్యాక్టర్స్) ఎక్కువగా ఉన్న వారికి దీర్ఘకాలం పాటు ఏస్పిరిన్ 75 ఎంజీ వినియోగించడం సత్ఫలితాలను ఇచ్చింది. గుండెకు రక్త సరఫరా తక్కువ కావడంతో గుండె నొప్పి (ఇస్కీమియా), స్టెంట్, బైపాస్ సర్జరీ, గుండెపోటుకు గురైన వారు, బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన వారికి మళ్లీ గుండెపోటు రాకుండా ఏస్పిరిన్ 75 ఎంజీ రోజుకు ఒకటి చొప్పున వినియోగించటం ప్రామాణిక వైద్యం. డిస్ప్రిన్, అనాసిన్ పేరిట అందుబాటులో ఉండే మాత్రల్లో 325 ఎంజీ ఏస్పిరిన్ ఉంటుంది. కడుపులో అల్సర్లు, రక్తస్రావం ఇబ్బందులు ఉన్నవారు దీనిని వినియోగించకూడదు. గుండెపోటు ప్రమాదం (రిస్క్ ఫ్యాక్టర్స్) లేని వారికి ఏస్పిరిన్ శ్రేయస్కరం కాదు. మోస్తరు నుంచి అధిక కోవిడ్ నుంచి కోలుకున్న వారు 75 ఎంజీ ఏస్పిరిన్ మాత్ర భోజనం తర్వాత కనీసం రెండేళ్లు వాడాలి. కోవిడ్ తర్వాత గుండెపోటుకు గురైన ప్రతి నలుగురిలో ఒకరికి రక్తనాళాలలో అవరోధం లేకపోయినా ఆ సమస్య వస్తోంది. ఈ సమస్యను ఈసీజీ, యాంజియోగ్రామ్ పరీక్షలు గుర్తించలేకపోతున్నాయి. – డాక్టర్ యనమదల మురళీకృష్ణ, ప్రముఖ సాంక్రమిక వ్యాధుల నిపుణులు, కాకినాడ (మైస్పార్‌సీపీ వైద్య విభాగం జోనల్ అధ్యక్షుడు, కాకినాడ)

టీకాల వల్లే యువత గుండెకు ముప్పు

కోవిడ్ టీకాలు విధిగా తీసుకోవాలనే నిబంధన లేదు

- సుప్రీంకోర్టుకు కేంద్రప్రభుత్వం ఇదే విషయాన్ని నివేదించింది
- చర్చాగోష్టిలో పలువురు వైద్యులు, స్వచ్ఛంద కార్యకర్తల వెల్లడి



ప్రసంగిస్తున్న డాక్టర్ ప్రవీణ్ సక్సేనా

సాక్షి, హైదరాబాద్: 'కోవిడ్ టీకాలు ప్రజలకు మేలు కన్నా ఎక్కువగా కీడు చేస్తున్నాయి. టీకాలు తీసుకున్న యువతలో సైతం, రోగనిరోధక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. ఫలితంగా గుండెపోట్లతో పాటు అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తి ప్రాణహాని కూడా కలుగుతోంది'' అని పలువురు అల్లోపతి, హోమియో వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను విధిగా కోవిడ్ టీకాలు తీసుకోవాల్సిందే అని ఎప్పుడూ చెప్పలేదని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు గతంలోనే తేల్చి చెప్పిన నేపథ్యంలో.. ఇక మీదటైనా టీకాలు తీసుకోవాలా లేదా అనేది వ్యక్తిగతంగా ఎవరికి వారు నిర్ణయించుకోవాలని వారు సూచించారు. ఇప్పటికే వ్యాక్సిన్లు వేసుకున్న వారు తమ దేహాలను సులభమైన హోమియో, ప్రకృతి చికిత్సల ద్వారా డీటాక్స్ చేసుకుంటే మంచిదని పిలుపునిచ్చారు.

అవేకన్ ఇండియా మూవ్‌మెంట్ తెలంగాణ చాప్టర్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని అవర్ సేక్రెడ్ స్పేస్‌లో శనివారం 'యువతలో ఆకస్మిక గుండెపోట్లు' అంశంపై జరిగిన చర్చాగోష్టిలో అల్లోపతి, హోమియో వైద్య నిపుణులు, స్వచ్ఛంద కార్యకర్తలు ప్రసంగించారు. చర్చాగోష్టికి అధ్యక్షత వహించిన స్వచ్ఛంద సేవకురాలు, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ కవుల సరస్వతి మాట్లాడుతూ కోవిడ్‌ను విటమిన్ సి, డి, మెలటోనిన్, యాంటి ఫంగల్ చికిత్సల ద్వారా సులువుగా నయం చేయవచ్చని అల్లోపతి, హోమియోపతి, ప్రకృతి, యునానీ వైద్యులు నిరూపించారని గుర్తు చేశారు.

వ్యాక్సిన్లు వేయించుకున్న వారు రోగనిరోధక శక్తి కోసం..

ప్రసిద్ధ హోమియో వైద్యులు డా.అంబటి సురేంద్ర రాజు ప్రసంగిస్తూ.. వ్యాక్సిన్లు వేయించుకున్న వారు రోగనిరోధక శక్తిని కాపాడుకోవడం కోసం తుజ–30, వాక్సినీనమ్–30, మలాండ్రినమ్–30 అనే హోమియో మందులు వాడుకోవచ్చని సూచించారు. ఈ గుళికలను ఒక్కొక్క రకాన్ని రోజుకు ఒకసారి 6 గుళికల చొప్పున 3 రోజుల పాటు మొత్తం 9 రోజుల పాటు చప్పరించాలన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ సక్సేనా, డాక్టర్ సునీల్ డేవిడ్ విధాన విశ్లేషకుడు డా. దొంతి నరసింహారెడ్డి, తమిళనాడుకు చెందిన స్వచ్ఛంద కార్యకర్త శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వరిక్షేత్రం.. కేసీఆర్ చిత్రం

సీఎంపై ప్రత్యేక అభిమానం చాటుకున్న మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి



సాక్షి, హైదరాబాద్/ఆర్మూర్: మడి అంతటా పచ్చని పైరు.. మధ్యలో బ్రౌన్‌రంగు నాట్లు.. నాట్లు ఎదిగిన కొద్దీ చూడచక్కని ఓ చిత్రం ఆవిష్కృతమవుతూ వచ్చింది. ఆ చిత్రమే సీఎం కేసీఆర్ చిత్తరువు. మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి వరినాట్లతో కేసీఆర్ చిత్రం వేయించి అభిమానంలో తన మార్క్ చూపించారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం అంకాపూర్‌లోని తన వ్యవసాయక్షేత్రంలో అర ఎకరం విస్తీర్ణం నారుమడిలో బ్రౌన్, లైట్ బ్రౌన్, గ్రీన్ కలర్‌లో ఉన్న వంగడాల నాట్లను జనవరి చివరి వారంలో నాలుగు రోజులు శ్రమించి పొలంమడిలో కేసీఆర్ చిత్రం ఆవిష్కృతమయ్యేలా వేశారు. సుమారు రూ.లక్ష వ్యయం అయింది. ఆకుపచ్చ వంగడం చుట్టూ విస్తరించగా, మధ్యలో బ్రౌన్ రంగు కేసీఆర్ చిత్రం... పైరు ఎదిగిన కొద్దీ స్పష్టంగా కనిపిస్తూ వచ్చింది. ఈ చిత్రాలను శనివారం గంగారెడ్డి తన కార్యాలయంలో విడుదల చేశారు. డ్రోన్ ద్వారా ఈ చిత్రాన్ని వీడియో తీయించి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. రైతు బాంధవుడు సీఎం కేసీఆర్‌కు ఇచ్చే చిన్న బహుమతి ఇది అని పేర్కొన్నారు.

క్లుప్తంగా...

19, 21న ఐచ్ఛిక సెలవులు

సాక్షి, హైదరాబాద్: షబ్–ఏ–ఖదర్ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18న ప్రకటించిన ఐచ్ఛిక సెలవును ఈ నెల 19వ తేదీకి మార్చింది. కాగా, జుమాతుల్–విదా(రంజాన్ మాసం చివరి శుక్రవారం) సందర్భంగా ఈ నెల 14న ప్రకటించిన ఐచ్ఛిక సెలవును 21కి మార్చుతూ శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

ఉజ్బెకిస్తాన్‌లో ఆయుష్ వైద్యవిద్య

భారత్–ఉజ్బెకిస్తాన్‌ల మధ్య కుదిరిన ఎంఓయూ

సాక్షి, హైదరాబాద్: దేశంలో ప్రాచుర్యం పొందుతున్న ఆయుష్ వైద్యవిద్యను ఉజ్బెకిస్తాన్‌లోనూ ప్రవేశపెట్టాలని భారత్ నిర్ణయించింది. ఉజ్బెకిస్తాన్ రాజధాని తాష్కెంట్‌లో రెండు రోజుల పాటు జరిగిన హెల్త్ ఫోరం– 2023లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఉజ్బెకిస్తాన్‌లోని భారతదేశ అధికార ప్రతినిధి, నియో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య ఎస్.రాజ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన ఏఐజీ, యశోద, అపోలో, శ్రీశ్రీ హోలిస్టిక్, రెయిన్‌బో, జీఎస్ఎల్, ఢిల్లీ, ముంబైలకు చెందిన మేదాంత, ఫోర్టిస్, సర్వోదయ,ఆకాష్ ఆసుపత్రులతోపాటు హెటిరో, డాక్టర్ రెడ్డీస్, బయోఫెర్న్ లాంటి ఫార్మా సంస్థలతో ఉజ్బెకిస్తాన్ ప్రభుత్వం వందకు పైగా ఎంఓయూలపై సంతకాలు చేసినట్లు పేర్కొన్నారు. దీంతో రెండు దేశాలకు మధ్య వైద్య రంగంలో ద్వైపాక్షిక సంబంధాలు మరింత మెరుగవుతున్నాయని తెలిపారు.

పీహెచ్‌డీకి ఫీజును 1.20 లక్షలకు పెంచుతారా?



ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా పరిశోధక విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. ఓయూలో రూ.20 వేల పీహెచ్‌డీ ఫీజును ఒకేసారి రూ1.20 లక్షలకు పెంచడంపై పరిశోధక విద్యార్థులు వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ రవీందర్‌ను నిలదీశారు. శనివారం ఆర్ట్స్ కాలేజీ ఎదుట పీహెచ్‌డీ విద్యార్థుల ఆధ్వర్యంలో పెంచిన పీహెచ్‌డీ ఫీజులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. గతంలో మాదిరి పీహెచ్‌డీ విద్యార్థులకు ఫెలోషిప్‌లు రావడం లేదని, ప్రైవేటు వర్సిటీల మాదిరి ఓయూలో కూడా ఫీజులను పెంచితే పేద విద్యార్థులు పరిశోధన విద్యకు దూరమవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్ల పరిశోధించిన అంశాలను పుస్తకరూపంలో తేవాలంటే రూ.2 లక్షల వరకు వ్యయం అవు తుందని, పీహెచ్‌డీ పూర్తిచేసే వరకు రూ.5 లక్షల వ్యయం అవుతుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ వర్గాలకు ప్రవేశపెట్టిన పథకాల మాదిరి సీఎం కేసీఆర్ ఫెలోషిప్ పథకాన్ని అమలు చేయాలని కోరారు.

వారి పాత్ర గొప్పది

స్వాతంత్ర్యోద్యమంలో విజ్ఞాన శాస్త్రవేత్తల పాత్రపై గవర్నర్

- అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు నాకు ఆహ్వానం లేదు
- గవర్నర్ తమిళిసై సౌందరరాజన్



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గవర్నర్ తమిళిసై

లాలాపేట: స్వాతంత్ర్య సంగ్రామంలో విజ్ఞాన శాస్త్రవేత్తల పాత్ర చాలా గొప్పదని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డా. తమిళిసై సౌందరరాజన్ అన్నారు. మరుగున పడిపోయిన చరిత్రను భావితరాలకు తెలియజేయడానికి మరిన్ని రచనలు రావాల్సి ఉందన్నారు. ఐసీఎమ్మార్, జాతీయ పోషకాహార సంస్థ, విజ్ఞాన భారతి తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో 'స్వాతంత్ర్య సమరంలో విజ్ఞాన శాస్త్రం' పుస్తకావిష్కరణ తార్నాకలోని ఎన్ఐఎన్‌లో శనివారం జరిగింది. పుస్తకావిష్కరణ అనంతరం గవర్నర్ మాట్లాడుతూ మరుగునపడిన చరిత్రను పుస్తక రూపంలో తీసుకురావడం సంతోషకరమన్నారు. పుస్తకాన్ని ఇంగ్లిష్‌లోకి అనువాదం చేయాలని సూచించారు. కార్యక్రమంలో విజ్ఞాన భారతి తెలంగాణ ప్రెసిడెంట్, ఎన్ఐఎన్ సైంటిస్టు డా.జి.భానుప్రకాశ్‌రెడ్డి, నేషనల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ కె.ఎస్.శాస్త్రి, ఎన్ఐఎన్ డైరెక్టర్ డా.హేమలత, డా.సుబ్బారావు, డా.ప్రదీప్ అగర్వాల్, సైంటిస్టులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణకు ఆహ్వానం లేదు: గవర్నర్

125 అడుగుల అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తనకు ఆహ్వానం లేదని గవర్నర్ తెలిపారు. ఆహ్వానం వచ్చి ఉంటే తప్పకుండా వెళ్లేదాన్నని అన్నారు. రాజ్‌భవన్‌లోనే అంబేడ్కర్‌కు నివాళి అర్పించినట్లు చెప్పారు.

గీత కార్మికుల ఆత్మగౌరవంగా నీరా కేఫ్

మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్



సాక్షి, హైదరాబాద్: దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నీరా కేఫ్‌ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నామని, గీత కార్మికుల సంక్షేమం, అభివృద్ధితో పాటు వారి ఆత్మగౌరవంగా నీరాకేఫ్‌ను తీర్చిదిద్దాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఎక్సైజ్, టూరిజం శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన నీరా ప్రాసెసింగ్, బాట్లింగ్‌లపై చర్చించారు. అనంతరం ట్యాంక్‌బండ్ సమీపంలో నిర్మిస్తోన్న నీరా కేఫ్‌ను సందర్శించారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెంట వివిధ కార్పొరేషన్లకు చెందిన రాష్ట్ర చైర్మన్లు డాక్టర్.ఆంజనేయ గౌడ్, డాక్టర్.దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, బీసీ కమిషన్ సభ్యుడు కిశోర్‌గౌడ్, టూరిజం కార్పొరేషన్ ఎండీ మనోహర్ తదితరులున్నారు.

నెలాఖరు కల్లా టెండర్లు పూర్తికావాలి

మంత్రి సత్యవతి రాథోడ్

సాక్షి, హైదరాబాద్: గిరిజన సంక్షేమ శాఖ ద్వారా చేపట్టనున్న రోడ్లు, వసతి గృహాలకు సంబంధించిన పనులకు ఏప్రిల్ నెలాఖరులోగా టెండర్లు పూర్తి చేసి కాంట్రాక్టర్లను ఎంపిక చేయాలని మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు. శనివారం డీఎస్ఎస్ భవన్‌లో గిరిజన సంక్షేమ శాఖ కార్యక్రమాలపై ఇంజనీరింగ్ అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. గిరిజన ప్రాంతాల్లో పంచాయతీ భవనాలు, బీటీ రోడ్లు, గురుకుల విద్యా సంస్థల నిర్మాణాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రూ.1,500 కోట్లతో వివిధ రకాల పనులను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.

ఉపాధ్యాయులు అలర్ట్!

ఖమ్మంలో 'స్పాట్'కు టీచర్లు

ఖమ్మం సహకారనగర్: ఖమ్మంలో చేపట్టిన పదో తరగతి స్పాట్ వాల్యూయేషన్‌లో తమ(మూల్యాంకనం) విధులు రద్దు చేయాలని వివిధ కారణాలను చూపుతూ ఉపాధ్యాయులు విద్యాశాఖకు దరఖాస్తు చేసుకుంటున్నారు. దీంతో ఆగ్రహించిన అధికారులు గైర్హాజరైన సుమారు 200 మంది ఉపాధ్యాయులకు శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. దీంతో ఉపాధ్యాయులు అప్రమత్తమై శనివారం దాదాపు అందరూ విధులకు హాజరయ్యారు. చీఫ్ ఎగ్జామినర్లు 105 మందికిగాను 105 మంది, అసిస్టెంట్ ఎగ్జామినర్లు 635 మందికిగాను 630 మంది, స్పెషల్ అసిస్టెంట్లలో 210 మందికిగాను 190 మంది విధులకు వచ్చారు. 38 మంది ఉపాధ్యాయులకు ఆరోగ్య కారణాలతో మినహాయింపు ఇచ్చినట్లు డీఈవో సోమశేఖర శర్మ తెలిపారు. కాగా, స్పాట్‌లో 900 మంది వరకు ఉపాధ్యాయులు అవసరం ఉండగా ఆరుగురు తక్కువయ్యారని పేర్కొన్నారు.

ఖమ్మంలో సిట్ సోదాలు

డీఏఓ పేపర్ లీక్ కేసులో అరెస్టయిన దంపతుల ఇంటి నుంచి ప్రశ్నపత్రం స్వాధీనం?

ఖమ్మం క్రైం: టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన డివిజినల్ అకౌంట్స్ ఆఫీసర్ (డీఏవో) ప్రశ్నపత్రాన్ని రూ. 10 లక్షలకు కొనుగోలు చేసిన ఖమ్మంకు చెందిన దంపతులు సాయి లౌకిక్, సుస్మిత ఇంట్లో సిట్ అధికారులు శనివారం సోదాలు నిర్వహించారు. ఈ కేసులో ఇప్పటికే వారిని అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకున్న పోలీసులు శనివారం ఆ దంపతులతో కలసి రెండు వాహనాల్లో ఖమ్మం రాపర్తినగర్‌లోని ఇంటికి చేరుకున్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2:15 గంటల వరకు ఈ తనిఖీలు సాగాయి. ఈ సోదాల్లో పోలీసులు డీఏఓ ప్రశ్నపత్రం హార్డ్ కాపీని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అలాగే ప్రశ్నపత్రాన్ని ఇంకెవరికైనా ఇచ్చారా, పేపర్ లీకేజీపై ఎవరెవరితో మాట్లాడారని ప్రశ్నించినట్లు తెలిసింది. సాయిలౌకిక్, సుస్మితను చూసిన కుటుంబ సభ్యులు ఉద్వేగానికి గురైనట్లు సమాచారం. కాగా, లౌకిక్ నివాసం ఖమ్మం టూటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో ఉండగా సిట్ అధికారులు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది.



సాయిలౌకిక్, సుస్మిత ఇంట్లో సోదాలు నిర్వహించి బయటకు వస్తున్న సిట్ అధికారులు.. (ఇన్‌సెట్లో) దంపతుల ఇల్లు

స్టార్టప్ కమ్యూనిటీకి సాయంగా ఫిక్కీ

8 స్టార్టప్‌లకు మార్గదర్శకత్వం

హైదరాబాద్: స్టార్టప్ కమ్యూనిటీకి తమ వంతు సహాయమందించేందుకు యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌ని రూపొందించామని ఎఫ్ఐటీజేఈఈ (ఫిక్కీ) గ్రూప్ చైర్మన్ డీకే గోయెల్ అన్నారు. గ్లోబల్ స్టార్టప్ రంగంలో భారత్ అగ్రగామిగా నిలిచేందుకు ఇలాంటి మార్గదర్శక కార్యక్రమాలు అవసరమన్నారు. యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌లో భాగంగా, వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఎనిమిది స్టార్టప్‌లకు మార్గదర్శకత్వం చేయనున్నట్లు ప్రకటించారు. ఎడ్‌టెక్, హెల్త్ టెక్, సోషల్ ఇంపాక్ట్ రంగాల్లోని స్టార్టప్‌లను ఇందుకు ఎంపిక చేసినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అక్షరాలా వందకోట్ల రూపాయలు

పదేళ్లలో బెట్టింగ్‌లో పోగొట్టుకున్న సొమ్ము ఇది..

- 10–12 ఏళ్లుగా పందేలు నిర్వహిస్తున్న అశోక్‌రెడ్డి
- తాజాగా క్రికెట్ బెట్టింగ్ కేసులో అరెస్టు
- పోలీసుల అదుపులో మరో ఇద్దరు, పరారీలో ముగ్గురు ప్రధాన నిందితులు
- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ వెల్లడి



సాక్షి, హైదరాబాద్: పదేళ్ల కిందట బెట్టింగ్‌లోకి అడుగుపెట్టాడు. అడ్డదారిలో డబ్బు సంపాదనపై ఆసక్తి ఉన్నవాళ్లతో కలిసి ముఠాగా ఏర్పడ్డాడు. అది మొదలు క్రమంగా బెట్టింగ్‌కు బానిసై క్రికెట్ మొదలు హార్స్‌రైడింగ్‌వరకు అన్ని క్రీడలపై పందేలు నిర్వహించాడు. ఈ క్రమంలో రూ.100 కోట్లు పోగొట్టుకున్నాడు. ఇటీవల ఐపీఎల్–2023లోనూ బెట్టింగ్‌కు పాల్పడి.. నగదు వసూలుకు వెళ్తూ పోలీసులకు దొరికిపోయాడు. ఇది శుక్రవారం రాచకొండ పోలీసులు అరెస్టు చేసిన జక్కిరెడ్డి అశోక్‌రెడ్డి కథ. ఆయనతో పాటు మరో ఇద్దరిని కూడా అరెస్టు చేసిన పోలీసులు.. మీడియాకు శనివారం వివరాలు వెల్లడించారు. ఎల్బీనగర్ స్పెషల్ ఆపరేషన్ టీం (ఎస్ఓటీ) డీసీపీ మురళీధర్, రాచకొండ సీపీ దేవేంద్రసింగ్ చౌహాన్ తెలిపిన వివరాల ప్రకారం..

'నేషనల్ ఎక్స్ఛేంజ్9' పేరుతో..

శ్రీ వెంకటరమణ కాలనీకి చెందిన అశోక్ రెడ్డి రియల్ ఎస్టేట్ ఏజెంట్. ఈజీ మనీకోసం బెట్టింగ్‌లోకి ప్రవేశించాడు. నాగోల్‌లోని బండ్లగూడలో ఉంటున్న మిర్యాలగూడకు చెందిన ఏడుకుళ్ల జగదీష్‌తో అతనికి పరిచయం ఏర్పడింది. అశోక్, జగదీష్ ఇరువురు కలిసి సులువైన మార్గంలో డబ్బు సంపాదించాలనే అత్యాశతో ఐపీఎల్ సీజన్‌లో బెట్టింగ్ నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో తనకు ముందే పరిచయం ఉన్న, ప్రధాన బుకీలైన ఏపీకి చెందిన పలాస శ్రీనివాసరావు, సురేష్ మైలబాతుల అలియాస్ శివ, హరియాణకు చెందిన విపుల్ మొంగాలను జగదీష్‌కు అశోక్ రెడ్డి పరిచయం చేశాడు. కూకట్‌పల్లిలోని భక్తినగర్‌కు చెందిన ఐటీ ఉద్యోగి వొడుపు చరణ్‌ను కలెక్షన్ ఏజెంట్‌గా నియమించుకొని ఒక ముఠాగా ఏర్పడ్డారు. ముగ్గురు కలిసి 'నేషనల్ ఎక్స్ఛేంజ్9' ద్వారా క్రికెట్ బెట్టింగ్‌లను నిర్వహిస్తున్నారు. బెట్టింగ్‌లో పాల్గొనే వారికి యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లను ఇస్తారు.

నగదు వసూలుకు వెళ్తూ..

ఇటీవల సన్‌రైజర్స్ హైదరాబాద్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌కు ఈ ముఠా నిర్వహించిన బెట్టింగ్‌లో పంటర్ల నుంచి నగదు వసూలు చేసేందుకు వెళ్తున్నట్లు ఎల్బీనగర్ ఎస్ఓటీ, చైతన్యపురి పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు శుక్రవారం వాసవికాలనీ రోడ్ నంబర్–9లోని బసంతి బొటిక్ వద్ద అశోక్, జగదీష్, చరణ్‌లను పట్టుకున్నారు. శ్రీనివాసరావు, సురేష్, విపుల్ మోంగాలు పరారీలో ఉన్నారు.

ఐపీఎల్‌లో రూ.3 కోట్లు బెట్టింగ్..

పట్టుబడిన ముగ్గురు నిందితులకు చెందిన ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎస్‌బీఐ ఖాతాలను పోలీసులు పరిశీలించగా.. ఐపీఎల్–2023 సీజన్‌లో ఇప్పటివరకు రూ.3 కోట్ల లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. నిందితుల నుంచి రూ.20 లక్షల నగదుతో పాటు బ్యాంకు అకౌంట్లలో ఉన్న రూ. 1.42 కోట్ల నగదును సీజ్ చేశారు. ఒక కారు, ఏడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

నైపుణ్యం ఉంటేనే సౌదీ వీసాలు

వర్క్‌వీసా విధానంలో మార్పులు

మోర్తాడ్ (బాల్కొండ): విదేశీ వలస కార్మికులకు మెరుగైన ఉపాధి కల్పించడానికి వీసాల జారీ విధానంలో సౌదీ అరేబియా ప్రభుత్వం సమూల మార్పులను తీసుకువచ్చింది. ఇందులో భాగంగా వలస కార్మికుల్లో నైపుణ్యం ఉన్నవారికే వీసాలను జారీ చేయాలని ఆ దేశ మానవ వనరుల, సామాజిక అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. వీసాలను జారీ చేసే ముందు కార్మికుల నైపుణ్య ధ్రువీకరణ (స్కిల్ వెరిఫికేషన్) పత్రాలను పరిశీలిస్తారు. కాగా, సౌదీ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ల వలస కార్మికులకు ఈ విధానాన్ని వర్తింపచేయనుంది. సౌదీకి వలస వెళుతున్న భారతీయులలో తెలంగాణ జిల్లాలకు చెందినవారు అధికంగా ఉన్నారు. సుమారు ఆరు లక్షల మంది రాష్ట్ర వాసులు సౌదీలో పని చేస్తున్నారని అంచనా. సౌదీలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉండటంతో మునుముందు వలస వెళ్లేవారి సంఖ్య పెరుగుతుందని చెపుతున్నారు. నూతన వీసా విధానం వల్ల ఇకపై సౌదీకి వలస వెళ్లేవారు తాము చేసే పనికి సంబంధించిన నైపుణ్య సర్టిఫికెట్‌లను పొందాల్సి ఉంటుంది. వివిధ రంగాల్లో శిక్షణ ఇవ్వడానికి ఇప్పటికే తెలంగాణలోని పలు జిల్లాల్లో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్) కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఈ కేంద్రాల్లో ప్లంబింగ్, ఎలక్ట్రీషియన్, వెల్డింగ్, రిఫ్రిజిరేషన్, ఏసీ మెకానిక్, ఆటోమొబైల్ వంటి రంగాల్లో శిక్షణ ఇస్తున్నారు. సౌదీ సూచించిన విధంగా ఆయా రంగాల్లో నైపుణ్యం సాధించి సర్టిఫికెట్లు పొందినవారికే వీసాలు లభించే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో విదేశాల్లో ఉపాధి కోసం వెళ్లేవారు తాము ఎంచుకున్న రంగంలో శిక్షణ పొందిన తరువాతనే వీసా కోసం ప్రయత్నించడం ఉత్తమమని గల్ఫ్ వలస విశ్లేషకుడు మంద భీంరెడ్డి 'సాక్షి'తో అన్నారు. ఆయా రంగాల్లో నైపుణ్యం, అనుభవం సాధించి గల్ఫ్ దేశాలకు వెళితే మంచి ఉపాధి లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.